దః- ఇది దాతయందును, ఛేదించుటయందును వర్తించునపుడు ॥పు॥ ఓర్పునందును, దానమునందును వర్తించునప్పుడు ॥సీ॥ పాదమునందును, వైరాగ్యమునందును, భార్యయందును, చూపునందును వర్తించునపుడు ॥న॥ మూఁగయందును, పట్టుపడినవానియందును, ఉఱుకువానియందును, పరిశుద్ధునియందును వర్తించునపుడు ॥విశేష్యలింగము॥ ఇచ్చట ద్రావకశబ్దము ద్రావకమనునౌషధమునకుఁ బేరని కొందఱు.

दर्शनज्ञाननेत्रेषु दृक्स्त्रीद्रष्टरि तु त्रिषु ।।४८।।

దృక్ - ఇది చూచుటయందును, జ్ఞానమందును, నేత్రమునందును వర్తించునప్పుడు ॥సీ॥ చూచువానియందు వర్తించునపుడు ॥త్రి॥

धः पुंसीन्द्रे ध्वनौ ध्याने श्रीदे धन्वन्तरौ घटे ।
धं वेश्मनि धने धान्ये बुद्धौ स्त्री धा च धिश्च धीः ।।४९।।

ధః- ఇది ఇంద్రునియందును, ధ్వనియందును, ధ్యానమునందును, కుబేరునియందును, ధన్వంతరియందును, కడవయందును వర్తించునప్పుడు ॥పు॥ గృహమునందును, ధనమునందును, ధాన్యమునందును వర్తించునప్పుడు ॥న॥ బుద్ధియందు వర్తించునప్పుడు ॥సీ॥ ఈ యర్థమున 'ధా ధిః ధీః' అని మూఁడు రూపములు గలవు.

धूर्ना धूपे स्त्री तु कम्पे वित्ते भारे युगाग्रयोः ।

ధూః (ర్)– ఇది ధూపమునందు వర్తించునప్పుడు ॥పు॥ కంపమునందును, ద్రవ్యమునందును, భారమునందును, కాఁడి(మ్రానుయందును, తుదియందును వర్తించునప్పుడు ॥సీ॥

हेरम्बे नः पुमान्ना स्त्री नाभौ नं ज्ञानवाद्ययोः ॥५०॥
वन्ध्या सूक्ष्मपरिक्लिष्टशून्यभेदेषु नस्त्रिषु ।

నః– ఇది వినాయకునియందు వర్తించునపుడు ॥పు॥ నాభియందు వర్తించునపుడు ॥సీ॥ జ్ఞానమునందును, వాద్యమునందును వర్తించునపుడు ॥న॥ గొడ్రాలియందును, సూక్ష్మమైనదానియందును, మిక్కిలి కష్టమైనదానియందును, అభావమయినదానియందును భేదమయినదానియందును వర్తించునపుడు ॥త్రి॥

नु शब्दस्तु स्तुतौ स्त्री स्यान्नौस्त्री तरणिकालयोः ॥५१॥

నుః– ॥సీ॥ ఇది స్తుతికిఁ బేరు.

నౌః– ॥సీ॥ ఇది ఓడయందును, కాలమునందును వర్తించును.

पः पुमान् पवने शैले प्रकाशे कौस्तुभे क्षणे ।

పః–॥పు॥ ఇది వాయువునందును, పర్వతమునందును, ప్రకాశించుటయందును, కౌస్తుభమణియందును, క్షణమందును వర్తించును.

शुभलग्नेऽथ पं क्लीबे हेम्नि पाः पातृपानयोः ॥५२॥
स्त्रीलिङ्गे त्वम्बुधारायां सुधायां सम्मतौ च पा ।

శుభలగ్నమందును కూడా వర్తించును. పమ్ – ఇది పైఁడియందు వర్తించునపుడు ॥న॥ పానముచేయువాని యందును, పానమునందును వర్తించునపుడు 'పా' అని ఆకారాంత పుంలింగము గలదు. ఉదకధారయందును, అమృతమునందును, సమ్మతియందును వర్తించునపుడు ॥సీ॥

स्त्रीष्वार्ते प्रसन्ने च पूः स्त्री पुरशरीरयोः ।।५३।।
पूरणे चाऽथ पुं शब्दः पुरुषे परमात्मनि ।

ఆపదనొందినవానియందును కోపములేనివానియందును వర్తించునపుడు కూడా ॥త్రి॥ పూః - (ర్) ॥సీ॥ ఇది పురమునందును, శరీరమునందును, నిండించుటయందును వర్తించును. పుమ్ -॥పు॥ ఇది పురుషునకును, పరమాత్మకును పేరు.

फो झञ्झानिल आस्फोटे फूत्कारे वारणे रणे ।।५४।।

ఫః-॥పు॥ ఇది వానతోఁజేరిన పెనుగాలికిని, భుజమును దట్టుటకును, ఫూత్కారమునకును, నివారించుటకును, యుద్ధమునకును పేరు.

फा स्त्रियां निष्ठुरोक्तौ च कलाकेलिकुटीषु च ।

ఫా-॥స్త్రీ॥ ఇది కఠినోక్తికిని, పదియాఱవభాగమునకును, ఆటకును, గుడిసెకును పేరు. ఇచట కలాశబ్దము విద్యాపరమనికొందఱు.

अथ स्फारे परोक्षे च फ शब्दो वाच्यलिङ्गकः ।।५५।।

ఫః- ఇది విస్తారమునకును, మఱుఁగైయుండుటకును పేరగునపుడు విశేష్యలింగమగును.

बः कुम्भे वरुणे बिन्दौ विकल्पे च गुरौ मदे ।
विभूतिकारे कलहे पक्षे गर्भे च पर्वणि ।।५६।।

బః-॥పు॥ ఇది కడవకును, వరుణునకును, బిందువునకును, వికల్పమునకును, గురువునకును, మదమునకును, సంపదను జేయువానికిని, కలహమునకును, పక్షమునకును, గర్భమునకును, పర్వతమునకును పేరు.

बा स्त्रियां काहलीवल्लीशृङ्खलास्वमले त्रिषु ।

బా- ఇది బూరగకును, తీగెకును, సంకిళ్లకును పేరగునపుడు ॥స్త్రీ॥ స్వచ్ఛమయినదానికి పేరగునపుడు ॥త్రి॥

भश्शम्भौ भ्रमरे भावे शुक्रेंऽशौ जलदे पुमान् ।।५७।।

భః – ఇది శివునికిని, తుమ్మెదకును, స్వభావమునకును శుక్రునకును, కిరణమునకును, మేఘమునకును బేరగునపుడు ౹౹పు౹౹

भा भुव्यलङ्कृतौ दीप्तौ स्त्रियां भाः करणे द्युतौ ।
क्लीबे तु गगने राशौ तारायां पुण्ड्रचक्रयोः ।।५८।।

భా– భూమికిని, అలంకారమునకును, ప్రకాశమునకును పేరగునపుడు ౹౹సీ౹౹ భాః (న్) – ఇది సాధనమునకును, కాంతికిని పేరగునపుడు ౹౹సీ౹౹ ఆకాశమునకును, రాశికిని, నక్షత్రమునకును, త్రిపుండ్రోర్ధ్వ పుండ్రములకును, చక్రమునకును పేరగునపుడు ౹౹న౹౹

भि स्त्री भित्त्यां खगे पुंसि स्थानभूम्योस्तु भूस्त्रियाम् ।

భిః – ఇది గోడకు పేరగునపుడు ౹౹సీ౹౹ పక్షికి పేరగునపుడు ౹౹పు౹౹ ఇచ్చట 'భీత్యాం' అను పాఠాంతరమున భయమునకు పేరు.

भुश्शम्भौ धातरीन्दौ ना चन्द्रे मासि च माः पुमान् ।।५९।।

భూః – ఇది ఉనికికిని, భూమికిని పేరైనపుడు ౹౹స్త్రీ౹౹ శివునికిని, బ్రహ్మకును, చంద్రునకును పేరైనపుడు (భుః) ౹౹పు౹౹

మాః (స్)–౹౹పు౹౹ ఇది చంద్రునకును, మాసమునకును పేరు.

मा स्त्री माने मृतौ वेलामेधाश्रीमध्यमातृषु ।
माऽव्ययं प्रतिषेधे च जने तु स्यान्नपुंसकम् ।।६०।।

మా– ౹౹స్త్రీ౹౹ ఇవి ప్రమాణమునకును, మృతికిని, చెల్లెలికట్టకును, ధారణ గల బుద్ధికిని, లక్ష్మీదేవికిని, మధ్యప్రదేశమునకును, తల్లికిని పేరు. నిషేధమునకు పేరగునపుడు ౹౹అ౹౹ జనమునకు పేరగునపుడు ౹౹న౹౹

मः पुंसि बन्धने पिङ्गपिङ्गलाभिधवर्णयोः ।

మః–౹౹పు౹౹ ఇది బంధనమునకును, పచ్చవన్నెకును, గోరోజనమువంటి వర్ణమునకును పేరు.

यस्त्यागे निलये वायौ यमे दातरि यातरि ॥६१॥

యః-॥పు॥ ఇది త్యాగమునకును, స్థానమునకును, వాయువునకును, యమునికిని, దాతకును, పోవుచున్నవానికిని పేరు.

या स्त्रियां यानमञ्जर्योश्शोभालक्ष्म्योश्च निर्मितौ ।

యా-॥సీ॥ ఇది వాహనమునకును, పువ్వులగుత్తికిని, కాంతికిని, లక్ష్మికిని, చేయుటకును పేరు.

यच्छब्दस्सर्वनामाख्यस्त्रिषु हेतौ तदव्ययम् ॥६२॥

యత్ - ఇది సర్వనామసంజ్ఞను పొందునపుడు ॥త్రి॥ హేతువునకు పేరగునప్పుడు ॥అ॥

ख्यास्त्रीख्यातौ प्रकथने ज्यामौर्वीमातृभूमिषु ।

ఖ్యా- ఇది ॥సీ॥ ప్రసిద్ధికిని, చెప్పుటకును పేరు.

జ్యా-॥సీ॥ ఇది వింటినారికిని, తల్లికిని, భూమికిని పేరు.

द्युनक्तिप्यह्निवह्नौ च स्वर्व्योम्नोर्द्योदिवौ स्त्रियाम् ॥६३॥

ద్యుః-॥సీ॥ ఇది స్వర్గమునకును, పగటికిని, అగ్నికిని, చకారమువలన కాంతికిని పేరు.

ద్యో- దివ్ ॥సీ॥ ఇవి స్వర్గమునకును, ఆకాశమునకును పేర్లు.

रः पुमान् पावके कामे क्षये व्रजे शये ऋतौ ।

రః-॥పు॥ ఇది అగ్నికిని, మన్మథునికిని, నాశనమునకును, వజ్రమునకును, హస్తమునకును, ఋతువునకును పేరు.

रा स्त्रियां हेम्नि शालायामाशंसायां गतावपि ॥६४॥

రా-॥సీ॥ ఇది బంగారునకును, శాలకును, కోరుటకును, నడుచుటకునుపేరు.

रं क्लीबे रुधिरे मूर्ध्नि ध्यानव्योमाण्डकुक्षिषु ।
वक्त्रे भये च त्रिषु तु विरसे त्यागतीक्ष्णयोः ॥६५॥

రమ్– ఇది నెత్తురునకును, శిరస్సునకును, ధ్యానమునకును, ఆకాశమునకును, గ్రుద్దునకును, కడుపునకును, ముఖమునకును, భయమునకును పేరగునపుడు ॥న॥ రసహీనమైనదానికిని, త్యాగమునకును, తీక్ష్ణమైనదానికిని పేరగునపుడు ॥త్రి॥

रास्तु द्वयोर्धने स्वर्णे रि शब्दस्तु स्रवे क्षये ।

రాః (రై)–॥పు॥ ఇది ముద్రాంకితమైన ధనమునకును, పసిడికిని పేరు.

రిః–॥పు॥ ఇది స్రవించుటకును, క్షయించుటకును పేరు.

स्त्री रुग्ज्वालेच्छयोः कान्तौ रुङ्नौ युद्धे भये ध्वनौ ॥६६॥

రుక్ – ఇది రోషమునకును, అగ్నిజ్వాలకును, ఇచ్ఛకును, కాంతికిని పేరైనపుడు ॥స్త్రీ॥ యుద్ధమునకును, భయమునకును, ధ్వనికిని పేరగునపుడు ॥పు॥

स्त्री कामिनी वम्रिकयोरूस्स्वर्णे कामरूपिणि ।

రూ–॥స్త్రీ॥ ఇది యువతికిని, చెదలుకును, బంగారమునకును, కామరూపికిని పేరు.

श्री वेंषरचना शोभा सम्पत्सरलशाखिषु ॥६७॥
वाणी लक्ष्मी लवङ्गेषु विषे बिल्वेऽप्यथ त्रिषु ।

శ్రీః–॥స్త్రీ॥ ఇది అలంకరించుటకును, కాంతికిని సంపదకును, చిల్లచెట్టునకును, సరస్వతికిని, లక్ష్మికిని, లవంగమునకును, విషమునకును, మారేడుచెట్టునకును పేరు.

जटायां पूरणे प्रास्त्री स्रुग्व्योमांगे गतौ स्त्रियाम् ॥६८॥

ప్రః– ఇది జడకు పేరగునపుడు ॥త్రి॥ నిండించుటకు పేరగునపుడు ॥స్త్రీ॥ అపి శబ్దమువలన సాలెపురుగునకు పేరు. స్రుక్ – ॥స్త్రీ॥ ఇది హోమసాధన పాత్రకును, నడుచుటకును పేరు.

लः खण्डिते त्रिष्वादाने स्त्री नेन्दौ लवणे तु लम् ।

లః– ఇది ఖండింపఁబడినదానికి పేరగునపుడు ॥త్రి॥ గ్రహించుటకు పేరగునపుడు ॥స్త్రీ॥ చంద్రునికి పేరగునపుడు ॥పు॥ లవణమునకు పేరగునపుడు ॥న॥

वः पुमान् सात्विके वायौ संयमे वरुणे स्मरे ।।६९।।

వః-॥పు॥ ఇది సాత్వికునికిని, వాయువునకును, లెస్సఁగా జాలించుటకును, వరుణునికిని, మన్మథునికిని పేరు.

विश्चक्षुषि व्योम्नि वा ते परमात्मनि पक्षिणि ।

విః-॥పు॥ ఇది నేత్రమునకును, ఆకాశమునకును, వాయువునకును, పరమాత్మకును, పక్షికిని పేరు.

वैश्ये जने पुरीषे विट्क्रमात्पुंसि द्वयोस्त्रियाम् ।।७०।।

విట్- ఇది వైశ్యునకు పేరగునపుడు ॥పు॥ జనవాచకమగునపుడు ॥ప్సు॥ అమేధ్యమునకు పేరగునపుడు

स्वोऽस्त्री धने पुमान् ज्ञाता त्रिष्वात्मीये स्वमात्मनि ।

స్వః- ఇది ధనమునకుఁ బేరగునపుడు ॥ప్సు॥ జ్ఞాతికిఁ బేరగునపుడు ॥పు॥ తన సంబంధమునకుఁ బేరగునపుడు ॥త్రి॥ తనకుఁ బేరగునపుడు ॥న॥

स्वरव्ययं च त्रिदिवे त्विट्कान्तिज्वालयोस्त्रियाम् ।।७१।।

స్వః-॥అ॥ ఇది స్వర్గమునకు పేరు. త్విట్-॥స్త్రీ॥ ఇది కాంతికిని, అగ్నిజ్వాలకును పేరు.

वल्के लवङ्गवल्के त्वग्द्वारोपाययोस्त्रियाम् ।

త్వక్-॥స్త్రీ॥ ఇది మ్రానిపట్టకును, లవంగపుపట్టకును, ప్రవేశమార్గమునకును, ఉపాయమునకును పేరు.

शो वल्मीके शिवे कूर्मे भूपे शिष्ये तनूकृतौ ।।७२।।

శః-॥పు॥ ఇది పుట్టకును, శివునికిని, తాఁబేటికిని రాజునకును, శిష్యునికిని, కొంచెపఱచుటకును పేరు. శివశబ్దమును భవాచకమనియు కొందరందురు.

शा स्त्रियां देवपूजायां शकौ शोभा वरेण्ययोः ।

శా–॥స్త్రీ॥ ఇది దేవతాపూజకును, సామర్థ్యమునకును, కాంతికిని, శ్రేష్ఠునికిని పేరు.

रमायाञ्चाऽथ शं क्लीबे शास्त्रे श्रेयसि मङ्गले ।।७३।।
कीर्तौ शक्रायुधे स्वर्गे परोक्षे च त्रिलिङ्गकः ।

లక్ష్మీదేవికిని కూడా పేరు. శమ్– ఇది శాస్త్రమునకును, శ్రేయస్సునకును, శుభమునకును, కీర్తికిని, ఇంద్రధనుస్సునకును, స్వర్గమునకును బేరగునపుడు ॥న॥ ఎదురులేనిదానికిఁ బేరగునపుడు ॥త్రి॥

शमव्ययं च सौख्यार्थे शिश्शम्भौ शिवशान्तयोः ।।७४।।

సౌఖ్యమునకు పేరగునపుడు కూడా ॥అ॥

శిః–॥పు॥ ఇది శివునికిని, శుభమునకును, శాంతునికిని పేరు.

निर्वाणहिंसास्वापेषु षस्स्वर्गे विषये च ना ।
षा स्त्री रमायां षं क्लीबे गर्भे मोक्षावसानयोः ।।७५।।
मर्षणे च त्रिलिङ्गस्तु परोक्षश्रेष्ठयोरयम् ।

మోక్షమునకును, హింసకును, నిద్రకును కూడా పేరు.

షః–॥పు॥ ఇది స్వర్గమునకును, దేశమునకును బేరు. లక్ష్మీదేవికి పేరగునపుడు ॥స్త్రీ॥ గర్భమునకును, మోక్షమునకును, తుదకును, ఓర్పుటకును పేరగునపుడు ॥న॥ పరోక్షమునకును, శ్రేష్ఠమునకును పేరగునపుడు ॥త్రి॥

सः पुंस्युमासुते वायौ देहकान्तौ तु सा स्त्रियाम् ।।७६।।
सं क्लीबे स्यन्दनपथे ज्ञाने ध्याने निवारणे ।

సః – ఇది గౌరీపుత్రునకును, వాయువునకును పేరగునపుడు ॥పు॥ దేహకాంతికి పేరగునపుడు ॥స్త్రీ॥ రథమార్గమునకును, జ్ఞానమునకును, ధ్యానమునకును, నివారించుటకును పేరగునపుడు ॥న॥

सन् सत्ये विदुषि श्रेष्ठे साधौ भवति च त्रिषु ।।७७।।

సన్–॥త్రి॥ ఇది సత్యమునకును, విద్వాంసునికిని, శ్రేష్ఠునికిని, సత్పురుషునికిని, పూజ్యునికిని పేరు.

सत्क्लीबमृक्षे सू शब्दः प्रेरणे गर्भमोचने ।

సత్–॥న॥ ఇది నక్షత్రమునకును పేరు.

సూః – ఇది ప్రేరేపణకును, ప్రసవమునకును పేరు.

से शब्दस्सेवने स्त्रीस्यात्सेवकेत्वभिधेयवत् ॥౭౮॥

సేః– ఇది సేవనమునకును బేరగునపుడు ॥సీ॥ సేవకునికి పేరగునపుడు విశేష్యలింగమగును.

हश्शङ्करे हरौ हंसरणरोमाञ्चवाजिषु ।

హః–॥పు॥ ఇది శివునికిని, విష్ణువునకును, హంసకును, యుద్ధమునకును, గగురుపాటునకును, గుఱ్ఱమునకును పేరు.

गर्वे प्रचेतसि स्त्रीतु हा त्यागे गतिवीणयो ॥౭౯॥

గర్వమునకును, వరుణునికిని కూడా పేరు. హా –॥సీ॥ ఇది త్యాగమునకును, గమనమునకును, వీణెకును పేరు.

हं क्लीबमस्त्रसुखयोः क्वणिते मणिरोचिषि ।
परब्रह्माऽमन्त्रणयोस्त्रिषु तूत्थानहास्ययोः ॥౮౦॥

హమ్ – ఇది బాణమునకును, సుఖమునకును, వీణాదిసకలవాద్యధ్వనికిని, మణికాంతికిని, పరబ్రహ్మకును, పిలుచుటకును బేరగునపుడు ॥న॥ పైకి లేచుటకును, నవ్వుటకును పేరగునపుడు ॥త్రి॥

क्षस्संरोधे विरोधे च क्षेमदुस्स्वप्नयोश्च ना ।

క్షః–॥పు॥ ఇది అడ్డగించుటకును, విరోధమునకును, క్షేమమునకును, దుస్స్వప్నమునకును పేరు.

क्षा स्त्री क्षमायां निद्रायां क्षं क्लीबे क्षेत्ररक्षसोः ।।८१।।

క్షా-॥సీ॥ ఇది ఓర్పునకును, నిద్రకును పేరు. ఇచ్చట క్షమా శబ్దము భూవాచకమని యందురు. క్షమ్-॥న॥ ఇది పొలమునకును, రాక్షసునికిని పేరు.

అవ. ఇచ్చట గ్రంథకర్త తాను కొన్ని శబ్దములకు లింగములఁ జెప్పమికిం గారణమును తెలియఁజేయుచున్నాఁడు.

श्लो ।। अप्राचुर्यात्प्रयोगस्य लिङ्गं क्वचिदुपेक्षितम् ।
एकाक्षरेषु शब्देषु तदूह्यं लक्ष्यवेदिभिः ।।८२।।

టీ. ప్రయోగస్య = ఏకాక్షరశబ్దప్రయోగముయొక్క, అప్రాచుర్యాత్ = మెండుగా లేకపోవుటవలన, క్వచిత్ = ఒకానొకస్థలమున, లిఙ్గం = లింగబోధకశబ్దము, ఉపేక్షితమ్ = ఉపేక్షచేయఁబడెను, లక్ష్యవేదిభిః = ప్రయోగములు దెలిసినవారిచేత, ఏకాక్షరేషు = ఒక యక్షరముగల, శబ్దేషు = శబ్దములయందు, తత్ = ఆలింగము, ఊహ్యమ్ = తెలియఁదగినది.

श्लो ।। इति जगदुपकारिण्यामिरुगपदण्डाधिनाथरचितायाम् ।
एकाक्षरपदकाण्डः पूर्णो नानार्थरत्नमालायाम् ।।८३।।

టీ. జగదుపకారిణ్యామ్-జగత్ = లోకమునకు, ఉపకారిణ్యామ్ = ఉపకారకమైనదియు, ఇరుగపదణ్డాధినాథరచితాయాం - ఇరుగపదణ్డాధినాథ= ఇరుగపదండనాథునిచేత, రచితాయామ్ = చేయబడినదియునగు, నానార్థరత్న మాలాయామ్ = నానార్థరత్నమాలయను గ్రంథమునందు, ఏకాక్షరపదకాణ్డః - ఏకాక్షర = ఒక యక్షరముగల, పద = పదములయొక్క, కాణ్డః = సమూహము, ఇతి = పూర్వోక్తప్రకారము, పూర్ణః = ముగిసెను.

ఏకాక్షరకాండము సంపూర్ణము.

द्व्यक्षरकाण्डः

कान्तवर्गः

अर्को मघोनि स्फटिके ज्येष्ठभ्रातरि भास्करे ।
शुभ्रेऽर्कपादपे चाथ मर्को मनसि मारुते ।।१।।

అర్కః- ।।పు।। ఇది చంద్రునికిని, స్ఫటికమునకును, జ్యేష్ఠభ్రాతకును, సూర్యునికిని, తెల్లవన్నెకును, జిల్లేడుచెట్టునకును పేరు.

మర్కః-।।పు।। ఇది మనస్సునకును, వాయువునకును పేరు.

काङ्क्षोहाशर्मवादेषु तर्कः कर्कस्तु दर्पणे ।

తర్కః-।।పు।। ఇది ఆశకును, ఊహించుటకును, కర్మకును, వాదమునకును పేరు. కర్కః -।।పు।। ఇది అద్దమునకును పేరు.

घटभेदे सिताश्वेऽग्नौ रङ्कः कृपणमल्लयोः ।।२।।

ఘటవిశేషమునకును, తెల్ల గుఱ్ఱమునకును, అగ్నికిని కూడా పేరు.

రఙ్కః-।।పు।। ఇది కృపణునికిని, జెట్టికిని పేరు.

अङ्को नाटकविच्छेदे सङ्ख्यायां युधि भूषणे ।
समीपे रूपके स्थाने मतावुत्सङ्गचिह्नयोः ।।३।।

అఙ్కః-।।పు।। ఇది నాటకముయొక్క నిలుపుటకును, సంఖ్యకును, యుద్ధమునకును, భూషణమునకును, సమీపమునకును, ఒకదానియందొకదానినారోపించుటకును, ఉనికికిని, బుద్ధికిని, ఒడికిని, చిహ్నమునకును పేరు.

वङ्कः पल्याणभागे च वक्रत्वे चाथ टङ्कणे ।

వఙ్కః-।।పు।। ఇది గుఱ్ఱపు జీనునకును, వక్రతకును, చకారము వలన మూలకును పేరు. టఙ్కః-।।పు।। ఇది వెలిగారమునకును పేరు.

गर्वे खनित्रे जङ्घायामसिकोशेऽश्मदारिणे ॥४॥
स्थूणान्तरे च टङ्कस्स्यात्कङ्कस्तु यमपक्षिणोः ।

గర్వమునకును, గుద్దలికిని, మోఁకాలికిని, కత్తియొరకును, ఊతియులికికిని స్తంభమధ్య దేశమునకును కూడా పేరు.

కఙ్కః-॥పు॥ ఇది యమునికిని, గ్రద్దకును పేరు.

न्यङ्कुर्गुरुकुलस्थायिशिष्ये मीने मृगे मुनौ ॥५॥

న్యఙ్కుః-॥పు॥ ఇది గురుసమీపముననుండెడు శిష్యునికిని, మత్స్యమునకును, మృగమునకును, న్యంకువను మునికిని పేరు.

शङ्कुः पर्णे सिराजाले यादोभेदेऽस्त्रसङ्ख्योः ।
स्थाणौ कीले मेहने च केकश्शङ्काविहारयोः ॥६॥

శఙ్కుః -॥పు॥ ఇది ఆకునకును, ప్రేవులగుంపునకును, మత్స్యభేదమునకును, బాణమునకును, సంఖ్యకును, శివునికిని, మేకునకును, శిశ్నమునకును బేరు.

కేకః-॥పు॥ ఇది సందేహమునకును, క్రీడకును పేరు.

काककोकौ पिके नाकुर्वल्मीके पर्वते मुनौ ।

కాకః – కోకః-॥పు॥ ఈ రెండును కోకిలకు పేర్లు.

నాకుః-॥పు॥ ఇది పుట్టకును, పర్వతమునకును, మునికిని పేరు.

पाको जरसि निष्ठायामर्भके पवनेऽपि च ॥७॥

పాకః-॥పు॥ ఇది ముదిమికిని, నియతస్థితికిని, బాలునికిని, వంటకును, చకారమువలన ఫలమునకును పేరు.

जनविष्टपयोर्लोकः श्लोकः पद्ये यशस्यपि ।

లోకః-॥పు॥ ఇది జననమునకును, జగత్తునకును పేరు.

శ్లోకః-॥పు॥ ఇది పద్యమునకును, కీర్తికిని పేరు.

शृङ्गानुक्रोशयोश्शोको नाकस्स्वर्गान्तरिक्षयोः ॥८॥

శోకః-॥పు॥ ఇది శిఖరమునకును, కరుణరసమునకును పేరు.

నాకః-॥పు॥ ఇది స్వర్గమునకును, ఆకాశమునకును పేరు.

चक्रवाके वृके कोकः शको गोमयदेशयोः ।

కోకః-॥పు॥ ఇది చక్రవాకమునకును, తోఁడేటికిని పేరు.

శకః-॥పు॥ ఇది గోమయమునకును, దేశవిశేషమునకును పేరు.

मुष्कोऽण्डकोशे मोक्षेऽद्रौ शङ्का त्रासवितर्कयोः ॥९॥

ముష్కః-॥పు॥ ఇది వృషణమునకును, మోక్షమునకును, పర్వతమునకును పేరు. శఙ్కా-॥సీ॥ ఇది భయమునకును, సందేహించుటకును పేరు.

लङ्का रक्षःपुरी शाखा शाकिनी कुलटासु च ।

లఙ్కా-॥సీ॥ ఇది రాక్షసపురికిని, కొమ్మకును, శాకినీభూతమునకును, వ్యభిచారిణికిని పేరు.

अङ्कं तु दुरिते क्लेशेप्योकसे मन्दिराश्रयौ ॥१०॥

అఙ్కమ్-॥న॥ ఇది పాపమునకును, కష్టమునకును పేరు.

ఓకః(స్)-॥న॥ ఇది గృహమునకును, కష్టమునకును పేరు.

शकले वल्कलेऽपि स्याच्छल्कं वल्कमिति द्वयम् ।

శల్కమ్-వల్కమ్॥న॥ ఈ రెండు పదములును వరుసగా తునుకకును, మ్రానిపట్టకును పేర్లు.

रतिभेदे शुकव्यूहे शौकं भेकस्तु तारके ॥११॥

శౌకమ్-॥న॥ ఇది రతి విశేషమునకును, చిలుకల గుంపునకును పేరు.

భేకః – ఇది నక్షత్రమునకు బేరగునపుడు ॥త్రి॥

त्रिषु वर्षाभ्वि पुंस्येव त्रिकं पृष्ठाधरे त्रये ।

కప్పకు పేరగునపుడు కూడా ॥పు॥ త్రికమ్– ఇది వెన్నెముకకు దిగువనున్న ప్రదేశమునకును పేరు.

त्रिकस्त्रयाणां सङ्घे च नेम्यां कूपस्यच त्रिका ॥१२॥

త్రికమ్‌– మూఁడను సంఖ్యకును, పేరగునపుడు ॥న॥ మూఁడు సంఖ్యలయొక్క సమూహమునకు పేరగునపుడు ॥పు॥ బావియంచునకు పేరగునపుడు ॥సీ॥

पुष्पभेदे बकं दक्षः पक्षियक्षाधिपावकाः ।

బకమ్‌ – ఇది పుష్పవిశేషమునకు పేరగునపుడు ॥న॥ రాక్షసునికిని, కొంగకును, యక్షరాజునకును పేరగునపుడు ॥పు॥

कीरे दशाननामात्ये शोणके व्यासनन्दने ॥१३॥
शुकश्शुकं तु शैरीषकुसुमग्रन्थिपर्णयोः ।

శుకః– ఇది చిలుకకును, రావణాసురుని మంత్రికిని, దుండిగపు చెట్టునకును, శుకయోగికిని పేరగునపుడు ॥పు॥ దిరిసెన పూవునకును, మాచిపత్రికిని పేరగునపుడు ॥న॥

त्रिष्वल्पे चातके पुंसि स्तोको राकस्तु पूषणी ॥१४॥
राका नवरजो नार्यां पूर्णचन्द्रतिथावपि ।

స్తోకః– ఇది కొంచెమునకు పేరగునపుడు ॥త్రి॥ చాతకపక్షికి పేరగునపుడు ॥పు॥ రాకః– ఇది సూర్యునికి పేరగునపుడు ॥పు॥ క్రొత్తగా సమర్తాడిన స్త్రీకిని, పూర్ణచంద్రుఁడుగల పున్నముకును పేరగునపుడు ॥సీ॥

शाकश्शक्तौ वृक्षभेदे भूपद्वीपविशेषयोः ॥१५॥
अयं त्वस्त्री हरितके पङ्कोऽस्त्री कर्दमैनसोः ।

శాకః॥పు॥ ఇది సామర్థ్యమునకును, వృక్షవిశేషమునకును, శాక మహారాజునకును, శాకద్వీపమునకును పేరు. ఈ శాక శబ్దము కూరకు పేరగునపుడు పున్నపుంసకలింగము. పఙ్కః–॥ప్ను॥ ఇది అడుసునకును, పాపమునకును పేరు.

द्वयोः किष्कुर्वितस्तौना हस्ते निष्कस्तु न स्त्रियाम् ॥१६॥
हेम्न्युरोभूषणे कर्षे साष्टस्वर्णशते पले ।

दीनारे चाथ कल्कोऽस्त्री दम्भविट्किट्टपाप्मसु ॥१७॥

కిష్కుః- ఇది జేనకు బేరగునపుడు ॥ప్సు॥ హస్తమునకుఁ బేరగునపుడు॥పు॥

నిష్కః-॥ప్ను॥ ఇది బంగారమునకును, రొమ్మున ధరించెడు సొమ్మునకును, కాలుపలమునకును, 108 సువర్ణములకును, పలమునకును పేరు. (సువర్ణ మనఁగా 80 గురిగింజలయెత్తు.)

పైఁడిటంకమునకును కూడా పేరు. కల్కః-॥ప్ను॥ ఇది దంభమునకును, విష్టకును, (క్రొవ్వు, రేతస్సు, నెత్తురు, మెదడు, మూత్రము, విష్ట, గులిమి, చీమిడి, తెమడ, కన్నీరు, పుసి, చెమట, అను నీ 12 విధములైన) మలములకును, పాపమునకును పేరు.

छेकोऽभिज्ञे त्रिषु गृहासक्तपक्षिमृगेषु ना ।

ఛేకః- ఇది నేర్పఱికిఁ బేరగునపుడు ॥త్రి॥ ఇల్లుమరిగిన పెంపుడుపక్షి మృగములకుఁ బేరగునపుడు ॥పు॥

पथिकैर्मार्गरक्षिभ्यो जामात्रा श्वशुराय च ॥१८॥
राज्ञे चाश्वादिविक्रेत्रा प्रदायं शुल्कमस्त्रियाम् ।

శుల్కమ్-॥ప్ను॥ ఇది దారికావలివాండ్రకు మార్గస్థులిచ్చు ద్రవ్యమునకును, మామగారికి నల్లుఁడొసంగు ధనమునకును, రాజునకు, గుఱ్ఱము మొదలయినవాని నమ్ము వర్తకులిచ్చు ద్రవ్యమునకును పేరు.

त्रिष्ववाग्दीनयोर्मूक एके मुख्यान्य केवलाः ॥१९॥

మూకః-॥త్రి॥ ఇది మూఁగవానికిని, దీనునికిని పేరు. ఏకః- ॥పు॥ ఇది ప్రధానునకును ॥సీ॥ వేఱయినవానికిని, తోడులేనివానికిని పేరు.

इति कान्ताः ॥

కాంతవర్గము ముగిసెను.

शिखी केतुग्रहे वह्नौ मयूरे कुक्कुटे द्रुमे ।

శిఖీ-॥పు॥ ఇది కేతుగ్రహమునకును, అగ్నికిని, నెమలికిని, కోడికిని, వృక్షమునకును పేరు.

पोत्रि मूषकयोराखुश्शाखी पादपवेदयोः ॥२०॥

ఆఖుః-॥పు॥ ఇది పందికొక్కునకును పేరు

శాఖీ-॥పు॥ ఇది వృక్షమునకును, వేదమునకును పేరు.

पुङ्खश्श्येने शरादौ च रेखा तु श्रेणिलेखयोः ।

పుంఖః-॥పు॥ ఇది డేగకును, బాణముయొక్క మొదటికిని పేరు.

రేఖా-॥స్రీ॥ ఇది పంక్తికిని, వ్రాసిన పత్రికకును పేరు.

प्रेङ्खा पर्यटने वाजिगतौ रिङ्खातु वर्तने ॥२१॥
गतिभेदेच शाखा तु पादे पक्षान्तरे भुजे ।
निकटे पादपाङ्गे च प्रभेदे छन्दसामपि ॥२२॥

ప్రేఙ్ఖా-॥స్రీ॥ ఇది సంచరించుటకును, గుఱ్ఱములగతి భేదమునకును పేరు.

రింఖా-॥స్రీ॥ ఇది వర్తనమునకును, గతిభేదమునకును పేరు.

శాఖా-॥స్రీ॥ ఇది పాదమునకును, పక్షాంతరమునకును, భుజమునకును, సమీపమునకును, మ్రానికొమ్మకును, వేదభేదమునకును పేరు.

शिखा शिफा केकिमाल्योर्ज्वाला शाखाग्रमौलिषु ।

శిఖా-॥స్రీ॥ ఇది ఊడలకును, నెమలిశిఖకును, అగ్నిజ్వాలకును, కొమ్మయొక్క తుదకును, సిగకును పేరు.

मुखं प्रधाने प्रारम्भे वक्त्रे निस्सरणेऽपि च ॥२३॥
उपाये द्वारि ताम्रेऽथ सुखं स्वर्गाम्बुशर्मसु ।
वरुणस्य नगर्यां तु सुखा द्रव्येत्वयं त्रिषु ॥२४॥

ముఖమ్-॥న॥ ఇది ప్రధానమునకును, ఆరంభమునకును, ముఖమునకును, తలవాఁకిలికిని, ఉపాయమునకును, ద్వారమునకును, రాగికిని పేరు.

సుఖమ్- ఇది స్వర్గమునకును, ఉదకమునకును, సుఖమునకును పేరైనపుడు ॥న॥ వరుణునిపురమునకు పేరయినపుడు ॥స్త్రీ॥ ద్రవ్యమునకు పేరయినపుడు ॥త్రి॥

राजौ लिपौ च लेखा स्त्री पुंस्ययं लेख्यदेवयोः ।

లేఖా- ఇది పంక్తికిని, అక్షరపంక్తికిని పేరైనపుడు ॥స్త్రీ॥ వ్రాయఁదగినదానికిని దేవతకును పేరయినపుడు ॥పు॥

नखोऽस्त्री नखरे नातु षण्डे कोपे दले नखम् ॥२५॥

నఖః - ఇది గోటికి పేరయినపుడు ॥ప్న॥ నపుంసకునికి పేరగునపుడు ॥పు॥ కోపమునకును, దళమునకును పేరగునపుడు ॥న॥

न्यूङ्खो मनोज्ञेऽन्यलिङ्गस्साम्नष्षट्प्रणवेषुना ।

న్యూఙ్ఖః - ఇది రమ్యమైనదానికి పేరయినపుడు ॥విశేష్యలింగము॥ సామవేదముయొక్క ప్రణవముల కాఱింటికిని పేరగునపుడు ॥పు॥

सखा त्रिषु सहाये ना मित्रे शङ्खस्त्वहौ निधौ ॥२६॥
ललाटास्थिन्यस्त्रियां तु संख्या वलयकम्बुषु ।

సఖా - ఇది సహాయమునకు పేరగునపుడు ॥త్రి॥ స్నేహితునికి పేరగునపుడు ॥పు॥ శఙ్ఖః - ఇది శంఖుఁడను సర్పమునకు, శంఖనిధికిని నుదిటి యెముకకును పేరగునపుడు ॥పు॥ సంఖ్యకును, కడియమునకును, శంఖమునకును పేరగునపుడు ॥స్న॥

इति खान्ताः ॥ ఖాంతపదవర్గము ముగిసెను.

अगो नगश्च भुजगे नाभौ भूरुहभूधरे ॥२७॥

అగః- నగః ॥పు॥ ఈ రెండును సర్పమునకును, నాభికిని, వృక్షమునకును, పర్వతమునకును పేర్లు.

खगास्सूर्येन्दुविशरग्रहगीर्वाणवायवः ।

ఖగః–॥పు॥ ఇది సూర్యునికిని, చంద్రునికిని, పక్షికిని, బాణమునకును, నవగ్రహములకును, దేవతలకును, గాలికిని పేరు.

असि गण्डकयेः खड्गो भूप्रदेशे मृगे लगुः ॥२८॥

ఖడ్గః– ॥పు॥ ఇది కత్తెరకును, ఖడ్గమృగమునకును పేరు.

లగుః– ॥పు॥ ఇది భూప్రదేశమునకును, మృగమునకును పేరు.

भृगुर्दैत्यगुरौ शम्भौ जमदग्निप्रपातयोः ।

భృగుః–॥పు॥ ఇది శుక్రునికిని, శివునికిని, జమదగ్నికిని, కొండచరియకును పేరు.

रागोऽनुरागे मात्सर्ये लाक्षादौ रक्तिमत्विषोः ॥२९॥
गान्धारादौ रञ्जने च पूगस्तु क्रमुके गणे ।

రాగః–॥పు॥ ఇది ప్రేమకును, అన్యుల సంపద నోర్వమికిని, లత్తుక మొదలయినవానికిని, ఎఱ్ఱవన్నెకును, గాంధారాదిరాగమునకును, పూఁతకును పేరు.

పూగః–॥పు॥ ఇది పోఁకకును, గుంపునకును పేరు.

भोगस्तु भोजने वित्ते निर्वेशे पालने सुखे ॥३०॥
वनितादिभृतौ राज्ये सर्पस्य फणकाययोः ।

భోగః–॥పు॥ ఇది భోజనమునకును, ధనమునకును, అనుభవించుటకును, పాలించుటకును, సుఖమునకును, స్త్రీలు, గుఱ్ఱములు, ఏనుఁగులు మొదలయినవాని పోషణకును, రాజ్యమునకును, పాముయొక్క పడిగెకును, దాని శరీరమునకును పేరు.

योगस्सन्नहने ध्याने युक्तौ सङ्गत्युपाययोः ॥३१॥
प्रयोगे भेषजे विस्रम्भादौ विस्रब्धघातिनि ।

యోగః–॥పు॥ ఇది కవచాదులకును, ధ్యానమునకును, కూర్చుటకును, కూటమికిని, ఉపాయమునకును, ప్రయోగించుటకును, ఔషధమునకును, నమ్మకము మొదలయినదానికిని, నమ్మినవాని జంపినవానికిని పేరు.

मार्गो मासे मृगमदेऽन्वेषणे पथि सौम्यभे ।।३२।।

మార్గః–॥పు॥ ఇది మార్గశీర్షమాసమునకును, కస్తూరికిని, వెదకుటకును, మార్గమునకును, మృగశీర్షానక్షత్రమునకును పేరు.

सर्गो निश्चयनिर्मोकस्वभावाध्यायसृष्टिषु ।
उत्साहत्यागयोश्चाथ त्यागो वर्जनदानयोः ।।३३।।

సర్గః–॥పు॥ ఇది నిశ్చయమునకును, విడుచుటకును స్వభావమునకును, అధ్యాయమునకును, సృష్టికిని ఉత్సాహమునకును, త్యాగమునకును పేరు.

త్యాగః–॥పు॥ ఇది విడుచుటకును, దానమునకును పేరు.

वेगाः प्रवाहकिंपाकजवाः स्वर्गः प्रियेऽपि च ।

వేగః–॥పు॥ ఇది ప్రవాహమునకును, కింపాకమను వృక్షమునకును, వేగమునకును పేరు.

స్వర్గః–॥పు॥ ఇది ఇష్టవస్తువునకును, అపిశబ్దముచేత స్వర్గమునకును పేరు.

शृङ्गी विषायां मीने च वृषभाख्यौषधे च ना ।।३४।।

శృఙ్గీ– ఇది అతివసకును, మత్స్యమునకును పేరైనపుడు ॥సీ॥ వృషభమను నౌషధమునకు పేరైనపుడు ॥పు॥ శృఙ్గిన్.

शृङ्गं विषाणे प्राधान्ये सानौ क्रीडाम्बुयन्त्रके ।
पर्वताग्रे च शार्ङ्गं तु चापकेशवचापयोः ।।३५।।

శృఙ్గమ్–॥న॥ కొమ్మునకును, ప్రభుత్వమునకును, కొండచరియకును, చిమ్మనగ్రోవికిని పేరు.

పర్వతశిఖరమునకును, చకారమువలన జీవకమను గ్రంథద్రవ్యమునకును పేరు. శార్ఙ్గమ్–॥న॥ ఇది ధనుస్సునకును, విష్ణుధనుస్సునకును పేరు.

लिङ्गं स्यात्साध्यगमके शेफचिह्नेशमूर्तिषु ।

లిఙ్గమ్–॥న॥ ఇది సాధ్యార్థమునకును, శిశ్నమునకును, గుఱుతునకును, శివమూర్తికిని పేరు. సాధ్యార్థమనఁగా 'పర్వతో వహ్నిమాన్' అను నీవాక్యమునందు

పర్వతమున నగ్ని సాధ్యార్థము ఆ పర్వతమునకుఁ బొగ గలిగియుండుట లింగము, ఈ తీరున దెలిసికొనునది.

भर्गश्शिवे तथा लोकेप्यागसी मन्तु किल्बिषे ।।३६।।

భర్గః-॥పు॥ ఇది శివునకును, లోకమునకును పేరు.

అగః(స్)-॥న॥ టది అపరాధమునకును, పాపమునకును పేరు.

भगश्श्रीकाममाहात्म्ययत्नैश्वर्यार्कमुक्तिषु ।
इच्छावीर्यतपःकीर्तिवैराग्यज्ञानकान्तिषु ।।३७।।

భగః-॥పు॥ ఇది సంపదకును, కోరికెకును, మాహాత్మ్యమునకును, ప్రయత్నమునకును, ఐశ్వర్యమునకును, సూర్యునికిని, ముక్తికిని, ఇచ్ఛకును, పరాక్రమమునకును, తపస్సునకును, కీర్తికిని, వైరాగ్యమునకును, జ్ఞానమునకును, కాంతికిని పేరు.

योनौ तु स्याद्भगं क्लीबे युगं हस्तचतुष्टये ।
युगले च कृतादौ च तथाद्यङ्गे तु ना युगः ।।३८।।

యోనికి పేరగునపుడు కూడా ॥న॥ యుగమ్- ఇది నాలుగుచేతుల ప్రమాణమునకును, జంటకును, కృతాదియుగములకును, పేరగునపుడు ॥న॥ కాడిమ్రాఁకునకు పేరగునపుడు ॥పు॥

दुर्गा तु गौर्यां काल्यां च दुर्गं तु नरके पुरे ।
शैलादिदुर्गमस्थाने त्रिषु त्वेष दुरासदे ।।३९।।

దుర్గా- ఇది గౌరికిని, కాళికాదేవికిని పేరగునపుడు ॥సీ॥ నరకమునకును, పట్టణమునకును, పర్వతము మొదలగు చొరగూడని ప్రదేశమునకును, పేరగునపుడు ॥న॥ పొందనశక్యమైనదానికి పేరగునపుడు ॥త్రి॥

मृगः पशौ कुरङ्गे च गजभेदे शशाङ्कभे ।
याचने मृगयायां च मृगी तु वनितान्तरे ।।४०।।

మృగః– ఇది పశువునకును, లేడికిని, ఏనుఁగజాతిభేదమునకును, మృగశీర్షా నక్షత్రమునకును, యాచించుటకును, వేఁటాడుటకును పేరగునపుడు ।।పు।। మఱియొక స్త్రీకి పేరగునపుడు ।।సీ।।

नागस्सर्पे गजे मेषे पुन्नागे नागकेसरे ।
देहान्तर्वायुभेदे च मुस्तके नागदन्तके ।।४१।।
गृहे श्रेष्ठेप्यथो नागं सीसे रङ्गे रसान्तरे ।

నాగః– ఇది సర్పమునకును, ఏనుఁగునకును, మేఁకకును, సురపొన్న చెట్టునకును, నాగకేసరమునకును, వాక్థానమందుండెడు వాయువునకును, తుంగ గడ్డకును, ఏనుఁగుదంతమునకును, గృహమునకును, ఉత్తరపదమైనప్పుడు, శ్రేష్ఠునికిని పేరయినపుడు ।।పు।। సీసమునకును, తగరమునకును, రసభేదమునకును పేరయినపుడు ।।న।।

सङ्गस्सम्मेलनेऽपि स्यात् भङ्गः खण्डे पराजये ।।४२।।
तरङ्गे रोगभेदे च भङ्गा तु शणसंज्ञिके ।
भङ्गः प्रकारे तुङ्गस्तु शैल पुन्नागयोः पुमान् ।।४३।।

సంగః–।।పు।। ఇది కలియుటకును, అపిశబ్దమువలన జక్కని నడకగలవానికిని పేరు. భంగః– ఇది తునకకును, పరాజయమునకును, అలకును, రోగభేదమునకును ప్రకారమునకును పేరగునపుడు ।।పు।। గిలకచెట్టునకు పేరగునపుడు ।।సీ।।

తుంగః–।।పు।। ఇది పర్వతమునకును, సురపొన్నచెట్టునకును పేరు.

त्रिषून्नतेऽथ व्यङ्गो ना भेके हीनाङ्गके त्रिषु ।

ఇది ఉన్నతమునకును పేరగునపుడు ।।త్రి।।

వ్యంగః– ఇది కప్పకు పేరగునపుడు ।।పు।। అందహీనునికి పేరగునపుడు ।।త్రి।।

अङ्गम् गात्रान्तिकोपायप्रतीकेष्वप्रधानके ।।४४।।
देशभेदे तु पुंसि स्यादङ्गेत्यामन्त्रणेऽव्ययम् ।

అంగమ్– ఇది శరీరమునకును, సమీపమునకును, ఉపాయమునకును, అవయవమునకును, అప్రధానమునకును పేరగునపుడు ॥న॥ దేశమునకు పేరగునపుడు ॥పు॥ సంబోధనమునందు ‘అంగ’ అని యవ్యయము.

वङ्गौ तु पिङ्गवृन्ताकौ वङ्गं सीनकरङ्गयोः ॥४५॥

వంగః– ఇది కోకిలమునకును, వాఁకుడుచెట్టునకును పేరగునపుడు ॥పు॥ సీసమునకును, తగరమునకును పేరగునపుడు ॥న॥

भृङ्गस्त्वलिनि धूम्याटे षिङ्गे भृङ्गन्तु कुन्तले ।

భృంగః– ఇది తుమ్మెదకును, కూఁకటిమూఁగ యనుపక్షికిని, విటునికిని పేరగునపుడు ॥పు॥ వెంట్రుకలకు పేరగునపుడు ॥న॥

रङ्गं त्रपुणि रङ्गो वा रागे नृत्तस्थले रणे ॥४६॥

రంగం – ఇది తగరమునకు పేరగునపుడు ॥న॥ ప్రేమకును, నాట్యస్థలమునకును, యుద్ధమునకును పేరగునపుడు ॥పు॥

इति गान्ताः ॥ గాంతపదవర్గము ముగిసెను.

* * *

अर्घः पूजाविधौ मूल्ये दुःखैनोव्यसनेष्वघम् ।

అర్ఘః–॥పు॥ ఇది పూజకును, వెలకును పేరు.

అఘం–॥న॥ ఇది దుఃఖమునకును, పాపమునకును, ద్యూతము మొదలగు వ్యసనములకును పేరు.

इच्छाप्रशंसयोश्श्लाघाभे मघा भेषजे मघी ॥४७॥

శ్లాఘా–॥సీ॥ ఇది ఇచ్ఛకును, పొగడుటకును పేరు.

మఘా– ఇది నక్షత్రమునకుఁ బేరగునపుడు ॥సీ॥ ఔషధమునకు బేరగునపుడు ॥పు॥ మఘి ॥న॥

मोघा स्त्री पाटलायां स्यात्त्रिषु निष्फलदीनयोः ।

మోఘా- ఇది కలిగొట్టుచెట్టునకుఁ బేరగునపుడు ॥స్త్రీ॥ వ్యర్థమైనవానికిని, దీనమైనవానికిని పేరగునపుడు ॥త్రి॥

अगुरुक्षिप्रनिस्सारमनोज्ञेषु लघुस्त्रिषु ॥४८॥

లఘుః-॥త్రి॥ ఇది బరువులేనిదానికిని, శీఘ్రమైనదానికిని, సారము లేనిదానికిని, అందమైనదానికిని పేరు.

इति घान्ताः ॥ ఘాంతపదవర్గము ముగిసెను.

क्रौञ्चो द्वीपे खगे शैले पिचुस्स्थूले सुरान्तरे ।
कुष्ठरोगेऽपि काचस्तु शिक्यमृद्भेददृग्रुजः ॥४९॥

క్రౌంచః-॥పు॥ ఇది క్రౌంచమను ద్వీపమునకును, కొంగకును, క్రౌంచపర్వతమునకును పేరు.

పిచుః-॥పు॥ ఇది బలిసినవానికిని, పిచుఁడను రాక్షసునికిని, కుష్ఠరోగమునకును పేరు.

కాచః-॥పు॥ ఇది ఉట్టికిని, గాజుపెంకునకును, కంటిరోగమునకును పేరు.

अर्चापूजाप्रतिमयोश्चर्चालेपनचिन्तयोः ।

అర్చా-॥స్త్రీ॥ ఇది పూజకును, ప్రతిమకును పేరు.

చర్చా-॥స్త్రీ॥ ఇది గంధాదులయొక్క పూఁతకును, శాస్త్రాది విచారమునకును పేరు.

रुचिस्तु किरणे कान्तावभिषङ्गाभिलाषयोः ॥५०॥

రుచిః-॥స్త్రీ॥ ఇది కిరణమునకును, కాంతికిని, అత్యాసక్తికిని, ఇచ్ఛకును పేరు.

सूचिस्सुरतभेदेऽभिनये वयनसाधने ।

సూచిః-॥స్త్రీ॥ ఇది సురతభేదమునకును, అభినయమునకును, సూదికిని పేరు.

वीचिः कुन्तलवक्रत्वे स्वल्पे पङ्क्तितरङ्गयोः ।।५१।।

వీచిః-।।సీ।। ఇది వెంట్రుకలు వక్రములైయుండుటకును, స్వల్పమునకును, వరుసకును, అలలకును పేరు.

काञ्चीपुरीमेखलयोर्नीचःखर्वेऽधमे त्रिषु ।

కాఞ్చీ-।।సీ।। ఇది కాంచీపట్టణమునకును, మొల నూలునకును పేరు.

నీచః-।।త్రి।। ఇది పొట్టివానికిని, అధమునికిని పేరు.

वर्चांसि ज्वाल विड्भासशोचिश्शुद्धि शुगंशुषु ।।५२।।

వర్చః(స్)-।।న।। ఇది అగ్నిజ్వాలకును, విష్ఠకును, కాంతికిని పేరు. శోచిః-।।స్।।-।।న।। ఇది శుద్ధికిని, దుఃఖమునకును, కిరణమునకును పేరు.

कदल्यां शाल्मलौ मोचा पुंस्ययं शिग्नुपादपे ।

మోచా - ఇది అరఁటిచెట్టునకును, బూరుగచెట్టునకును పేరయినపుడు ।।సీ।। మునగచెట్టునకును పేరగునపుడు ।।పు।।

शुचिर्ना शुक्रशृङ्गारचन्द्राषाढहराग्निषु ।।५३।।
उपदा शुद्धसचिवे ग्रीष्मे श्वेतगुणे रवौ ।
अयं तु श्वेतगुणिनि शुद्धेऽनुपहते त्रिषु ।।५४।।

శుచిః-।।పు।। ఇది శుక్రునికిని, శృంగారరసమునకును, చంద్రునికిని, ఆషాఢమాసమునకును, శివునికిని, అగ్నికిని, మోసపోని మంత్రికిని, గ్రీష్మర్తువునకును, తెలుపు గుణమునకును పేరు. ఈశుచిశబ్దము తెల్లగుణము గలదానికిని, పరిశుద్ధమైనదానికిని, కొట్టఁబడనిదానికిని పేరగునపుడు ।।త్రి।।

स्त्रीत्रोटौ चञ्चुरे रण्डे ना कूर्चस्त्वस्त्रियां कुशे ।
श्मश्रुकैतवपीठेषु भ्रुवोर्मध्ये विकत्थने ।।५५।।

చంచుః- ఇది పక్షులముక్కుకును పేరగునపుడు ।।సీ।। ఆముదపుచెట్టునకును పేరగునపుడు ।।పు।।

కూర్చః-॥పు॥ ఇది దర్భకును, గడ్డముమీసములకును, దౌష్ట్యమునకును, పీఠమునకును, కనుబొమల నడిమికిని తెలిసితెలియక కూయుటకును పేరు.

कचश्शुष्के व्रणे बन्धे केशे सूनौ बृहस्पतेः ।
कचा करिण्यामर्चिस्तु न पुमान् ज्वालरोचिषोः ।।५६।।

కచః- ఇది ఎండినదానికిని, వ్రణమునకును, కట్టుటకును, వెండ్రుకలకును, బృహస్పతికుమారునికిని పేరగునపుడు ॥పు॥ ఆఁడయేనుఁగునకు పేరగునపుడు ॥సీ॥ అర్చిః(స్)-॥న॥ ఇవి అగ్నిజ్వాలకును, కాంతికిని పేరు.

इति चान्ताः ।। చాంతపదవర్గము ముగిసెను.

कच्छो गुह्याम्बरप्रान्ते पार्श्वे कूपस्थले तटे ।

కచ్ఛః-॥పు॥ ఇది స్త్రీపురుషుల వస్త్రమును గట్టిపెట్టు కౌపీనము తుదకును, పార్శ్వమునకును, బావిగట్టునకును, ఉదకముతోఁజేరిన ప్రవాహప్రదేశమునకును పేరు.

गुच्छस्तु स्तबके स्तम्भे हारभेदकलापयोः ।।५७।।

గుచ్ఛః-॥పు॥ ఇది పూగుత్తికిని, స్తంభమునకును, ముప్పదిరెండు ముత్యములు గల హారమునకును, పింఛమునకును పేరు.

पिच्छा शाल्मलिनिर्यासे मन्देऽश्वचरणामये ।

పిచ్ఛా-॥సీ॥ ఇది బూరుగబంకకును, నిర్భాగ్యునికిని, గుఱ్ఱములకాళ్ళకు వచ్చు రోగమునకును పేరు.

पिच्छं खगच्छदे बर्हे तुच्छं दुःखे नपुंसकम् ।।५८।।
शून्ये त्रिष्वथ पुच्छोऽस्त्रीपश्चाद्भागेऽपि वालधौ ।

పిచ్ఛమ్-॥న॥ ఇది పక్షి రెక్కలకును, నెమలి పింఛమునకును పేరు.

తుచ్ఛమ్ - ఇది దుఃఖమునకుఁ బేరగునపుడు ॥న॥ అభావమునకు పేరగునపుడు ॥త్రి॥

పుచ్ఛః-॥పు॥ ఇది వెనుక ప్రక్కకును, తోఁకకును పేరు.

त्रिष्वच्छो निर्मले ना तु भल्लूके स्फटिकेऽव्ययम् ॥५९॥

అచ్ఛః - ఇది నిర్మలమైనదానికి పేరగునపుడు ॥త్రి॥ ఎలుఁగు గొడ్డునకును, స్ఫటికమునకును పేరగునపుడు ॥పు॥

इति छान्ताः ॥ ఛాంతపదవర్గము ముగిసెను.

* * *

मासोत्साह बलेषूर्जोव्याजश्शाठ्यापदेशयोः ।

ఊర్జః-॥పు॥ ఇది కార్తికమాసమునకును, ఉత్సాహమునకును, బలమునకును పేరు. వ్యాజః-॥పు॥ ఇది దుష్టభావమునకు, వ్యాజమునకును పేరు.

कुजा द्रु नरकाङ्गारा व्रजा गोष्ठाध्वसञ्चयाः ॥६०॥

కుజః-॥పు॥ ఇది వృక్షమునకును, నరకాసురునకును, అంగారకునికిని పేరు.

వ్రజః-॥పు॥ ఇది పశువులదొడ్డికిని, మార్గమునకును, గుంపునకును పేరు.

राजा नृपे तालभेदे पतौ क्षत्रियचन्द्रयोः ।

రాజా(న్)-॥పు॥ ఇది రాజునకును, తాటిచెట్టునకును, పెనిమిటికిని, క్షత్రియునికిని, చంద్రునికిని పేరు.

वाजीखगशराश्वेषु वाजः पक्षे जवे स्वने ॥६१॥

వాజీ(న్)॥పు॥ ఇది పక్షికిని, బాణమునకును, గుఱ్ఱమునకును పేరు.

వాజః-॥పు॥ ఇది ఱెక్కలకును, వేగమునకును, ధ్వనికిని పేరు.

प्रजा सन्तानजनयोस्स्याद्रुजा रोगभङ्गयोः ।

ప్రజా॥స్త్రీ॥ ఇది సంతానమునకును, జనమునకును పేరు.

రుజా॥స్త్రీ॥ ఇది రోగమునకును, భంగమునకును పేరు.

राजिः पङ्क्तौ च रेखायामाजिर्युद्धे समस्थले ।।६२।।

రాజిః–॥సీ॥ ఇది పంక్తికిని, రేఖకును పేరు.

ఆజిః–॥పు॥ ఇది యుద్ధమునకును, సమరభూమికిని పేరు.

खर्जू कीटविशेषे स्यात्कण्ड्वां खर्जूरिकाद्रुमे ।

ఖర్జూ–॥సీ॥ ఇది పురుగునకును, దురదకును, ఖర్జూరవృక్షమునకును పేరు.

कूजा कलध्वनौ काके बिम्बवाद्यविशेषयोः ।।६३।।

కూజా –॥సీ॥ ఇది మధురధ్వనికిని, కాకికిని, బింబమునకును, వాద్యభేదమునకును పేరు.

**बीजं रेतसि तत्वेऽन्ने हेतावङ्कुरकारणे ।
बीजश्शब्दगुणे ज्ञाने बले गर्वप्रकाशयोः ।।६४।।**

బీజమ్– ఇది రేతస్సునకును,యధార్థమునకును, అన్నమునకును, హేతువునకును, విత్తనమునకును పేరైనపుడు ॥న॥ శబ్దగుణమునకును, జ్ఞానమునకును, బలమునకును, గర్వమునకును, ప్రకాశమునకును పేరగునపుడు ॥పు॥

**तेजो बले प्रतापेऽग्नौ त्रिषु वेतस्यथो रजः ।
गुणे रेणावार्तवेऽथ द्विजो विप्रे खगे रदे ।।६५।।**

తేజః(స్)– ఇది బలమునకును, ప్రతాపమునకును, అగ్నికిని, కాంతికిని, ప్రబ్బలిచెట్టునకును పేరు.

రజః (స్)–॥న॥ ఇది రజోగుణమునకును, ధూళికిని, ముట్టు నెత్తురునకును పేరు.

ద్విజః– ఇది బ్రాహ్మణునికిని, పక్షికిని, దంతమునకును పేరగునపుడు॥పు॥

**द्विजा भारी रेणुकयोस्स्वजो ना स्वेदपुत्रयोः ।
नपुंसकं शोणितेऽथ बाहौ पाणौ भुजाद्वयोः ।।६६।।**

భారంగికిని, తక్కోలమునకును పేరగునపుడు ॥సీ॥

స్వజః- ఇది చెమటకును, పుత్రునికిని, పేరైనపుడు ॥పు॥ నెత్తురుకును పేరగునపుడు ॥న॥

భుజా-॥స్త్రీ॥ ఇది భుజమునకును, హస్తమునకును పేరు.

पीयूषपद्मयोः कञ्जं कञ्जो मूर्धनि वेधसि ।

కఞ్జమ్ - ఇది అమృతమునకును, కమలమునకును పేరగునపుడు ॥న॥ శిరస్సునకును, బ్రహ్మకును పేరగునపుడు ॥పు॥

कुञ्जोऽस्त्री दन्तिनां दन्ते निकुञ्जे कानने हनौ ॥६७॥

కుఞ్జమ్-॥పు్న॥ ఇది ఏనుఁగుల దంతములకును, పొదరిండ్లకును, అడవికిని, చెక్కిలికిని పేరు.

गञ्जा खन्यां सुरागेहे भाण्डे गारे तु पुंस्ययम् ।

గఞ్జా- ఇది లోహరత్నాదులుపుట్టు గనికిని, కల్లంగడికిని, కుండకును పేరైనపుడు ॥స్త్రీ॥ గృహమునకును పేరగునపుడు ॥పు॥

लवणाम्बुजयोरब्जं क्लीबे शङ्खे तु पुंसि वा ॥६८॥
पुंस्येव निचुले शीतरश्मौ धन्वन्तरावपि ।

అబ్జమ్ - ఇది ఉప్పునకును, కమలమునకును పేరగునపుడు ॥న॥ శంఖమునకు పేరగునపుడు ॥పు్న॥ గన్నేరుచెట్టునకును, చంద్రునికిని, ధన్వంతరికిని పేరగునపుడు ॥పు॥

पताकाचिह्नखट्वाङ्गमीध्रेषु ध्वजमस्त्रियाम् ॥६९॥

ధ్వజమ్ - ॥పు్న॥ ఇది టెక్కెమునకును, గుఱుతునకును, ఖట్వాంగమను నాయుధమునకును, శిశ్నమునకును పేరు.

कुब्जाधोमुखयोर्न्युब्जस्त्रीषु रोगान्तरे तु वा ।

న్యుబ్జః - ఇది మరుగుజ్జువానికిని, తలవంచుకొనినవానికిని పేరగునపుడు ॥త్రి॥ రోగభేదమునకును పేరగునపుడు ॥పు॥

अजश्शम्भौ विष्णुधात्रोः कामे छागे रघोस्सुते ।।७०।।

అజః ఇది శివవిష్ణుబ్రహ్మలకును, మన్మథునికిని, మేఁకకును, రఘుమహారాజు కొడుకునకును పేరగునపుడు ॥పు॥

त्रिषुत्वनादौ पिञ्जं तु बले क्लीबं वधे पुमान् ।
हरिद्रा तूलयोस्स्त्री स्यादाकुले त्वभिधेयवत् ।।७१।।

మొదలులేని వానికి పేరగునపుడు ॥త్రి॥

పింజమ్- ఇది బలమునకు పేరగునపుడు ॥న॥ వధకు పేరగునపుడు ॥పు॥ పసుపునకును, ప్రత్తికిని పేరగునపుడు ॥సీ॥ తొట్రుపాటుగలదానికి పేరగునపుడు విశేష్యలింగముగలదియగును.

अथोत्तमे त्रिष्ववक्रेऽप्युत्पत्तिरहिते ऋजुः ।

ఋజుః-॥త్రి॥ ఇది శ్రేష్ఠునికిని, వక్రముకానిదానికిని, పుట్టుకలేనిదానికిని పేరు.

सज्ञौ संभृतसन्नद्धौ निजौ स्वीयाविनाशिनौ ।।७२।।

సజ్జః-॥పు॥ ఇది నిండినదానికిని, యత్నపడువానికిని పేరు.

నిజః-॥పు॥ ఇది తనదానికిని, నశింపనిదానికిని పేరు.

इति जान्ताः ।। జాంతపదవర్గము ముగిసెను.

जंझा ध्वनिविशेषे स्यादप्यसूक्ष्माम्बुवर्षणे ।

జంఝా-॥సీ॥ ఇది ధ్వని విశేషమునకును, సూక్ష్మముకానిదానికిని, ఉదకము వర్షించుటకును పేరు.

इति झान्ताः ।। ఝాంతపదవర్గము ముగిసెను.

संज्ञा नाम्न्यर्कजायायां चैतन्येप्यर्थसूचने ।।७३।।

సంజ్ఞా-॥సీ॥ ఇది నామధేయమునకును, సూర్యునిభార్యకును, తెలివికిని, అర్థసూచనకును పేరు.

प्रज्ञाधियत्रिष्वभिज्ञे त्रिष्वज्ञो जडमूर्खयोः ।

ప్రజ్ఞా- ఇది బుద్ధికి పేరగునపుడు ॥సీ॥ వివేకికి పేరగునపుడు ॥త్రి॥

అజ్ఞః-॥త్రి॥ ఇది తెలివిలేనివానికిని, తెలియఁజెప్పిన వినని వానికిని పేరు.

प्राज्ञी विदुष्यां प्राज्ञा तु प्रज्ञावत्यां त्वयं त्रिषु ।।७४।।

ప్రాజ్ఞీ-॥సీ॥ ఇది విద్వాంసుని భార్యకు పేరు.

ప్రాజ్ఞా- ఇది బుద్ధిగలదానికి పేరగునపుడు ॥త్రి॥

इति ञान्ताः ।। ఞాంతపదవర్గము ముగిసెను.

वटौ ललाटन्यग्रोधौ प्रियालु वसने पटौ ।

వటః -॥పు॥ ఇది నొసటికిని, మఱ్ఱిచెట్టునకును పేరు.

పటః -॥పు॥ ఇది వృక్షవిశేషమునకును, వస్త్రమునకును పేరు.

त्वष्टारौ देवशिल्प्यर्कौ नटौ नर्तनशोणकौ ।।७५।।

త్వష్టా-॥ఋ-పు॥ ఇది దేవశిల్పికిని, సూర్యునికిని పేరు.

నటః-॥పు॥ ఇది నట్టువవానికిని, దుండిగపుమ్రాఁకునకును పేరు.

विटस्स्याल्लवणे षिद्गे मूषके खदिरे गिरौ ।

విటః-॥పు॥ ఇది ఉప్పునకును, విటునికిని, ఎలుకకును, చండ్రమ్రానికిని, కొండకును పేరు.

सृष्टि स्वभावे निर्माणे स्यात्पुष्टिर्वृद्धिपोषयोः ।।७६।।

సృష్టిః-॥సీ॥ ఇది స్వభావమునకును, సృజించుటకును పేరు.

పుష్టిః - ఇది వృద్ధికిని, పోషించుటకును పేరు.

व्युष्टी फले समृद्धौ स्याद्दृष्टिर्धीदर्शनाक्षिषु ।

వ్యుష్టీ –॥సీ॥ ఇది ఫలమునకును, సమృద్ధికిని పేరు.

దృష్టిః-॥సీ॥ ఇది బుద్ధికిని, చూపునకును, కంటికిని పేరు.

यष्टिर्दण्डे हारभेदे मधुकेप्यायुधान्तरे ॥౭౭॥

యష్టిః-॥సీ॥ ఇది కఱ్ఱకును, హార విశేషమునకును, అతిమధురమునకును, ఆయుధ భేదమునకును పేరు.

दिष्टिर्ध्यानसुखानन्दपरिणामेष्वथो जटा ।
मांस्यां मूले लग्नकचे विष्टिर्नरकपातने ॥౭౮॥
बलात्कारे च भद्राख्यकरणे कर्मवेतने ।

దిష్టిః-॥సీ॥ ఇది ధ్యానమునకును, సుఖమునకును, సంతోషమునకును, స్వభావమును వదిలి మరియొక గుణమును బొందుటకును పేరు.

జటా-॥సీ॥ ఇది జటామాంసికిని, వేరునకును, వెంద్రుకల జడకును పేరు. మూలమనఁగా చెట్టుయొక్కయూడ యనికొందరందురు.

విష్టిః-॥సీ॥ ఇది నరకమునఁబడుటకును, బలాత్కారమునకును, భద్రకరణమునకును, కూలికిని పేరు.

सटा जटाकेसरयोर्घोण्टाबदरपूगयोः ॥౭౯॥

సటా-॥సీ॥ ఇది జడకును, ఆకరుపూలకును పేరు.

ఘోంటా-॥సీ॥ ఇది రేఁగుచెట్టునకును, పోఁకచెట్టునకును పేరు.

कोटिः प्रकर्षचापाग्र सङ्ख्या पक्षान्तराश्रिषु ।

కోటిః-॥సీ॥ ఇది అతిశయమునకును, వింటికొనకును, లెక్కకును, పక్షాంతరమునకును, అంచునకును పేరు.

तृटिस्स्यात्संशये लेशे सूक्ष्मेलाकालमानयोः ॥౮౦॥

త్రుటిః-॥పు॥ ఇది సంశయమునకును, లేశమునకును, అల్పభూమికిని, కాలప్రమాణమునకును పేరు.

त्रोटिश्चञ्चौ कट्फले च वाद्ये काललवे त्रुटिः ।

త్రోటిః–॥సీ॥ ఇది పక్షుల ముక్కునకును, గుమ్మడిచెట్టునకును పేరు.

త్రుటిః–॥సీ॥ ఇది వాద్యమునకును, కాలలేశమునకును పేరు.

रेटिर्वह्नेश्च रटितं वाणी चासङ्गतोत्कटा ॥८१॥

రేటిః–॥సీ॥ ఇది అగ్నియందు బుట్టుధ్వనికిని, ఒకదానితోఁజేరక మిక్కిలి విస్తారమయిన వాక్కునకును పేరు.

पट्टिर्ललाटभूषायामपि लाक्षाप्रसादने ।

పట్టిః–॥సీ॥ ఇది నొసటఁగట్టు సొమ్మునకును, ఎఱ్ఱలొద్దుగు చెట్టునకును పేరు.

यागेच्छादानदेवार्चास्विष्टिः सृष्ट्यादयस्त्रिषु ॥८२॥

ఇష్టిః–॥సీ॥ ఇది యాగమునకును, ఇచ్ఛకును, దానమునకును, దేవపూజకును పేరు. సృష్టిశబ్దము మొదలు ఈ 17 శబ్దములును త్రిలింగములు.

व्युष्टं प्रभातदिवसफलपर्युषितेष्वपि ।

వ్యుష్టమ్–॥న॥ ఇది ప్రాతఃకాలమునకును, దినమునకును, ఫలమునకును, చల్దికిని పేరు.

रिष्टं स्यादशुभक्षेमनाशनिस्त्रिंशपाप्मसु ॥८३॥

రిష్టమ్–॥న॥ ఇది అశుభమునకును, క్షేమమునకును, నాశమునకును, కత్తికిని, పాపమునకును పేరు.

कूटोऽस्त्री गिरिसृङ्गे यन्त्रे राशावयोघने व्याजे ।
अनृते मायायामपि सीराङ्गे निश्चले च पापे च ॥८४॥

కూటః–॥ప్ను॥ ఇది పర్వతశిఖరమునకును, మృగాదుల హింసించునట్టి యురులు మొదలయిన సాధనములకును, రాశికిని, సమ్మెటకును, కపటమునకును, బొంకునకును, ఇంద్రజాలము మొదలగు మాయలకును, నాఁగేటికఱ్ఱునకును, కదలని యాకాశము మొదలయినవానికిని, పాపమునకును పేరు.

खेटः कफकुत्सितयोर्ग्रामे फले गुडविकारे च ।

ఖేటః –।।పు।। ఇది కఫమునకును, కుత్సితమునకును, గ్రామమునకును, డాలునకును, బెల్లముయొక్క వికారమునకును పేరు.

श्रोण्यां भृशे कलिङ्गे गजगण्डे शपथे शवे च कटः ।।८५।।

కటః–।।పు।। ఇది పిరుఁదునకును, ఎక్కువకును, కూఁకటి మూఁగయను పక్షికిని, ఏనుఁగు గండస్థలమునకును, ఒట్టునకును, శవమునకును పేరు.

कटुस्तिक्तरसे क्षाररसे ना तद्वति त्रिषु ।
सुगन्धिमत्पराकार्याप्रियतीक्ष्णेष्वपि त्रिषु ।।८६।।
कटुस्स्त्रीकटुरोहिण्यां दूषणे तु नपुंसकम् ।

కటుః– ఇది చేదునకును, ఉప్పదైన రసమునకును, ఒట్టునకును, ।।పు।। ఆ చేఁదు నుప్పనయుఁగల వస్తువులకుఁ బేరగునపుడు ।।త్రి।। పరిమళముగలదానికిని, పరులసంపదనోర్వమికిని, అకార్యమునకును, అనిష్టమునకును, తీక్ష్ణమునకును పేరగునపుడు ।।త్రి।। కటుకరోహిణికిఁ బేరగునపుడు ।।సీ।। దూషించుటకు పేరగునపుడు ।।న।।

घटः कुम्भे समाधौ च घटा तु गजसंहतौ ।।८७।।
घटनायाञ्च गोष्ठ्याञ्च कुटस्तु घटवेश्मनोः ।

ఘటః– ఇది కడవకును, సమాధికాని పేరగునపుడు ।।పు।। ఏనుఁగు గుంపునకును, కూర్చుటకును, సభకును పేరగునపుడు ।।సీ।।

కుటః–।।పు।। ఇది కడపకును, గృహమునకును పేరు.

कुटिस्स्त्री स्यात्कुम्भदास्यामल्पवेश्मनि चापि सा ।।८८।।

కుటిః–।।సీ।। ఇది నీళ్లుమోయు బానిసెకును, గుడిసెకును నామధేయములు.

अट्टस्त्वट्टालके पूरे भृशशुष्केऽव्ययं त्रिषु ।
अट्टं त्वन्नेऽथ कृष्टिस्स्त्री कर्षणे कोविदे तु ना ।।८९।।

అట్టః– ఇది బురుజుమీఁదనయినను, వాఁకిటిమంటపముమీఁదనయినను,

యుద్ధముచేయుటకై కట్టిన యింటికిని, ప్రవాహమునకును, మిక్కిలి యెండినవానికిని పేరగునపుడు ॥త్రి॥ అన్నమునకు పేరగునపుడు ॥న॥

కృష్టిః – ఇది దున్నుటకు పేరగునపుడు ॥సీ॥ పండితునికి పేరగునపుడు॥పు॥

एकवार प्रसूता गौर्घृष्टिस्स्त्री सूकरे तु ना ।

ఘృష్టిః– ఇది ఒకతూరి యీనినయావునకు పేరగునపుడు ॥సీ॥ పందికి పేరగునపుడు.

दिष्टं दैवपरीणामानन्देषु समये तु ना ॥१०॥

దిష్టమ్– ఇది దైవమునకును, పరిపక్వమునకును, సంతోషమునకును పేరగునపుడు ॥న॥ కాలమునకు పేరగునపుడు ॥పు॥

अथ त्रिषु पटुस्तीक्ष्णे निरोगे निपुणेऽपि च ।

పటుః– ॥త్రి॥ ఇది తీక్ష్ణమయినదానికిని, రోగములేనిదానికిని, సమర్థమయినదానికిని పేరు.

तटे तीरभृगू सृष्टास्त्यक्तनिश्चितनिर्मिताः ॥११॥

తటమ్–॥త్రి॥ ఇది గట్టునకును, కొండచఱియకును పేరు.

సృష్టః–॥పు॥ ఇది విడువఁబడినదానికిని, నిశ్చయింపఁబడినదానికిని, చేయఁబడినదానికిని పేరు.

इष्टमाशंसिते दत्ते हुतपूजितयोरपि ।

ఇష్టమ్–॥న॥ ఇది చెప్పఁబడినదానికిని, ఇయ్యఁబడినదానికిని, హోమము చేయఁబడినదానికిని, పూజింపఁబడినదానికిని పేరు.

म्लिष्टौ म्लानास्पष्टवाचौ व्यक्तसम्फुल्लयोस्स्फुटः ॥१२॥

మ్లిష్టః–॥పు॥ ఇది వాడినదానికిని, స్ఫుటముకాని మాటకును పేరు.

స్ఫుటః–॥పు॥ ఇది ప్రకాశమైనదానికిని, వికసించినదానికిని పేరు.

इति टान्ताः ॥ టాంతపదవర్గము ముగిసెను.

कण्ठो वाचकशब्दे स्यात्सन्निधाने गले ध्वनौ ।

కంఠః-॥పు॥ ఇది అర్థముగల శబ్దమునకును, సమీపమునకును, కంఠమునకును, ధ్వనికిని పేరు.

निष्ठा तु नाशे निष्पत्तावन्ते तात्पर्ययाच्ञयोः ॥१३॥

నిష్ఠాః-॥సీ॥ ఇది నాశమునకును, కలుగుటకును, తుదకును, తాత్పర్యమునకును, యాచనకును పేరు.

पृष्ठं चरममात्रे च वपुषश्चरमे च तत् ।

పృష్ఠమ్-॥న॥ ఇది తుదకును, శరీరముయొక్క వెనుకప్రక్కకును పేరు.

ज्येष्ठा त्वलक्ष्मी नक्षत्रगृहगोधासु मासि ना ॥१४॥

జ్యేష్ఠా- ఇది అలక్ష్మికిని, జ్యేష్ఠానక్షత్రమునకును, బల్లికిని పేరగునపుడు ॥సీ॥ జ్యేష్ఠమాసమునకు పేరగునపుడు ॥పు॥

अयं वृद्धतमश्रेष्ठपूर्वजेषु त्रिलिङ्गकः ।

ఈ జ్యేష్ఠ శబ్దము మిక్కిలి ముసలివానికిని, శ్రేష్ఠునికిని, అన్నకును పేరగునపుడు ॥త్రి॥

सभासल्लापयोर्गोष्ठी गोष्ठं गोस्थानके भवेत् ॥१५॥

గోష్ఠీ- ఇది సభకును, ఏకాంతమున మాటలాడుటకును పేరగునపుడు ॥సీ॥ ఆవులదొడ్డికి పేరగునపుడు (గోష్ఠ) ॥న॥

श्रेष्ठो ना धनदे वर्ये त्रिषु काष्ठं च दारुणि ।

శ్రేష్ఠః- ఇది కుబేరునికిని పేరగునపుడు ॥పు॥ శ్రేష్ఠమైనదానికి పేరగునపుడు ॥త్రి॥ కాష్ఠమ్- ఇది కొయ్యకు పేరగునపుడు ॥న॥

काष्ठा दर्व्यां कालभेदे प्रकर्षे दिशि साम्नि च ॥१६॥

కొయ్యతెడ్డునకును, కాలభేదమునకును, అతిశయమునకును, దిక్కునకును, సామవేదమునకును బేరగునపుడు ॥సీ॥

कुक्षेरन्तर्गृहस्यान्तः कुसूले कोष्ठमस्त्रियाम् ।

కోష్ఠమ్-॥ప్న॥ ఇది లోనికడుపునకును, లోయింటికిని, గాదెకును పేరు.

पाठो ना पठने पाठा विद्धकर्ण्यामधौ मधे ॥१७॥

పాఠః- ఇది పఠించుటకుఁ బేరగునపుడు ॥పు॥ అగరుశొంఠికి పేరగునపుడు ॥స్త్రీ॥

गदे च कुष्ठमस्त्री स्यात्प्रेष्ठस्त्रिष्वग्रगे वरे ।

కుష్ఠమ్-॥ప్న॥ ఇది చెంగల్వకోష్ఠునకును, కుష్ఠ వ్యాధికిని పేరు.

ప్రేష్ఠః- ॥త్రి॥ ఇది మొదటివానికిని, శ్రేష్ఠునికిని పేరు.

कुण्ठस्स्यादकृतोद्वाहे खर्वेप्यनिशितायुधे ॥१८॥

కుంఠః-॥పు॥ ఇది వివాహముచేసుకొనినవానికిని, పొట్టివానికిని, వాడిలేని యాయుధముగలవానికిని, అపిశబ్దమువలన కార్యములయందు మందుఁడగు వానికిని పేరు.

इति ठान्ताः ॥ ఠాంత పదవర్గము ముగిసెను.

गण्डो व्रणे कपोले पिटके गर्वे मृगान्तरे योगे ।
मूलादिदुष्टभागे हयभूषणे बुद्बुदेऽप्युपाये च ॥१९॥

గండః-॥పు॥ ఇది వ్రణమునకును, చెక్కిలికిని, బొబ్బలకును, గర్వమునకును, ఖడ్గమృగమునకును, గండనామయోగమునకును, గండదోషమునకును, గుఱ్ఱపు సొమ్ములకును, నీరుబొబ్బలకును, ఉపాయమునకును పేరు. అపిశబ్దమువలన గండశిలకును పేరు.

दण्डी द्वार्थ्से यमे पिण्डस्थगने तिलकल्कके ।

దండీ(న్)-॥పు॥ ఇది ద్వారపాలకునికిని, యమునికిని, పిండమునంటిన రోగమునకును, గానుగపిండికిని బేరు.

चोडौ कञ्चुलिकादेशौ व्याडौ हिंस्रपशूरगौ ॥१००॥

చోడః-॥పు॥ ఇది రవికెకును, ఆజ్ఞకును బేరు.

వ్యాడః-॥పు॥ ఇది హింసించు దుష్టపశువునకును, సర్పమునకును పేరు.

पीडा व्यथाकरुणयोश्शिरोमल्यापगर्वयोः ।

పీడా-॥సీ॥ ఇది బాధకును, దయకును, శిరస్సునఁ జుట్టు పుష్పమాలికకును, గర్వములేనివానికిని పేరు.

नाडी नालघटीदूर्वाव्रणेष्वङ्गसिरासु च ॥१०१॥

నాడీ - ॥సీ॥ ఇది పయిరుకాఁడకును, కడవకును, దూర్వకును, నారికురుపునకును, శరీరమునఁబుట్టిన నరములకును పేరు.

इडा वाग्गो द्यु भूनाड्च इडा स्याद्बुधपत्न्यपि ।

ఇడాః-॥సీ॥ ఇది వాక్కునకును, గోవునకును, స్వర్గమునకును, భూమికిని, ప్రేవులకును, బుధుని భార్యకును పేరు.

शुण्डा करिकरे मध्ये नलिन्यां वारयोषिति ॥१०२॥

శుండా-॥సీ॥ ఇది ఏనుఁగుతొండమునకును, మధ్యభాగమునకును, తామర కొలనుకును, వేశ్యకును పేరు.

गतभर्तृकनारी तु रण्डा मूषकपर्ण्यपि ।

రండా - ॥సీ॥ ఇది పెనిమిటి చచ్చిన స్త్రీకిని, ఎలుకచెవి చెట్టునకును బేరు

अण्डं मुष्के विहङ्गादिकोशे भाण्डं तु मार्जने ॥१०३॥
वणिङ्मूलधनेऽमत्रे भूषणे चाश्वभूषणे ।

అండమ్ - ॥న॥ ఇది వృషణమునకును, పక్షులు మొదలయినవాని గ్రుడ్డునకును బేరు.

భాండః - ॥న॥ ఇది మద్దెలకుండకును, వర్తకము చేయుటకైయుంచిన మొదటిసొమ్మునకును, పాత్రమునకును, భూషణమునకును, గుఱ్ఱపుసొమ్మునకును బేరు.

पाण्डुर्नृपे गदे श्वेतगुणे ना गुणिनि त्रिषु ॥१०४॥

పాండుః - ఇది పాండురాజునకును, పాండురోగమునకును, తెల్లనిగుణమునకు బేరగునపుడు ॥పు॥ గుణముగలదానికి బేరగునపుడు ॥త్రి॥

मुण्डो दैत्यान्तरे राहौ मूर्ध्नि त्रिषु तु मुण्डिते ।

ముండః- ఇది రాక్షసునికిని, రాహువుకును, శిరస్సునకును బేరగునపుడు ॥పు॥ బోడితలవానికి బేరగునపుడు ॥త్రి॥

मन्त्रविख्यातयोश्शौण्डस्त्रिषु पुंसि तु कुक्कुटे ॥१०५॥

శౌండః - ఇది మంత్రమునకును, ప్రసిద్ధునికిని బేరగునపుడు ॥త్రి॥ కోడికి బేరగునపుడు ॥పు॥

शौण्डिर्जलदपङ्क्तौ च पिप्पली च व्ययोरपि ।

శౌండిః-॥సీ॥ ఇది మేఘపంక్తికిని, పిప్పలికిని, చవ్యమునకును బేరు.

खण्डमस्त्री मणेर्दोषे शकलेक्षुविकारयोः ॥१०६॥

ఖండమ్-॥ప్ను॥ ఇది మణులయొక్క దోషమునకును, తునుకకును, కండ చక్కెరకును బేరు.

गुडा स्नुहीगुलिकयोरुणः पिण्डेक्षुपाकयोः ।

గుడాః - ఇది జెముడుచెట్టునకును, గుళికకును, బేరగునపుడు ॥సీ॥ పిండమునకును, బెల్లమునకును బేరగునపుడు ॥పు॥

जडस्स्तब्धे बुद्धिहीने हिमग्रस्तेऽपि वाच्यवत् ॥१०७॥
शूकशिम्ब्यां जडा नीडमस्त्री स्थानकुलाययोः ।

జడః- ఇది జాగ్రత్తలేని మందునికిని, బుద్ధిహీనునికిని, చలిచేతఁగొట్టువడిన వానికిని పేరగునపుడు విశేష్యలింగము.

దురదగొండికి బేరగునపుడు ॥న॥ నీడమ్ -॥ప్ను॥ ఇది స్థానము, పక్షియొక్క గూఁడు వీనికి బేరు.

क्रोडो ना सूकरे क्लीबमुत्सङ्गे वक्षसि द्वयोः ॥१०८॥

క్రోడః – ఇది పందికి బేరగునపుడు ॥పు॥ ఒడికి బేరగునపుడు ॥న॥ రొమ్మునకు బేరగునపుడు ॥ప్స॥

क्ष्वेडा वेणु शलाकायां सिंहनादेऽपि च स्त्रियाम् ।
क्ष्वेडो वा पुंसि गरले ध्वनौ रक्तार्कपादपे ॥१०९॥

క్ష్వేడాః – ఇది వెదురుతూలికెకును, సింహనాదమునకు పేరగునపుడు ॥సీ॥ విషయమునకును, ధ్వనికిని, ఎఱ్ఱజిల్లేడుచెట్టునకును పేరగునపుడు ॥పు॥

बाणावसर ग्रन्थि स्तम्भरहो वाजिवारिवर्गेषु ।
स्कन्धे च भूरुहाणां गर्वे नाले बले च काण्डोऽस्त्री ॥११०॥

కాండః – ॥ప్న॥ ఇది బాణమునకును, సమయమునకును, గణుపునకును, స్తంభమునకును, ఏకాంతమునకును, గుఱ్ఱమునకును, ఉదకమునకును, గుంపునకును, మ్రానియొుక్క వ్రేళ్లువెుదలుకొని కొమ్ములవఱకుగల మధ్యభాగమునకును, గర్వమునకును, ఊంచకును, బలమునకును పేరు.

चण्डो दैत्यविशेषे यमदासे त्रिषु तु तीव्रकोपनयोः ।
चण्डी गौर्यथ मस्तुनि मण्ड मसौ सौरपिञ्छयोः पुंसि ॥१११॥

చండః – ఇతి చండుఁడను రాక్షసునకును, యమదూతకును పేరగునపుడు ॥పు॥ తీవ్రముగలవానికిని, మిక్కిలి కోపవంతునకును పేరగునపుడు ॥త్రి॥

గౌరికి బేరగునపుడు కూడా (చండీ) ॥సీ॥

మండమ్ – ఇది మీగడకు పేరగునపుడు ॥న॥ సత్తునకును, నెమలి పింఛమునకు పేరగునపుడు ॥పు॥

कुण्डं पिठरे तोयाधारविशेषे च वह्निगर्ते च ।
कुण्डो जाराज्ञातस्सभर्तृकायां कमण्डलुः कुण्डी ॥११२॥

కుండమ్ – ఇది కుండ, ఉదకపాత్ర, అగ్నికుండమునకును నామమయ్యేనేని

॥న॥ రంకులాడికి మగండుండఁగ జారునివలన గలిగిన తనయునికి నామమయ్యే నేని ॥పు॥ కుండీ- ॥స్త్రీ॥ ఇది కమండలమునకుఁ బేరు.

दण्डोऽस्त्री दमहिंसासेनालगुडेषु शासने राज्ञाम् ।
दण्डे मानविशेषे व्यूहे रविपारिपार्श्वगे पुंसि ॥११३॥

దండః - ఇది శిక్షించుట, హింసించుట, సేవ, దుడ్డుకోల, రాజాజ్ఞ, కప్ప, కొలఁత, గుంపు వీనికి నామమయ్యేనేని ॥పు॥ సూర్యపార్శ్వవర్తికి నామమయ్యేనేని ॥పు॥

पिण्डो वपुषि निवापे गोलेऽप्यथ पिण्डमयसि गर्भशिशौ ।
आजीवने गडुस्तु त्रिषु कुब्जे पुंसि गडुपुष्ट्योः ॥११४॥

పిండః - ఇది శరీరము, పితృదేవతలను గూర్చి జేయు దానాదులు, మన్ను మొదలైనవానిచేతఁ జేయఁబడినయుంటలు వీటికి నామమయ్యేనేని ॥పు॥ ఇనుము, గర్భముననున్న శిశువు కడుపు కూటికిని పేరగునపుడు ॥న॥

గడుః - ఇది మరుగుజ్జువానికి నామమయ్యేనేని ॥త్రి॥ కణితికిని, పుష్టికిని నామమయ్యేనేని ॥పు॥

षण्डष्षण्डे वर्षधरे गोपतौ वध्यपूरुषे ।

షండః - ॥పు॥ ఇది నపుంసకుఁడు, వృషణహీనుఁడు, ఆఁబోతు, చంపఁదగిన తప్పుచేసినవానికి పేరు.

इति डान्ताः ॥ డాంతపదవర్గము ముగిసెను.

गाढदंष्ट्राच्छयोर्वोढा सुते ना धर्तरि त्रिषु ॥११५॥

వోఢాః- ఇది గాఢమయిన కోరకును, స్వచ్ఛమైనదానికిని, పుత్రునికిని బేరయ్యేనేని ॥పు॥ బరువుమోయువానికి నామమయ్యేనేని ॥త్రి॥

गूढं रहसि गुह्ये च क्लीबे त्रिषु तु संवृते ।

గూఢమ్ - ఇది రహస్యము, గుహ్యదేశము- వీనికి నామమయ్యెనేని ॥న॥ దాఁగినదానికిఁ బేరైనపుడు ॥త్రి॥

बाढं त्रिषु दृढे क्लीबमनुमत्यामथ त्रिषु ॥११६॥

బాఢమ్ - ఇది దృఢమైనదానికి నామమయ్యెనేని ॥త్రి॥ అనుమతికి నామమయ్యెనేని ॥న॥

मूढोऽज्ञे मूर्छिते व्यूढं विन्यस्ते संहते वृतौ ।

మూఢః - ॥త్రి॥ ఇది మూఢునకు, మూర్ఛగలవానికిని పేరు.

వ్యూఢమ్ - ॥న॥ ఇది ఉనుపఁబడినదానికిని, కూడినదానికిని, ఊరిచుట్టు వేసిన కంప వెలుగునకును నామము.

दृढा बलि स्थूल गाढास्सोढा शक्तिक्षमावतोः ॥११७॥

దృఢః-॥పు॥ ఇది బలవంతునికని, లావువానికిని, దట్టమైనదానికిని బేరు.

సోఢః - ॥పు॥ ఇది సమర్థునకు, ఓర్పుగలవానికిని బేరు.

इति ढान्ताः ॥ ఢాంతపదవర్గము ముగిసెను.

मौर्वीसूदवृकोदरतन्त्वावृत्तीन्द्रियेषु रूपादौ ।
सत्वादौ सन्ध्यादौ त्यागादावप्रधाने च गुणः ॥११८॥

గుణః- ॥పు॥ ఇది వింటినారికిని, వంటవానికిని, భీమునకును, దారమునకును, పలుమారుచెప్పుటకును, ఇంద్రియమునకును, రూపాది గుణములకును, సత్వరజస్తమస్సులకును, సంధివిగ్రహాది షడ్గుణములకును, పక్షాంతరమున వ్యాకరణశాస్త్రమునఁ జెప్పియున్న గుణమను పేరుగల సంధికిని, త్యాగాదిగుణములకును, ప్రధానకార్యమునకును నామము.

व्यवहारे भृतिधनयोः पूलीषु च विक्रयार्हशाकादेः ।
मूल्ये वराटे माने द्यूते कार्षापणे ग्लहे च पणः ॥११९॥

పణః-॥పు॥ ఇది వ్యవహారమునకు, కూలికిని, ధనమునకు, ముద్రగలవరాకు, విక్రయయోగ్యమగు వస్తువుల క్రయమునకు, గుడ్డిగవ్వకు, ప్రమాణమునకు, ద్యూతమునకు, పదియాఱు గురిగింజల యెత్తుగల వెండిటంకమునకుఁ, జూదమందలి పందెమునకు, చకారమువలన రెండున్నరయెత్తుగల రాగిముద్రకును నామము.

व्यापारविकलतायामुत्सवपरतन्त्रतामुहूर्तेषु ।
परमाणुकालभेदे घटीषडङ्गे क्षणस्तथावसरे ॥१२०॥

క్షణః-॥పు॥ ఇది వ్యాపారములేకయుండుటకు, ఉత్సవమునకు, పరాధీనమగుటకు, అహోరాత్రకాలమున ముప్పదవభాగమునకు, పరమాణువునకు, సమానమయిన స్వల్పకాలమునకు, ఒక గడియ కాలమున నాఱవభాగమునకు, సమయమునకు నామము.

सैन्यभेदे समूहे च सङ्ख्यायां प्रमथे गणः ।

గణః-॥పు॥ ఇది 28 ఏనుఁగులు, 28 రథములు, 71 గుఱ్ఱములు, 135 కాలుబంట్లునుగల దండునకు, సమూహమునకు, లెక్కకును, నంది మొదలయిన ప్రమథగణములకును నామము.

श्रोत्रराधेययोः कर्णः कोणोऽश्रौ लगुडेऽर्कजे ॥१२१॥
वीणादिवादनोपाये वाद्यगेहैकदेशयोः ।

కర్ణః-॥పు॥ ఇది చెవికిని, కర్ణునకును నామము.

కోణః-॥పు॥ ఇది అంచునకును, దుడ్డుకోలకును, శనికిని, వీణాదుల వాయించు కొడుపునకును, వాద్యగృహమునకును, ఒక మూలకును నామము.

देवेऽर्केतर्णिरर्काग्न्योर्जूर्णिरग्न्यर्चिषोर्घृणिः ॥१२२॥

తర్ణిః-॥పు॥ ఇది దేవునకును, సూర్యునకును నామము.

జూర్ణిః-॥పు॥ ఇది సూర్యునకును, అగ్నికిని నామము.

ఘృణిః-॥పు॥ ఇది అగ్నికిని, జ్వాలకును నామము.

वृष्णिस्तु यादवे मेषे पाषण्डे हिमदीधितौ ।

వృష్ణిః॥పు॥ ఇది వార్ష్ణేయునకును, గొఱ్ఱెకును, పాషండునకును, చంద్రునకును నామము.

शाणः कर्षोपले माषचतुष्के करपत्रके ।।१२३।।

శాణః-॥పు॥ ఇది ఒరగంటికిని 20 గురిగింజలయెత్తునకు, రంపమునకును నామము.

देहान्तरानिले प्राणो जीवात्मपरमात्मनोः ।
आयुरिन्द्रियसत्वेषु प्रणवे कार्यमर्मणि ।।१२४।।

ప్రాణః-॥పు॥ ఇది దేహమునందలి ప్రాణవాయువునకును, జీవునకును, పరమాత్మకును, ఆయువునకును, ఇంద్రియమునకును, బలమునకును, ప్రణవమునకును, కార్యరహస్యమునకును నామము.

भ्रूणोऽभके स्त्रैणगर्भे गर्भिण्यां श्रोत्रिये द्विजे ।

భ్రూణః-॥పు॥ ఇది పిన్నవానికిని, స్త్రీలగర్భమునకును, గర్భిణీ స్త్రీకిని, వేదవేత్తకును, బ్రాహ్మణులకును నామము.

ऊर्णाभ्रूमध्यमावर्ते तन्तौ मेषादिलोमसु ।।१२५।।

ఊర్ణాః-॥సీ॥ ఇది కనుబొమ్మలనడుమనుండు సుడికిని, దారమునకును, గొఱ్ఱె, కుందేలు, ఎలుక మొదలయినవాని వెండ్రుకలకును నామము.

वेणिः प्रवाहे सरिताम्मेलने केशबन्धने ।
देवशाण्डेप्यथ स्थूणे स्तम्भायःप्रतिमे स्त्रियौ ।।१२६।।

వేణిః-॥ప్స॥ ఇది ప్రవాహమునకును, నదులుగూడుటకును, జెడకును, సమర్థుఁడైన దేవతకును నామము.

స్థూణా-॥సీ॥ ఇది స్తంభమునకును, ఇనుప ప్రతిమకును నామము.

वीणा तटिच्च घोणा तु नासिका रथकर्णिका ।

వీణా–॥సీ॥ ఇది మెఱుపునకును, చకారమువలన వీణెకును నామము.

ఘోణా–॥సీ॥ ఇది ముక్కునకును, రథచక్రముయొక్క కుండకును నామము.

घृणा जुगुप्साकृपयोस्तृष्णात्वीहापिपासयोः ॥१२७॥

ఘృణా–॥సీ॥ ఇది రోఁతకును, దయకును నామము.

తృష్ణా–॥సీ॥ ఇది ఆశకును, దాహమునకును నామము.

वर्णस्वर्णकथाकुथनुतिगणशोभायशोविशेषेषु ।
गीतिक्रमे द्विजादौ शुक्लादौ चाक्षरेषु वर्णं वा ॥१२८॥

వర్ణః– ఇది పైఁడికిని, కథకును, ఏనుఁగువీపునవేయు రత్నకంబళికిని, స్తుతికిని, గుంపునకును, కాంతికిని, కీర్తికిని నామమయ్యేనేని ॥పు॥ గానమునకును, బ్రాహ్మణాదిజాతులకును, శుక్లాది వర్ణములకును, అక్షరమునకును నామమయ్యేనేని ॥పు్న॥

कणा जीरकपिप्पल्योः कणो धान्यांशलेशयोः ।

కణా– ఇది జీరకమునకును, పిప్పలికిని నామమయ్యేనేని ॥సీ॥ నూకలకును, కొంచెమైనదానికిని నామమయ్యేనేని ॥పు॥

द्रोणः कृपीपतौ काके भेकवृश्चिकयोश्च ना ॥१२९॥
अस्त्र्याढकचतुष्के च द्रोणीकाष्ठाम्बुवाहिनी ।

ద్రోణః– ఇది ద్రోణాచార్యునకును, మాలకాకికిని, కప్పకును, తేలునకును నామమయ్యేనేని ॥పు॥ నలుదూములకు నామమయ్యేనేని ॥పు్న॥

ద్రోణీః–॥సీ॥ ఇది దోనెకు నామము.

बाणौ दैत्यशरौ चाथद्वयोर्नीलीकुरण्टके ॥१३०॥

బాణః– ఇది బాణాసురునకును, బాణమునకును నామమయ్యేనేని ॥పు॥ నల్లపువ్వులగోరింటకును, పచ్చపువ్వుల గోరింటకును నామమయ్యేను.

तीक्ष्णं क्लीबे विषे युद्धे समुद्रलवणायसोः ।
त्रिषु तिग्मे क्षुते क्षारे शोणस्त्वरलुपादपे ।।१३१।।

తీక్ష్ణమ్ – ఇది విషయమునకును, యుద్ధమునకును, సముద్ర లవణమునకును, ఇనుమునకును నామమయ్యెనేని ॥న॥ వేఁడికిని, తుమ్మునకును, గాజుప్పునకును నామమయ్యెనేని ॥త్రి॥

नदेऽग्नौ रक्ततुरगे रागे ना तद्वति त्रिषु ।

శోణః–॥పు॥ ఇది దుండిగపుఁబ్రమానికిని, శోణనదమునకును, అగ్నికిని, ఎఱ్ఱగుఱ్ఱమునకును, ఎఱుపునకును నామము. ఎఱుపుగలదానికిని నామమయ్యెనేని॥త్రి॥

चूर्णो गद्ये स्त्रियां चूर्णं क्षोदे क्षारान्तरेऽपि तत् ।।१३२।।
पर्पाटके स्त्रियां रेणुर्द्वयोर्धूल्यामणुस्तुना ।

చూర్ణః–॥పు॥ ఇది చూర్ణికకు నామమయ్యెనేని ॥సీ॥ పొడికిని, సున్నమునకును నామమయ్యెనేని ॥న॥ పర్పాటకమునకు నామమయ్యెనేని ॥సీ॥

రేణుః–॥ప్సు॥ ఇది దుమ్మునకు నామము.

धान्यभेदे त्रिषु स्वल्पे रणोऽस्त्री युधिना ध्वनौ ।।१३३।।

అణుః– ఇది చిరువడ్లకు నామమయ్యెనేని ॥పు॥ అల్పమైనదానికి నామమయ్యెనేని ॥త్రి॥

రణః– ఇది యుద్ధమునకు నామమయ్యెనేని ॥ప్న॥ ధ్వనికి నామమయ్యెనేని ॥పు॥

मणिर्द्वयोरजाकण्ठस्तने रत्नप्यलिञ्जले ।

మణిః॥ప్సు॥ ఇది మేఁకమెడచంటికిని, రత్నసామాన్యమునకును, కాఁగునకును నామము.

मेहनाग्रे तु नासायां घ्राणं घ्रातेत्वयं त्रिषु ।।१३४।।

ఘ్రాణమ్– ఇది శిశ్నముయొక్క కొనముక్కునకు నామమయ్యెనేని ॥న॥ మూర్కొనఁబడినదానికి నామమయ్యెనేని ॥త్రి॥

पार्ष्णिरुन्मत्तनार्यां स्त्री ना त्वयं गुल्फयोरथः ।
पश्चाद्भागे सैन्यपृष्ठे जिष्णुस्तु त्रिषु जित्वरे ।।१३५।।

పార్ష్ణిః - ఇది వెఱ్ఱిపట్టిన స్త్రీకి నామమయ్యేనేని ॥సీ॥ కాలిమడిమెకును, వెనుక ప్రక్కకును, సేనయొక్క పృష్ఠభాగమునకును నామమయ్యేనేని ॥పు॥

జిష్ణుః - ఇది గెలుచుస్వభావముగలవానికి నామమయ్యేనేని ॥త్రి॥

पार्थेन्द्रयोर्ना पर्णं तु पत्रे पुंसि तु किंशुके ।

అర్జునునికిని, ఇంద్రునికిని నామమయ్యేనేని ॥పు॥

పర్ణమ్ - ఇది పత్రమునకు నామమయ్యేనేన ॥న॥ మోదుగచెట్టునకు నామమయ్యేనేని ॥పు॥

श्रेणिर्द्वयोस्सजातीयशिल्पसंहतिरावलिः ।।१३६।।

శ్రేణిః-॥ప్స॥ ఇది భేదములేని కార్యసమూహమునకును, పంక్తికిని నామము.

द्वयोराणिरणिश्चासौ सीमन्यक्षेऽग्रकीलके ।

ఆణిః, అణిః- ప్స॥ ఈ రెండును ఎల్లకును, బండియొక్క యిరుసునకును, కడపటి బండికన్ను జారకుండుటకై యుంచిన చీలకును నామము.

स्थाणुः पुमान् महादेवे शङ्कावस्त्री स्थिरे त्रिषु ।।१३७।।

స్థాణుః- ఇది శివునకు నామమయ్యేనేని ॥పు॥ మేఁకునకు నామమయ్యేనేని ॥పు్న॥ స్థిరమైనదానికి నామమయ్యేనేని ॥త్రి॥

श्राणा यवाग्वां पक्के तु त्रिषूष्णस्त्वातपोष्मणोः ।
जह्नौ तु पुंसि चतुरतिग्मयोस्त्वेष वाच्यवत् ।।१३८।।

శ్రాణా-ఇది గంజికి నామమయ్యేనేని ॥సీ॥ పక్వమునకు నామమయ్యేనేని॥త్రి॥

ఉష్ణః - ఇది ఎండకును, వేఁడికిని, అగ్నికిని నామమయ్యేనేని ॥పు॥ సమర్థునకును, వేఁడిగలదానికిని నామమయ్యేనేని విశేష్య లింగము.

व्यासार्जुनाग्निहरिकोकिलकाकशूद्र
तामिस्रपक्षकरिनीलगुणेषु कृष्णः ।
द्रव्ये त्रिषु द्रुपदजा तटनी कणासु
कृष्णाथ लोहमरिचे दुरितञ्च कृष्णम् ॥१३९॥

కృష్ణః - ఇది వ్యాసముని, అర్జునుఁడు, అగ్ని, విష్ణువు, కోకిల, కాకి, శూద్రుఁడు, కృష్ణపక్షము, ఏనుఁగు, నీలగుణమునకు పేరగునపుడు ॥పు॥ నలుపుగల ద్రవ్యమునకు నామమయ్యేనేని ॥త్రి॥ ద్రౌపది, కృష్ణానది, నల్లజీలకఱ్ఱకు పేరగునపుడు ॥సీ॥ ఇనుము, మిరియము, పాపమునకు నామమయ్యేనేని ॥న॥

इति णान्ताः ॥ ణాంతపదవర్గము ముగిసెను.

* * *

वसादयस्सप्त कफादयस्त्रयो भूतानि पञ्च स्वगुणाश्च गैरिकम् ।
शिलाविकारेन्द्रियशब्दयोनयो लोहं स्वभावः कनकं च धातवः ॥१४०॥

ధాతుః - ॥పు॥ ఇది వసాదులు (అనఁగా నన్నిమాంసములలో మేలైన క్రొవ్వు, నెత్తురు, మాంసము, మెదడు, ఎముక, పులినీరు, రేతస్సు, ఈయేడింటికి) కఫ, వాత, పిత్తములను మూఁడింటికి, పృథివి, అప్పు, తేజము, వాయువు, ఆకాశము అను నీ పంచభూతములు, వానిగుణములగు గంధరసరూపస్పర్శ శబ్దములు, జేగురు, మనశ్శిలా హరితాళ గంధకములు మొదలైన శిలావికారము, త్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణములు పంచేంద్రియములు, శబ్దకారణములైన భ్వాది ధాతువులు, ఇనుము మొదలైన లోహజాతి, స్వభావము, బంగారమునకు పేరు.

केतुर्ग्रहे ध्वजे चिह्ने किरणोत्पातवह्निषु ।

కేతుః - ఇది కేతుగ్రహము, టెక్కెము, గుఱుతు, కిరణము, ధూమకేతువు మొదలైనయుత్పాతకములకును, అగ్నికిని పేరు.

मर्त्यापराधयोर्मन्तुः कन्तुः कामकुसूलयोः ॥१४१॥

మంతుః-॥పు॥ ఇది మనుష్యుఁడు, అపరాధమునకును పేరు.

కంతుః -॥పు॥ ఇది మన్మథుఁడు, గాదెకును నామము.

क्रतुर्मुन्यन्तरे यज्ञे हन्तुर्मृत्यौ महागदे ।

క్రతుః - ॥పు॥ ఇది ముని, యజ్ఞమునకు పేరు.

హంతుః-॥పు॥ ఇది మృత్యువు, పెద్దరోగమునకు పేరు.

अलिप्रकारयोस्सेतुर्हेतुः कारणकर्मणेः ॥१४२॥

సేతుః-॥పు॥ ఇది పంక్తికిని, రీతికిని పేరు.

హేతుః-॥పు॥ ఇది కారణమునకు, కార్యమునకును నామము.

तातो दयायां पितरि ग्रीष्मादौ स्त्रीरजस्यृतुः ।

తాతః-॥పు॥ ఇది దయకు, తండ్రికిని నామము.

ఋతుః - ॥పు॥ ఇది షడృతువులకు, స్త్రీలరజస్సునకును పేరు.

गातुःपुंस्कोकिले भृङ्गे यन्ताहस्तिपसूतयोः ॥१४३॥

గాతుః-॥పు॥ ఇది మొగకోవెలకు, తుమ్మెదకు పేరు.

యన్తా - ॥పు॥ ఇది మావటివానికిని, సారథికిని నామము.

क्षत्ता स्यात्सारथौ द्वार्स्थे वैश्यायामपि शूद्रजे ।

క్షత్తా - ॥పు॥ ఇది సారథికి, ద్వారపాలకునకు, వైశ్యస్త్రీయందు శూద్రుని వలన జనించినవానికిని, అపిశబ్దమువలన క్షత్రియస్త్రీయందు శూద్రునివలనం బుట్టినవానికిని నామము.

मूतमातञ्चनद्रव्ये तृणैर्व्रीह्यादिबन्धने ॥१४४॥

మూతమ్ - ఇది బంగారు మొదలయినవానిని కరిగించి ద్రవ్యాంతరముతోఁ జేర్చి పొడిచేయుట, వడ్లు మొదలైనవానికిఁ గట్టిన ముడికిని నామము.

दन्तोऽद्रिकटके कुञ्जे रदनेऽप्युन्नतोपले ।

దంతః - ॥పు॥ ఇది కొండనడిమిభాగము, పొద, దంతము, పొడవగు ఱాతికిని పేరు.

यानपात्रशिशू पोतौ हस्तस्स्याद्विस्तृते करे ।।१४५।।

పోతః – ।।పు।। ఇది ఏరుదాఁటునట్టియోడ, శిశువునకును నామము.

హస్తః – ।।పు।। ఇది విస్తారమునకు, హస్తమునకు పేరు.

सीता सस्ये नभोनद्यां जानक्यां लाङ्गलाध्वनि ।

సీతా – ।।స్త్రీ।। ఇది పైరునకు, ఆకాశగంగకు, జానకికి, నాఁగేటిచాలునకును నామము.

लता कस्तूरिका शाखा दूर्वा वल्ली प्रियङ्गुषु ।।१४६।।
पिपीलिकायां माधव्यां ज्योतिष्मत्यूर्णनाभयोः ।

లతా – ।।స్త్రీ।। ఇది కస్తూరి, కొమ్మ, దూర్వ, తీగ, ప్రేంకణపుచెట్టు, చీమ, బండిగురుగింజ, మెఱుపుతీగె, సాలెపురుగునకును నామము.

आर्तिः पीडा धनुष्कोट्योर्मूर्तिः काठिन्यकाययोः ।।१४७।।

ఆర్తిః – ।।స్త్రీ।। ఇది పీడ, వింటికొప్పునకును నామము.

మూర్తిః – ।।స్త్రీ।। ఇది కఠినత్వము, శరీరమునకును పేరు.

कीर्तिः प्रसादे यशसि कर्दमे विस्तृतावपि ।

కీర్తిః – ।।స్త్రీ।। ఇది అనుగ్రహము, కీర్తి, అడుసు, విస్తరించుటకును పేరు.

वर्तिर्दीपदशा गात्रलेपयोर्मणिरञ्जने ।।१४८।।
व्रणभेदे भेषजे च नयनाञ्जनलेखयोः ।

వర్తిః – ।।స్త్రీ।। ఇది దీపపువత్తి, గంధద్రవ్యముంజేర్చి మెదిపినముద్ద, మణులచేతఁ జెక్కంబడుట, వ్రణము, ఔషధము, నేత్రము, కాటుకరేఖకును నామము.

शान्तिः कल्याणक्षमयोः कान्तिश्शोभावरेण्ययोः ।।१४९।।

శాంతిః–।।స్త్రీ।। ఇది శుభము, ఓర్పునకు నామము.

కాంతిః – ।।స్త్రీ।। ఇది కాంతి, శ్రేష్ఠమగుదానికిని పేరు.

पङ्क्तिश्छन्दोऽपि दशमं भ्रान्तिर्मिथ्यामतावपि ।

పఙ్క్తిః –॥పు॥ ఇది పదియక్షరములపాదముగల ఛందస్సు, అపిశబ్దమువలన బారుగానుండుటవలన పదింటికి నామము.

భ్రాంతిః –॥సీ॥ ఇది భ్రాంతి, అపిశబ్దమువలనఁ దిరుగుటకు పేరు.

न्याययोजनयोर्युक्तिर्भक्तिस्स्याद्भागसेवयोः ॥१५०॥

యుక్తిః –॥సీ॥ ఇది న్యాయము, కూర్చుటకును నామము.

భక్తిః –॥సీ॥ ఇది భాగము, సేవచేయుటకును నామము.

शक्तिः कासूप्रभुत्वादिबलदुर्गादिदेवताः ।

శక్తిః–॥సీ॥ ఇది భల్లమనునాయుధము, ప్రభుమంత్రోత్సాహ శక్తులు, బలము దుర్గము మొదలైనశక్తులకును నామము.

शुक्तिः कपालशकलं दुर्नामा नयनामयः ॥१५१॥
मुक्तास्फोटो हयावर्तश्शङ्खश्शङ्खनखो नखः ।

శుక్తిః–॥సీ॥ ఇది పెంకు, ఏనుఁగుజెలగ, కంటిరోగము, ముత్తెపుచిప్ప, గుల్లపుసుడి, శంఖము, నత్తగుల్ల, గోటికిని పేరు.

कृत्तिश्चर्मणि भूर्जे च कर्तने कृत्तिकासु च ॥१५२॥

కృత్తిః–॥సీ॥ ఇది చర్మము, భుజపత్రపుచెట్టు, ఛేదించుట, కృత్తికానక్షత్రమునకు నామము.

गुप्तिस्स्याद्भूव्युदासेऽपि कारावेश्मनि रक्षणे ।

గుప్తిః–॥సీ॥ ఇది నేలగుంట, చెఱసాల, రక్షించుటకు పేరు.

आप्तिस्सम्बन्धलाभादौ प्राप्तिस्स्यादुदयेऽपि च ॥१५३॥

ఆప్తిః–॥సీ॥ ఇది సంబంధము, లోభము మొదలయినవానికి నామము.

ప్రాప్తిః–॥సీ॥ ఇది ఉదయము, అపిశబ్దమువలన పొందుటకు నామము.

भित्तिः कुड्ये भेदने स्यादवकाशप्रकाशयोः ।

భిత్తిః– ॥సీ॥ ఇది గోడ, భేదించుట, అవకాశము, ప్రకాశమునకు నామము.

वर्तनं जीवनं टीकाकैशिक्याद्याश्च वृत्तयः ।।१५४।।

వృత్తిః–॥సీ॥ ఇది ఉంచుట, కృష్యాదిజీవనోపాయములు, సూత్రాదివివరణ గ్రంథములు, అలంకారశాస్త్ర ప్రసిద్ధములగు కైశిక్యాది వృత్తులకును నామము.

वित्तिर्विचारसद्भावज्ञानलाभेष्वथो रतिः ।

విత్తిః–॥సీ॥ ఇది విచారము, సత్స్వభావము, జ్ఞానము, లాభమునకు నామము.

रती कामप्रिया प्रीत्योस्स्तुतिस्तु गतिमार्गयोः ।।१५५।।

రతిః – రతీ ॥సీ॥ ఈ రెండును, మన్మథునిభార్య, ప్రీతికిని నామము.

స్తుతిః – ॥సీ॥ ఇది నడుచుట, మార్గమునకు పేరు.

जातिश्छन्दो जन्मगोत्रं स्वव्याहतिकरोत्तरम् ।
सामान्यं मालती चाथ सातिर्दानावसादयोः ।।१५६।।

జాతిః–॥సీ॥ ఇది ఛందస్సు, పుట్టుట, వంశము, తనకు విరోధకరమైన మాటకును, గోత్వబ్రాహ్మణత్వాదులు, జాజితీగెకును నామము.

సాతిః – ॥సీ॥ ఇది దానము, ముగియుటకును నామము.

मितिर्माने परिच्छेदे श्रुतिराम्नायवार्तयोः।
कर्णेऽप्याकर्णने चाथ धर्मशास्त्रेऽपि च स्मृतिः ।।१५७।।

మితిః–॥సీ॥ ఇది ఇంతమాత్రము, కొలతకును పేరు.

శృతిః–॥సీ॥ ఇది వేదము, వార్త, చెవి, వినుటకు నామము.

స్మృతిః– ॥సీ॥ ఇది మన్వాది ధర్మశాస్త్రము, అపిశబ్దమువలన స్మరించుట, జ్ఞాపకమునకు నామము.

धृतिर्योगान्तरे धैर्ये धारणे प्रीतिसौख्ययोः ।

ధృతిః–॥సీ॥ ఇది యోగభేదము, ధైర్యము, ధరించుట, సంతోషము, సౌఖ్యమునకును నామము.

गीतिर्वृत्तान्तरे गाने नीतिस्स्यात्प्रापणे नये ॥१५८॥

గీతిః–॥సీ॥ ఇది వృత్తభేదము, గానమునకు నామము.

నీతిః –॥సీ॥ ఇది పొందించుట, నీతిశాస్త్రమునకును నామము.

ईतिस्स्यादतिवृष्ट्यादिषट्के डिम्भप्रवासयोः ।

ఈతిః – ॥సీ॥ ఇది అతివృష్టి మొదలయిన యీతిబాధల కాటింటికి, బాలుఁడు, ప్రవాసమునకు నామము. ఈతిబాధలనఁగా – శ్లో॥ అతివృష్టి రనావృష్టిశ్శలభా మూషకాశ్శుకాః, అత్యాసన్నాశ్చ రాజానష్షడేతా ఈతయస్స్మృతాః అనునీశ్లోకమున జెప్పఁబడిన షడుపద్రవములు.

चितिश्चितास्तोमधीषु भृतिर्भरणमूल्ययोः ॥१५९॥

చితిః–॥సీ॥ ఇది చితి, సమూహమునకు, బుద్ధికిని నామము.

భృతిః – ॥సీ॥ ఇది కూలి, వెలకును నామము.

गतिस्तु गमने मार्गे दशायां बुद्ध्युपाययोः ।
भूतिर्मातङ्गशृङ्गारे जन्मसम्पत्तिभस्मसु ॥१६०॥

గతిః–॥సీ॥ ఇది నడుచుట, దారి, బాల్యము మొదలయిన అవస్థలు, బుద్ధి, ఉపాయమునకు పేరు.

భూతిః–॥సీ॥ ఇది ఏనుఁగునలంకరించుట, పుట్టుట, సంపద, భస్మమునకును నామము.

सेवने सन्ततौ व्यूति ऊतिस्स्यूतौ च रक्षणे ।

వ్యూతిః – ॥సీ॥ ఇది సేవించుట, సంతతికిని నామము.

ఊతిః – ॥సీ॥ ఇది బట్టలు మొదలైనవానినిగుట్టుట, రక్షించుటకును నామము.

भीतिः कम्पे भये प्रीतिः प्रेम्णियोगान्तरे मुदि ।।१६१।।

భీతిః – ॥సీ॥ ఇది వడంకుట, భయమునకును నామము.

ప్రీతిః – ॥సీ॥ ఇది ప్రేమ, ప్రీతియనుయోగము, సంతోషమునకును నామము.

क्षितिः क्षयावासभूषु हेतिर्ज्वालायुधांशुषु ।

క్షితిః–॥సీ॥ ఇది నాశము, ఉనికిపట్టునకును, భూమికిని నామము.

హేతిః– ॥సీ॥ ఇది జ్వాల, ఆయుధము, కిరణమునకును నామము.

रीतिस्स्यन्दे लोहकिट्टे वैदर्भ्याद्यारकूटयोः ।।१६२।।
मर्यादायां प्रचारेऽथ खण्डने दैत्यमातरि ।
दितिः कृतिस्तु यत्ने च वर्गाख्यगणितेऽपि ना ।।१६३।।

రీతిః–॥సీ॥ ఇది జారుట, ఇనుపచిట్టెము, వైదర్భి మొదలయిన రీతులు, పిత్తళి, మర్యాద, వ్యవహారమునకును నామము.

దితిః–॥సీ॥ ఇది ఖండించుట నామము.

దితిదేవికిని నామము. కృతిః–॥పు॥ ఇది యత్నము, వర్గయను పేరుగల గణితము, అపి శబ్దము వలన ప్రబంధమునకును నామము.

मतिरिच्छाधिषणयोः स्थानमर्यादयोस्स्थितिः ।

మతిః–॥సీ॥ ఇది ఇచ్ఛ, బుద్ధికిని నామము.

స్థితిః–॥సీ॥ ఇది ఉనికి, మర్యాదకును నామము.

सती दक्षसुतासाध्व्यो स्त्रेता त्वग्नित्रये युगे ।।१६४।।

సతీ– ॥సీ॥ ఇది దాక్షాయణి, పతివ్రతకును పేరు.

త్రేతా –॥సీ॥ ఇది గార్హపత్యాహవనీయ దక్షిణాగ్నులు, త్రేతాయుగమునకును నామము.

वृन्तं पयोधराग्रेऽपि स्याच्च प्रसवबन्धने ।

వృంతమ్ –॥న॥ ఇది స్త్రీలయొక్క చనుగొనలు, పూవులయొక్క తొడిమె, చకారమువలన వాఁకుడుచెట్టునకును నామము.

ज्योतिस्ताराग्नि भा ज्वालादृक्पुत्रार्थाध्वरात्मसु ।।१६५।।

జ్యోతిః-॥స్॥ ॥న॥ ఇది నక్షత్రము, అగ్ని, కాంతి, జ్వాల, నేత్రము, పుత్రుఁడును, ధనము, యాగము, ఆత్మకును నామము.

स्रोतोऽम्बुनिर्गमद्वारे प्रवाहेन्द्रिययोर्जले ।

స్రోతః(స్) ॥న॥ ఇది జలదారి, ప్రవాహము, ఇంద్రియములు, ఉదకమునకును నామము.

रेतस्तु सलिले शुक्ले स्वान्तं गह्वरचित्तयोः ।।१६६।।

రేతః-(స్)॥న॥ ఇది ఉదకము, రేతస్సునకును నామము.

స్వాంతం ॥న॥ ఇది గుహ, చిత్తమునకును నామము.

स्त्रियां वीतिर्गतावग्नेः प्रभायां घोटकेतु ना ।

వీతిః-॥సీ॥ ఇది నడుపు, అగ్ని, తేజస్సునకును నామమయ్యేనేని ॥సీ॥ గుఱ్ఱమునకు నామమయ్యేనేని ॥పు॥

पत्तिः पदातौ ना स्त्रीतु गतिसेनाविशेषयोः ।।१६७।।

పత్తిః- ఇది కాలిబంటునకు నామమయ్యేనేని ॥పు॥ నడక, సేనా భేదమునకును, నామమయ్యేనేని ॥సీ॥

यतिर्भिक्षौ पुमान् स्त्री तु नियमे श्लोकविश्रमे ।

యతిః – ఇది సన్న్యాసికి నామమయ్యేనేని ॥పు॥ నియమము శ్లోకముయొక్క విశ్రమస్థానమునకును నామమయ్యేనేని ॥సీ॥

अन्तोऽस्त्रीनिश्चये नाशे स्वरूपेऽग्रेऽन्तिकेऽन्तरे ।।१६८।।

అంతః-॥ప్ను॥ ఇది నిశ్చయము, నాశము, స్వరూపము, ముందు, భాగము, సమీపము, మధ్యమునకును నామము.

वास्तुरस्त्री गृहं सीमा सुरङ्गा गृहभूः पुरी ।

వాస్తుః- ॥ప్న॥ ఇది గృహము, ఎల్లకును, సురంగము, గృహభూమికిని, పట్టణమునకు నామము.

अनुक्तलिङ्गेष्वेतेषु वाच्यलिङ्गत्वमामृतात् ॥१६९॥

ఇది మొదలు- అమృతాత్ = ముందు చెప్పఁగల మృతశబ్దము వఱకు, అనుక్తలింగేషు= లింగమును దెలియఁజెప్పని, ఏతేషు= ఈ శబ్దములయందు, వాచ్యలింగత్వం= శేషలింగత్వముగలదనుట.

ब्राह्म्यादिका अकाराद्याः प्रसूर्गौरी च मातरः ।
स्त्रियां माता मापके ना धाता धर्तरि ना विधौ ॥१७०॥

మాతా - ఇది బ్రాహ్మి, మాహేశ్వరి, కౌమారి, వైష్ణవి, వారాహి, ఇంద్రాణి, చాముండి యనునీయేడ్గురికిని, అకారాది షోడశాక్షరములకును పేరు.

కన్నతల్లికిని, గౌరికిని కూడా నామమయ్యేనేని ॥సీ॥ కొలతగానికి నామమయ్యేనేని ॥పు॥ ధాతా - ॥పు॥ ఇది ధరించువానికిని, బ్రహ్మకు నామము.

शास्ता च शासने ना तु बुद्धे वप्ता तु वापके ।
पुमानयं स्यात्पितरि शीता वलसशीतलौ ॥१७१॥

శాస్తా-॥పు॥ ఇది శిక్షకునికిని, బుద్ధదేవునకు నామము.

వప్తా-॥పు॥ ఇది విత్తెడువానికిని, తండ్రికిని కూడా నామము.

శీతః-॥పు॥ ఇది మందునికిని, చల్లనైనదానికిని నామము.

शीतं क्लीबे शैत्यगुणे शेलुवेतसयोः पुमान् ।

శీతమ్ - ఇది చల్లదనమునకు పేరగునపుడు ॥న॥ విరిగిచెట్టునకును, ప్రబ్బలిచెట్టునకును నామమయ్యేనేని ॥పు॥

वृत्तिमन्नीरुजोर्वार्तं त्रिषु चारोग्यफल्गुनोः ॥१७२॥
स्त्रियामुदन्ते वातकि कृष्यादौ वर्तनेऽपि च ।

వార్తమ్- ఇది జీవనముగలవానికిని, రోగహీనునికిని నామమయ్యేనేని

॥న॥ ఆరోగ్యమునకును, తుచ్ఛమునకును, నామమయ్యెనేని ॥త్రి॥ లోకవార్తకును, మునగచెట్టునకును, కృష్యాది జీవనోపాయములకును, జీవనమునకు నామమయ్యెనేని ॥సీ॥

श्वेतो वलक्षे क्लीबे तु रूप्ये नाद्वीपवर्णयोः ॥१७३॥

శ్వేతః- ఇది తెలుపునకు నామమయ్యెనేని ॥పు॥ వెండికి నామమయ్యెనేని ॥న॥ ద్వీపము, కాంతికిని నామమయ్యెనేని ॥పు॥

कृती कृतार्थविदुषोश्शितिर्धवलनीलयोः ।

కృతీ-(న్)॥పు॥ ఇది కృతకృత్యునకును, విద్వాంసునకు పేరు.

శితిః-॥త్రి॥ ఇది తెల్లనిదానికిని, నల్లనిదానికిని పేరు.

स्वामिपोषकयोर्भर्ता वक्ता पण्डितवाग्मिनोः ॥१७४॥

భర్తా-॥పు॥ ఇది ప్రభువునకును, పోషకునికిని నామము.

వక్తా-॥పు॥ ఇది పండితునకును, తానుబలుక నిశ్చయించిన యర్థమును జక్కఁగా నిర్వహించి పలుకువానికిని పేరు.

पूतं पवित्रे वस्त्रादिशोधिते बहुलीकृते ।

పూతమ్ -॥తి॥ పరిశుద్ధమైనదానికిని, వస్త్రాదులచేత వడియఁగట్టఁబడిన దానికిని, విస్తారము చేయఁబడినదానికిని పేరు.

युतौ युक्तपृथग्भूतौ मतौ सम्मतपूजितौ ॥१७५॥

యుతః-॥పు॥ ఇది కూడినదానికిని, వేఱైనదానికిని పేరు.

మతః-॥పు॥ ఇది ఇష్టమైనదానికిని, పూజింపఁబడినదానికిని పేరు.

मितौ ज्ञातपरिच्छिन्नावेतावागतकर्बुरौ ।

మితః-॥పు॥ ఇది తెలియఁబడినదానికిని, కొలువఁబడినదానికిని నామము.

ఏతః-॥పు॥ ఇది వచ్చుటకును, చిత్రవర్ణమునకును పేరు.

यतौ तु बद्धनियतौ वक्रबन्धुरयोर्नतम् ॥१७६॥

యతః-॥పు॥ ఇది కట్టఁబడినదానికిని, నియమముతోఁగూడిన దానికిని నామము. నతమ్ - ॥న॥ ఇది వక్రమైనదానికిని, వంగినదానికిని నామము.

गतिहीनप्रतिज्ञातनिश्चितोर्ध्वज्ञसुस्थितम् ।

స్థితమ్ - ॥న॥ ఇది గమనహీనమైనదానికిని, ప్రతిజ్ఞచేయఁబడినదానికిని, నిశ్చయింపఁబడినదానికిని, పొడుగుమోఁకాళ్లుగలదానికిని పేరు.

अवाप्तन्याय्ययोः प्राप्तमाप्तस्स्यात्सभ्यलब्धयोः ॥१७७॥

ప్రాప్తమ్-॥న॥ ఇది పొందబడినదానికిని, న్యాయముగలదానికిని నామము.

ఆప్తః-॥పు॥ ఇది సభాయోగ్యునకును, పొందబడినదానికిని నామము.

गूढरक्षितयोर्गुप्तं लिप्तं भक्षितदिग्धयोः ।

గుప్తమ్-॥న॥ ఇది రహస్యమైనదానికిని, రక్షింపఁబడినదానికిని నామము.

లిప్తమ్-॥న॥ ఇది భక్షింపఁబడినదానికిని, పూయఁబడినదానికిని నామము.

स्थापिते प्रेरिते क्षिप्तं हितं प्रहितपथ्ययोः ॥१७८॥

క్షిప్తమ్-॥న॥ ఇది ఉంపఁబడినదానికిని, ప్రేరేపింపఁబడినదానికిని నామము.

హితమ్-॥న॥ ఇది పంపించుటకును, పథ్యమునకును పేరు.

शुक्तौ पूत्यम्लपरुषौ मृतं स्याद्याचितेऽपि च ।

శుక్తః-॥పు॥ ఇది దుర్వాసనగల పులుసునకును, కఠినమయినదానికిని పేరు. దుర్వాసనగల పులుసనగాఁ గుండయందుతేనె, బెల్లము, కలి ఈ 3 ను గలిపి ధాన్యరాశియందు 3 రాత్రిళ్లు పెట్టిన పులుసునకు నామము.

మృతమ్ - ॥న॥ ఇది యాచింపఁబడిన భైక్షమునకును, అపి శబ్దమువలన మృతిబొందెననుటకును నామము.

न्याय्येऽपि युक्तं ग्रस्तस्तु लुप्तवर्णपदेऽपि च ॥१७९॥

యుక్తమ్ - ॥న॥ ఇది న్యాయము నతిక్రమింపనిదానికిని, అపి శబ్దమువలన కూడినదానికిని నామము.

గ్రస్తమ్–॥న॥ ఇది అక్షరలోపమైనపదము, అపిశబ్దమువలన గ్రహింపఁబడిన దానికిని పేరు

इतं गतं च ज्ञानेऽपि धुतं धूतञ्च कम्पिते ।
त्यक्तेप्यथ श्रुतं क्लीबे शास्त्रावधृतयोरपि ॥१८०॥

ఇతమ్–గతమ్ ॥న॥ ఈ రెండును జ్ఞానము, అపిశబ్దమువలన బొందుటకును, ధుతమ్–ధూతమ్ ॥న॥ ఈ రెండును కదిలింపఁబడినదానికిని, విడుపఁబడినదానికిని పేరు.

శ్రుతమ్ – ॥న॥ ఇది శాస్త్రము, వినఁబడినదానికిని పేరు.

क्लीबे शातं शितं चापि सुखे च निशिते कृशे ।

శాతమ్–శితమ్ ॥న॥ ఈ రెండును సుఖము, తీక్ష్ణము, కృశించినదానికిని పేరు.

श्वेते बन्धे सितं शर्करायां स्त्री ना गुणे कवौ ॥१८१॥

సితమ్ – ఇది తెలుపు, బంధమునకును నామమయ్యేనేని ॥న॥ చక్కెరకు పేరైనపుడు ॥సీ॥ తెలుపు, శుక్రునకును నామమయ్యేనేని ॥పు॥

ततं व्याप्ते विस्तृते च वीणादौ तु नपुंसकम् ।

తతమ్ – ॥న॥ ఇది వ్యాపింపఁబడినది, విస్తరింపఁబడినది, వీణె మొదలగు వాద్యములకును పేరు.

क्लीबे कृतं युगेऽपि स्यात्फलपर्याप्तयोरपि ॥१८२॥

కృతమ్ – ॥న॥ ఇది కృతయుగము, ఫలము, నివారించుటకును పేరు.

हतं विलीनावदीर्णविगेष्वेष तु न द्वयोः ।
शीघ्रे शीघ्रगतौ चाथ प्रापिते तु भवेहतम् ॥१८३॥
शिलोञ्छसत्यसलिलसुशीलेषु तु न द्वयोः ।

ద్రుతమ్ – ॥న॥ ఇది కరుగుట, కరిగిన ఘృతాదుల వేగము పేరు.

శీఘ్ర గమనమునకును పేరు. ఋతమ్ – ॥న॥ ఇది పొందింపఁబడినది, మళ్లలోని ధాన్యము నేరి బ్రదుకుట, ఉంఛవృత్తి, సత్యము, ఉదకము, సత్స్వభావమునకును పేరు.

प्लुतं त्रिमात्रकेऽप्यश्वगतौ तु स्यान्नपुंसकम् ।।१८४।।

ప్లుతమ్–॥న॥ ఇది త్రిమాత్రాకాలము, గుఱ్ఱము పేరెమువదలి కాళ్లను మీఁదికిఁ గదిలించుటకును పేరు.

मृते नारकसत्वे च प्रेतो भूतान्तरे तु ना ।

ప్రేతమ్ – ॥పు॥ ఇది చచ్చినవానికిని, నరకమునందుండు జంతువు, పిశాచమునకును పేరు.

भूतं न्याय्ये समे प्राप्ते यथार्थातीतयोरपि ।।१८५।।
क्लीबे त्वयं पिशाचादौ भूम्यादौ जन्तुसत्ययोः ।

భూతమ్ – ఇది యోగ్యమయినదానికి పేరయినపుడు ॥న॥ సమానమయినదానికి, పొందఁబడినదానికి, యథార్థము, గడిచినదానికిని నామమయ్యెనేని ॥త్రి॥ పిశాచాదులు, పృథివ్యాది పంచభూతములు, జంతు మాత్రము, సత్యమునకును పేరగునపుడు ॥న॥

उत्पन्नभूतयोर्जातं बृन्दजात्योस्तु नद्वयोः ।।१८६।।

జాతమ్ – ఇది పుట్టినదానికి నామమయ్యెనేని ॥త్రి॥ అయినదియనుట, గుంపు, జాతికిని పేరగునపుడు ॥న॥

नीतं पीते हरिद्राभे गौरवर्णे तु पुंस्ययम् ।

పీతమ్ – ఇది ఆకుపచ్చ, పసుపువన్నెకును పేరగునపుడు ॥న॥ తెల్లని కాంతికి పేరగునపుడు ॥పు॥

पीता हरिद्रा पातस्तु रक्षिते पतने च ना ।।१८७।।

పసుపునకు కూడా నామమయ్యెనేని ॥సీ॥

పాతః-॥పు॥ ఇది రక్షింపఁబడినదానికిని, పడుటకును పేరు.

वीतं शान्ते दुर्बलाश्वे गते च बलवर्जिते ।

వీతం-॥న॥ ఇది శాంతమునకును, బలములేని గుఱ్ఱమునకును, అట్టి యేనుఁగునకును పేరు.

सुतस्त्वभिषुते पुत्र्यां सुता ना त्वात्मजे नृपे ॥१८८॥

సుతః – ఇది యజ్ఞమునందు సోమలతలంబిండినవానికి పేరయినపుడు ॥పు॥ కొమార్తెకు పేరగునపుడు ॥స్త్రీ॥ పుత్రునకు, రాజునకు పేరయినపుడు ॥పు॥

पित्रोः प्रसूते सूतस्स्यात्स तु वा तक्षिणसारथौ ।
क्षत्राद्द्विजासुते व्यासशिष्ये पारदवन्दिनोः ॥१८९॥

సూతః –॥పు॥ ఇది తల్లిదండ్రులకును, కనుటకును, వడ్లవానికిని, సారథికిని, రాజువలన బ్రాహ్మణస్త్రీకిఁ బుట్టినవానికిని, వ్యాసశిష్యునికిని, రసమునకును, భట్టువానికిని పేరు.

सुप्तेऽस्तं पश्चिमाद्रौ तु पुंसि शस्तं तु विश्रुते ।
क्लीबं क्षेमेऽथ भक्तं स्यात्सत्वरेऽन्नेतु न द्वयोः ॥१९०॥

అస్తమ్ – ఇది నిదురఁబోయినవానికి నామమయ్యెనేని ॥న॥ పశ్చిమాద్రికి నామమయ్యెనేని ॥పు॥ శస్తం – ॥న॥ ప్రసిద్ధమునకును క్షేమమునకును కూడా పేరు.

భక్తం – ॥న॥ ఇది త్వరకును, అన్నమునకును పేరు.

वृत्तं स्याद्वर्तुलातीतदृढेषु त्रिषु न द्वयोः ।
स्वरूपे चरिते पद्ये जनने वर्तनेऽपि च ॥१९१॥

వృత్తం – ఇది వట్రువయినదానికి, గడచినదానికి, బటువయినదానికిని నామమయ్యెనేని ॥త్రి॥ స్వరూపము, చరిత్రము, పద్యము, వేగము, జీవనోపాయము లకును నామమయ్యెనేని ॥న॥

उक्तं प्रोक्तेन द्वयोस्तु छन्दोभेदेऽपि भाषणे ।

ఉక్తం – ॥న॥ ఇది చెప్పఁబడినదానికిని, మొదటి ఛందస్సునకును, మాటకును పేరు.

व्यक्तं स्पष्टे ना तु बुधे तिक्तस्तु रसभेदवान् ॥१९२॥
तिक्ता स्त्री कटुरोहिण्यां सुगन्धरसयोस्तु ना ।

వ్యక్తం – ఇది స్పష్టమయినదానికి నామమయ్యెనేని ॥న॥ పండితునకు నామమయ్యెనేని ॥పు॥

తిక్తః– ఇది చేఁదుగలదానికి నామమయ్యెనేని ॥పు॥ కటుక రోహిణికి నామమయ్యెనేని ॥సీ॥ సుగంధమునకును, రుచికిని నామమయ్యెనేని ॥పు॥

रक्तोऽनुरक्ते नील्यादिरञ्जिते लोहितेऽपि च ॥१९३॥
वर्णे च ना कुङ्कुमासृक्ताम्रेषु त्वेष न द्वयोः ।

రక్తః – ఇది ప్రేమగలవానికి, నీలిమొదలయిన చాయవేయఁబడినదానికి, ఎఱుపుగలదానికి, ఎఱుపునకును నామమయ్యెనేని ॥పు॥ కుంకుమ, నెత్తురు, రాగికిని నామమయ్యెనేని ॥న॥

परित्यक्तेऽपि मुक्तस्स्यान्मुक्तो मुक्ताफले स्त्रियाम् ॥१९४॥

ముక్తః– ఇది విడువఁబడినదానికిని, అపిశబ్దమువలన ముక్తునకును నామమయ్యెనేని ॥పు॥ ముక్తి, ముత్యమునకును నామమయ్యెనేని ॥సీ॥

कान्तं चारौ स्त्री तु योषित्प्रियङ्गावुपलेऽपि ना ।

కాంతమ్ – ఇది అందమయినదానికి నామమయ్యెనేని ॥న॥ స్త్రీకి నామమయ్యెనేని ॥సీ॥ ప్రేంకణపుచెట్టు, సూదంటురాయి, అపిశబ్దమువలన ప్రియమునకును నామమయ్యెనేని ॥పు॥

क्लीबे रतं गुह्यरत्योः क्लीबमाज्याम्बुनोर्घृतम् ॥१९५॥

రతమ్ – ॥న॥ ఇది రహస్యము, రతికిని పేరు.

ఘృతమ్ - ॥న॥ ఇది నేతికిని, నీళ్లకును పేరు.

पूतादीनां त्रिलिङ्गत्वं निष्ठा चेत्कर्तृकर्मणोः ।
भावे चेत्क्लीब एवात्र सर्वतन्त्रेष्वयं विधिः ॥१९६॥

అత్ర = ఈ గ్రంథమున, పూతాదీనాం = పూతశబ్దము మొదలైనవానికి, కర్తృకర్మణోః = కర్త్రర్థక కర్మార్థకములయందు, నిష్ఠాచేత్ = క్తప్రత్యయమువచ్చెనేని, త్రిలింగత్వం = ముల్లింగములుం గలుగుట, భవేత్ = అగును. భావేచేత్ = భావార్థమున క్త ప్రత్యయము వచ్చెనేని, క్లీబఏవ = నపుంసకమే, సర్వతంత్రేషు = సకలసిద్ధాంతములయందును, అయమ్ = ఇది, విధిః = విధానము.

इति तान्ताः ॥ తాంతపదవర్గము ముగిసెను.

* * *

अर्थः प्रकारे विषये व्यवहारे प्रयोजने ।
अभिधेये धने शास्त्रे वस्तुहेतुनिवृत्तिषु ॥१९७॥

అర్థః - ॥పు॥ ఇది భేదమునకును, మృత్పాషాణాదులకును, వ్యవహారమునకును, ప్రయోజనమునకును, వాచ్యార్థమునకును, ధనమునకును, శాస్త్రమునకును, వస్తువునకును, హేతువునకును, నివర్తించుటకును పేరు.

गजपृष्ठास्तीर्णचित्रद्रव्ये वेण्वङ्कुशे कुथः ।

కుథః - ॥పు॥ ఇది ఏనుఁగు వీఁపునఁబరుచు రత్నకంబళికిని, వెదురుకును, దర్భకును పేరు.

रथो देहेऽपि सार्थस्तु वणिक्सङ्घे च संहतौ ॥१९८॥

రథః - ॥పు॥ ఇది దేహమునకును, అపిశబ్దమువలన మనోరథమునకును, రథమునకును, వాహనమునకును పేరు.

సార్థః-॥పు॥ ఇది వర్తకుల సమూహమునకు, గుంపునకు పేరు.

मन्थौ सात्त्वमन्थानौ ग्रन्थिः पर्वगदान्तरे ।

మంథః - ॥పు॥ ఇది పిండికిని, పక్వమునకును పేరు.

గ్రంథిః - ॥పు॥ ఇది గణుపునకును, రోగభేదమునకును పేరు.

ग्रन्थो धने वाक्सन्दर्भेद्वात्रिंशद्वर्णसंहतौ ॥१९९॥

గ్రంథః - ॥పు॥ ఇది ధనమునకును, శబ్దములఁగూర్చిన ప్రబంధమునకును, 32 అక్షరముల సముదాయమునకును పేరు.

आस्था प्रतिज्ञा तात्पर्यगोष्ठीयत्नोपलम्भने ।

ఆస్థా - ॥సీ॥ ఇది ప్రతిజ్ఞకును, తాత్పర్యమునకును, కొలువుకూటమునకును, యత్నమునకును, అనుభవించుటకును పేరు.

संस्था स्थितौ व्यवस्थायां समाप्त्याकारमृत्युषु ॥२००॥

సంస్థా - ॥సీ॥ ఇది స్థితికిని, మర్యాదకును, సమాప్తికిని, స్వరూపమునకును, మృతికిని పేరు.

वीथी वर्त्मनि पङ्क्तौ च गृहाङ्गे रूपकान्तरे ।

వీథీ - ॥సీ॥ ఇది మార్గమునకును, పంక్తికిని, గృహావయవమునకును, నాటకభేదమునకును పేరు.

नवनीतं जलं पाथ मन्नं तोयञ्च पाथसी ॥२०१॥

పాథం - ॥న॥ ఇది వెన్నకును, ఉదకమునకును పేరు.

పాథః - ॥స్॥ ॥న॥ ఇది అన్నమునకును, ఉదకమునకును పేరు.

जलावतारो गुरुयोन्युपायशास्त्रादियज्ञो मुनिजुष्टतोयम् ।
मन्त्रादयोऽष्टादशपुण्यभूमिः पात्रं जलं स्त्रीकुसुमञ्च तीर्थम् ॥२०२॥

తీర్థమ్ - ॥న॥ ఇది రేవునకును, గురువునకును, యోనికిని, ఉపాయమునకును, శాస్త్రమునకును, యజ్ఞమునకును, మహర్షులు స్నానముచేయు జలాశయమునకును, రాజుయొక్క యాలోచన స్థలము మొదలగు 18 స్థలములకును, పుణ్యస్థలమునకును, పాత్రమునకును, ఉదకమునకును, స్త్రీలముట్టునకును పేరు.

पृथुर्नृपे स्त्री तु कृष्णजीरके महति त्रिषु ।

పృథుః – ఇది ఒక రాజునకు పేరగునపుడు ॥పు॥ నల్లజీలకఱ్ఱకు పేరగునపుడు ॥స్త్రీ॥ విస్తారమయినదానికి పేరయినపుడు ॥త్రి॥

कटे स्त्री गर्भयोरश्वघोणायां प्रोथमस्त्रियाम् ।।२०३।।

ప్రోథమ్ – ॥పు॥ ఇది పిఱుఁదునకును, స్త్రీకిని, గర్భమునకును, గుఱ్ఱము యొక్క ముక్కునకును పేరు.

सिक्थो भक्तपुलाके ना मधूच्छिष्टे तु न स्त्रीयाम् ।

సిక్థః – ఇది మెతుకునకు పేరగునపుడు ॥పు॥ మైనమునకు పేరగునపుడు ॥పు॥

नीली सूक्ष्मेलयोस्तुत्थातुत्थस्स्यादञ्जने पुमान् ।।२०४।।

తుత్థా – ఇది నీలిచెట్టునకును, స్వల్పభూమికిని పేరగునపుడు ॥స్త్రీ॥ రసాంజనమునకు పేరైనపుడు ॥పు॥

नाथस्त्रिषु प्रभौनेन्द्रे प्रस्थोऽस्त्री सानुमानयोः ।

నాథః – ఇది ప్రభువునకుఁ బేరగునపుడు ॥త్రి॥ ఇంద్రునకు ప్రస్థః–॥పు॥ ఇది కొండచరియకును, కుంచమునకును పేరు.

याचके धनिके त्वर्थी दुस्थौ त्रिष्वज्ञदुर्गतौ ।।२०५।।

అర్థీ (న్)– ॥పు॥ ఇది యాచకునకును, ధనికునకును పేరు.

దుస్థః – ॥త్రి॥ ఇది మూఢునకును, కష్టమునుజెందినవానికిని పేరు.

इति थान्ताः ।। థాంతపదవర్గము ముగిసెను.

शब्दोऽक्षर यशो गीतव्योमवाक्यध्वनिष्वपि ।

శబ్దః–॥పు॥ ఇది అక్షరమునకును, కీర్తికిని, గానమునకును, ఆకాశమునకును, వాక్యమునకును, ధ్వనికిని పేరు.

अब्दस्संवत्सरे मेघे क्षोदो रजसि पेषणे ।।२०६।।

అబ్దః-౹౹పు౹౹ ఇది సంవత్సరమునకును, మేఘమునకును పేరు.

క్షోదః-౹౹పు౹౹ ఇది ధూళికిని, నూఱుటకును పేరు.

वशाभिप्राययोश्छन्दस्स्यात्पर्णे गरुतिच्छदः ।

చందః-౹౹పు౹౹ ఇది అధీనునికి, అభిప్రాయమునకును పేరు.

ఛదః-౹౹పు౹౹ ఇది ఆకునకును, ఱెక్కకును పేరు.

गजदानं गर्वहर्षरेतो मृगमदा मदाः ।।२०७।।

మదః-౹౹పు౹౹ ఇది ఏనుఁగు మదమునకును, గర్వమునకును, సంతోషమునకును, రేతస్సునకును, కస్తూరికిని పేరు.

वेदश्छन्दसि यज्ञाङ्गे रदो दन्ते विलेखने ।

వేదః-౹౹పు౹౹ ఇది వేదమునకును, అత్తిచెట్టునకును పేరు.

రదః-౹౹పు౹౹ ఇది దంతమునకును, గీరుటకును పేరు.

भेदस्स्यादुपजापे च विदारणविशेषयोः ।।२०८।।

భేదః-౹౹పు౹౹ ఇది భేదోపాయమునకును, పగల్చుటకును, విశేష జ్ఞానమునకును పేరు.

शादः पङ्के बालतृणे स्वेदस्स्वेदनघर्मयोः ।

శాదః-౹౹పు౹౹ ఇది అడుసునకును, లేఁతకసవునకును పేరు.

స్వేదః-౹౹పు౹౹ ఇది చెమటపట్టుటకును, చెమటకును పేరు.

पादो बुध्ने तुरीयांशे शैलप्रत्यन्तपर्वते ।।२०९।।

పాదః-౹౹పు౹౹ ఇది చెట్టుమొదటికిని, నాల్గవభాగమునకును, కొండ సమీపముననున్న తిప్పకును పేరు.

चरणे किरणे चाथ क्लेदो रसशशाङ्कयोः ।

పాదమునకును, కిరణమునకును కూడా పేరు.

క్లేదః-౹౹పు౹౹ ఇది రుచికిని, చంద్రునకును పేరు.

कन्दो वृक्षादिमूले च सूरणाम्बुदयोरपि ॥२१०॥

కన్దః–॥పు॥ ఇది వృక్షాదులయొక్క వేరునకును, కలువగడ్డకును, మేఘమునకును పేరు.

स्कन्दो गुहे नदीकूले साद्यश्वारोहसूतयोः ।

స్కందః–॥పు॥ ఇది కుమారస్వామికిని, నదియొక్కగట్టునకును పేరు.

సాదీ(న్)–॥పు॥ ఇది గుఱ్ఱపురౌతునకును, సారథికిని పేరు.

पादुकोपानहोः पादू छर्दिर्वमनरेतसोः ॥२११॥

పాదూ–॥స్త్రీ॥ ఇది చెప్పునకును, పావుకోళ్లకును పేరు.

ఛర్దిః–॥స్త్రీ॥ ఇది కక్కుటకును, రేతస్సునకును పేరు.

पादभूषाशृङ्खलयोरदुस्त्रयस्त्वमी स्त्रियः ।

అదుః–॥స్త్రీ॥ ఇది అందె మొదలయిన పాదాభరణములకును, ఏనుఁగులఁగట్టు గొలుసునకును పేరు.

అమీ – ఈ పాదూ, ఛర్ది, అదు, అను శబ్దములు మూడును, స్త్రియః = స్త్రీలింగములు గలవి.

पदव्याजाङ्घ्रितच्चिह्नस्थानत्राणांशुलक्षसु ॥२१२॥
व्यवसाये सुप्तिङ्गोघे सायके वस्तु वाक्ययोः ।

పదమ్ –॥న॥ ఇది స్వార్థమయి యొకదానినుద్దేశించి మఱియొకదానిఁ జేయుటకును, పాదమునకును, అడుగుజాడకును, స్థానమునకును, రక్షించుటకును, కిరణమునకును, అడియాళమునకును, ఉద్యోగమునకును, సుబంతతిజంత సమూహమునకును, బాణమునకును, వస్తువునకును, వాక్యమునకును పేరు.

छंदांसि त्रिष्टुबादीनि श्रुतीच्छानुनया अपि ॥२१३॥

ఛందః (స్) –॥న॥ ఇది త్రిష్టుప్ మొదలగు ఛందస్సులకును, వేదమునకును, ఇచ్ఛకును, ఊరడించుటకును పేరు.

नदस्समुद्रे निनदे सरिद्भेदे नदी सरित् ।

నదః–॥పు॥ ఇది సముద్రమునకును, ధ్వనికిని, పడమరగాఁ బారునదికిని పేరు. నదీ –॥సీ॥ ఇది నదికిఁబేరు.

गदो रोगहरिभ्रात्रोर्गदा स्यादायुधान्तरे ॥२१४॥

గదః – ఇది రోగమునకును, శ్రీకృష్ణునితమ్మునికిని పేరైనపుడు ॥పు॥ ఆయుధ విశేషమునకుఁ బేరగునపుడు ॥సీ॥

कुन्दं माघ्ये च कुन्दो ना निधिभेदमुरद्विषोः ।

కుందమ్ – ఇది మొల్లపూవునకుఁ బేరగునపుడు ॥న॥ నిధికిని విష్ణువునకును బేరగునపుడు ॥పు॥

मन्दः पुंसि रवेस्सूनौ गजभेदे त्वयं त्रिषु ॥२१५॥
खलमूर्खजडस्वैरस्वल्पनिर्भाग्यरोगिषु ।

మందః – ఇది శనైశ్చరునకుఁ బేరైనపుడు ॥పు॥ మందజాతియేనుఁగునకును, కొండెగానికిని, మూర్ఖునకును, వివేకహీనునకును, స్వేచ్ఛకును, కొంచెమునకును, నిర్భాగ్యునకును, రోగికిని పేరయినపుడు ॥త్రి॥

मृद्वनुष्णेऽपि मधुरं मृष्टस्स्यात्स्वाद्विमौ त्रिषु ॥२१६॥

మృదు–॥త్రి॥ ఇది వేఁడి లేని దానికిని, అపి శబ్దమువలన మెత్తని దానికిని పేరు.

స్వాదు–॥త్రి॥ ఇది మధురమయిన, రుచిగల దానికిని పేరు. ఈ మృదు స్వాదుశబ్దములు రెండును త్రిలింగములు గలవి.

इति दान्ताः ॥ దాంతపదవర్గము ముగిసెను.

बुधस्सूरौ सुरे सौम्ये वेधा विष्णौ विधातरि ।

బుధః–॥పు॥ ఇది పండితునకును, దేవతకును, బుధునకును పేరు.

వేధాః(స్)-॥పు॥ ఇది విష్ణువునకును, బ్రహ్మకును పేరు.

विधुस्सुधापरे काले विष्णौ नातेऽग्नि रक्षसोः ॥२१७॥

విధుః-॥పు॥ ఇది చంద్రునకును, కాలమునకును, విష్ణువునకును, వాయువునకును, అగ్నికిని, రాక్షసునికిని పేరు.

विधिर्विधाने नियतौ काले पद्मभवेप्यथ ।

విధిః-॥పు॥ ఇది చేయుటకును, దైవమునకును, కాలమునకును, బ్రహ్మకును, అపిశబ్దమువలన ప్రకాశమునకును, విధాయక వాక్యమునకును పేరు.

अधिष्ठाने चित्तदुःखे व्यसने बन्धनेऽपि च ॥२१८॥
आधिर्बोधिस्समाधौ च कुक्कुटाश्वत्थबुद्धिषु ।

ఆధిః-॥పు॥ ఇది ఒకదానికి నాధారమైనదానికిని, మనోవ్యాధికిని, వ్యసనమునకును, బంధనమునకును పేరు.

బోధిః-॥పు॥ ఇది సమాధికిని, కోడికిని, రావిచెట్టునకును, బుద్ధికిని పేరు.

अब्धिस्सरस्सरस्वन्तौ बन्धूबन्धूकबान्धवौ ॥२१९॥

అబ్ధిః-॥పు॥ ఇది కొలనికిని, సముద్రమునకును పేరు.

బంధుః-॥పు॥ ఇది మంకెనచెట్టునకును, బంధువునకును పేరు.

गन्धो गन्धकसम्बन्धामोदलेशस्मयेषु च ।

గంధః-॥పు॥ ఇది గంధకమునకును, సంబంధమునకును, పరిమళమునకును, లేశమునకును, గర్వమునకును పేరు.

स्कन्धो देहविभागेंऽसे प्रकाण्डे संहतौ नृपे ॥२२०॥

స్కంధః-॥పు॥ ఇది బౌద్ధశాస్త్రమునఁజెప్పిన రూపవేదనా విజ్ఞాన సంజ్ఞాసంస్కారములను పంచస్కంధములకును, మూఁపునకును, వేళ్ళు మొదలుకొని కొమ్మలవఱకుఁగల చెట్టుయొక్క మధ్యభాగమునకును, గుంపునకును, రాజునకును పేరు.

विधा विधाने हस्त्यन्ने प्रकारे वेतनेऽपि च ।

విధా – ॥సీ॥ ఇది చేయుటకును, గజాన్నమునకును, ప్రకారమునకును, కూలికిని పేరు.

सुधामृतं लेपभेदो मूर्वा सर्पाशनं स्नुही ॥२२१॥

సుధా – ॥సీ॥ ఇది అమృతమునకును, సున్నముపూఁతకును, చాఁగకును, సర్పాశనమునకును, జెముడుచెట్టునకును పేరు.

वधूर्नवोढास्नुषयोर्भार्या स्त्री शारिबासु च ।

వధూః–॥సీ॥ ఇది నూతనముగ వివాహము చేయఁబడిన పెండ్లి కూఁతునకును, కోడలికిని, భార్యకును, స్త్రీకిని, సుగంధపాలతీగెకును పేరు.

गोधा तले निहाकाया मृद्धिर्मोदसुखर्थिषु ॥२२२॥

గోధా – ॥సీ॥ ఇది వింటినారిదెబ్బతగులకుండుటకై చేతఁగట్టుకొను తోలునకును, నీరుడుమునకును పేరు.

బుద్ధిః – ॥సీ॥ ఇది సంతోషమునకును, సుఖమునకును వృద్ధికిని పేరు.

सन्धाऽवधौ प्रतिज्ञायां श्रद्धा त्वास्तिक्यकाङ्क्षयोः ।

సంధా – ॥సీ॥ ఇది మర్యాదకును, ప్రతిజ్ఞకును పేరు.

శ్రద్ధా–॥సీ॥ ఇది కలదనునమ్మకమునకును, ఇచ్ఛకును పేరు.

आलस्यनिद्रयोर्मिद्धं खण्डेऽर्धोऽर्धं समांशके ॥२२३॥

మిద్ధమ్–॥న॥ ఇది ఆలస్యమునకును, నిద్రకును పేరు.

అర్ధః – ఇది ఖండమునకుఁ బేరగునపుడు ॥పు॥ సమాంశమునకుఁ బేరగునపుడు ॥న॥

चैत्रवसन्त मधुद्रुहदैत्यविशेषु पुंसि मधुशब्दः ।
क्लीबे त्वम्बुनि दुग्धे मकरन्दे क्षौद्रमध्ययोरस्त्री ॥२२४॥

మధుః – ఇది చైత్రమాసమునకును, వసంతర్తువునకును, విష్ణువునకును,

రాక్షసునకును పేరైనపుడు ॥పు॥ ఉదకమునకును, పాలకును పూఁదేనెకును, భ్రామరమను తేనెకును, ఇప్పపువ్వుకల్లునకును పేరగునపుడు ॥ప్న॥

राधा कर्णस्योपमाता विशाखा गोपिकासु च ।
ना वैशाखेऽथ बाधास्याद्वाना दुःखीनिषेधयोः ॥२२५॥

రాధా - ఇది కర్ణునిదాదికిని, విశాఖానక్షత్రమునకును, రాధయను గోపికకును పేరైనపుడు ॥సీ॥ వైశాఖమాసమునకు పేరైనపుడు కూడా ॥పు॥

బాధా-॥ప్స॥ ఇది దుఃఖమునకును, నిషేధమునకును పేరు.

सिद्धः पुमान् देवयोनौ नित्यनिष्पन्नयोस्त्रिषु ।

సిద్ధః - ఇది దేవయోని విశేషమయిన సిద్ధునికిఁ బేరైనపుడు ॥పు॥ నిత్యమయిన దానికిని, పాకాదులచేత నాయతమయిన యన్నాదులకును పేరైనపుడు ॥త్రి॥

दिग्धो विषाक्तबाणे ना त्रिषु लिप्तप्रबुद्धयोः ॥२२६॥

దిగ్ధః - ఇది విషముచేఁబూయఁబడిన బాణమునకు పేరైనపుడు ॥పు॥ లేపముచేయఁబడినదానికిని, వికసించినదానికిని పేరైనపుడు ॥త్రి॥

त्रिषु स्याद्बुधिते बुद्धं विद्वत्सुगतयोः पुमान् ।

బుద్ధమ్ - ఇది మేలుకొన్నవానికి పేరైనపుడు ॥త్రి॥ విద్వాంసునకును, బుద్ధదేవునకును పేరైనపుడు ॥పు॥

श्रद्धावति त्रिषु श्राद्धः पितृकृत्ये तु न द्वयोः ॥२२७॥

శ్రాద్ధః - ఇది శ్రద్ధగలవానికి పేరైనపుడు ॥త్రి॥ పితృకార్యమునకు పేరైనపుడు ॥న॥

साधु स्त्रिषूचिते चारौ सभ्ये वार्धुषिकेऽपि ना ।

సాధుః - ఇది యోగ్యమయినదానికిని, సుందరమైనదానికిని పేరైనపుడు ॥త్రి॥ సభాయోగ్యునకును, వడ్డివల్ల జీవించువానికిని పేరైనపుడు ॥పు॥

विनेत्रेऽन्धस्त्रिषु ध्वान्ते क्लीबे सिन्धुस्तु वारिधौ ॥२२८॥

विधा विधाने हस्त्यन्ने प्रकारे वेतनेऽपि च ।

విధా – ॥సీ॥ ఇది చేయుటకును, గజాన్నమునకును, ప్రకారమునకును, కూలికిని పేరు.

सुधामृतं लेपभेदो मूर्वा सर्पाशनं स्नुही ॥२२१॥

సుధా – ॥సీ॥ ఇది అమృతమునకును, సున్నముపూఁతకును, చాఁగకును, సర్పాశనమునకును, జెముడుచెట్టునకును పేరు.

वधूर्नवोढास्नुषयोर्भार्या स्त्री शारिबासु च ।

వధూః–॥సీ॥ ఇది నూతనముగ వివాహము చేయఁబడిన పెండ్లి కూఁతునకును, కోడలికిని, భార్యకును, స్త్రీకిని, సుగంధపాలతీగెకును పేరు.

गोधा तले निहाकाया मृद्धिर्मोदसुखर्थिषु ॥२२२॥

గోధా – ॥సీ॥ ఇది వింటినారిదెబ్బతగులకుండుటకై చేతఁగట్టుకొను తోలునకును, నీరుడుమునకును పేరు.

బుద్ధిః – ॥సీ॥ ఇది సంతోషమునకును, సుఖమునకును వృద్ధికిని పేరు.

सन्धाऽवधौ प्रतिज्ञायां श्रद्धा त्वास्तिक्यकाङ्क्षयोः ।

సంధా – ॥సీ॥ ఇది మర్యాదకును, ప్రతిజ్ఞకును పేరు.

శ్రద్ధా–॥సీ॥ ఇది కలదనునమ్మకమునకును, ఇచ్ఛకును పేరు.

आलस्यनिद्रयोर्मिद्धं खण्डेऽर्धोऽर्धं समांशके ॥२२३॥

మిద్ధమ్–॥న॥ ఇది ఆలస్యమునకును, నిద్రకును పేరు.

అర్ధః – ఇది ఖండమునకుఁ బేరగునపుడు ॥పు॥ సమాంశమునకుఁ బేరగునపుడు ॥న॥

चैत्रवसन्त मधुद्रुहदैत्यविशेषु पुंसि मधुशब्दः ।
क्लीबे त्वम्बुनि दुग्धे मकरन्दे क्षौद्रमध्ययोरस्त्री ॥२२४॥

మధుః – ఇది చైత్రమాసమునకును, వసంతర్తువునకును, విష్ణువునకును,

రాక్షసునకును పేరైనపుడు ॥పు॥ ఉదకమునకును, పాలకును పూఁదేనెకును, భ్రామరమను తేనెకును, ఇప్పపువ్వుకల్లునకును పేరగునపుడు ॥న్ప॥

राधा कर्णस्योपमाता विशाखा गोपिकासु च ।
ना वैशाखेऽथ बाधास्याद्वाना दुःखीनिषेधयोः ॥२२५॥

రాధా – ఇది కర్ణునిదాదికిని, విశాఖానక్షత్రమునకును, రాధయను గోపికకును పేరైనపుడు ॥సీ॥ వైశాఖమాసమునకు పేరైనపుడు కూడా ॥పు॥

బాధా–॥న్స॥ ఇది దుఃఖమునకును, నిషేధమునకును పేరు.

सिद्धः पुमान् देवयोनौ नित्यनिष्पन्नयोस्त्रिषु ।

సిద్ధః – ఇది దేవయోని విశేషమయిన సిద్ధునికిఁ బేరైనపుడు ॥పు॥ నిత్యమయిన దానికిని, పాకాదులచేత నాయతమయిన యన్నాదులకును పేరైనపుడు ॥త్రి॥

दिग्धो विषाक्तबाणे ना त्रिषु लिप्तप्रबुद्धयोः ॥२२६॥

దిగ్ధః – ఇది విషముచేఁబూయఁబడిన బాణమునకు పేరైనపుడు ॥పు॥ లేపముచేయఁబడినదానికిని, వికసించినదానికిని పేరైనపుడు ॥త్రి॥

त्रिषु स्याद्बुधिते बुद्धं विद्वत्सुगतयोः पुमान् ।

బుద్ధమ్ – ఇది మేలుకొన్నవానికి పేరైనపుడు ॥త్రి॥ విద్వాంసునకును, బుద్ధదేవునకును పేరైనపుడు ॥పు॥

श्रद्धावति त्रिषु श्राद्धः पितृकृत्ये तु न द्वयोः ॥२२७॥

శ్రాద్ధః – ఇది శ్రద్ధగలవానికి పేరైనపుడు ॥త్రి॥ పితృకార్యమునకు పేరైనపుడు ॥న॥

साधु स्त्रिषूचिते चारौ सभ्ये वार्धुषिकेऽपि ना ।

సాధుః – ఇది యోగ్యమయినదానికిని, సుందరమైనదానికిని పేరైనపుడు ॥త్రి॥ సభాయోగ్యునకును, వడ్డివల్ల జీవించువానికిని పేరైనపుడు ॥పు॥

विनेत्रेऽन्धस्त्रिषु ध्वान्ते क्लीबे सिन्धुस्तु वारिधौ ॥२२८॥

देशे नदे गजमदे ना नद्यान्तु स्त्रियामयम् ।

అంధః–ఇది గ్రుడ్డివానికి పేరైనపుడు ॥త్రి॥ అంధకారమునకు పేరైనపుడు ॥న॥

సింధుః – సముద్రమునకును, సింధుదేశమునకును, పడమరగా ప్రవహించు పురుషనదమునకును, ఏనుఁగుమదమునకును పేరైనపుడు ॥పు॥ నదికి పేరైనపుడు॥స్త్రీ॥

दुग्धं नपुंसकं क्षीरे भेद्यलिङ्गं प्रपूरिते ॥२२९॥

దుగ్ధమ్ – ఇది పాలకు పేరైనపుడు ॥న॥ నిండింపఁబడినదానికి పేరగునపుడు విశేష్యలింగము.

लुब्धो ना मृगयागृध्नौ त्रिलिङ्गस्स्यादथ त्रिषु ।

లుబ్ధః – ఇది వేఁటగానికి పేరైనపుడు ॥పు॥ ఆశగలవానికి పేరైనపుడు॥త్రి॥

मुग्धस्सौम्ये नवे मूढे विद्धस्ताडितनुन्नयोः ॥२३०॥

ముగ్ధః–॥త్రి॥ ఇది సాధునకును, క్రొత్తదానికిని, మూఢునకును పేరు.

విద్ధః–॥పు॥ ఇది కొట్టువడినదానికిని, త్రోయఁబడినవానికిని పేరు.

समृद्धौ स्थविरे वृद्धश्शुद्धः केवलपूतयोः ।

వృద్ధః–॥పు॥ ఇది సమృద్ధికిని, ముదిసినదానికిని పేరు.

శుద్ధః–॥పు॥ ఇది ఒంటరిగానికిని, పరిశుద్ధునకును పేరు.

इति धान्ताः ॥ ధాంతపదవర్గము ముగిసెను.

जनस्समूहे लोकेऽपि जिनावर्हतथागतौ ॥२३१॥

జనః – ॥పు॥ ఇది సమూహమునకును, లోక విశేషమునకును జనమునకును పేరు. 'జనోలోకేలోకభేదే' యని పాఠాంతరముంగలదు.

జినః – ॥పు॥ ఇది పూజ్యునకును, బుద్ధదేవునకును పేరు.

भेनौ भानुनिशानाथौ भानू किरणभास्करौ ।

భేనః – ॥పు॥ ఇది సూర్యునకును, చంద్రునకును పేరు.

భానుః – ॥పు॥ ఇది కిరణమునకును, సూర్యునకును పేరు.

वह्निरक्ष्णि हयेऽग्नौ च मुनिर्बुद्धद्रुमर्षिषु ॥२३२॥

వహ్నిః – ॥పు॥ ఇది కంటికిని, గుఱ్ఱమునకును, అగ్నికిని పేరు.

మునిః – ॥పు॥ ఇది బుద్ధదేవునకును, వృక్షవిశేషమునకును, మునికిని పేరు.

बुध्नश्शिफायां मूले च सूनुः पुत्रेऽनुजे रवौ ।

బుధ్నః – ॥పు॥ ఇది చెట్టు మొదలుకొని తుదవఱకుఁబోయిన తీగెకును (అనఁగా నూడ), చెట్టుమొదటికిని పేరు.

సూనుః – ॥పు॥ ఇది కుమారునకును, తమ్మునకును, సూర్యునకును పేరు.

वीनो मृगान्तरे तन्तौ व्रीहिभेदे शुकान्तरे ॥२३३॥

వీనః – ॥పు॥ ఇది మృగవిశేషమునకును, దారమునకును, ధాన్య భేదమునకును, చిలుకలలో నొక భేదమునకును పేరు.

स्वप्नस्सुप्तस्य धीर्निद्रा मीनो राश्यन्तरेऽपि च ।

స్వప్నః – ॥పు॥ ఇది నిద్రపోయిన బుద్ధికిని, నిద్రకును పేరు.

మీనః – ॥పు॥ మీనరాశికిని, అపిశబ్దమువలన మత్స్యము.

धानाभ्रष्टयवे वृक्षबीजे स्याद्धान्यकेऽपि च ॥२३४॥

ధానా–॥స్త్రీ॥ ఇది బొరుగులకును, వృక్షబీజమునకును, ధాన్యమునకును పేరు.

परस्त्रीभार्ययोर्जानिर्जनिर्जन्मजनिस्स्नुषा ।

జానిః–॥స్త్రీ॥ ఇది పరస్త్రీకిని, భార్యకును పేరు.

జనిః – ఇది పుట్టుకకు పేరైనపుడు ॥ప్ను॥ కోడలికి పేరైనపుడు ॥స్త్రీ॥

ज्योत्स्नी पटोलिका सा च रात्रिश्चन्द्रिकयाऽन्विता ॥२३५॥

జ్యోత్స్నీ – ॥స్త్రీ॥ ఇది పొట్లతీగెకును, వెన్నెలతోఁగూడిన రాత్రికిని, వెన్నెలకును పేరు.

ज्योत्स्ना सचन्द्रनक्षत्ररात्रौ चन्द्रातपेऽपि च ।

జ్యోత్స్న - ॥సీ॥ ఇది చంద్రనక్షత్రములతోఁగూడిన రాత్రికిని, వెన్నెలకును పేరు.

रत्नं मणौ च श्रेष्ठे च वनं कानवनीरयोः ।।२३६।।

రత్నమ్-॥న॥ ఇది మణికిని, శ్రేష్ఠవస్తువునకును పేరు.

వనమ్-॥న॥ ఇది అడవికిని, ఉదకమునకును పేరు.

गतिवाहनयोर्यानं पानं पीतौ च रक्षणे ।

యానమ్-॥న॥ ఇది పోవుటకును, వాహనమునకును పేరు.

పానమ్-॥న॥ ఇది త్రాగుటకును, రక్షించుటకును పేరు.

दानं गजमदे त्यागे शुद्धिखण्डनयोरपि ।।२३७।।

దానమ్-॥న॥ ఇది ఏనుఁగుమదమునకును, త్యాగమునకును, పరిశుద్ధికిని, ఖండించుటకును పేరు.

अवकाशे स्थितौ स्थानं स्थाने स्यादुचितेऽव्ययम् ।

స్థానమ్-॥న॥ ఇది ఉనికికిని, తావునకును పేరు.

స్థానే - ॥అవ్య॥ ఇది యుక్తమనుటకు పేరు.

चिह्नमङ्के पताकायां द्युम्नं वित्ते पराक्रमे ।।२३८।।

చిహ్నమ్-॥న॥ ఇది గుఱుతునకును, టెక్కెమునకును పేరు.

ద్యుమ్నమ్-॥న॥ ఇది ధనమునకును, పరాక్రమమునకును పేరు.

स्नानीयसेकयोस्स्नानमेनस्स्यान्मन्तु किल्बिषे ।

స్నానమ్-॥న॥ ఇది స్నానయోగ్యవస్తువునకును, స్నానమునకును పేరు.

ఏనః-॥స్-న॥ ఇది అపరాధమునకును, పాపమునకును పేరు.

इनो भूपे रवौ पुंसि धनिकस्वामिनोस्त्रिषु ।।२३९।।

ఇనః – ఇది రాజునకును, సూర్యునకును పేరయినపుడు ॥పు॥ ధనికునకును, పోషకునకును పేరయినపుడు ॥త్రి॥

योनिर्द्वयोर्भगे स्थाने कारणाकारयोरपि ।

యోనిః–॥ప్సు॥ ఇది భగమునకును, స్థానమునకును, కారణమునకును, ఆకారమునకును పేరు.

तनुस्त्वक्काययोः स्त्री स्याद्विरलस्वल्पयोस्त्रिषु ।।२४०।।

తనుః– ఇది చర్మమునకును, శరీరమునకును పేరగునపుడు ॥స్త్రీ॥ విరళమగుటకును, స్వల్పమునకును పేరగునపుడు ॥త్రి॥

कठिनाधिकसान्द्रेषु वाद्यमध्यमनृत्तयोः ।
मुस्तामुद्गरमूर्तेषु त्रिषु मेघे पुमान् घनः ।।२४१।।

ఘనః – ఇది కఠినమయినదానికిని, అధికమైనదానికిని, దట్టమైనదానికిని, కాంస్యతాళమధ్యభాగమునకును, వృత్తమునకును, తుంగముస్తకును, లోహపు గుదియకును, కాఠిన్యమునకును పేరైనపుడు ॥త్రి॥ మేఘమునకు పేరగునపుడు ॥పు॥

वानं शुष्के शुष्कफले वनसम्बन्धिनि त्रिषु ।
क्लीबे त्वयं सुरङ्गायां सौरभे सेवने गतौ ।।२४२।।

వానమ్ – ఇది ఎండినదానికిని, ఎండినఫలమునకును పేరగునపుడు ॥న॥ వనసంబంధియైనదానికి పేరగునపుడు ॥త్రి॥ సురంగమునకును, పరిమళమునకును, కుట్టుటకును, పోవుటకును పేరగునపుడు ॥న॥

मानस्त्रीणां कोपभेदे गर्वे चित्तोन्नतावपि ।
मानं प्रमाणे प्रस्थादौ भक्तेऽन्नं भक्षिते त्रिषु ।।२४३।।

మానః – ఇది స్త్రీలయొక్క కోపవిశేషమునకును, గర్వమునకును, నేనతిశయుండనను చిత్తౌన్నత్యమునకును పేరగునపుడు ॥పు॥ ప్రమాణమునకును, ముంత మొదలగు కొలుచు సాధనములకును పేరగునపుడు ॥న॥

అన్నమ్ - ఇది అన్నమునకు పేరగునపుడు ॥న॥ భక్షింపఁబడినదానికి పేరైనపుడు ॥త్రి॥

नग्नो वन्दिक्षपणयोरयं विवसने त्रिषु ।

నగ్నః- ఇది కనినవానికిని, క్షపణకుండను జైనమతోద్ధారకునకును పేరగునపుడు ॥పు॥ వస్త్రహీనునకు పేరగునపుడు ॥త్రి॥

सूनं शून्ये त्रिषु क्लीबे पुष्पे सूना तु मेखला ॥२४४॥
रश्मौ नद्यां वधस्थाने रसनाधस्स्थलेऽपि सा ।

సూనమ్ - ఇది శూన్యమయినదానికి పేరగునపుడు ॥త్రి॥ పుష్పమునకు పేరగునపుడు ॥న॥ మొలనూలునకును, కిరణమునకును, నదికిని, చంపునట్టి స్థలమునకును, నాలుక యడుగుననున్న కొండనాలుకకును పేరయినపుడు ॥సీ॥

स्याच्छन्नं रहसि क्लीबे छादिते तु त्रिलिङ्गकम् ॥२४५॥

ఛన్నమ్ - ఇది రహస్యమునకు పేరగునపుడు ॥న॥ కప్పఁబడినదానికి పేరగునపుడు ॥త్రి॥

सन्नमल्पे विशीर्णादौ विन्नं लब्धे विचारिते ।

సన్నమ్-॥న॥ ఇది అల్పమునకును, జీర్ణమగుటకును పేరు.

విన్నమ్-॥న॥ ఇది పొందఁబడినదానికిని, విచారింపఁబడినదానికిని పేరు.

अन्यदारितमिश्रेषु भिन्नमेते त्रयस्त्रिषु ॥२४६॥

భిన్నమ్-॥న॥ ఇది వేఱైనదానికిని, ధరింపఁబడినదానికిని, కూ ఏతే = ఈ సన్న, విన్న, భిన్నశబ్దములు, త్రయః = మూఁడును, త్రిషు = త్రిలింగములయందును వర్తించును.

इति नान्ताः ॥ నాంతపదవర్గము ముగిసెను.

रोपो बाणे रोपणे च लेपो भोजनगर्वयोः ।

రోపః–॥పు॥ ఇది బాణమునకును, ఎక్కుపెట్టుటకును పేరు.

లేపః–॥పు॥ ఇది భోజనమునకును, గర్వమునకును పేరు.

दर्पोऽहङ्कारकस्तूर्योर्बाष्पो नेत्रजलोष्मणोः ॥२४७॥

దర్పః–॥పు॥ ఇది అహంకారమునకును, కస్తూరికిని పేరు.

బాష్పః–॥పు॥ ఇది కన్నీటికిని, వేఁడిమికిని పేరు.

सूपो व्यञ्जनभेदे च सूपकारे च सूदवत् ।

సూపః–॥పు॥ ఈ శబ్దము సూదశబ్దమువలె పప్పునకును, వంటవానికిని పేరు.

शपथाक्रोशयोश्शापः कपयोऽर्केभवानराः ॥२४८॥

శాపః–॥పు॥ఇది శపథమునకును, కోపమువలన తిట్టునట్టి తిట్టునకును పేరు.

కపిః–॥పు॥ ఇది సూర్యునకును, ఏనుఁగునకును, కోఁతికిని పేరు.

कूपः कुकुन्दरे गर्ते गुणवृक्षे प्रहावपि ।

కూపః–॥పు॥ ఇది ఆఁడుదానిపిఱుఁదులమీఁదనుండు గుంతలకును, గుంటకును, ఓడమీఁది టెక్కెముగట్టుస్తంభమునకును, బావికిని పేరు.

कल्पस्तु प्रलये न्याये शास्त्रे ब्रह्मादिने विधौ ॥२४९॥
सुरद्रुमे विकल्पे च प्रत्ययश्चेत्समार्थकः ।

కల్పః–॥పు॥ ఇది ప్రళయమునకును, న్యాయమునకును, శాస్త్రమునకును, బ్రహ్మయొక్క దినమునకును, విధికిని, కల్పవృక్షమునకును, వికల్పమునకును పేరు. ఈ కల్పశబ్దము వ్యాకరణ శాస్త్రమున విధింపఁబడిన కల్పప్రత్యయమాయెనేని సమాసార్థము. అనఁగా 'ప్రభాతకల్పారాత్రిః, అగ్నికల్పశ్శత్రుః' ఇత్యాది స్థలములయందు ప్రాతఃకాలసమానము రాత్రియనియు, అగ్నితుల్యుఁడు శత్రువనియు తెలిసికొనునది.

निन्दाविलम्बयोः क्षेपो वपा विवरमेदसोः ।।२५०।।

క్షేపః-॥పు॥ ఇది నిందకును, కాలవిడంబమునకును పేరు.

వపా-॥సీ॥ ఇది బిలమునకును, మెదడునకును పేరు.

रूपं स्वभावे शुक्लादौ सौन्दर्ये नाटकेऽपि च ।

రూపమ్-॥న॥ ఇది స్వభావమునకును, శుక్లాదులకును, సౌందర్యమునకును, నాటకమునకును, అపిశబ్దమువలన ఆకారమునకును పేరు.

वपुः काये शुभाकारे त्रपु सीसकरङ्गयोः ।।२५१।।

వపుః॥స్-న॥ ఇది శరీరమునకును, శుభమైనయాకారమునకును పేరు.

త్రపుః -॥న॥ ఇది సీసమునకును, తగరమునకును పేరు.

स्त्रीणामृतौ विकासे च पुष्पं सर्पिर्घृताम्बुनोः ।

పుష్పమ్-॥న॥ ఇది స్త్రీఋతువునకును, వికసించుటకును పేరు.

సర్పిః॥స్-న॥ ఇది నేతికిని, ఉదకమునకును పేరు.

तल्पं शय्याट्टजायासु कृपः कश्चित्कृपा दया ।।२५२।।

తల్పమ్-॥న॥ ఇది పాన్పునకును, నీళ్లకుగట్టునట్టళ్లకును, ఆకలికిని పేరు.

కృపః- ఇది కృపాచార్యునకు పేరగునపుడు ॥పు॥ దయకు పేరగునపుడు ॥సీ॥

माघे पुमान् व्रते क्लीबे तपो गोपस्तु पल्लवे ।
गोष्ठाध्यक्षे महीशे च स्याद्गोपी शारिबाऽपिच ।।२५३।।

తపః॥స్॥ ఇది మాఘమాసమునకు పేరైనపుడు ॥పు॥ వ్రతమునకు పేరైనపుడు ॥న॥ గోపః-॥పు॥ ఇది గొల్లవానికిని, పశువులదొడ్డికావలివానికిని, భూమిపతికిని పేరు.

గోపీ॥సీ॥ ఇది సుగంధపాలతీఁగెకును, చకారమువలన గొల్లదానికిని పేరు.

इति पान्ताः ।। పాంతపదవర్గము ముగిసెను.

शिफा तरुजटायां च शाखामांसनदीषु च ।

శిఫా ॥స్త్రీ॥ ఇది ఊడకును, కొమ్మకును, మాంసమునకును, నదికిని పేరు.

शफन्तरूणां मूलेऽपि गवादीनां खुरेषु च ॥२५४॥

శఫమ్ ॥న॥ ఇది వృక్షముల మొదటికిని, గోవులు మొదలైనవాని గొరిసెలకును పేరు.

रेफश्शब्दे च वर्णे स्यादधमे तु त्रिलिङ्गकः ।

రేఫః – ఇది ధ్వనికిని, రకారమునకును పేరైనపుడు ॥పు॥ అధమునకు పేరైనపుడు ॥త్రి॥

इति फान्ताः॥ ఫాంతపదవర్గము ముగిసెను.

स्तम्बो गुल्मेऽप्यशाखेऽद्रौ डिम्बः प्लीहखगाण्डयोः ॥२५५॥

స్తంబః–॥పు॥ ఇది పొదకును, కొమ్మలులేని మ్రానికిని, అపి శబ్దమువలన తృణాదులకును పేరు.

డింబః–॥పు॥ ఇది ఱొమ్ములో నెడమప్రక్కనుండు పచ్చని మాంసమునకును, పక్షిగ్రుడ్డునకును పేరు.

शम्बस्तु मुसलाग्रस्थलोहमण्डलके पवौ ।

శంబః–॥పు॥ ఇది రోఁకటిపొన్నునకును, వజ్రాయుధమునకును పేరు.

कम्बिरंशे च वंशस्य खजाकायामपि स्त्रियाम् ॥२५६॥

కంబిః–॥స్త్రీ॥ ఇది వెదురుయొక్క భాగమునకును, తెడ్డునకును పేరు.

प्रतिबिम्बे तत्प्रकृतौ प्रतिकृत्यां च मण्डले ।
लाञ्छनेऽपि च बिम्बोऽस्त्री न द्वयोर्बिम्बिकाफले ॥२५७॥

బింబః – ఇది నీడకును, ఆనీడకు గారణమైన ప్రకృతికిని, సమానలోపముగా

చేయఁబడిన ప్రతిమకును, మండలమునకును, గుఱుతునకును పేరైనపుడు ॥ప్ను॥ దొండపండునకును పేరైనపుడు ॥న॥

कम्बुर्नावलये शङ्खे सङ्ख्यायां जलशुक्तिषु ।

కంబుః – ॥పు॥ ఇది కడియమునకును, శంఖమునకును, సంఖ్యకును, కప్పచిప్పలకును పేరు.

नद्यां द्रुमे च जम्बू स्त्री वा क्लीबे जाम्बवे फले ॥२५८॥

జంబూః – ॥స్త్రీ॥ ఇది నదికిని, నేరేడుచెట్టునకును పేరు. నేరేడు పండునకు పేరగునపుడు ॥ప్ను॥

त्रिषु निर्विक्रमे क्लीबषण्डे त्वेष नपुंसकम् ।

క్లీబః – ఇది పౌరుషములేనివానికి పేరైనపుడు ॥త్రి॥ నపుంసకునకు పేరైనపుడు ॥న॥

इति बान्ताः ॥ బాంతపదవర్గము ముగిసెను.

* * *

कुम्भः कुञ्जरमूर्धाग्रे कुम्भकर्णे घटे विटे ॥२५९॥

కుంభః – ॥పు॥ ఇది ఏనుఁగు శిరస్సునకును, కుంభకర్ణునికిని, కడవకును, విటునికిని పేరు.

भूपाद्री भूभृतौ जम्भाडम्भजम्बीरदानवाः ।
दन्तेऽपि च पुमानेव भक्ष्यवाचिषु स त्रिषु ॥२६०॥

భూభృత్–॥పు॥ ఇది భూమినిఁ బాలించురాజునకును, పర్వతమునకును పేరు.

జంభః – ॥పు॥ ఇది డంభమునకును, నిమ్మపంటికిని, జంభాసురునకును, దంతమునకును పేరు. ఇది భక్ష్యవాచకమైనపుడు ॥త్రి॥

गर्भोऽर्भके नाट्यसन्धौ कुक्षौ पनसकण्टके ।
भ्रूणे प्रवर्तके चाथ स्वभूर्वेधास्स्मरो हरिः ॥२६१॥

గర్భః- ॥పు॥ ఇది బాలునికిని, నాట్యసంధికిని, కుక్షికిని, పనసకాయ ముంటికిని, స్త్రీల గర్భమునకును, శ్రేష్ఠునకును పేరు.

స్వభూః-॥పు॥ ఇది బ్రహ్మకును, మన్మథునికిని, విష్ణువునకును పేరు.

शम्भुर्धातृहरीशेषु डिम्भो बालकमूर्खयोः ।

శంభుః-॥పు॥ ఇది బ్రహ్మకును, విష్ణువునకును, శివునికిని పేరు.

డింభః - ॥పు॥ ఇది చన్నుఁగుడుచు బాలునకును, మూర్ఖునికిని పేరు.

नाभिर्मध्ये प्रधानेऽङ्गे कस्तूर्यां क्षत्रिये नृपे ॥२६२॥

నాభిః- ఇది మధ్యభాగమునకును, ప్రధానమునకును పేరైనపుడు ॥సీ॥ బొడ్డునకు పేరైనపుడు ॥ప్స॥ కస్తూరికి పేరైనపుడు ॥సీ॥ క్షత్రియునికిని, జనపాలునకును పేరైనపుడు ॥పు॥ నాభిః 'ప్రధానే ప్రాణ్యంగే' అని యొక పాఠాంతరము గలదు.

स्तम्भो जाड्येऽप्यथ सभासमाजद्यूतसद्मसु ।

స్తంభః -॥పు॥ ఇది జడభావమునకును, అపిశబ్దమువలన స్తంభమునకును పేరు. సభా -॥సీ॥ ఇది సమూహమునకును, ద్యూతమునకును, శాలకును పేరు.

कदल्यामप्सरो भेदे रम्भा भाज्वालयोः प्रभा ॥२६३॥

రంభా -॥సీ॥ ఇది అరఁటిచెట్టునకును, రంభయను నప్సరసకును పేరు.

ప్రభా -॥సీ॥ ఇది కాంతికిని, జ్వాలకును పేరు.

वारिपर्ण्यां कट्फले च कुम्भी स्त्री कुम्भिनो गजाः ।

కుంభీ - ఇది నాఁచునకును, టేఁకుమ్రానికినిఁ బేరగునపుడు ॥సీ॥ ఏనుఁగునకు పేరగునపుడు ॥స్-పు॥

भव्ये क्लीबे शुभं द्रव्ये त्रिषु जृम्भस्तु जृम्भणे ॥२६४॥
त्रिषु ना तु विकासे स्यान्नभः खं श्रावणो नभाः ।

శుభమ్ – ఇది గలుగఁబోయెడు శుభమునకు పేరగునపుడు ॥న॥ ద్రవ్యమునకు పేరగునపుడు ॥త్రి॥

జృంభః–ఆవులింతకు పేరగునపుడు ॥త్రి॥ వికాసమునకు పేరగునపుడు ॥పు॥

నభః–॥స్–న॥ ఇది ఆకాశమునకు పేరు, శ్రావణమాసమునకు పేరగునపుడు ॥పు॥

व्याजे निभो वा सदृशे त्रिष्वथो वाच्यलिङ्गकौ ।।२६५।।

నిభః–ఇది వ్యాజమునకుఁ బేరగునపుడు ॥పు॥ ఉపమావాచకమైనపుడు ॥త్రి॥

प्रभू शक्ताधिपौ नित्ये पत्यौ सर्वगते विभुः ।

ప్రభుః – ఇది సమర్థునకును, ప్రభువునకును పేరగునపుడు విశేష్యలింగము. విభుః – ॥పు॥ ఇది నిత్యమైనదానికిని, పతికిని, అంతటనున్నదానికిని పేరు.

इति भान्ताः ।। భాంతపదవర్గము ముగిసెను.

द्रुमा चैद्यसुहृद्वृक्षौ भ्रमा भ्रान्त्यम्बु निर्गमा ।। २६६।।

ద్రుమః – ॥పు॥ ఇది శిశుపాలుని స్నేహితులకును, వృక్షమునకును పేరు. భ్రమః – ॥పు॥ ఇది భ్రాంతికిని, జలదారికిని పేరు.

सोमः कुबेरे कपूरे लताभेदे निशाकरे ।

సోమః – ॥పు॥ ఇది కుబేరునకును, పచ్చకర్పూరమునకును, సోమలతకును, చంద్రునకును పేరు.

ग्रामः पल्यां स्वरे बृन्दे त्वयं शब्दादिपूर्वकः ।।२६७।।

గ్రామః–॥పు॥ ఇది పల్లెకును, స్వరమునకును పేరు. ఈ గ్రామ శబ్దము సమూహవాచకమైనపుడు శబ్దము మొదలైన శబ్దములు ముందుగలదైయుండును. ఉదాహరణము – 'శబ్దగ్రామః, భూతగ్రామః, గుణగ్రామః' ఇత్యాదులు.

स्मराभिलाषयोः कामोऽनुज्ञायां काममव्ययम् ।

కామః –॥పు॥ ఇది మన్మథునకును, కోరికకును పేరు. అనుజ్ఞకుఁ బేరైనపుడు 'కామమ్' అని యవ్యయము.

शक्त्यां चरणविक्षेपे परिपाट्यामपि क्रमः ॥२६८॥

క్రమః – ॥పు॥ ఇది సామర్థ్యమునకును, నడుచుటకును, స్వాధ్యాయ క్రమమునకును పేరు.

आत्मा यत्नधृतिस्वान्तस्वभावपरमात्मसु ।

ఆత్మా ॥న్–పు॥ ఇది యత్నమునకును, ధైర్యమునకును, మనస్సునకును, స్వభావమునకును, పరమాత్మకును పేరు.

जीवबुद्धि शरीरेषु रश्मिस्तु प्रग्रहे द्युतौ ॥२६९॥

జీవునికిని, బుద్ధికిని, శరీరమునకును పేరు.

రశ్మి – ॥పు॥ ఇది పగ్గమునకును, కాంతికిని పేరు.

श्यामकादौ द्रुमे गर्मुत् क्रिमिस्स्यात्कीटलाक्षयोः ।

గర్ముత్ – ॥స్త్రీ॥ ఇది చేమలు, ఊదలు మొదలైన తృణధాన్యములకును, వృక్షమునకును బేరు.

క్రిమిః – ॥పు॥ ఇది పురుగునకును, లత్తునకును బేరు

ग्रीष्मोष्मबाष्पा ऊष्माण ऊमो व्योमनिपत्तने ॥२७०॥

ఊష్మా–॥న్–పు॥ ఇది గ్రీష్మకాలమునకును, వేఁడిమికిని, కన్నీటికిని బేరు.

ఊమః – ॥పు॥ ఇది ఆకాశమునకును, పత్తనమునకును బేరు.

सामवेदे साम्नि दमो दण्डे चेन्द्रियनिग्रहे ।

సామః ॥న॥ ఇది సామవేదమునకును, మంచిమాటలాడుటకును బేరు.

దమః – ॥పు॥ ఇది శిక్షకును, ఇంద్రియనిగ్రహమునకును బేరు.

गुल्मस्स्कन्धे प्लीह्नि घटे रोगसैन्यविशेषयोः ॥२७१॥

గుల్మః-॥పు॥ ఇది చెట్టుమొదలుకొని కొమ్మలవఱకుఁగల భాగమునకును, ఱొమ్మున నెడమప్రక్కనుండు పచ్చని మాంస విశేషమునకును, కడపకును, గుల్మ వ్యాధికిని, సేనా భేదమునకును పేరు.

ष्ठ्यूमस्यूमौ जले चन्द्रे यमस्तु यमलेऽन्तके ।
शरीरसाधनापेक्षनित्यकर्मणि संयमे ॥२७२॥

ష్ఠ్యూమః-స్యూమః-॥పు॥ ఈ రెండును ఉదకమునకును, చంద్రునకును బేర్లు.

యమః-॥పు॥ ఇది ఆమడలకును, యమునికిని, శరీరమాత్రమును సాధనముగా నపేక్షించుచు నిత్యముగాఁ జేయఁదగిన సత్యాహింసాది కర్మకును, సంయమమునకును బేరు.

उमा स्यादतसी गौरी हरिद्रा कीर्तिकान्तिषु ।

ఉమా-॥స్త్రీ॥ ఇది నల్లఅగిసెచెట్టునకును, గౌరికిని పసుపునకును, కీర్తికిని, కాంతికిని పేరు.

सीमसीमे इमे क्षेत्रे कूलमर्यादयोरपि ॥२७३॥

సీమాన్-॥స్-స్త్రీ॥ సీమా ॥స్త్రీ॥ ఈ రెండు క్షేత్రమునకును, నద్యాదులయొక్క గట్టునకును, పొలిమేరకును నామము.

ब्राह्मी तु ब्रह्मशक्तिस्स्यान्मत्स्याक्षी भारती च सा ।

బ్రాహ్మీ-॥స్త్రీ॥ ఇది బ్రహ్మశక్తికిని, పొన్నగంటిచెట్టునకును, సరస్వతికిని బేరు.

लक्ष्मीस्सम्पद्रमा शोभा जामिस्स्वसृकुलस्त्रियोः ॥२७४॥

లక్ష్మీః-॥స్త్రీ॥ ఇది సంపత్తునకును, లక్ష్మీదేవికిని, కాంతికిని బేరు.

జామిః-॥స్త్రీ॥ ఇది తోడఁబుట్టినదానికిని, కులస్త్రీకిని పేరు.

रुमासुग्रीवभार्यायां सैव स्याल्लवणाकरे ।

రుమా -॥స్త్రీ॥ ఇది సుగ్రీవుని భార్యకును, ఉప్పుసముద్రమునకును బేరు.

सूक्ष्मः प्रान्तेषु सूत्रादेः किञ्जल्के नेत्रलोमसु ॥२७५॥

సూక్ష్మః-॥పు॥ ఇది దారము మొదలైనవానియొక్క కొనలకును, ఆకరు పువ్వులకును, కనుఱెప్పమీఁది రోమములకును బేరు.

छुल्लिरन्ध्रे च पक्ष्म स्याल्लक्ष्म चिह्नवरिष्ठयोः ।

పక్ష్మ-॥న్-న॥ ఇది ప్రొయిరంధ్రమునకును చకారమువలన ఱెప్పకునుబేరు.

లక్ష్మ-॥న్-న॥ ఇది చిహ్నమునకును, శ్రేష్ఠునకును బేరు.

धाम जन्मप्रभास्थानप्रभावसुखसद्मसु ॥२७६॥

ధామ॥న్-న॥ ఇది పుట్టుకకును, కాంతికిని, ఉనికిపట్టునకును, ప్రభావమునకును, సుఖమునకును, గృహమునకును బేరు.

कर्मव्यासे क्रियायाञ्च वर्त्म नेत्रच्छदाध्वनोः ।

కర్మ॥న్-న॥ ఇది వ్యాసునికిని, క్రియకును బేరు.

వర్త్మ॥న్-న॥ ఇది కనుఱెప్పకును, మార్గమునకును బేరు.

हेम्नि रेतसि भर्मस्याच्छद्म सद्मनि कैतवे ॥२७७॥

భర్మ -॥న్-న॥ ఇది బంగారమునకును, రేతస్సునకును బేరు.

ఛద్మ ॥న్-న॥ ఇది గృహమునకును, కపటమునకును బేరు.

तमो राहौ गुणे ध्वान्ते शोके व्योम नभोऽम्बुनोः ।

తమః॥స్-న॥ ఇది రాహువునకును, తమోగుణమునకును, చీకటికిని, శోకమునకును బేరు.

వ్యోమ॥న్-న॥ ఇది ఆకాశమునకును, ఉదకమునకును బేరు.

रामः पशौ जामदग्न्ये बलराघवयोश्चना ॥२७८॥
सितासितमनोज्ञेषु त्रिषु रामा तु भामिनी ।

రామః-॥పు॥ ఇది పశువునకును, పరశురామునకును, బలరామునకును, శ్రీరామునకును బేరు. ఈ శబ్దము తెలుపునకును, నలుపునకును, సుందరమైన దానికిని బేరైనపుడు ॥త్రి॥ రామా -॥స్త్రీ॥ ఇది స్త్రీకి పేరు.

श्यामा षोडशवर्षा स्त्री त्रिवृत्ता शारिबा निशा ॥२७९॥
नीलिप्रियङ्गुवर्णेषु श्यामोऽयं तद्वति त्रिषु ।

శ్యామా - ఇది పదునాఱు సంవత్సరముల వయస్సుగల స్త్రీకిని, తెల్ల తెగడకును, సుగంధపాలకును, రాత్రికిని బేరైనపుడు ॥సీ॥ నీలిచెట్టునకును, ప్రేంకణపు చెట్టునకును, నలుపువన్నెకును బేరైనపుడు ॥పు॥ ఆవర్ణముగలవానికి బేరైనపుడు ॥త్రి॥

क्षमा क्षोण्यां तितिक्षायां योग्यशक्तहितेषु तु ॥२८०॥
त्रिष्वथ क्षेममस्त्री स्यान्मङ्गले लब्धरक्षणे ।

క్షమా - ఇది భూమికిని, ఓర్పునకును పేరైనపుడు ॥సీ॥ యోగ్యునికిని, సమర్థునికిని, హితునికిని పేరైనపుడు ॥త్రి॥

క్షేమమ్ - ॥ప్న॥ ఇది శుభమునకును, సంపాదించినదానికిని, రక్షించుటకును పేరు.

ऋजावामस्त्रिष्वपक्के त्वामेत्यामन्त्रणेऽव्ययम् ॥२८१॥

ఆమః- ఇది ఋజువైనదానికి పేరైనపుడు ॥పు॥ అపక్వమైనదానికి పేరైనపుడు ॥త్రి॥ సంబోధనమైనపుడవ్యయము.

भीषणे त्रिषु भीष्मस्स्याद्रुद्रगाङ्गेययोस्तु ना ।

భీష్మః- ఇది భయంకరమైనదానికి పేరైనపుడు ॥త్రి॥ శివునికిని, భీష్మాచార్యునకును పేరగునపుడు ॥పు॥

क्षौमं दुकूले वाना‌ऽल्पे भीमश्शम्भौ वृकोदरे ॥२८२॥
घोरो त्रिष्वथ धर्मोऽस्त्री पुण्ये सामान्यभावयोः ।
चापन्यायाध्वराहिंसायज्वाचारयमेषु ना ॥२८३॥

క్షౌమమ్ - ఇది తెల్లవస్త్రమునకు పేరగునపుడు ॥న॥ అల్పమునకు పేరగునపుడు ॥ప్న॥

భీమః – ఇది శివునకును, భీమునికిని పేరగునపుడు ॥పు॥ భయంకరమైన దానికి పేరగునపుడు ॥త్రి॥

ధర్మః – ఇది పుణ్యమునకును, సామాన్యమునకును, సత్తకును పేరైనపుడు ॥పు॥ ధనుస్సునకును, న్యాయమునకును, యాగమునకును, హింసింపకుండుటకును, సోమయాజికిని, ఆచారమునకును, యమునికిని పేరగునపుడు ॥పు॥

हिमश्शीते त्रिषु क्लीबे प्रालेये चन्दनेऽपि च ।

హిమః– ఇది చలికి పేరైనపుడు ॥త్రి॥ మంచునకును, గంధమునకును బేరైనపుడు ॥న॥

तोक्म क्लीबे कर्णमले हरिते तु त्रिलिङ्गकः ॥२८४॥
हरिद्यवे ना प्रेमा तु नस्त्रियां स्नेहवर्मणोः ।

తోక్మ – ఇది గులిమికి పేరైనపుడు ॥న॥ పచ్చనిదానికి పేరగునపుడు ॥త్రి॥ పచ్చ యవలకు పేరైనపుడు ॥పు॥

ప్రేమా–॥న్–పు॥ ఇది స్నేహమునకును, క్రీడకును పేరు.

वामा वध्वां सव्यरम्यप्रतीपेष्वेष वाच्यवत् ॥२८५॥

వామా – ఇది స్త్రీకి పేరగునపుడు ॥స్త్రీ॥ ఎడమప్రక్కకును, సుందరమైన దానికిని, ప్రతికూలమైనదానికిని పేరగునపుడు విశేష్యలింగము.

वामी सृगाली बडबारासभीकरभीष्वथ ।

వామీ–॥స్త్రీ॥ ఇది స్త్రీజాతులైన నక్క, గుఱ్ఱము, గాడిదె, ఒంటె వీనికిఁబేరు.

क्रमात्सङ्ख्याहस्तिबिन्द्वोर्निधिव्यूहान्तराहिषु ॥२८६॥
अब्जेभार्ङ्गिश्रियोः पद्मः क्लीबे पुंस्यस्त्रियां तु च ।

పద్మమ్– ఇది సంఖ్యకును, ఏనుఁగు శిబ్బెమునకును బేరైనపుడు ॥న॥ నిధికిని, పద్మవ్యూహమునకును, సరమునకును బేరైనపుడు ॥పు॥ కమలమునకుఁ బేరగునపుడు ॥పు॥ భారంగికిని, లక్ష్మికిని బేరగునపుడు ॥స్త్రీ॥

वर्ष्म नस्त्री शुभाकारे प्रमाणवपुषोरपि ।।२८७।।

వర్ష్మ - ॥న్-పు॥ ఇది శుభమైనయాకారమునకును, ప్రమాణమునకును, శరీరమునకును బేరు.

समा स्त्री वत्सरे साधु सर्वतुल्येषु तु त्रिषु ।

సమాః- ఇది సంవత్సరమునకుఁ బేరగునపుడు ॥స్త్రీ॥ సజ్జనునికిఁ బేరైనపుడు, సర్వనామవాచకమైనపుడు, తుల్యావాచకమైనపుడు ॥త్రి॥

ऊर्मिर्द्वयोस्स्यादुत्कण्ठा वस्त्रसङ्कोचरेखिका ।।२८८।।
तरङ्गश्चाथ नेमिस्स्त्री चक्रान्ते भित्तिमूलके ।
कूपत्रिकायां ना त्वेष भवेत्तिनिशपादपे ।।२८९।।

ఊర్మిః- ॥పు॥ ఇది అత్యంతాసక్తికిని, వస్త్రపు కుచ్చిళ్లకును, అలకును, చకారమువలన పరంపరకును బేరు.

నేమిః - ఇది బండియంచునకును, గోడయడుగునకును, బావియంచునకును బేరైనపుడు ॥స్త్రీ॥ నెమ్మి చెట్టునకుఁ బేరైనపుడు ॥పు॥

परमात्मा तपो वेदो ब्रह्म ब्रह्माऽब्जजे द्विजे ।
ऋत्विज्यथ कुजे दैत्ये भौमो ना भूभवे त्रिषु ।।२९०।।

బ్రహ్మ - ఇది పరమాత్మకును, తపస్సునకును, వేదమునకును బేరగునపుడు ॥న॥ బ్రహ్మదేవునికిని, బ్రాహ్మణునికిని, ఋత్విక్కునకును బేరైనపుడు ॥న॥

భౌమః - ఇది అంగారకునకును, నరకాసురునకును బేరైనపుడు ॥పు॥ భూమియందుఁబుట్టినదానికిఁబేరగునపుడు ॥త్రి॥

श्रीमान् तिलकवृक्षेऽपि धीमान् वाचस्पतावपि ।

శ్రీమాన్॥-పు॥ ఇది తిలక వృక్షమునకును, అపిశబ్దము వలన శ్రీమంతునకును బేరు.

स्वामी स्कन्देऽप्यथो जाल्मस्स्तब्धेऽनालोच्यकारिणि ।।२९१।।

निर्बुद्धावपि जिह्मस्तु मन्दे वक्रेऽप्युभौ त्रिषु ।

స్వామీ–॥న్–పు॥ ఇది కుమారస్వామికిని, అపిశబ్దమువలననేలెడు వానికిని, ధనికునికిని బేరు.

జాల్మః–॥పు॥ ఇది జడునకును, ఆలోచనసేయక కార్యమును జేయువానికిని, బుద్ధిహీనునికిని బేరు.

జిహ్మః–॥త్రి॥ ఇది మందునికిని, వక్రమైనదానికిని బేరు.

ఉభౌ – ఈజాల్మజిహ్మశబ్దములు రెండును త్రిషు = త్రిలింగములయందును వర్తించును.

इति मान्ताः ।। మాంతపదవర్గము ముగిసెను.

चयस्समूहे प्राकारे मूलबन्धे च सङ्ग्रहे ।।२९२।।

చయః–॥పు॥ ఇది సమూహమునకును, ప్రాకారమునకును, సంసారబంధమునకును, సంగ్రహించుటకును పేరు.

नयो नीतौ द्यूतभेदे तार्क्ष्योऽश्वे गरुडे रथे ।

నయః –॥పు॥ ఇది నీతికిని, ద్యూత విశేషమునకును బేరు.

తార్క్ష్యః –॥పు॥ ఇది గుఱ్ఱమునకును, గరుడునకును, రథమునకును బేరు.

कलिनक्षत्रयोस्तिष्यः स्याद्वियुः कालघूकयोः ।।२९३।।

తిష్యః–॥పు॥ ఇది కలియుగమునకును, పుష్యనక్షత్రమునకును బేరు.

వియుః–॥పు॥ ఇది యమునికిని, గుడ్లగూబకును బేరు.

मन्युः क्रोधे क्रतौ वैन्ये दस्युः प्रत्यर्थिचोरयोः ।

మన్యుః–॥పు॥ ఇది కోపమునకును, యాగమునకును, దైన్యమునకునుబేరు.

దస్యుః–॥పు॥ ఇది విరోధికిని, దొంగకును పేరు.

क्षयो रोगान्तरे कल्पान्ते गृहेऽपचयेऽप्यथ ।।२९४।।

క్షయః–॥పు॥ ఇది రోగభేదమునకును, కల్పాంతమునకును, గృహమునకును, నాశమునకును పేరు.

नाशे संश्लेषणे तौर्यत्रिकसाम्ये भवेल्लयः ।

లయః–॥పు॥ ఇది నాశమునకును, ఆలింగనమునకును, నృత్తగీత వాద్యముల సామ్యమునకును పేరు.

दायो धने विभक्तव्यपितृद्रव्ये च यौतके ॥२९५॥

దాయః–॥పు॥ ఇది ధనమునకు, విభాగించుకొనఁదగిన పితృద్రవ్యమునకు, వివాహకాలమునందు నల్లునికి మామయిచ్చు వస్తువులకును పేరు.

प्रायो वये मृत्युतुल्यबाहुल्यानशनेषु ना ।
प्रायोऽव्ययं च बाहुल्ये स्यादर्यस्स्वामिवैश्ययोः ॥२९६॥

ప్రాయః – ॥పు॥ ఇది వయస్సునకును, మృత్యువునకును, సమానమగుటకును, బాహుళ్యమునకును, అనశన వ్రతమునకును పేరు. ఈ ప్రాయశబ్దము బాహుళ్యార్థకమైనపు డవ్యయముం గలదు.

అర్యః – ॥పు॥ ఇది ప్రభువునకును, వైశ్యునికిని పేరు.

कक्ष्या कच्छे वरत्रायां काञ्च्यां गेहप्रकोष्ठके ।

కక్ష్యా – ॥సీ॥ ఇది కచ్ఛకును, ఏనుఁగునడుమున గట్టుతోలు మోకునకును, మొలనూలికిని, యిండ్లతొట్టికట్టునకును పేరు.

सन्ध्या सन्धौ पितृप्रस्वां प्रतिज्ञासीमयोरपि ॥२९७॥

సంధ్యా–॥సీ॥ ఇది సంధికిని, సాయంకాలమునకును, ప్రతిజ్ఞకును, ఎల్లకును బేరు.

छाया कान्तिस्सूर्यजाया प्रतिबिम्बमनातपः ।

ఛాయా–॥సీ॥ ఇది కాంతికిని, సూర్యుని భార్యకును, ప్రతిబింబమునకును, నీడకును బేరు.

त्रयी त्रिवेद्यां त्रितये व्रज्या वर्गे सतामपि ।।२९८।।

త్రయీ-॥సీ॥ ఇది వేదత్రయమునకును, మూఁడింటికిని బేరు.

వ్రజ్యా-॥సీ॥ ఇది సజ్జనుల సమూహమునకును, అపి శబ్దమువలన భిక్షార్థమై పలుమాఱు దిరుగుటకును బేరు.

क्रिया तु चेष्टाकरणसम्प्रधारणकर्मसु ।
शिक्षारम्भोपायपूजाचिकित्सानिष्कृतिष्वपि ।।२९९।।

క్రియా-॥సీ॥ ఇది బుద్ధిపూర్వక వ్యాపారమునకును, వ్యవహారమునందు నిశ్చయముబుట్టించు లిఖితసాక్ష్యాదులకును, వ్యాపారమునకును, శిక్షకును, ఉద్యోగమునకును, ఉపాయమునకును, పూజకును, చికిత్సకును, ప్రాయశ్చిత్తమునకును, అపి శబ్దమువలన ధాత్వర్థమునకును పేరు.

शब्दगुम्भेऽपि शय्या स्यात्कन्याराश्यन्तरेऽपि च ।

శయ్యా-॥సీ॥ ఇది శబ్దములఁగూర్చుటకును, అపిశబ్దమువలన పాన్పునకును బేరు.

కన్యా -॥సీ॥ - ఇది రాశిభేదమునకును, అపిశబ్దమువలన ఋతువుగాని పడుచునకును బేరు.

वीर्यं पराक्रमे शुक्रे द्रव्यं वित्ते गुणाश्रये ।।३००।।

వీర్యమ్ -॥న॥ ఇది పరాక్రమమునకును, రేతస్సునకును పేరు.

ద్రవ్యమ్-॥న॥ ఇది ధనమునకును, రూపాదిగుణముల కాశ్రయమైన వస్తువులకును బేరు.

गुह्यं रहस्युपस्थे च पयः पानीयदुग्धयोः ।

గుహ్యమ్ - ఇది రహస్యమునకు బేరైనపుడు ॥త్రి॥ స్త్రీపురుషుల గుహ్యావయవములకు బేరైనపుడు ॥న॥ చకారమువలనఁదాఁబేటికినిబేరు.

పయః-॥స్-న॥ ఇది ఉదకమునకును, పాలకును బేరు.

वयः पक्षिणि बाल्यादौ वत्सरे यौवनेऽपि च ॥३०१॥

వయః-॥స్॥ ఇది పక్షికిని, బాల్యము మొదలైన వయస్సులకును, సంవత్సరమునకును, యౌవనమునకును బేరు.

माल्यं पुष्पे पुष्पदाम्नि मूल्यं वेतनवस्त्रयोः ।

మాల్యమ్ - ॥న॥ ఇది పుష్పమునకును, పుష్పహారమునకును బేరు.

మూల్యమ్ - ॥న॥ ఇది కూలికిని, వస్త్రమునకును బేరు.

चैत्यमायतने बुद्धे डिम्भे चोद्देशपादपे ॥३०२॥

చైత్యమ్-॥న॥ ఇది యజ్ఞశాలకును, పక్షాంతరమున బౌద్ధాలయమునకును, బుద్ధదేవునకును, శివునకును, రచ్చమ్రానికిని పేరు.

कांस्यं वाद्यान्तरे पानपात्रे तैजसवस्तुनि ।

కాంస్యమ్-॥న॥ ఇది వాద్యభేదమునకును, పాత్రమునకును, లోహవస్తువునకును పేరు.

नाट्यं तौर्यत्रिके नृत्तेऽपाज्यं श्रीवाससर्पिषोः ॥३०३॥

నాట్యమ్-॥న॥ ఇది నృత్తగీతవాద్యములకు మూఁటికిని, నృత్తమునకునుబేరు.

ఆజ్యమ్-॥న॥ ఇది సరళదేవదారుబంకకును, నేతికిఁబేరు.

श्लोके पद्यं स्त्रियां मार्गे काव्यं ग्रन्थे कवौ पुमान् ।

పద్యమ్- ఇది శ్లోకమునకుఁ బేరగునపుడు ॥న॥ మార్గమునకుఁబేరైనపుడు॥సీ॥ కావ్యమ్-ఇది గ్రంథమునకుఁ బేరగునపుడు ॥న॥ శుక్రునకుఁ బేరగునపుడు ॥పు॥

गव्यूतावपि गव्यास्यात्र द्वयोर्द्रव्यजाययोः ॥३०४॥

గవ్యా - ఇది రెండుక్రోసుల దూరమునకును, అపిశబ్దమువలన గోసమూహమునకును బేరగునపుడు ॥సీ॥ గోవుల పాలు పెరుఁగు మొదలైన ద్రవ్యమునకును, భార్యకును బేరగునపుడు ॥న॥

रूप्यं स्यादाहतस्वर्णे रजते तद्विभूषणे ।
सुरूपे त्रिषु पूज्यस्तु त्रिष्वर्च्ये श्वशुरे पुमान् ।।३०५।।

రూప్యమ్ – ఇది కరిగిపోసిన బంగారునకును, వెండికిని, ఆ వెండిసొమ్మునకును పేరగునపుడు ।।న।। అందమైనదానికి పేరగునపుడు ।।త్రి।।

పూజ్యః – ఇది పూజ్యునికి పేరగునపుడు ।।త్రి।। కన్యనిచ్చిన మామకు పేరగునపుడు ।।పు।।

स्यात्तथ्ये शपथे सत्यं लोके ना त्रिष्वृतान्विते ।

సత్యమ్ – ఇది యధార్థమునకు, శపథమునకును బేరైనపుడు ।।న।। సత్యలోకమునకు పేరైనపుడు ।।పు।। సత్యవంతునికి పేరగునపుడు ।।త్రి।।

ययुर्नाश्वेऽश्वमेधीये दीर्घयष्ट्यां त्वयं स्त्रियाम् ।।३०६।।

యయుః – ఇది అశ్వమేధయాగమునకుఁ దగిన గుఱ్ఱమునకుఁ బేరగునపుడు ।।పు।। పొడవైనకఱ్ఱకు పేరైనపుడు ।।స్త్రీ।।

ऋषितीर्थे भवेत्कायं कायो देहसमूहयोः ।
कुदेवतायां त्रिष्वेषजयस्तु विजये पुमान् ।।३०७।।
जया तु पथ्या तर्कारीतिथिभेद उमासखी ।

కాయమ్ – ఇది చిటికెనవ్రేలు దర్భవ్రేళ్ళునడుమ విడువవలయు ఋషిసంబంధమైన తీర్థమునకు పేరగునపుడు ।।న।। దేహమునకును, సమూహమునకును పేరైనపుడు ।।పు।। కుత్సితదేవతకును, ప్రియమైనదానికిని పేరగునపుడు ।।త్రి।।

జయః – ఇది జయమునకు పేరగునపుడు ।।పు।। కరకచెట్టునకును, తక్కిలి చెట్టునకును, జయతిథికిని, పార్వతీదేవి చెలికత్తెకును బేరగునపుడు ।।స్త్రీ।।

वन्या वनसमूहे स्याद्वन्यं त्रिषु वनोद्भवे ।।३०८।।

వన్యా – ఇది వనసమూహమునకుఁ బేరగునపుడు ।।స్త్రీ।। వనమునఁబుట్టిన వానికిఁ బేరగునపుడు ।।త్రి।।

एकत्वादौ विचारे च सङ्ख्या सङ्ख्यं तु संयुगे ।

సంఖ్యా - ఇది ఒకటి మొదలైన లెక్కకును, ప్రమాణముచేతనర్థమును పరీక్షించుటకును పేరగునపుడు ॥సీ॥ యుద్ధమునకుఁబేరగునపుడు ॥న॥

अस्त्रीमध्यं समे न्यायेऽप्यवकाशावलग्नयोः ॥३०९॥

మధ్యమ్ - ॥ప్న॥ ఇది సమభాగమునకును, న్యాయముగలదానికిని, మధ్యప్రదేశమునకును, నడుమునకును నామము.

त्रिषु साध्यं साधनीये ना योगे गणदैवते ।

సాధ్యమ్ - ఇది సాధింపఁదగినదానికిఁ బేరగునపుడు ॥త్రి॥ సాధ్య నామయోగమునకును, గణదేవతకును బేరగునపుడు ॥పు॥

हृद्यं हृदो हिते हृज्जे हृत्प्रिये च त्रिलिङ्गकम् ॥३१०॥
वश्यकृद्वेदमन्त्रे तु हृद्यो हृद्यं विलेपने ।

హృద్యమ్ - ఇది హృదయమున కిష్టమైనదానికిని, హృదయమునఁ బుట్టినదానికిని, మనస్సునకును, సంతోషకరమైనదానికిని బేరగునపుడు ॥త్రి॥ వశ్యకరమైన వేదమంత్రమునకుఁ బేరగునపుడు ॥పు॥ గంధాదిలేపన ద్రవ్యమునకు పేరైనపుడు ॥న॥

सौम्यः पुमान् बुधे विप्रे त्रिषु स्यात्सोमदैवते ॥३११॥
रम्येऽनुग्रे च जन्यन्तु रथ्याकलहयुद्धयोः ।

సౌమ్యః- ఇది బుధునికిని, బ్రాహ్మణునికిని బేరగునపుడు ॥పు॥ సోమదేవతాకమైన హవిస్సూక్తములకును, రమ్యమైనదానికిని, ఉగ్రముకానిదానికిని పేరైనపుడు ॥త్రి॥

जन्या माता पिता जन्यस्त्रिषु तूत्पाद्यनीचयोः ॥३१२॥
जातौ भृत्यां नवोढायां जन्या स्निग्धा वरस्य ये ।

జన్యమ్ - ఇది వీథిజగడమునకును, యుద్ధమునకును బేరైనపుడు ॥సీ॥

తల్లికిఁ బేరైనపుడు ॥సీ॥ తండ్రికిఁ బేరైనపుడు ॥పు॥ పుట్టింపఁదగినదానికిని, నీచునికిని బేరగునపుడు ॥త్రి॥ జాతికిని, కూలికిని, క్రొత్త పెండ్లికూఁతునకును, పెండ్లికొడుకు యొక్క చెలికాండ్రకును బేరగునపుడు ॥పు॥

अश्लीले सुरते ग्राम्यं ग्राम्यः पल्लीभवे जने ॥३१३॥

గ్రామ్యమ్ - ఇది పామరజనవాక్యమునకును, సురతమునకును బేరగునపుడు ॥న॥ పల్లెయందు బుట్టినజనులకుఁ బేరైనపుడు ॥పు॥

रथ्या रथौघे विशिखे रथ्यस्तु रथवोढरि ।

రథ్యా - ఇది రథసమూహమునకును, గ్రామమునందు ప్రధానమైన రచ్చమిట్టకును బేరగునపుడు ॥సీ॥ రథమును వహించు గుఱ్ఱము మొదలయినవానికిఁ బేరైనపుడు ॥త్రి॥

हारीतक्यां तु पथ्या स्याद्धिते पथ्यं त्रिलिङ्गकम् ॥३१४॥

పథ్యా - ఇది కరకచెట్టునకుఁ బేరైనపుడు ॥సీ॥ శరీరమునకు హితమైనదానికిఁ బేరైనపుడు ॥త్రి॥

कर्मावबोधके गृह्यमयं स्ववशगे त्रिषु ।
गृह्यं कौखा पुरं गृह्या गृहासक्ता मृगाः खगाः ॥३१५॥

గృహ్యమ్ - ఇది కర్మబోధక గ్రంథమునకుఁ బేరైనపుడు ॥న॥ వశ్యునికిఁ బేరైనపుడు॥త్రి॥ రాజధానికన్న వేఱుగా సమీపమునఁ గట్టఁబడియున్న పట్టణమునకు బేరైనపుడు ॥న॥ పెంపుడు మృగములకును, పక్షులకును బేరగునపుడు ॥పు॥

सह्योऽद्रौ सह्यमारोग्यं सोढव्ये त्वेष वाच्यवत् ।

సహ్యః- ఇది పర్వతమునకుఁ బేరగునపుడు ॥పు॥ ఆరోగ్యమునకు పేరైనపుడు ॥న॥ సహింపఁదగినదానికి పేరగునపుడు విశేష్యలింగము.

योग्यं क्लीबेऽपूपया न चन्दनाभ्यासवाचकम् ॥३१६॥
प्रवीणोपायवच्छक्तयोगार्हेष्वप्ययं त्रिषु ।

యోగ్యమ్ – ఇది భక్ష్యమునకును, వాహనమునకును, చందనమునకును, అభ్యాసమునకును బేరైనపుడు ॥న॥ నేర్పరికిని, ఉపాయవంతునకును, సమర్థునకును, యోగాభ్యాసమునకుఁ దగినవానికిని బేరగునపుడు ॥త్రి॥

धर्माम्बु पुष्पस्वर्णेषु पुण्यं धर्मवति त्रिषु ॥३१७॥

పుణ్యమ్ – ఇది ధర్మమునకును, ఉదకమునకును, పుష్పమునకును, బంగారునకును బేరగునపుడు ॥న॥ ధర్మవంతునికిఁ బేరగునపుడు ॥త్రి॥

त्रिषु चोद्यं चोदनार्हे क्लीबे तु प्रश्नचित्रयोः ।

చోద్యమ్ – ఇది ప్రేరేపింపఁదగినదానికిఁ బేరైనపుడు ॥త్రి॥ ప్రశ్నకును, ఆశ్చర్యమునకును బేరైనపుడు ॥న॥

धिष्ण्यौ शुक्रानले धिष्ण्यमृक्षे स्थाने गृहे बले ॥३१८॥

ధిష్ణ్యః – ఇది శుక్రునకును, అగ్నికిని పేరగునపుడు ॥పు॥ నక్షత్రమునకును, స్థానమునకును, గృహమునకును, బలమునకును బేరైనపుడు ॥న॥

भव्यं सत्ये शुभे क्लीबं त्रिषु स्याद्योग्यभाविनोः।

భవ్యః – ఇది సత్యమునకును, శుభమునకును బేరగునపుడు ॥న॥ యోగ్యమైనదానికిని ముందుగలుగబోవుదానికిని బేరైనపుడు ॥త్రి॥

सेव्यं त्रिलिङ्गं सेवार्हे क्लीबे तु स्यादुशीरके ॥३१९॥

సేవ్యః – ఇది సేవింపఁదగినదానికిఁ బేరైనపుడు ॥త్రి॥ వట్టివేరునకుఁ బేరైనపుడు ॥న॥

इभ्याकरेण्यां त्रिष्वाढ्ये भृत्यो दासे भृतौ स्त्रियाम् ।

ఇభ్యా – ఇది స్త్రీ గజమునకుఁ బేరైనపుడు ॥సీ॥ ధనవంతునికిఁ బేరైనపుడు ॥త్రి॥ భృత్యః – ఇది దాసునికిఁ బేరైనపుడు ॥పు॥ కూలికిఁ బేరగునపుడు ॥సీ॥

कृत्रिमाऽल्पनदीकुल्या प्रणाल्याञ्च कुलोद्भवे ॥३२०॥

कुल्यस्त्रिष्वस्थि कुल्यस्स्यादथ कल्यमहर्मुखे ।
कल्या कल्याणवाचि स्यात्त्रिषु नीरोगदक्षयोः ॥३२१॥

కుల్యా – ఇది త్రవ్యఁబడిన కొంచెపు కాలువకును, జలదారికిని బేరైనపుడు ॥సీ॥ సత్కులమునఁ బుట్టినవానికిఁ బేరగునపుడు ॥త్రి॥ ఎముకకుఁ బేరగునపుడు ॥న॥

కల్యమ్ – ఇది ప్రాతఃకాలమునకుఁ బేరగునపుడు ॥న॥ శుభవాక్కునకుఁ బేరగునపుడు ॥సీ॥ రోగహీనునికిని, నేర్పరికిని బేరైనపుడు ॥త్రి॥

शल्यं वंशशलाकायां शङ्कुतोमरयोरपि ।
शल्यः कश्चिन्महीपालश्श्वाविन्मदनपादपः ॥३२२॥

శల్యమ్ – ఇది వెదురుతూలికపుల్లకును, మేకునకును, నేజాయను నాయుధమునకును బేరగునపుడు ॥ప్ను॥ శల్యుఁడను రాజునకును, ఏదుపందికిని, మంగచెట్టునకును బేరగునపుడు ॥పు॥

आस्यं वक्त्रे वक्त्रबिले क्लीबे वक्त्रभवे त्रिषु ।

ఆస్యమ్ – ఇది ముఖమునకును, నోటికిని బేరగునపుడు ॥న॥ ముఖమునఁ బుట్టినదానికిఁ బేరగునపుడు ॥త్రి॥

अश्वमध्यं सुरा कश्यं कश्य स्त्रिषु कशार्हके ॥३२३॥

కశ్యమ్ – ఇది గుఱ్ఱముయొక్క నడుమునకును, కల్లునకును బేరగునపుడు ॥న॥ అపరాధమువలన చబుకుదెబ్బలకుఁ దగినవానికి పేరగునపుడు ॥త్రి॥

दूष्यं पटगृहं दूष्या कक्ष्या निन्द्ये त्वयं त्रिषु ।

దూష్యమ్–ఇది గుడారమునకుఁ బేరగునపుడు ॥న॥ ఏనుఁగు నడుమునఁగట్టు తోలుమోకునకుఁ బేరగునపుడు ॥సీ॥ నిందింపఁదగినవానికిఁ బేరగునపుడు ॥త్రి॥

शरव्यसङ्ख्याव्याजेषु लक्ष्यं दृश्ये त्वयं त्रिषु ॥३२४॥

లక్ష్యమ్ – ఇది గురికిని, లెక్కకును, ఱెక్కలకును బేరగునపుడు ॥న॥ అగపడుదానికిఁ బేరగునపుడు ॥త్రి॥

इज्या स्त्री यागदानार्चासङ्गेष्विज्यो बृहस्पतौ ।

ఇజ్యా – ఇది యాగమునకును, దానమునకును, పూజకును, సంబంధమునకును బేరగునపుడు ॥సీ॥ బృహస్పతికిఁ బేరగునపుడు ॥పు॥

गौर्यामर्या त्रिषु त्वेष कुलीनन्याय्यसाधुषु ॥३२५॥

అర్యాః– ఇది పార్వతికిఁ బేరగునపుడు ॥సీ॥ సత్కులమునఁబుట్టినవానికిని, న్యాయముఁ దెలిసినవానికిని, సజ్జనునకును బేరగునపుడు ॥త్రి॥

कृत्यं कार्ये देवतायां कृत्या स्त्री कुपिते त्रिषु ।

కృత్యమ్ – ఇది కార్యమునకుఁ బేరగునపుడు ॥సీ॥ కోపమును బొందినవానికిఁ బేరగునపుడు ॥త్రి॥

पुनरर्थेऽव्ययं भूयो भूयान् बहुतरे त्रिषु ॥३२६॥

భూయః – ఇది మఱలనను నర్థమున ॥అ॥ విస్తారమను నర్థమున ॥త్రి॥ భూయాన్ ॥పు॥ భూయసీ ॥సీ॥ భూయః ॥స్–న॥

आद्य आदिभवे मुख्ये भक्ष्ये चापि त्रिलिङ्गकम् ।

ఆద్యః – ॥త్రి॥ ఇది ముందుపుట్టినవానికిని, ముఖ్యునికిని, భక్ష్య విశేషమునకును నామము.

पूर्वेऽप्याद्या विधात्रादावुत्तरे वाच्यलिङ्गकाः ॥३२७॥

ఆద్యః – ఇది బ్రహ్మ మొదలైనపూర్వికులకుఁ బేరగునపుడు ॥పు॥ ఈ ఆద్యశబ్దము ఉత్తరపదమైనపుడు విశేష్యలింగము. ఉదాహరణము–ఇంద్రాద్యాః దేవాః, శబ్దాద్యాః స్త్రియః – 'ఇత్యాదులు'.

अर्थ्यो भवेदात्मवति प्रार्थनीयार्थयुक्तयोः ।

అర్థ్యః – ॥పు॥ ఇది బుద్ధిమంతునికని, ప్రార్థింపఁదగినదానికిని, అర్థముతోఁగూడినదానికిని నామము.

अर्घ्याय क्लुप्ते चार्घार्हेप्यर्घ्योऽन्यो भिन्नतुल्ययोः ॥३२८॥

అర్ఘ్యః –॥పు॥ ఇది పూజార్థమైయుంచినదానికిని, పూజింపఁదగినదానికిని నామము.

అన్యః –॥పు॥ ఇది వేఱైనదానికిని, సమానమైనదానికిని బేరు.

वामदक्षिणयोस्सव्यमन्त्योऽन्त्यजकनिष्ठयोः ।

సవ్యమ్–॥సీ॥ ఇది ఎడమప్రక్కకును, కుడిప్రక్కకును బేరు.

అంత్యః–॥పు॥ ఇది అంత్యజాతికిని, కనిష్ఠునకును నామము.

सभ्यस्सामाजिके साधौ जात्य श्रेष्ठकुलीनयोः ॥३२९॥

సభ్యః –॥పు॥ ఇది సభికునకును, సజ్జనునకును బేరు.

జాత్యః–॥పు॥ ఇది శ్రేష్ఠునకును, సత్కులమునఁ బుట్టినవానికిఁబేరు.

लभ्यौ तु न्याय्यलब्धव्यौ नित्यौ सततशाश्वतौ ।

లభ్యః–॥పు॥ ఇది న్యాయముతోఁ గూడినదానికిని, పొందఁదగినదానికి నామము. నిత్యః–॥పు॥ ఇది ఎడతెగనిదానికిని, నాశములేనిదానికిని బేరు.

गर्हेऽपि यास्यो ज्यायांसो वृद्धशस्तवराग्रजाः ॥३३०॥

యాస్యః–॥పు॥ ఇది నిందకు నామము.

జ్యాయాన్ –॥స్–పు॥ ఇది వృద్ధునికిని, ప్రశస్తునికిని,శ్రేష్ఠునకును, అన్నకును నామము.

इति यान्ताः ॥ యాంతపదవర్గము ముగిసెను.

* * *

करो वर्षोपले पाणौ शुण्डायां किरणे बलौ ।

కరః–॥పు॥ ఇది వడగండ్లకును, హస్తమునకును, ఏనుఁగు తొండమునకును, కాంతికిని, కప్పమునకును నామము.

नरो मनुष्यार्जुनयोर्भरोऽतिशयभारयोः ।।३३१।।

నరః–॥పు॥ ఇది మనుష్యునికిని, అర్జునునకును నామము.

భరః–॥పు॥ ఇది అతిశయమునకును, భారమునకును బేరు.

नासावायुप्राणिरवषड्जोदात्तादयस्स्वराः ।

స్వరః–॥పు॥ ఇది ముక్కునఁబుట్టు నూపిరికిని, జంతువుల ధ్వనికిని, షడ్జాది స్వరములకును, ఉదాత్తాదులకును నామము.

क्षुरस्तु छेदनद्रव्ये गोक्षुरे कोकिलाक्षके ।।३३२।।

క్షురః–॥పు॥ ఇది పిల్లకత్తికిని, పల్లేరుచెట్టునకును, గొలిమి చెట్టునకును నామము.

चारस्स्पशे प्रियालौ च खुरः कोलदले शफे ।

చారః–॥పు॥ ఇది వేగులవానికిని, మొరటచెట్టునకును పేరు.

ఖురః –॥పు॥ ఇది రేఁగాకునకును, పశువులగొరిసెకును పేరు.

वारस्सूर्यादिदिवसे बृन्दावसरयोरपि ।।३३३।।

వారః –॥పు॥ ఇది భానుసోమాదివారమునకును, సమూహమునకును, అవసరమునకును నామము.

भारो भरे विवर्धे च पलानां द्विसहस्रके ।

భారః–॥పు॥ ఇది బరువునకును, కాఁడికిని, 2000 పలముల యెత్తునకును నామములు.

क्षारस्तु लवणे काचे रसभेदे च भस्मनि ।।३३४।।

క్షారః–॥పు॥ ఇది ఉప్పునకును, గాజునకును, రసవిశేషమునకును, భస్మమునకును నామము.

वृत्रोऽरिध्वान्तदैत्येषु शक्रः कुटजवज्रिणोः ।

వృత్రః –॥పు॥ ఇది శత్రువునకును, చీఁకటికిని, వృత్రాసురునకును నామము.

శక్రః–॥పు॥ ఇది కొడిసెచెట్టునకును, ఇంద్రునికిని పేరు.

मन्त्रौ गूडोक्त वेदांशौ यूपांशे कुलिशे स्वरुः ॥३३५॥

మంత్రః–॥పు॥ ఇది రహస్యాలోచనమునకును, గాయత్ర్యాది వేదమంత్రములకును నామము.

స్వరుః–॥పు॥ ఇది యూపస్తంభపు తునకకును, వజ్రాయుధమునకును నామము.

कारुशिशल्पिर्विश्वकर्मा सुरमारुतयोर्मरुत् ।

కారుః–॥పు॥ ఇది శిల్పికిని, విశ్వకర్మకును నామము.

మరుత్ –॥పు॥ ఇది దేవతకును, వాయువునకును నామము.

मरुर्धन्वनि शैले च स्थाली हव्यान्नयोश्चरुः ॥३३६॥

మరుః–॥పు॥ ఇది నిర్జలభూమికిని, పర్వతమునకును నామము.

చరుః–॥పు॥ ఇది స్థాలీపాకముచేసిన హవిస్సునకును, అన్నమునకును నామము.

अद्रयो द्रुमशैलार्काः स्यादङ्घ्रिः पादबुध्नयोः ।

అద్రిః–॥పు॥ ఇది వృక్షమునకును, పర్వతమునకును, సూర్యునికిని నామము.

అంఘ్రిః –॥పు॥ ఇది పాదమునకును, చెట్టుమొదటికిని పేరు.

ऐन्द्रः काकासुरेऽपि स्याज्ञयन्तार्जुनयोरपि ॥३३७॥

ఐంద్రః –॥పు॥ ఇది కాకాసురునకును, జయంతునికిని, అర్జునునకును నామము.

दंष्ट्री सदंष्ट्रग्राहेऽहौ शार्दूले मूषिके किटौ ।

దంష్ట్రీ॥న్॥–॥పు॥ ఇది లతాకారముగాఁ జుట్టుకొని ప్రాణిహింసచేయు పెద్దమత్స్యమునకును, సర్పమునకును, పెద్దపులికిని, పందికొక్కునకును, అడవిపందికిని నామము.

चक्री विष्णौ कुलालेऽहौ पत्री श्येनेषु पक्षिषु ।।३३८।।

చక్రీ-॥న్-పు॥ ఇది విష్ణువునకును, కుమ్మరవానికిని, సర్పమునకును నామము.

పత్రీ-॥న్-పు॥ ఇది డేగకును, బాణమునకును, పక్షికినిబేరు.

सम्राजोऽग्नीन्द्रविष्णवर्का यश्च स्यान्मण्डलेश्वरः ।
राजसूये नये नेष्टं राज्ञश्शास्त्याज्ञया च यः ।।३३९।।

సమ్రాట్-॥జ్-పు॥ ఇది అగ్నికిని, ఇంద్రునకును, విష్ణువునకును, సూర్యునికిని, మండలాధిపతికిని, రాజసూయయాగము చేసినవానికిని, ఆజ్ఞతప్పక రాజ్యమునందలి యితరరాజుల శిక్షించురాజునకును పేరు. 'సమ్యక్ రాజత ఇతి సమ్రాట్' ఇది జకారాంతము.

इन्द्रा वृषाश्म शक्रार्काः खरा रुद्राग्निगर्दभाः ।

ఇంద్రః-॥పు॥ ఇది ఇంద్రనీలమణికిని, ఇంద్రునికిని, సూర్యునికిని నామము.

ఖరః-॥పు॥ ఇది రుద్రునికిని, అగ్నికిని, గాడిదెకును నామము.

पुण्ड्रो देशेक्षु तिलकभेदे क्रिम्यतिमुक्तयोः ।।३४०।।

పుండ్రః-॥పు॥ ఇది దేశభేదమునకును, చెఱుకుయొక్క విశేషమునకును, తిలకభేదమునకును, పురుగునకును, పువ్వుల గురివిందకును నామము.

धारा पूः कापि सेनाग्रं पतदम्ब्वादिसन्ततिः ।
खड्गादिनिशितप्रान्ते तुरङ्गगतिपञ्चके ।।३४१।।

ధారా-॥స్త్రీ। ఇది ధారానగరమునకును, సేనాముఖభాగమునకును, పడుచున్న యుదకాదిధారకును, ఖడ్గము మొదలయిన యాయుధముల వాజరకును, గుఱ్ఱముయొక్క ఆస్కందితధౌరితక రేచితవల్గితప్లుతములను పంచధారలకును నామము.

इरा सुराम्बुवाग्भूषु ऋतुवत्सरयोश्शरत् ।

ఇరా-॥సీ॥ ఇది కల్లునకును, ఉదకమునకును, వాక్కునకును, భూమికిని నామము.

శరత్-॥ద్-సీ॥ ఇది శరదృతువునకును, సంవత్సరమునకును పేరు.

उपमाता च धात्री स्याद्भूमिरामलकी च सा ॥३४२॥

ధాత్రీ-॥సీ॥ ఇది దాదికిని, భూమికిని, నెల్లిచెట్టునకును నామము.

तरिर्दशायां नावि स्याद्वस्त्रादीनां च पेटिके ।

తరిః-॥సీ॥ ఇది బద్దెకును, ఓడకును, వస్త్రాదులనుంచు పెట్టెకును నామము.

तन्द्री तन्द्रेत्युभौ शब्दौ स्यातां निद्राप्रमीलयोः ॥३४३॥

తంద్రీ-తంద్రా॥సీ॥ ఈ రెండుశబ్దములును నిద్రకును, ఒడలెఱుంగక యుండుటకును నామము.

वीरुधौ गुल्म गुल्मिन्यौ गीर्णौ स्त्रीनाऽचले गिरिः ।

వీరుత్-॥ధ్-సీ॥ ఇది వేళ్లు మొదలుకొని యాకులు తఱుచుగాఁగల చెట్టునకును, పొదలకును నామము. కొమ్మలయందలి యాకులయొక్క సమూహముతోఁ గూడిన ద్రాక్షాతాంబూల వల్ల్యాదులనియుఁగొందఱందరు.

గిరిః - ఇది మ్రింగుటకు బేరైనపుడు ॥సీ॥ పర్వతమునకును బేరైనపుడు॥పు॥

तद्रूर्द्रोणिप्लवे दर्व्यां यात्रा गत्यां च यापने ॥३४४॥

తద్రూః-॥సీ॥ ఇది దోనెకును, గరిటెకును నామము.

యాత్రా-॥సీ॥ ఇది గమనమునకును, భోజనము మొదలగు వర్తనలకును నామము.

द्वारं तु द्वार्युपाये च क्षीरं स्यान्नीरदुग्धयोः ।

ద్వారమ్-॥న॥ ఇది ద్వారమునకును, ఉపాయమునకును బేరు.

క్షీరమ్-॥న॥ ఇది ఉదకమునకును, పాలకును నామము.

अग्रं पुरशिखामानश्रेष्ठाधिकफलादिषु ॥३४५॥

అగ్రమ్-॥న॥ ఇది ముందునకును, శిఖకును, మానమునకును, శ్రేష్ఠమునకును, అధికఫలములకును, ఆదిశబ్దమువలన 4 గ్రాసముల ప్రమాణముగల భిక్షకును నామము.

कृच्छ्रं सान्तपनादौ च कष्टे दुःखैनसोरपि ।

కృచ్ఛ్రమ్ - ఇది సాంతపనము మొదలైన వ్రతములకును, కష్టమునకును, దుఃఖమునకును, పాపమునకును నామము.

नभस्स्वर्गाम्बुदेष्वभ्रमुरसी श्रेष्ठवक्षसी ॥३४६॥

అభ్రమ్ -॥న॥ ఇది ఆకాశమునకును, స్వర్గమునకును, మేఘమునకును నామము.

ఉరః-॥స్-న॥ ఇది శ్రేష్ఠునకును, ఱొమ్మునకును నామము.

सरसी जलकासारौ तरसी बलरंहसी ।

సరః-॥స్-న॥ ఇది ఉదకమునకును, కొలనికిని నామము.

తరః-॥స్-న॥ ఇది బలమునకునును వేగమునకును పేరు.

शिरः प्रधाने सेनाग्रे द्रुमाद्यग्रेषु मस्तके ॥३४७॥

శిరః-॥స్-న॥ ఇది ప్రధానమునకును, సేనాగ్రమునకును, వృక్షము మొదలైనవాని తుదకును, శిరస్సునకును నామము.

गात्रं प्रतीके दन्त्यग्र जङ्घाभागेवपुष्यपि ।

గాత్రమ్-॥న॥ ఇది ఒడలికిని, ఏనుఁగుయొక్క ముందుమోఁకాలి క్రింది ప్రక్కకును, ఆయేనుఁగు శరీరమునకును నామము.

पत्रं पर्णे वाहने च छुरिका गरुतोरपि ॥३४८॥

పత్రమ్-॥న॥ ఇది ఆకునకును, వాహనమునకును, పిల్లికత్తికిని, ఱెక్కలకును నామము.

सीरसूकरवक्त्राग्रं पोत्रं पात्रस्तु भाजने ।
तीरद्वयान्तरे योग्ये द्रविणे राजमन्त्रिणि ॥३४९॥

పోత్రమ్-॥న॥ ఇది నాఁగేటిమొనకును, పందిమూఁతికిని బేరు.

పాత్రమ్-॥న॥ ఇది బోజనపాత్రమునకును, నద్యాదులయొక్క యిరుగడల నడిమికిని, యోగ్యునకును, ధనమునకును, రాజుయొక్క మంత్రికిని నామము.

सत्रं यज्ञे यज्ञभेदे सदादाने वनेऽशुके ।

సత్రమ్-॥న॥ ఇది యజ్ఞసామాన్యమునకును, సత్రయాగమునకును, ఎడతెగనియీవికిని, వనమునకును, వస్త్రమునకును నామము.

सूत्रन्तु सूचनग्रन्थभेदे तन्तुव्यवस्थयोः ॥३५०॥

సూత్రమ్-॥న॥ ఇది అర్థగౌరవముగల సూచనరూపమైన గ్రంథ విశేషమునకును, దారమునకును, మర్యాదకును నామము.

नेत्रं वस्त्रेऽक्षिणवैशाखगुणभूरुहमूलयोः ।

నేత్రమ్-॥న॥ ఇది వస్త్రమునకును, నేత్రమునకును, కవ్వపుత్రాటికిని, చెట్లయొక్క మొదటికిని నామము.

क्षेत्रं भार्याङ्के दारपुण्यभूगृहयोनिषु ॥३५१॥

క్షేత్రమ్-॥న॥ ఇది భార్యకును, ఒడలికిని, మడికిని, పుణ్యభూమికిని, గృహమునకును, యోనికిని నామము.

ग्रन्थशासनयोश्शास्त्रं शस्त्रमायुधलोहयोः ।

శాస్త్రమ్-॥న॥ ఇది తర్కవ్యాకరణాది గ్రంథములకును, ఆజ్ఞకును నామము.

శస్త్రమ్-॥న॥ ఇది ఆయుధమునకును, లోహమునకును పేరు.

छिद्रं रन्ध्रेभूषणे च वक्त्रं वृत्तान्तरेऽपि च ॥३५२॥

ఛిద్రమ్-॥న॥ ఇది రంధ్రమునకును, భూషణమునకును పేరు.

వక్త్రమ్-॥న॥ ఇది పద్యభేదమునకును, అపిశబ్దమువలన ముఖమునకును పేరు.

रन्ध्रन्तु द्विषतां मृग्यदोषो द्वारसुरङ्गयोः ।

రంధ్రమ్-॥న॥ ఇది శత్రువులచే వెదుకఁదగిన దోషమునకును, ద్వారమునకును, సురంగమునకును పేరు.

अरस्तु शीघ्रे चक्राङ्गे शीघ्रगामिनि तु त्रिषु ॥३५३॥

ఆరమ్- ఇది శీఘ్రమునకును, బండికంటియాకులకును పేరైనపుడు ॥న॥ శీఘ్రగమనముగలదానికి పేరైనపుడు ॥త్రి॥

श्रेष्ठान्यदूरज्येष्ठेषु परस्स्याद्वाच्यलिङ्गकः ।
परोऽरिः परमात्मा च केवले परमव्ययम् ॥३५४॥

పరః - ఇది శ్రేష్ఠునికిని, అన్యునికిని, దూరగతునకును, జ్యేష్ఠునకును పేరైనపుడు విశేష్యలింగము. శత్రువునకును, పరమాత్మకును పేరైనపుడు ॥పు॥ తోడులేనిదానికి పేరైనపుడు 'పరమ్' అని యవ్యయము.

देवप्रसादे वरणे जामातरि वरः पुमान् ।
क्लीबे तु कुङ्कुमे श्रेष्ठे त्रिष्विष्टेऽत्वव्ययं वरम् ॥३५५॥

వరః - ఇది దేవప్రసాదమునకును, వరించుటకును, అల్లునికి పేరైనపుడు ॥పు॥ కుంకుమకు పేరైనపుడు ॥న॥ శ్రేష్ఠునికి పేరగునపుడు ॥త్రి॥ ఇష్టమునకు పేరైనపుడు 'వరమ్' అని యవ్యయము.

शरो दध्याद्यग्रसारे बाणे काण्डे तृणान्तरे ।
शरमम्बुनि दूते तु चरो ना जङ्गमे त्रिषु ॥३५६॥

శరః - ఇది పెరుగు గంజి మొదలైనవాని మీఁగడకును, బాణమునకును, దండమునకును, రెల్లునకును పేరైనపుడు ॥పు॥ ఉదకమునకు పేరైనపుడు ॥న॥

చరః - ఇది దూతకు పేరైనపుడు ॥పు॥ సంచరించుమనుష్యాదులకు పేరైనపుడు॥త్రి॥

दरोऽस्त्री शङ्कभययोर्गर्तेऽपिच गुहादरी ।
दरं त्वव्ययमल्पार्थे गुग्गुलौ तु पुरःपुमान् ॥३५७॥

गृहे परिग्रहे देहेनगरे च पुरं पुरी ।

దరః – ఇది శంఖమునకును, భయమునకును, పల్లమునకును పేరగునపుడు ॥పు॥ గుహకు పేరగునపుడు, దరీ ॥స్త్రీ॥ అల్పార్థమునందు 'దరమ్' అని యవ్యయము.

పురః – ఇది గుగ్గిలచెట్టునకు పేరైనపుడు ॥న॥ గృహమునకును, పరిగ్రహమునకును, దేహమునకును, పట్టణమునకును పేరైనపుడు, పురం ॥న॥ పురీ ॥స్త్రీ॥

पुरोऽग्रे पूर्वकाले तु पुरा स्यादव्ययं द्वयम् ॥३५८॥

పురః – (స్) ఇది అగ్రభాగమునకును, పురా = పూర్వకాలమునకును పేరు. ఈ రెండు నవ్యయములు.

सुरो देवे सुरा मद्ये धरश्शैले धरा भुवि ।

సురః ॥పు॥ ఇది దేవునికి పేరు.

సురా – ॥స్త్రీ॥ ఇది మద్యమునకు పేరు.

ధరః – ఇది పర్వతమునకు పేరైనపుడు ॥పు॥ భూమికి పేరైనపుడు ॥స్త్రీ॥

कारो वधे बले यन्त्रे कारास्याद्बन्धनालये ॥३५९॥

కారః – ఇది వధకును, బలమునకును, యన్త్రమునకును పేరగునపుడు॥పు॥

కారా – ఇది బంధనగృహమునకును పేరైనపుడు ॥స్త్రీ॥

वारी स्त्रीदन्तिनां पादरज्ज्वां सृणिगुणे क्वचित् ।

వారీ – ॥స్త్రీ॥ ఇది ఏనుఁగుల కాలిగొలుసునకును, అంకుశమునగట్టు త్రాటికిని పేరు.

पारी पात्र्यां परतटे पारमारस्तु भूसुते ॥३६०॥

పారీ – ॥స్త్రీ॥ ఇది పాత్రకు పేరు.

పారమ్ – ॥న॥ ఇది నదిసముద్రాదులయొక్క యావలిగట్టునకును పేరు.

ఆరః – ॥పు॥ ఇది అంగారకునకు పేరు.

आरा चर्मप्रभेदिन्यां मित्रं सुहृदि नारदौ ।

ఆరా – ॥సీ॥ ఇది చర్మముకుట్టు నాయుధమునకు పేరగునపుడు ॥సీ॥ మిత్రమ్ –ఇది స్నేహితునకు పేరగునపుడు ॥న॥ సూర్యునికి పేరగునపుడు॥పు॥

तारोऽत्युच्चैस्स्वरे मुक्ता विशुद्धे शुद्धमौक्तिके ॥३६१॥
तरणै चाथ तारास्यात्सुग्रीवगुरुयोषितोः ।
कनीनिकर्क्षयोस्त्वेष द्वयोस्तारं तु रूप्यके ॥३६२॥

తారః – ఇది మిక్కిలి గొప్పధ్వనికి పేరగునపుడు ॥త్రి॥ ముత్యముల శుద్ధికిని, స్వచ్ఛమైన ముత్యమునకును, సూర్యునికిని పేరగునపుడు ॥పు॥ సుగ్రీవ బృహస్పతుల భార్యలకు పేరగునపుడు ॥సీ॥ కంటి నల్లగ్రుడ్డునకును, నక్షత్రమునకును పేరైనపుడు ॥ప్స॥ ముద్రవేయఁబడిన వెండి బంగారములకు పేరగునపుడు ॥న॥

मारो ना मरणे कामे मारी चण्ड्यां जनक्षये ।

మారః–॥పు॥ ఇది మరణమునకును, మన్మథునికిని పేరు.

మారీ ॥సీ॥ ఇది కోపవతికిని, జనక్షయమునకును పేరు.

मुक्ताल्यां हरणे हारो हारसम्बन्धिनि त्रिषु ॥३६३॥

హారః – ఇది ముత్యములహారమునకును, అపహరించుటకును పేరగునపుడు ॥పు॥ హరుని సంబంధియైనదానికి పేరగునపుడు ॥త్రి॥

चक्रं चये जलावर्ते रथाङ्गे राष्ट्रसैन्ययोः ।
घटसाधनभेदेऽपि क्लीबे कोके तु पुंस्ययम् ॥३६४॥

చక్రం – ఇది సమూహమునకును, నీటి సుడికిని, బంటి కంటికిని, గ్రామ సమూహమునకును, సైన్యమునకును, కుమ్మరసానకును పేరగునపుడు ॥న॥ చక్రవాకమునకు పేరగునపుడు ॥పు॥

शुक्रं रेतस्यक्षिरोगे पुण्ये रुक्मे सुराम्बुनोः ।

శుక్రమ్– ఇది రేతస్సునకును, కంటిరోగమునకును, పుణ్యమునకును, బంగారమునకును, కల్లునకును, ఉదకమునకును పేరగునపుడు ॥న॥ అగ్నికిని, జ్యేష్ఠమాసమునకును, శుక్రునికిని పేరగునపుడు ॥పు॥

शुक्रोऽग्नि मासकाव्येषु वक्रो भौमेऽनृजौ त्रिषु ।।३६५।।

వక్రః – ఇది అంగారకునికిఁ బేరైనపుడు ।।పు।। వక్రమైనదానికి పేరగునపుడు ।।త్రి।।

शूद्रायां क्षत्रजश्शम्भौ चोग्रो घोरे त्वयं त्रिषु ।

ఉగ్రః– ఇది శూద్ర స్త్రీయందు క్షత్రియునకుఁ బుట్టినవానికిని, శివునికిని బేరగునపుడు ।।పు।। భయంకరమునకుఁ బేరగునపుడు ।।త్రి।।

शुभमङ्गलयोर्भद्रं स्याद्द्रव्यश्रेष्ठयोस्त्रिषु ।।३६६।।
भद्रा तु करणे तिथ्यां भद्रश्चापि गजान्तरे ।

భద్రః– ఇది కలుగఁబోవు శుభమునకును, వివాహోద్యుత్సవములకును బేరగునపుడు ।।న।। ద్రవ్యమునకును, శ్రేష్ఠునకును బేరైనపుడు ।।త్రి।। భద్రకరణమునకును, భద్రతిథులకును బేరగునపుడు ।।సీ।। భద్రమను పేరుగల గజభేదమునకు పేరగునపుడు ।।పు।।

क्षुद्रस्तु त्रिषु हीनाङ्गे क्रूरे नीचाल्पयोरपि ।।३६७।।
क्षुद्रा निदिग्धिका वेश्या नटी च सरघा च सा ।

క్షుద్రః – ఇది హీనాంగునికిని, క్రూరునికిని, నీచునకును, కొంచమైనవానికిని పేరైనపుడు ।।త్రి।। వాఁకుడుచెట్టునకును, వేశ్యకును, నాట్యమాడు స్త్రీకిని, తేనెటీఁగెకును పేరగునపుడు ।।సీ।।

रौद्रो रसान्तघोरे रेरुद्रसम्बन्धिनि त्रिषु ।।३६८।।

రౌద్రః – ।।త్రి।। ఇది రౌద్రరసమునకును, భయంకరమైనదానికిని, రుద్ర సంబంధమైనదానికిని నామము.

इन्दुकर्पूरयोश्चन्द्रस्तपनीयेऽप्यथास्त्रियाम् ।

చంద్రః ।।పు।। ఇది చంద్రునికిని, పచ్చకర్పూరమునకును, బంగారమునకును, అపిశబ్దమువలన కాంపిల్యమను గంధ ద్రవ్యమునకును నామము.

राष्ट्रं विषय उत्पाते वज्रोऽस्त्रीपविहीरयोः ।।३६९।।

రాష్ట్రమ్ - ॥పు॥ ఇది దేశమునకును, ఉత్పాతమునకును పేరు.

వజ్రః-॥పు॥ ఇది వజ్రాయుధమునకును, వజ్రమను రత్నమునకును పేరు.

अश्रुशोणितयोरस्रमास्रं चाद्यस्तु ना कचे ।
क्लेशे तूभौ नरौ स्यातामथ व्याघ्री निदिग्धिका ।।३७०।।
व्याघ्रो द्वीपिन्ययं श्रेष्ठवाची शब्दात्परस्स्थितः ।

'అస్రమ్-ఆస్రమ్' - ఈ రెండును కన్నీటికిని, నెత్తురునకును పేరు. ఈ రెండు శబ్దములలో మొదటిదైన అస్రశబ్దము తలవెంట్రుకలకు పేరగునపుడు ॥పు॥ ఈ రెండును రాగద్వేషాదిరూపమైన క్లేశమునకు పేరగునపుడు ॥పు॥

వ్యాఘ్రీ - ఇది వాఁకుడుచెట్టునకు పేరగునపుడు ॥స్త్రీ॥ పెద్దపులికి పేరగునపుడు అకారాంతము ॥పు॥ ఈ వ్యాఘ్రశబ్దము మఱియొక శబ్దము నుత్తరపదమై ఉపమానవాచకమైనపుడు ॥పు॥ పురుషవ్యాఘ్రః - ఇత్యాదులు.

पौरं तु कत्तृणे क्लीबमयं पुरभवे त्रिषु ।।३७१।।

పౌరమ్ - ఇది కామంచి కసువునకు పేరగునపుడు ॥న॥ పురమునబుట్టిన వానికి పేరగునపుడు ॥త్రి॥

गौरोऽरुणे सिते पीते त्रिषु गौरीतु पार्वती ।
अनागतर्तुकन्या च ताम्रं शुल्बे रणे त्रिषु ।।३७२।।

గౌరః - ఇది ఎఱుపునకును, తెలుపునకును, పచ్చకును పేరగునపుడు ॥త్రి॥ పార్వతికిని, ఋతువుగానికన్యకును పేరగునపుడు గౌరీ ॥స్త్రీ॥

తామ్రమ్- ఇది రాగికి పేరగునపుడు ॥న॥ ఎఱుపుగలదానికి పేరగునపుడు ॥త్రి॥

सारो बले स्थिरांशेऽर्थे न्याये क्लीबं वरे त्रिषु ।
क्लीबमम्बुनि शारस्तु यौवने कबुरे त्रिषु ।।३७३।।

సారః - ఇది సత్తునకును, స్థిరాంశమునకును, శబ్దార్థమునకును పేరగునపుడు ॥పు॥ యుక్తమైనదానికి పేరగునపుడు ॥న॥ శ్రేష్ఠమైనదానికి పేరైనపుడు ॥త్రి॥ ఉదకమునకు పేరైనపుడు ॥న॥

శారః – ఇది యౌవనమునకు పేరగునపుడు ॥పు॥ చిత్రవర్ణమునకు పేరగునపుడు ॥త్రి॥

बभ्रुः कृशानौ नकुले शम्भौ ना त्रिषु पिङ्गले ।

బభ్రుః – ఇది అగ్నికిని, ముంగిసకును, శివునికిని పేరగునపుడు ॥పు॥ పచ్చని చాయగలదానికి పేరగునపుడు ॥త్రి॥

हरिर्यमार्काश्वाग्नीन्दुविष्णिवन्द्रांशु शुकेषु ना ॥३७४॥
वायुभेकाहि सिंहेषु कपौ च कपिले त्रिषु ।

హరిః – ఇది యమునికిని, సూర్యునికిని, గుఱ్ఱమునకును, అగ్నికిని, చంద్రునికిని, విష్ణువునకును, ఇంద్రునికిని, కిరణమునకును, చిలుకకును, వాయువునకును, కప్పకును, సర్పమునకును, సింహమునకును, కోఁతికిని పేరగునపుడు ॥పు॥ బంగారుచాయగలదానికి పేరగునపుడు ॥త్రి॥

हीरस्सिंहाहि वज्रेषु हीरा लक्ष्मी पिपीलिका ॥३७५॥

హీరః– ఇది సింహమునకును, సర్పమునకును, వజ్రమునకును పేరగునపుడు ॥పు॥ హీరా – ఇది లక్ష్మీదేవికిని, చీమకును పేరగునపుడు ॥సీ॥

शस्त्री तु छुरिका शस्त्रं शंसावाक्येऽस्त्रलोहयोः ।

శస్త్రీ – ॥సీ॥ ఇది చూరుకత్తికి పేరు.

శస్త్రమ్ – ॥న॥ ఇది ప్రశంసా వాక్యమునకును, అస్త్రమునకును, లోహమునకును పేరు.

गुरुर्निषेकादिकरे पुरोधसि बृहस्पतौ ॥३७६॥
पित्रादौ ना बृहत्ख्यात दुर्भरेषु च स त्रिषु ।

గురుః – ॥పు॥ ఇది నిషేకాదికర్మలఁజేయు తండ్రికిని, పురోహితునకును, బృహస్పతికిని, కన్నతండ్రికిని పేరగునపుడు ॥పు॥ గొప్పవానికిని, ప్రసిద్ధిఁజెందిన వానికిని, మోయఁదగిన బరువునకును పేరగునపుడు ॥త్రి॥

भुजङ्गमाता कद्रूस्स्त्री कद्रुस्स्यात्पिङ्गले त्रिषु ।।३७७।।

కద్రూః – ॥సీ॥ ఇది సర్పమాతకు పేరగునపుడు ॥సీ॥ బంగారుచాయగల దానికి పేరగునపుడు ॥త్రి॥

शारिः पुंस्येव पल्याणे स्त्रियामेव खगान्तरे ।
पुंसि स्त्रियां च द्यूताङ्गे भूरि स्वर्णे बहौ त्रिषु ।।३७८।।

శారిః – ఇది గుఱ్ఱపు పల్లమునకు పేరగునపుడు ॥పు॥ గోరువంక పక్షికి పేరగునపుడు ॥సీ॥ పాచికలకు పేరగునపుడు ॥ప్స॥

భూరి – ఇది బంగారమునకు పేరగునపుడు ॥న॥ విస్తారమునకు పేరగునపుడు ॥త్రి॥

गजबन्धनभूमौ तु वारी वारि तु पाथसि ।

వారీ – ఇది ఏనుఁగునుపట్టుటకై చేయఁబడిన మాటుగుంటకు పేరగునపుడు ॥సీ॥ ఉదకమునకు పేరగునపుడు ॥న॥

शूरो ना कुक्कुटे वीरे त्रिषु धीरस्तु ना बुधे ।।३७९।।
अम्बुधौ च त्रिषु त्वेषमन्दरे धैर्यवत्यपि ।

శూరః – ఇది కోడికి పేరగునపుడు ॥పు॥ వీరునికి పేరగునపుడు ॥త్రి॥

ధీరః – ఇది విద్వాంసునకును, సముద్రమునకును పేరగునపుడు ॥పు॥ మందరాద్రికిని, ధైర్యవంతునకును పేరగునపుడు ॥త్రి॥

हरित् क्लीबं तृणेनाऽश्वे वर्णे त्रिषु दिशि स्त्रियाम् ।।३८०।।

హరిత్ – ఇది తృణమునకును పేరగునపుడు ॥న॥ గుఱ్ఱమునకును పేరగునపుడు ॥పు॥ పచ్చవన్నెకు పేరగునపుడు ॥త్రి॥ దిక్కునకు పేరగునపుడు॥సీ॥

स्थिरा क्षोणीसालपर्ण्योरयं तु त्रिषु निश्चले ।

స్థిరా – ఇది భూమికిని, ముయ్యాకు పొన్నచెట్టునకును బేరగునపుడు ॥సీ॥ చలింపనిదానికిఁ బేరగునపుడు ॥త్రి॥

वप्रोऽस्त्रियां तीरसेतुप्राकारक्षेत्रवाचकः ।।३८१।।

వప్రః – ।।పు।। ఇది గుట్టునకును, కట్టకును, ప్రాకారమునకును, వరిమడికిని బేరు.

आर्द्रा भे स्त्री त्रिषु क्लिन्ने गौरुस्रा किरणे तु ना ।

ఆర్ద్రా – ఇది నక్షత్రమునకుఁ బేరగునపుడు ।।సీ।। తడుపఁబడినదానికిఁ బేరగునపుడు ।।త్రి।।

ఉస్రా – ఇది ఆవునకుఁ బేరగునపుడు ।।సీ।। కిరణమునకు పేరగునపుడు।।పు।।

गोत्रं नाम्नि कुले क्षेत्रे गोत्रा भुवि गवां गणे ।।३८२।।
गोत्रश्शैलेऽथ मात्रं स्यादवधारणकार्त्स्नयोः ।
मात्रा परिच्छदे वर्णमाने कर्णविभूषणे ।।३८३।।
सैवाल्पपरिमाणे च छत्रमातपवारणे ।
छत्रा मधुरिकायां स्यात्कुस्तुम्भर्यां शिलीन्ध्रके ।।३८४।।

గోత్రమ్ – ఇది నామధేయమునకును, కులమునకును, సిద్ధక్షేత్రమునకును బేరగునపుడు ।।న।। భూమికిని, గోసమూహమునకును బేరగునపుడు ।।సీ।। పర్వతమునకుఁ బేరగునపుడు ।।పు।।

మాత్రమ్ – 'ఇది, ఆదియ' యనునేవార్థకమునకును, సాకల్యమునకును పేరైనపుడు ।।న।।పరివారమునకును, అక్షరోచ్చారణ కాలమునకును, కర్ణభూషణమునకును, కొంచెమునకును పేరయినపుడు ।।సీ।।

ఛత్రమ్ – ఇది గొడుగునకు పేరగునపుడు ।।న।। సదాపాకునకును, కొత్తమల్లికిని, నేలతాటికిని పేరగునపుడు ।।సీ।।

तन्त्रं स्वराष्ट्रचिन्तायां तन्तुवाये परिच्छदे ।
यागप्रयोगे सिद्धान्ते शास्त्रमुख्यौषधेषु च ।।३८५।।
एकस्यैवोभयोर्थत्वे कुटुम्बव्यापृतावपि ।

తంత్రమ్ - ॥న॥ ఇది స్వరాష్ట్రచింతకును, నూలుపడుగునకును, పరివారమునకును, యాగాది ప్రయోగములకును, సిద్ధాంతమునకును, శాస్త్రమునకును, ముఖ్యమునకును, ఔషధమునకును, ఒక శబ్దమునకు రెండర్థములు గలుగుటకును, కుటుంబపోషణకును పేరు.

तन्त्री गुडूच्यां वीणादिगुणे देहसिरासु च ॥३८६॥

తంత్రీ - ॥సీ॥ ఇది తిప్పతీఁగెకును, వీణాదితంతువులకును, దేహమున నుండు నరములకును పేరు.

तिलकालेख्ययोश्चित्रं त्रिषु त्वाश्चर्यवर्णयोः ।
चित्राऽखुपर्णीगोतुम्बाताराभेदेऽप्यथोत्तरे ॥३८७॥
त्रिषु क्रूराः कर्कशोष्णनृशंसक्रुद्धभीषणाः ।

చిత్రమ్ - ఇది తిలకమునకును, చిత్తరువునకును పేరగునపుడు ॥న॥ ఆశ్చర్యమునకును, చిత్రవర్ణమునకును పేరగునపుడు ॥త్రి॥ ఎలికెచెవియాకునకును, బుడమచెట్టునకును, చిత్రానక్షత్రమునకును పేరగునపుడు ॥సీ॥ ముందుచెప్పఁగల శబ్దములు త్రిలింగములయందును వర్తించును.

క్రూరః- ॥త్రి॥ ఇది కఠినమైనదానికిని, వేఁడియైనదానికిని, ఘాతుకమైన దానికిని, కోపించినదానికిని, భయంకరమైనదానికిని పేరు.

सुभटोत्तमयोर्वीरस्स्वैरस्स्वच्छन्दमन्दयोः ॥३८८॥

వీరః - ॥త్రి॥ ఇది శ్రేష్ఠుఁడైనబంటునకును, ఉత్తమునికిని పేరు.

స్వైరః-॥త్రి॥ ఇది స్వేచ్ఛగాఁ దిరుగువానికిని, మందునికిని పేరు.

तीव्रः कटुभृशोष्णेषु व्यग्रोव्यापृतआकुले ।

తీవ్రః - ॥త్రి॥ ఇది కారమైనదానికి, అతిశయమయినదానికిని, వేఁడియయిన దానికికిని పేరు.

వ్యగ్రః - ॥త్రి॥ ఇది వ్యాపారవంతునకును, వ్యాకులవంతునకును పేరు.

इति रेफान्ताः ॥ రేఫాంతపదవర్గము ముగిసెను.

पीलुः प्रसूनकाण्डेभद्रुखेदपरमाणुषु ॥३८९॥

పీలుః-॥పు॥ ఇది పుష్పమునకును, బాణమునకును, ఏనుఁగునకును గోఁగుచెట్టునకును, పరమాణువునకును పేరు.

सालो द्रुमे मत्स्यभेदे प्राकारे सर्जकद्रुमे ।

సాలః - ॥పు॥ ఇది వృక్షమునకును, మత్స్యవిశేషమునకును, ప్రాకారమునకును, మద్దిచెట్టునకును పేరు.

बलिः पूजोपहारे च करे दैत्यान्तरेऽपि सः ॥३९०॥

బలిః - ॥పు॥ ఇది పూజాద్రవ్యమునకును, కప్పమునకును, బలిచక్రవర్తి యమదైత్యునికిని పేరు.

हेलिरालिङ्गनेऽर्के च कलहेऽन्त्ययुगे कलिः

హేళిః-॥పు॥ ఇది ఆలింగమునకును, సూర్యునికిని పేరు.

కలిః-॥పు॥ ఇది కలహమునకును, కలియుగమునకును పేరు.

नलः पोटगले राजविशेषे कपिनायके ॥३९१॥

నలః-॥పు॥ ఇది గనపదంటునకును, కసవునకును, నలమహారాజునకును, నలుఁడను వానరసేనాపతికిని పేరు.

**तुलाराशौ पलशते साम्येऽप्युन्मानसाधने ।
गृहद्वारान्तरे भाण्डे हेलाऽवज्ञाविलासयोः ॥३९२॥**

తులా - ॥స్త్రీ॥ ఇది రాశిభేదమునకును, నూఱుపలములయెత్తునకును, ఉపమానమునకును, త్రాసునకును, గృహద్వారమధ్యభాగమునకును, గోనె కడవ మొదలయిన వస్తువులకును పేరు.

హేలా - ॥సీ॥ ఇది అవమానమునకును, విలాసమునకును పేరు.

शाला तु स्कन्धशाखायां गेहगेहैकदेशयोः ।

శాలా-॥సీ॥ ఇది వృక్షముల మొదటికొమ్మకును, గృహమునకును, గృహభేదమునకును బేరు.

वलिर्वली चाप्युदररेखाचामरदण्डयोः ॥३९३॥
गृहदारुविशेषे च जराविश्लथचर्मणि ।

వళిః-వళి-॥సీ॥ ఈ రెండును కడుపుమడతలకును, చామరదండమునకును, ఇంటిపంచమోపునకును ముదిముచే వదలిన దేహమునందలి చర్మమునకును పేరు.

लीला केलिर्विलासश्च शृङ्गारप्रभवा क्रिया ॥३९४॥

లీలా-॥సీ॥ ఇది క్రీడకును, విలాసమునకును, శృంగార రసమువలనం బుట్టిన క్రియాభేదమునకును పేరు.

पालिः कर्णलताग्रे च प्रदेशाङ्काश्रिपङ्क्तिषु ।
त्सरुच्छदे च यूकायां सञ्जातश्मश्रुयोषिति ॥३९५॥

పాళిః-॥సీ॥ ఇది చెవితమ్మెకును, ప్రదేశమునకును, చిహ్నమునకును, అంచునకును, పఙ్క్తికిని, కత్తిపిడిమూతకును, పేనుకును, మీసముగల స్త్రీకిని పేరు.

आलिस्सेतुस्सखी पङ्क्तिः पल्ल्यल्पग्रामके कुटौ ।

ఆళిః-॥సీ॥ ఇది కట్టకును, చెలికత్తెకును, పఙ్క్తికిని పేరు.

పల్లీ -॥సీ॥ ఇది అల్పగ్రామమునకును, కొద్దిగృహమునకును పేరు.

वेलाब्धितीराब्धिवृद्ध्योः कालमर्यादयोरपि ॥३९६॥

వేలా-॥సీ॥ ఇది చెల్లెలికట్టకును, సముద్రముపొంగుటకును, కార్యోచిత కాలమునకును, మర్యాదకును, అపిశబ్దమువలన రాజభోజనమునకును, అనాయాసమరణమునకును పేరు.

बिलं रन्ध्रे गुहायाञ्च पलमुन्मानमांसयोः ।

బిలమ్–॥న॥ ఇది రంధ్రమునకును, పర్వతగుహకును పేరు.

పరమ్–॥న॥ ఇది పదివరహాలయెత్తునకును, మాంసమునకును పేరు.

फालं सीरोपकरणे कार्पासे लपनेऽप्यथ ॥३९७॥

ఫాలమ్ – ॥పు॥ ఇది కఱ్ఱునకును, ప్రత్తికిని, ముఖమునకును బేరు.

गेहे देहे जनपदे सजातीयगणेऽन्वये ।
कुलं कूलं तु सेनायाः पृष्ठे सूदे च रोधसि ॥३९८॥

కులమ్– ॥న॥ ఇది గృహమునకును, దేహమునకును, దేశమునకును, సజాతీయమైన ప్రాణి సమూహమునకును, వంశమునకును పేరు.

కూలమ్–॥న॥ ఇది సేనాపృష్ఠభాగమునకును, వంటవానికిని, గట్టునకును పేరు.

मूलमादौ शिफायां च समीपे तारकान्तरे ।

మూలమ్–॥న॥ మొదటికిని, ఊడకును, సమీపమునకును, నక్షత్ర విశేషమునకును పేరు.

जालं जालकमित्येतौ गवाक्षा ना ययोर्गणे ॥३९९॥
डम्भकुट्मलयोश्चाथ शीलं वृत्तिस्वभावयोः

జాలమ్– జాలకమ్–॥న॥ ఈ రెండును, గవాక్షికిని, వలకును, సమూహమునకును, డంభమునకును, మొగ్గలకును పేరు.

శీలమ్–॥న॥ ఇది మంచినడతకును, స్వభావమునకును పేరు.

सैन्यास्थिरूपरेतस्स्थौल्यश्शक्तिषु चेद्बलं क्लीबे ॥४००॥
वात्यालके स्त्रियां त्रिषु बलवति नासीरिदैत्यकाकेषु ।

బలమ్– ఇది సేనకును, ఎముకకును, రూపమునకును, రేతస్సునకును, బలియుటకును, సత్తువకును పేరగునపుడు ॥న॥ చిట్టాముదపుచెట్టునకు పేరగునపుడు ॥సీ॥ బలవంతునికి పేరగునపుడు ॥త్రి॥ బలరామునికిని, బలాసురునకును, కాకికిని పేరైనపుడు ॥పు॥

फलमिष्वग्रे सस्ये फलके जातिफले धने फाले ॥४०१॥
भोगबीजे लाभहेतूत्पन्ने फली तु फलिनी स्यात् ।

ఫలమ్–॥న॥ ఇది బాణముయొక్క కొనకును, పైరునకును, కేడమునకును, జాజిఫలమునకును, ధనమునకును, నొసటికిని, భోగమునకును, విత్తునకును, లాభమునకును, హేతువువలనఁబుట్టిన ప్రయోజనమునకును బేరు. ప్రేంకణపు చెట్టునకును పేరగునపుడు ఫలీ ॥సీ॥

दलः खण्डे दलं पर्णे जलं नीरे जडे त्रिषु ॥४०२॥

దళః– ఇది తునుకకు పేరగునపుడు ॥పు॥ ఆకునకు పేరగునపుడు ॥న॥

జలమ్– ఇది ఉదకమునకు పేరగునపుడు ॥న॥ జడునకు పేరగునపుడు ॥త్రి॥

तलं स्वरूपाधरयोरस्त्री तालतरौ पुमान् ।
क्लीबे चपेटे ज्याघातवारणे समभूतले ॥४०३॥

తలమ్– ఇది స్వరూపమునకును, క్రిందికిని పేరగునపుడు ॥పున్న॥ తాటిచెట్టునకు పేరగునపుడు ॥పు॥ అఱచేతిదెబ్బకును, నారిదెబ్బతగులకుండునటులఁ జేతగట్టుకొనెడితోలునకును, సమభూమికిని పేరగునపుడు ॥న॥

व्रीह्याद्याघट्टनस्थाने खलो दूर्ते त्वयं त्रिषु ।

ఖలమ్– ఇది కళ్ళమునకు పేరగునపుడు ॥పు॥ మోసగానికి పేరగునపుడు॥త్రి॥

तालः कालक्रियामाने करास्फाले द्रुमान्तरे ॥४०४॥
स्याद्विस्तृताभ्यामङ्गुष्ठमध्यमाभ्यां मितावपि ।
त्सरौ करतले चापि तालञ्च हरितालके ॥४०५॥

తాలః – ఇది కాలమునకును, హస్తాకుంచనప్రసారణాది క్రియకును, కలగియున్న ప్రమాణమునకును, చేతులుదట్టుటకును, తాటిచెట్టునకును, నడిమివ్రేలితోకూడి పఱుపఁబడి పెనువ్రేలిచేత కొలువఁబడిన కొలతకును, కత్తిపిడికిని, హస్తప్రదేశమునకును పేరగునపుడు ॥పు॥ హరిదళమునకు పేరగునపుడు ॥న॥

कालोऽनेहा यमो मृत्युश्श्यामो ना तद्वति त्रिषु ।
कालातु कृष्णात्रिवृते नीलिन्यां कृष्णजीरके ।।४०६।।

కాలః - ఇది కాలమునకును, యమునకును, మృత్యువునకును, నలుపునకును పేరగునపుడు ॥పు॥ నల్లని వస్తువునకును పేరగునపుడు ॥త్రి॥ నల్లతెగడకును, నీలిచెట్టునకును, నల్లజీలకఱ్ఱకును పేరగునపుడు ॥సీ॥

काली नवाम्बुदश्रेण्यां भवानी मातृभेदयोः ।

కాళీ - ॥సీ॥ ఇది నూతన మేఘపఙ్క్తికిని, గౌరికిని, కాళికాశక్తికిని నామము.

मालमुन्नतभूर्माला पङ्क्ता पुष्पादिदामनि ।।४०७।।

మాలమ్ - ఇది ఉన్నతభూమికి పేరగునపుడు ॥న॥ పఙ్క్తికిని, పుష్పములు మొదలైనదాని దండకును పేరగునపుడు ॥సీ॥

उखायां पाटलायाञ्च स्थाली स्थालं तु भाजने ।

స్థాలీ - ॥సీ॥ ఇది కుండకును, కలిగొట్టుచెట్టునకును పేరు.

స్థాలమ్-॥న॥ ఇది భోజనపాత్రకు పేరు.

व्यालस्सर्पे दुष्टगजे श्वापदे ना शठे त्रिषु ।।४०८।।

వ్యాళమ్ - ఇది సర్పమునకును, దుష్టగజమునకును, దుష్టమృగమునకును పేరగునపుడు ॥పు॥ దుష్టునకు పేరగునపుడు ॥త్రి॥

चेलं वस्त्रे बर्हिचन्द्रे त्रिषु त्वक्षमनिन्द्ययोः ।

చేలమ్ - ఇది వస్త్రమునకును, నెమలిపురికన్నునకును పేరగునపుడు ॥న॥ అసమర్థునికిని, నిందింపఁదగినవానికిని పేరైనపుడు ॥త్రి॥

पिप्पली चव्ययोः कोलं सूकरोडुपयोः पुमान् ।।४०९।।

కోలమ్ - ఇది పిప్పలికిని, చవ్యమునకును పేరగునపుడు ॥న॥ అడవిపందికిని, తెప్పకును పేరగునపుడు ॥పు॥

शैली रीत्यां गिरौ शैलश्श्यैलेये तु नपुंसकम् ।

శైలీ –॥సీ॥ ఇది రీతికి పేరు. శైలః – ఇది పర్వతమునకు పేరగునపుడు ॥పు॥ ఱాతిపువ్వునకు పేరగునపుడు ॥న॥

नीलः कपीशेऽद्रिभेदे कृष्णे ना तद्वति त्रिषु ॥४१०॥

నీలః – ఇది కపిసేనానాయకునకును, పర్వతభేదమునకును, నలుపునకును పేరగునపుడు ॥పు॥ నలుపుగలదానికి పేరగునపుడు ॥త్రి॥

नीलिन्यां नीलझिण्ट्यां च नीली नीलातु मक्षिका ।

నీలీ–॥సీ॥ ఇది నీలిచెట్టునకును, నల్లపువ్వులగోరింటకును పేరు.

నీలా – ॥సీ॥ ఇది ఈఁగెలకును పేరు.

शूलमत्र्यायुधे रोगे स्याद्दुष्टहनकीलके ॥४११॥
उपरागादिदोषे च शूला पण्याङ्गना भवेत् ।

శూలమ్ – ఇది ఆయుధ విశేషమునకును, శూలరోగమునకును, దుష్టులంగొఱతవేయు మేకునకును, గ్రహణము మొదలైన దోషములకును పేరగునపుడు ॥పు॥ వేశ్యాస్త్రీకి పేరగునపుడు ॥సీ॥

ब्रह्मदारुणि तु क्लीबे तूलां तूलस्तु नापिचौ ॥४१२॥

తూలమ్– ఇది గంగరావిచెట్టునకు పేరగునపుడు ॥న॥ దూదికి పేరగునపుడు ॥పు॥

वालः कचेऽश्वादिपुच्छे ह्रीबेरे तु नपुंसकम् ।

వాలః – ఇది తలవెంట్రుకలకును, గుఱ్ఱము మొదలైనవాని తోఁకకును పేరగునపుడు ॥పు॥ కురువేరునకు పేరగునపుడు ॥న॥

मल्लो दृढाङ्गपुञ्जातौ मत्स्यपात्रकपोलयोः ॥४१३॥
श्रेष्ठे तु त्रिषु मल्ली तु मृत्पात्रतृणशूल्ययोः ।

మల్లః – ఇది దృఢాంగుఁడైన పురుషునికిని, మత్స్యముల బుట్టకును, చెక్కిలికిని పేరైనపుడు ॥పు॥ శ్రేష్ఠునికి పేరైనపుడు ॥త్రి॥

మల్లీ–॥స్త్రీ॥ ఇది మంటితోఁజేసిన భోజనపాత్రకును, మల్లెచెట్టునకును పేరు.

भल्लो भल्लूकवाची स्याद्भल्ला भल्ली च सायके ॥४१४॥

భల్లః– ఇది ఎలుగుగొడ్డునకు పేరగునపుడు ॥పు॥

భల్లా–భల్లీ– ఈ రెండును బాణవిశేషమునకు పేరగునపుడు ॥స్త్రీ॥

क्लिन्नाक्षे स्युश्चुल्लचिल्लपिल्लाः क्लिन्नेऽक्षिण चाप्यमी ।

చుల్లః–చిల్లః– పిల్లః– ॥త్రి॥ ఈ 3 శబ్దములును, తడిసిన కన్నులుగలవానికిని, తడిసిన కంటికిని పేరు.

आतायिवाची चिल्लो ना स्त्री तु छुल्ल्यन्तिका भवेत् ॥४१५॥

చిల్లః – ॥పు॥ ఇది జెముడుకాకికిని పేరు

ఛుల్లీ – ॥స్త్రీ॥ ఇది పొయిసందునకు పేరు.

ज्वाले स्थाणौ द्वयोः कीलश्शङ्कुशङ्करयोः पुमान् ।

కీలః – ఇది అగ్నిజ్వాలకును, మోటుచెట్టునకును పేరగునపుడు ॥ప్స॥ మేకునకును, శివునకును పేరగునపుడు ॥పు॥

नालं तु न स्त्रियां काण्डे क्लीबे विवरशेफसोः ॥४१६॥

నాళమ్ – ఇది కాఁడకు పేరైనపుడు ॥ప్న॥ రంధ్రమునకును, శిశ్నమునకును పేరైనపుడు ॥న॥

शिलमुञ्छं शिला ग्रावा शिली गण्डूपदी भवेत् ।

శిలమ్–॥న॥ ఇది మడిలోరాలిన యెన్నుల దెచ్చికొని బ్రతుకుటకు పేరు.

శిలా – ॥స్త్రీ॥ ఇది ఱాతికి పేరు. శిలీ–॥స్త్రీ॥ ఇది ఆడయెల్లికు పేరు.

साज्ये मधुनि तक्कोले बोलं बोलोऽम्भसां भ्रमे ॥४१७॥

బోలమ్ – ఇది నేతితోఁగలిసిన తేనెకును, తక్కోలమను గ్రంథ్య ద్రవ్యమునకును పేరగునపుడు ॥న॥ నీళ్ళ సుడికి పేరయినపుడు ॥పు॥

कलांऽशमात्रे शिल्पादौ कलना कालभेदयोः ।
इन्दोश्च षोडशे भागे स्यान्मूलधनवर्धने ॥४१८॥

కలా - ఇది అంశమాత్రమునకును, చిత్తరువు మొదలైన పనులయందలి నేర్పునకును, కూడుటకును, 580 రెప్పపాట్లు గల కాలమునకును, చంద్రునిలో పదియాఱవభాగమునకును, వడ్డికిని పేరయినపుడు ॥స్త్రీ॥

कलमव्यक्तमधुरध्वनौ स्याद्वाच्यलिङ्गकः ।

కలమ్ - ఇది అవ్యక్తమధురధ్వనికి పేరగునపుడు విశేష్యలింగము.

मौलिस्संयतकेशेषु चूडायां मकुटे द्वयोः ॥४१९॥

మౌళిః - ॥ప్స॥ ఇది ముడిచిన వెండ్రుకలకును, సిగకును, కిరీటమునకును పేరు.

पापे पुरीषे किट्टे च मलमस्त्री ततस्त्रिषु ।

మలమ్ - ॥ప్న॥ ఇది పాపమునకును, అమేధ్యమునకును, దేహమునందలి వసా శుక్లాది ద్వాదశవిధములయిన మలములకును, పక్షాంతరమున చిట్టెపుటాతికిని పేరు.

जडपीवरयोस्स्थूलो लोलश्चलनतृष्णयोः ॥४२०॥

స్థూలః - ॥త్రి॥ ఇది జడునికిని, బలిసినవానికిని పేరు.

లోలః - ॥పు॥ ఇది చంచలునకును, ఆశగలవానికిని పేరు.

मूर्खशावकयोर्बालः खिलचञ्चुलयोश्चलः ।

బాలః - ॥పు॥ ఇది ఎఱుకలేనివానికిని, శిశువునకును పేరు.

చలః-॥పు॥ ఇది కొండెగానికిని కదలువానికిని పేరు.

इति लान्ताः ॥ లాంతపదవర్గము ముగిసెను.

भवस्सत्तारुद्रगर्भप्राप्तिसंसारजन्मसु ॥४२१॥

భవః – ॥పు॥ ఇది సత్తకును, శివునకును, గర్భప్రాప్తికిని, సంసారునకును, పుట్టుటకును పేరు.

द्रवः प्रद्रावगमनरसविद्रुमनर्मसु ।

ద్రవః–॥పు॥ ఇది పాఱిపోవుటకును, నడుచుటకును, ఉదకమునకును, పవడమునకును, స్త్రీపురుషుల పరిహాసమునకును పేరు.

वनवन्यानलौ दावदवौ वैश्वानरे हये ॥४२२॥

దవః–దావః–॥పు॥ ఈ రెండును వనమునకును, కార్చిచ్చునకును, అగ్నికిని, గుల్మమునకును పేరు.

पविर्वज्रेऽस्त्रधारायां ग्रावाणौ पर्वतोपलौ ।

పవిః–॥పు॥ ఇది వజ్రాయుధమునకును, ఆయుధముల వాదరకును పేరు.

గ్రావా॥న్–పు॥ ఇది పర్వతమునకును, ఱాతికిని పేరు.

हवा आज्ञाह्वानयज्ञा धवः पतिनरद्रुमाः ॥४२३॥

హవః – ॥పు॥ ఇది ఆజ్ఞకును, పిలుచుటకును, యజ్ఞమునకును పేరు.

ధవః–॥పు॥ ఇది పెనిమిటికిని, మనుష్యునకును, చండ్రచెట్టునకును పేరు.

क्रमनिम्नमहीभागे चण्डाले जलवायसे ।
उडुपे वानरे भेके प्लुते कारण्डवे प्लवः ॥४२४॥

ప్లవః–॥పు॥ ఇది క్రమముగ లోతైనభూమికిని, చండాలునికిని, నీరుకాకికిని, తెప్పకును, కోఁతికిని, కప్పకును ఎగురుటకును, నీరుకోడికిని పేరు.

भावः पदार्थे सत्तायां क्रियाचेष्टात्मयोनिषु ।
विद्वल्लीलास्वभावेषु भूत्यभिप्रायजन्तुषु ॥४२५॥
कण्ठ तच्छिरसोर्ग्रीवा छविस्स्यात्कान्तिशोभयोः ।

భావః-॥పు॥ ఇది పదార్థమునకును, ద్రవ్యాదులయొక్క కలుగుటకును, ధాతువాచ్యక్రియకును, వ్యాపారమునకును, ఆత్మకును, యోనికిని, విద్వాంసునకును, విలాసమునకును, జంతువునకును పేరు.

ఛవిః – ॥సీ॥ ఇది కాంతికిని, నిగ్గునకును పేరు.

लघ्वी स्यन्दनभेदेऽपि दर्वी पणखजाकयोः ।।४२६।।

లఘ్వీ-॥సీ॥ ఇది రథ విశేషమునకును, అపిశబ్దమువలన చులకనైనదానికిని పేరు. దర్వీ-॥సీ॥ పడిగెకును, తెడ్డునకును పేరు.

पृथ्वी तु पृथिवीकृष्णजीरकं हिङ्गुपत्रिका ।

పృథ్వీ-॥సీ॥ ఇది భూమికిని నల్లజీలకఱ్ఱకును, ఇంగువమ్రానికిని పేరు.

संवित्प्रतिज्ञाधियुद्धसङ्केताचारनामसु ।।४२७।।

సంవిత్-॥ద్-సీ॥ ఇది ప్రతిజ్ఞకును, మనోవ్యాధికిని, యుద్ధమునకును, సంకేతమునకును, ఆచారమునకును నామధేయమునకును పేరు.

नीवी वार्धुषि मूले स्वेग्रन्थौ जषुनवाससः ।

నీవీ-॥సీ॥ ఇది మొదటిసొమ్మునకును, స్త్రీల పోఁకముడికిని బేరు.

दार्वी दारुहरिद्रायां देवदारुहरिद्रयोः ।।४२८।।

దార్వీ – ॥సీ॥ ఇది మ్రానిపసుపునకును, దేవదారుచెట్టునకును, పసుపునకును పేరు.

जिह्वा वा ग्रसनाज्वाला रेवा नील्यां सरित्यपि ।

జిహ్వా – ॥సీ॥ ఇది వాక్కునకును, నాలుకకును, అగ్నిజ్వాలకును పేరు.

రేవా – ॥సీ॥ ఇది నీలిచెట్టునకును, నర్మదానదికిని పేరు.

तत्वं विलम्बमाने स्यात्स्वरूपे परमात्मनि ।।४२९।।

తత్వమ్-॥న॥ ఇది వ్రేలాడుటకును, స్వరూపమునకును, పరమాత్మకును పేరు.

द्वन्द्वं द्वयहिमोष्णादि कलहो मिथुनं रहः ।

ద్వంద్వమ్ - ॥న॥ ఇది జంటకును, శీతోష్ణాదులకును, యుద్ధమునకును, స్త్రీపురుషుల జంటకును, ఏకాంతమునకును పేరు.

सान्त्वं सामनि दाक्षिण्ये हविर्हन्ये घृते जले ॥४३०॥

స్వాంతమ్ - ॥న॥ ఇది సామోపాయమునకును, దాక్షిణ్యమునకును పేరు.

హవిః-॥స్-న॥ ఇది హోమయోగ్యమైన ద్రవ్యమునకును, నేతికిని ఉదకమునకును బేరు.

पर्वग्रन्थौ पञ्चदश्यामुत्सवे विषुवादिके ।
प्रस्तावे चाथ किण्वं स्यात्पिण्याको नग्नहूरघम् ॥४३१॥

పర్వ-॥న్-న॥ ఇది గణుపునకును, పూర్ణిమామావాస్యలకును, ఉత్సవమునకును, విషువత్తు మొదలైన పుణ్యకాలమునకును, ప్రస్తావమునకును పేరు.

కిణ్వమ్-॥న॥ ఇది గానుగుపిండికిని, మద్యముసేయు మూలద్రవ్యమునకును, పాపమునకును పేరు.

ध्रुवश्शक्तौ वटे कीले योगे तारान्तरे पुमान् ।
तर्कनिश्चितयोः क्लीबे नित्यनिश्चलयोस्त्रिषु ॥४३२॥
गीती मूर्वा सालपर्णी स्रुग्भेदेषु स्त्रियां ध्रुवा ।

ధ్రువః- ఇది సామర్థ్యమునకును, మఱ్ఱిచెట్టునకును, మేకునకును, యోగవిశేషమునకును, ధ్రువనక్షత్రమునకును పేరైనపుడు ॥పు॥ తక్కువను పూరించుటకును, ఎక్కువ పదమును దెచ్చికొనుటకును, నిశ్చయింపఁబడినదానికిని పేరైనపుడు ॥న॥ నిత్యమైనదానికిని, కదలనిదానికిని, పేరగునపుడు ॥త్రి॥ ధ్రువా- ఇది గానభేదమునకును, చాగకును, ముయ్యాకుపొన్నకును, హోమసాధనమైన స్రుగ్విశేషమునకును పేరగునపుడు ॥స్త్రీ॥

जीवो बृहस्पतिप्राणजीवनात्मखगेषु ना ॥४३३॥
मौर्व्यां वचायां जीवन्त्यां जीवाजीववति त्रिषु ।

జీవః – ఇది బృహస్పతికిని, ప్రాణమునకును, జీవమునకును, ఆత్మకును, వెన్నెలపులుగను పక్షికిని బేరగునపుడు ॥పు॥ వింటినారికిని, వసకును, పాలతీఁగెకును బేరగునపుడు ॥సీ॥ జీవముగలదానికిఁ బేరగునపుడు ॥త్రి॥

लवो रामसुते लेशे विशाले छेदने च ना ।।४३४।।
लवं मेषादिलोम्नि स्याद्देवो राज्ञि सुरेऽम्बुदे ।
राजाग्रमहिषी मूर्वादेवी स्याद्देवमिन्द्रियम् ।।४३५।।

లవః – ఇది రామునియొక్క కుమారునికిని, లేశమునకును, విశాలమునకును, ఛేదించుటకును బేరగునపుడు ॥పు॥ మేఁక మొదలైనవాని రోమములకుఁ బేరగునపుడు ॥న॥

దేవః– ఇది రాజునకును, దేవతకును, మేఘమునకును పేరైనపుడు ॥పు॥ రాజుయొక్క పెద్దభార్యకును, చాగకును పేరైనపుడు, దేవీ ॥సీ॥ ఇంద్రియమునకు పేరైనపుడు దేవం ॥న॥

सत्वं द्रव्ये पिशाचादौ व्यवसायस्वभावयोः ।
गुणप्राणबलस्वान्तसत्तास्वस्त्री तु जन्तुषु ।।४३६।।

సత్వమ్–ఇది పృథివ్యాది ద్రవ్యములకును, పిశాచాదులకును, ఉద్యోగమునకును, స్వభావమునకును, సత్వగుణమునకును, ప్రాణమునకును, బలమునకును, చిత్తమునకును, ద్రవ్యాదులయొక్క కలుగుటకును పేరైనపుడు ॥న॥ జంతువులకుఁ బేరగునపుడు ॥ప్ను॥

विश्वं स्याज्जगति क्लीबे विषायां तु स्त्रियामयम् ।
कृत्स्ने त्रिषु न नाशुण्ठ्यां पुमान् देवेषु भूम्नि च ।।४३७।।

విశ్వమ్ – ఇది లోకమునకు పేరైనపుడు ॥న॥ అతివసకు పేరయినపుడు ॥సీ॥ సమస్తమునకు పేరయినపుడు ॥త్రి॥ శొంఠికిఁబేరైనపుడు ॥ప్ను॥ విశ్వేదేవులకు పేరయినపుడు పుంలింగమును నిత్యబహువచనమును.

बन्धने दूरमार्गे च क्लीबे प्राध्वं न ते त्रिषु ।

ప్రాధ్వమ్ – ఇది కట్టుటకును, దూరమార్గమునకును పేరగునపుడు ॥న॥ వంచఁబడినదానికి పేరగునపుడు ॥త్రి॥

अविर्ना पर्वते सूर्ये मेषे मूषिककम्बले ॥४३८॥
प्राकारे भवने भासि स्त्रीतु पुष्पवती भुवोः ।

అవిః – ఇది పర్వతమునకును, సూర్యునికిని, గొఱ్ఱెకును, ఎలుక గంగడోలునకును ప్రాకారమునకును, గృహమునకును, కాంతికిని పేరయినపుడు ॥పు॥ రజస్వలయైయున్న స్త్రీకిని, భూమికిని పేరగునపుడు ॥స్త్రీ॥

कविः पुमान् काव्यकर्तृशुक्रवाल्मीकिसूरिषु ॥४३९॥
खलीने तु कविस्त्री स्यात्कण्वं पापे मुनौ तु ना ।

కవిః – ఇది కావ్యకర్తకును, శుక్రునికిని, వాల్మీకికిని, విద్వాంసునకును బేరగునపుడు ॥పు॥ కళ్లెమునకు పేరగునపుడు ॥స్త్రీ॥

కణ్వమ్ – ఇది పాపమునకుఁ బేరగునపుడు ॥న॥ కణ్వమునికిఁ బేరగునపుడు ॥పు॥

त्वग्भेदेना स्रुवस्स्त्रीतु मूर्वायामथ पूर्वजे ॥४४०॥
पूर्वदिग्देशकालस्थद्रव्ये पूर्वस्त्रिलिङ्गकः ।

స్రువః – ఇది చర్మ విశేషమునకుఁ బేరగునపుడు ॥పు॥ చాగచెట్టునకును పేరగునపుడు ॥స్త్రీ॥

పూర్వః–॥త్రి॥ ఇది ముందుపుట్టినవానికిని, తూర్పుదిక్కునగాని, పూర్వకాలమునగాని, పూర్వదేశమునగాని యున్న ద్రవ్యమునకును పేరు.

ऊर्ध्वं स्यादुपरि क्लीबे त्रिषु तूत्थिततुङ्गयोः ॥४४१॥
उपरिस्थे चाथ पार्श्वमस्त्री कक्षान्तरेऽन्तिके ।

ఊర్ధ్వమ్ – ఇది ఊర్ధ్వ ప్రదేశమునకు పేరగునపుడు ॥న॥ లేచినదానికిని, ఉన్నతమైనదానికిని, పైనున్నదానికిని పేరైనపుడు ॥త్రి॥

పార్శ్వమ్–॥పు॥ ఇది ఇరుచంకల క్రిందికిని, సమీపమునకును పేరు.

भास्वानर्के त्रिषूद्दीप्ते नाऽर्वाऽश्वे कुत्सिते त्रिषु ।।४४२।।

భాస్వాన్ - ॥త్-పు॥ ఇది సూర్యునికిని పేరు. ప్రకాశించుదానికి పేరగునపుడు ॥త్రి॥ ఆర్వా - ॥న్-పు॥ ఇది గుఱ్ఱమునకు పేరు. కుత్సితునకు పేరైనపుడు ॥త్రి॥

क्लीबे शिवं भद्रसुखोदकेषु द्रव्ये त्रिषु स्याद्गिरिशेतु पुंसि ।
शिवा भवेदामलकी भवानी हारीतकीसक्तुफलासृगाली ।।४४३।।

శివమ్ - ఇది శుభమునకును, సుఖమునకును, ఉదకమునకును పేరగునపుడు ॥న॥ ద్రవ్యమునకు పేరగునపుడు ॥త్రి॥ శివునికిఁబేరగునపుడు ॥పు॥ ఉసిరికచెట్టునకును, గౌరికిని, కంకచెట్టునకును, జమ్మిచెట్టునకును, నక్కకును బేరగునపుడు ॥సీ॥

धन्व चापे मरौ नाऽथ त्रिषु ह्रस्वोऽल्पखर्वयोः ।

ధన్వ - ॥న్-న॥ ఇది ధనుస్సునకుఁ బేరు ॥న॥ మెట్టభూమికిఁబేరగునపుడు ॥పు॥ హ్రస్వః- ॥త్రి॥ ఇది అల్పమైనదానికిని, మఱుగుజ్జువానికిని పేరు.

पक्कं भवेत्परिणते विनाशाभिमुखेऽपि च ।।४४४।।

పక్వమ్ - ॥న॥ ఇది పండినదానికిని, నాశోన్ముఖమైనదానికిని పేరు.

इति वान्ताः ।। వాంతపదవర్గము ముగిసెను.

पाशो रज्ञौ सनिन्दार्थक्षत्रादिभ्यः परो यदि ।
कर्णात्परस्सुवर्णार्थः कलापार्थः कचात्परः ।।४४५।।

పాశః -॥పు॥ ఇది త్రాటికిని, క్షత్రాదిశబ్దములకు పైనుండెనేని నిందకును, కర్ణశబ్దమునకు మీఁదనుండునేని బంగారపు సొమ్మునకును, కచకేశశబ్దముల మీఁదనుండెనేని కొప్పునకును పేరు. ఉదాహరణములు- "క్షత్రపాశః, రాజాధముఁడు, కర్ణ పాశః, కర్ణభూషణము, కేశపాశః, కొప్పు" ఇత్యాదులూహ్యంబులు.

तिरोधाने क्षये नाशो राशिर्मेषादिपुञ्जयोः ।

నాశః -॥పు॥ ఇది మఱుఁగౌటకును, చచ్చుటకును పేరు.

రాశిః -॥పు॥ ఇది మేషాదిరాసులకును, కూటమికిని పేరు.

इष्ट्यन्तरममावास्यादर्शश्चाराहवौ स्पशौ ॥४४६॥

దర్శః -॥పు॥ ఇది ఇష్టిభేదమునకును, అమావాస్యకును పేరు.

స్పశః - ॥పు॥ ఇది వేగులవానికిని, యుద్ధమునకును పేరు.

दंशो दोषो वर्म मर्म खण्डनं वनमक्षिका ।

దంశః -॥పు॥ ఇది దోషమునకును, కవచమునకును, మర్మమునకును, ఖండించుటకును, అడవియీఁగకును పేరు.

वंशो वेणौ समूहे च पृष्ठास्थिनि कुलेऽपि च ॥४४७॥

వంశః - ॥పు॥ ఇది వెదురునకును, సమూహమునకును, వెన్నెముకకును, వంశమునకును పేరు.

अंशुस्तन्त्वादिसूक्ष्मांशे किरणे तरणावपि ।

అంశుః - ॥పు॥ ఇది దారము మొదలైనవానియొక్క సూక్ష్మాంశమునకును, కిరణమునకును, సూర్యునికిని పేరు.

वेशो वेश्यागृहे गेहमात्रनैपथ्ययोरपि ॥४४८॥

వేశః - ॥పు॥ ఇది వేశ్యాగృహమునకును, సామాన్యగృహమునకును, వేషమునకును పేరు.

वाशा भवेदटरूषे वाशी तक्षकसाधने ।

వాశా - ॥సీ॥ అడ్డసరపు చెట్టునకు పేరు.

వాశీ - ॥సీ॥ ఇది బాడిసెకు పేరు.

पेशी त्वण्डे खगादीनां मांस्यां खड्गपिधानके ॥४४९॥

పేశీ -॥సీ॥ ఇది పక్ష్యాదుల గ్రుడ్డులకును, జటామాంసికిని, కత్తియొఱకును పేరు.

आशीरुरगदंष्ट्रायां शुभवागभिलाषयोः ।

ఆశీః - ।।ష్-సీ।। ఇది పాముయొక్క కోఱకును, శుభవాక్కునకును, అభిలాషకును బేరు.

वर्त्यवस्थांशुकांशेषु दशाऽऽशातु दिगीहयोः ।।४५०।।

దశా - ।।సీ।। ఇది పత్తికిని, బాల్యాది దశలకును, వస్త్రముల తుదనున్న బద్దెకును బేరు. ఆశా-।।సీ।। ఇది దిక్కునకును, ఇచ్ఛకును బేరు.

निशा रात्रौ हरिद्रायामर्शो दुर्नामरोगयोः ।

నిశా-।।సీ।। ఇది రాత్రికిని, పసుపునకును బేరు.

అర్శః-।।స్-ప్న।। ఇది ఏనుఁగుజెలగకును, మూలవ్యాధికిని పేరు.

त्रिष्वधीने वशो वाञ्छाप्रभुत्वाधीनतासु ना ।।४५१।।
वशावन्ध्यगवी योषा दुहिता करिणी च सा ।

వశః - ఇది పరాధీనునికిఁ బేరగునపుడు ।।సీ।। కోరికెగలుగుటకును, ప్రభుత్వమునకును, ఆధీనత్వమునకును బేరగునపుడు ।।పు।। గొడ్డుటావునకును, గొడ్రాలికిని, కొమార్తెకును, స్త్రీగజమునకును బేరగునపుడు ।।సీ।।

दर्भेऽपि कुशमस्त्री स्याद्वीपे रामसुतेऽपि ना ।।४५२।।
अयोविकारे तु कुशी कुशा स्या वात्कुशं जलम् ।

కుశమ్ - ఇది దర్భకుఁ బేరగునపుడు ।।ప్న।। కుశద్వీపమునకును, రామునికొమారునికిఁ బేరగునపుడు ।।పు।। ఇనుముచేతఁ జేయఁబడిన వస్తువులకుఁ బేరగునపుడు, కుశీ-కుశా ।।సీ।। నీళ్లకుఁ బేరగునపుడు, కుశం ।।న।।

काशस्तृणविशेषे ना काशी वाराणसी मता ।।४५३।।

కాశః - ।।పు।। ఇది రెల్లునకుఁ బేరు.

కాశీ-।।సీ।। ఇది కాశికిఁ బేరు.

कोशोऽस्त्री कुट्मलेऽर्थौघे गुह्याङ्गे शास्त्रदिव्ययोः ।
गृहे देहे पुस्तकौघे पेश्यामसिपिधानके ॥४५४॥

కోశః-॥పు॥ ఇది మొగ్గకును, బొక్కసమునకును, యోనికిని, శాస్త్రమునకును, దివ్యప్రమాణంబునకును, గృహమునకును, దేహమునకును, పుస్తకసమూహమునకును, గ్రుడ్డునకును, కత్తియొఱకును పేరు.

ईशश्शम्भौ प्रभौ तुत्रिष्वीशा लाङ्गलदण्डके ।

ఈశః - ఇది శివునకుఁ బేరగునపుడు ॥పు॥ ప్రభువునకుఁ బేరగునపుడు ॥త్రి॥ ఏఁడికోలకుఁ బేరగునపుడు ॥స్త్రీ॥

रुजास्पर्शनदानेषु स्पर्शो ना स्प्रष्टरि त्रिषु ॥४५५॥

స్పర్శః- ఇది రోగమునకును, తాఁకుటకును, దానమునకును పేరగునపుడు ॥పు॥ తాఁకెడువానికిఁ బేరగునపుడు ॥త్రి॥

इति शान्ताः ॥ శాంతపదవర్గము ముగిసెను.

प्रेषणे मर्दने प्रैषः कर्षः कर्षणमानयोः ।

ప్రైషః-॥పు॥ ఇది అంపుటకును, నూఱుటకును బేరు.

కర్షః-॥పు॥ ఇది ఒరియుటకును, కాలుపలమెత్తునకును బేరు.

वृषाण इन्द्रोक्षनरास्तर्षो लिप्सापिपासयोः ॥४५६॥

వృషా - ॥న్-పు॥ ఇది ఇంద్రునికిని, ఎద్దునకును, మనుష్యనకును బేరు.

తర్షః -॥పు॥ ఇది కోరికెకును, దప్పికిని బేరు.

ऋषिर्देवे वसिष्ठादौ ज्ञानवृद्धे दिगम्बरे ।

ఋషిః - ॥పు॥ ఇది దేవతకును, వసిష్ఠాదులకును, జ్ఞానాధికునికిని, దిసమొలవానికిని బేరు.

माषत्वग्दोषधान्येषु माषश्शोषस्तु शोषणे ।।४५७।।
यक्ष्मण्यपि तुषस्तु स्याद्धान्यत्वचि विभीतके ।

మాషః –॥పు॥ ఇది అయిదు గురిగింజల యెత్తునకును, చర్మదోషమునకును, మినుములకును బేరు.

శోషః–॥పు॥ ఇది ఎండుటకును, క్షయరోగమునకును, అపి శబ్దమువలన వాఁపునకును బేరు.

తుషః–॥పు॥ ఇది వడ్లపొట్టునకును, తాండ్రచెట్టునకును బేరు.

पौषो मासे महायुद्धे तृट् स्त्री लिप्सा पिपासयोः ।।४५८।।

పౌషః–॥పు॥ ఇది మాసభేదమునకును, గొప్ప యుద్ధమునకును బేరు.

తృట్–॥ష్–సీ॥ ఇది కోరికెకును, దాహమునకును బేరు.

दृषत्पाषाणमात्रे च निष्पेषणशिला च सा ।

దృషత్॥ద్–సీ॥ ఇది పాషాణ సామాన్యమునకును, నూఱుడు రాతికినిబేరు.

मिषन्तु स्पर्धने व्याजे वर्षोऽस्त्री भारतादिके ।।४५९।।
वृष्टावब्दे प्रावृषितु वर्षास्स्युर्भू मनि स्त्रियाम् ।

మిషమ్ – ॥న॥ ఇది కలహమాడుటకును, ఒక కార్యమునుద్దేశించి కపటమున మఱియొక కార్యము చేయుటకును బేరు.

వర్షః – ఇది భారతాదివర్షములకును, వానకును, సంవత్సరమునకును పేరగునపుడు ॥పు॥ వర్షర్తువునకుఁ బేరగునపుడు నిత్య బహువచన స్త్రీ లింగము–వర్షాః.

वृषो धर्मोक्षपुम्भेदरेतश्शक्राऽ ऽखुवाजिषु ।।४६०।।
राशौ शृङ्ग्यां बले नास्याद्रेतस्वि श्रेष्ठयोस्त्रिषु ।
वृषा स्त्रियामारुषस्सैव मूषिकपर्ण्यपि ।।४६१।।

వృషః – ఇది ధర్మమునకును, ఎద్దునకును, పురుషభేదమునకును, రేతస్సునకును, ఇంద్రునకును, ఎలుకకును, గుఱ్ఱమునకును, వృషభరాశికిని,

వృషభమను నౌషధమునకును, బలమునకును బేరగునపుడు ॥త్రి॥ వీర్యవృద్ధిగల వానికిని, శ్రేష్ఠునకును బేరగునపుడు ॥త్రి॥ అడ్డసరపుచెట్టునకును, ఎలుకచెవి తీఁగెకును బేరగునపుడు ॥స్త్రీ॥

विषा त्वतिविषायां स्त्री विषं तु गरले जले ।

విషా–ఇది అతివసకుఁ బేరగునపుడు ॥స్త్రీ॥ గరళమునకును, ఉదకమునకును బేరగునపుడు – విషమ్ ॥న॥

उषा बाणसुता रात्रिर्ननोषः कल्यसन्धयोः ॥४६२॥

ఉషా – ఇది బాణాసురుని కూఁతునకును, రాత్రికిని బేరైనపుడు ॥స్త్రీ॥ ప్రాతఃకాలమునకును, ప్రతిజ్ఞకును బేరగునపుడు ॥ప్న॥ ఉషః.

सायं निश्यव्ययं दोषा स्त्री वा ना दूषणाघयोः ।

దోషా – ఇది సాయంకాలమునకును, రాత్రికిని బేరగునపుడు అవ్యయమును, స్త్రీలింగమును గలదు. దూషణకును, పాపమునకును బేరగునపుడు ॥పు॥

घोषो ध्वनिर्मेघनादस्स एवाभीरपल्ल्यपि ॥४६३॥
कांस्यञ्च घोषणा चाथ घोषा स्त्री शतपुष्पिका ।

ఘోషః – ఇది ధ్వని సామాన్యమునకును, మేఘధ్వనికిని గొల్లపల్లెకును, కంచునకును, చాటునకును బేరగునపుడు ॥పు॥ అడవిసదాపచెట్టునకును బేరగునపుడు ॥స్త్రీ॥

झषा नागबलायां स्त्रीना मत्स्ये मकरे वने ॥४६४॥

ఝషా – ఇది చీరచెట్టునకుఁ బేరైనపుడు ॥స్త్రీ॥ మత్స్యమునకును, మొసలికిని, వనమునకును బేరైనపుడు ॥పు॥

शेषोऽनन्तहरिश्शेषं त्रिष्वन्यदुपयुक्ततः ।

శేషః – ఇది ఆదిశేషునికిని, విష్ణువునకును బేరయినపుడు ॥పు॥ మిగిలినదానికిఁ బేరగునపుడు ॥త్రి॥

कर्षूर्वार्ता करीषाग्निः कर्षू कुल्याभिधायिनी ।।४६५।।

కర్షూః - ఇది కృషికిని, పిడకనిప్పునకును బేరగునపుడు ।।పు।। నదికిఁ బేరగునపుడు ।।సీ।।

इति षान्ताः।। షాంతపదవర్గము ముగిసెను.

हंसस्स्मरे खगे विष्णौ यतौ निर्लेपभूभुजि ।
जीवेऽर्केऽश्वे श्वेतवृषे स्यान्मन्त्रपरमात्मनोः ।।४६६।।

హంసః–।।పు।। ఇది మన్మథునికిని, హంసకును, విష్ణువునకును, యతికిని, గర్వములేని భూపతికిని, జీవునికిని, సూర్యునికిని, గుఱ్ఱమునకును, తెల్లని యెద్దునకును, మంత్రవిశేషమునకును, పరమాత్మకును పేరు.

गोपक्रीडा रते रासौ व्यासौ विस्तारतापसौ ।

రాసః –।।పు।। ఇది గోవులతోడియాడుటకును, రతికిని పేరు.

వ్యాసః–।।పు।। ఇది విస్తారమునకును, వ్యాసుఁడను మునికిని పేరు.

कंसो दैत्ये पानपात्रे कांस्ये मानान्तरेऽपि च ।।४६७।।

కంసః –।।పు।। ఇది కంసుఁడను దైత్యునకును, పానముచేయు పాత్రమునకును, కంచునకును, కొలతయొక్క భేదమునకును బేరు.

भास्स्त्री भासि खगे गोष्ठे त्रासो भीमणिदोषयोः ।

భాః –।।స్–సీ।। ఇది కాంతికిని, పక్షికిని, పశువులదొడ్డికిని పేరు.

త్రాసః –।।పు।। ఇది భయమునకును, మణులదోషమునకును బేరు.

हिंसा चौर्यादि वधयोरश्वायां मातरि प्रसूः ।।४६८।।

హింసా–।।సీ।। ఇది చౌర్యము మొదలైన యకార్యములకును, వధకును పేరు.

ప్రసూః–।।సీ।। ఇది గుఱ్ఱమునకును, తల్లికిని బేరు.

वत्सरे कुटजे वत्सस्सुतादौ तर्णके त्रिषु ।
वक्षस्य स्त्री चाथ मांसं क्रव्ये मांसी जटा स्मृता ।।४६९।।

వత్సః - ఇది సంవత్సరమునకును, కొడిసెచెట్టునకును, కుమారుఁడు మొదలైనబాలురకును బేరైనపుడు ।।పు।। దూడకు పేరగునపుడు ।।త్రి।। వక్షస్థలమునకుఁ బేరగునపుడు ।।ప్న।। మాంసమ్ - ।।న।। ఇది మాంసమునకుఁ బేరు. ।।సీ।। ఇది జటామాంసికిఁ బేరు.

वासो निवासोटरुषावासो वस्त्रे नपुंसकम् ।

వాసః - ఇది ఉనికిపట్టునకును, అడ్డసరపుచెట్టునకును బేరగునపుడు ।।పు।। వస్త్రమునకు పేరగునపుడు - వాసః ।।స్-న।।

दासी चेटी च झण्टी च दासस्स्याद्भृत्यशूद्रयोः ।।४७०।।

దాసీ-।।సీ।। ఇది బానిసకును, నల్లపువ్వుల గోరింటకును పేరు.

దాసః - ।।పు।। ఇది కూలికిని, శూద్రునకును బేరు.

वसुर्ना देवभेदेषु योक्त्राग्नि धनदांशुषु ।
मधुरे तु त्रिषु क्लीबे सलिले धनरत्नयोः ।।४७१।।

వసుః- ఇది అష్టవసువులకును, పశువులమెడకుగట్టు మోకునకును, అగ్నికిని, కుబేరునికిని, కిరణమునకును బేరగునపుడు ।।పు।। మధురమైనదానికిఁ బేరగునపుడు ।।త్రి।। ఉదకమునకును, ధనమునకును, రత్నమునకును బేరగునపుడు ।।న।।

शृङ्गारमुख्यमधुरादिसुवर्णरेतो निर्वासरागगरलद्रवपारदेषु ।
आस्वादनध्वनिसुधाम्बुरसाख्यधातुष्विष्टो रसोऽथ
रसना धरणी रसा स्यात् ।।४७२।।

రసః - ఇది శృంగారము మొదలైన రసములకును, తీపు మొదలైన షడ్రసములకును, బంగారమునకును, రేతస్సునకును, బంకకును, ప్రేమకును, కాలకూటమునకును, ద్రవమునకును, పాదరసమునకును, రుచికిని, ధ్వనికిని,

అమృతమునకును, గంధకాది ధాతువునకును బేరగునపుడు ॥పు॥ నాలుకకును, భూమికిని బేరైనపుడు ॥సీ॥

कासूर्बुद्धौ कुवाचि स्त्री शंसा स्तुत्यभिलाषयोः ।

కాసూః – ॥సీ॥ ఇది బుద్ధికిని, కుత్సితవాక్కునకును బేరు.

శంసా ॥సీ॥ ఇది స్తుతికిని, కోరికెకును పేరు.

इति सान्ताः ।। సాంతపదవర్గము ముగిసెను.

गवां स्कन्धे गवाश्वासे वाहने पवने वहः ।।४७३।।

వహః–॥పు॥ ఇది యెద్దులమూఁపునకును, వానియూపిరికిని, వాహనమునకును, గాలికిని పేరు.

अर्काद्यादा नोपरागपूतनाद्याग्रहान्स्मृताः ।

గ్రహః – ॥పు॥ ఇది సూర్యాదినవగ్రహములకును, గ్రహించుటకును, సూర్యచంద్ర గ్రహణములకును, పూతనాది భూత విశేషములకును బేరు.

अविद्यामूर्छयोर्मोहस्स्यादहिर्वृत्रसर्पयोः ।।४७४।।

మోహః–॥పు॥ ఇది అజ్ఞానమునకును, ఒడలెఱుఁగమికినిబేరు.

అహిః – ॥పు॥ ఇది వృత్రాసురునికిని, సర్పమునకు బేరు.

पोहः प्रकृष्टतर्के च कुञ्जराङ्घ्रेश्च पर्वणि ।

పోహః – ॥పు॥ ఇది తర్కవాక్యమునకును, ఎక్కువపదమునధ్యాహారము చేయుటకును, ఏనుగుపాదమునందలి గణుపులకును బేరు.

अब्विशेषगुणे स्नेहस्तैलसौहार्दयोरपि ।।४७५।।

స్నేహః – ॥పు॥ ఇది ఉదకాదులయందుండు చూర్ణాదుల ముద్దగాఁజేయు గుణవిశేషమునకును, నూనెకును, ప్రేమకును బేరు.

व्यूहस्स्याद्बलविन्यासे बृन्देऽपीहोद्यमेच्छयोः ।

వ్యూహః-॥పు॥ ఇది చతురంగబలమును యథాస్థానమునం దీర్చియుంచుటకును, కూటమికిని, అపిశబ్దమువలన పద్మశకటాది వ్యూహములకును బేరు.

ఈహా -॥స్త్రీ॥ ఇది యత్నమునకును, ఇచ్ఛకును బేరు.

कुहू स्त्री कोकिलालापे विनष्टेन्दु तथावपि ॥४७६॥

కుహూ -॥స్త్రీ॥ ఇది కోకిలధ్వనికిని, చంద్రకళలేని యమావాస్యకును బేరు.

लोहश्शस्त्रे च कांस्यादि सर्वतैजसवस्तुनि ।

లోహః-॥పుం॥ ఇది శస్త్రమునకును, కంచు మొదలైన సకల లోహములచేతఁ జేయఁబడిన వస్తువులకును నామము.

रहो रहस्ये सुरते बर्हं पर्णशिखण्डयोः ॥४७७॥

రహః- ॥స్-న॥ ఇది రహస్యమునకును, సురతమునకును పేరు.

బర్హమ్ -॥న॥ ఇది ఆకునకును, నెమలిపింఛమునకును పేరు.

हेमन्त मासौ सहसौ नरौ क्लीबं सहोबले ।
सहा कुमारी भूम्यो स्त्री साकमर्थे सहाव्ययम् ॥४७८॥

సహః -॥స్-న॥ ఇది హేమంత ఋతువునకును, మార్గశీర్షమాసమునకును పేరు. బలమునకును బేరగునపుడు - సహః ॥స్-న॥ పిన్నగోరింటకును, భూమికిని బేరగునపుడు - సహా ॥స్త్రీ॥ తోడ అను నర్థమున 'సహ' అని యవ్యయము.

सिंहपुच्छी कन्दरयोर्गुहा स्त्री षण्मुखे तु ना ।

గుహా - ఇది నక్కతోఁక కసువునకును, గుహకును బేరగునపుడు ॥స్త్రీ॥ కుమారస్వామికిఁ బేరగునపుడు ॥పు॥

कान्त्युत्सवौ तु महसी पुमांश्चेन्मह उत्सवे ॥४७९॥

మహః -॥స్-న॥ ఇది కాంతికిని, ఉత్సవమునకును బేరు. ఉత్సవమునకు పేరగునపుడు పులింగమాయెనేని అకారాంతము.

गृहं गृहाश्च पुं भूम्नि द्वाविमौ गेहभार्ययोः ।

గృహమ్ - ॥న॥ గృహాః ॥పు॥ ఇది నిత్యబహువచనము. ఈ రెండును గృహమునకును, భార్యకును నామము.

सिंहो मृगेन्द्रे राशौ च श्रेष्ठे राजादिकात्परः ॥४८०॥

సింహః- ॥పు॥ ఇది సింహమునకును, సింహరాశికిని నామము. ఇది రాజాది శబ్దములకు మీఁనుండెనేని శ్రేష్ఠవాచకము. ఉదాహరణము - “రాజసింహః = రాజశ్రేష్ఠుఁడు, పురుషసింహః = పురుషశ్రేష్ఠుఁడు” ఇత్యాదులు.

सिंही सिंहस्त्रियामाटरूषे राहोश्च मातरि ।

సింహీ - ఇది ఆఁడుసింహమునకును, అడ్డసరపుచెట్టునకును, రాహువు యొక్క తల్లికిని నామము.

बाहा भुजे स्त्रीवाहो ना यानेऽश्वे वृषभेऽपि च ॥४८१॥

బాహా - ॥స్త్రీ॥ ఇది భుజమునకు నామము.

వాహః- ॥పు॥ ఇది పల్లకి మొదలైన వాహనములకును, గుఱ్ఱమునకును, ఎద్దునకును నామము.

बर्हिर्नाऽग्नौ कुशे क्लीबे त्रिष्वर्च्येऽर्हजने तु ना ।

బర్హిః - ॥స్-పు॥ ఇది అగ్నికిఁ బేరు. దర్భకుఁ బేరైనపుడు ॥న॥ పూజ్యునకుఁ బేరగునపుడు ॥త్రి॥ యోగ్యజనమునకుఁ బేరగునపుడు ॥పు॥

बहुस्त्याद्विपुले त्र्यादिसङ्ख्यायां च त्रिलिङ्गकः ॥४८२॥

బహుః-॥త్రి॥ ఇది విస్తారమునకును, మూఁడు మొదలైన సంఖ్యలకును బేరు.

इति हान्ताः ॥ హాంతపదవర్గము ముగిసెను.

पक्षस्सहाय गरुदन्तिकसाध्यभित्ति
मित्रेषु छुल्लिविवरे नृपकुञ्जरे च ।
बृन्दे कचादुपरि मासदले च पक्षद्वारे
बले च गजपार्श्वविरोधयोश्च ।।४८३।।

పక్షః – ।।పు।। ఇది సహాయమునకును, ఱెక్కలకును, సమీపమునకును, హేతువుచేత సాధింపఁదగిన సందేహార్థముగలదానికిని, స్నేహితునకును, ప్రాయి యొక్క సందునకును, రాజుయొక్క యేనుఁగునకును, కచకేశాది శబ్దములపై నుండెనేని సమూహమునకును, అనఁగా – కేశపక్షః = కచపక్షః ఇత్యాది స్థలములయందు కొప్పునకును, మాసముయొక్క శుక్లకృష్ణపక్షములకును, వాకిలికిని, బలమునకును, ఏనుఁగుయొక్క యిరుప్రక్కలకును, విరోధమునకును పేరు. ఇచ్చట హేతువుచేత సాధింపఁదగిన సందేహార్థము గలదానికి నుదాహరణము– 'పర్వతో వహ్నిమాన్ ధూమవత్త్వాత్' అనువాక్యమున పొగ హేతువు. దానింబట్టి సాధింపఁదగిన యర్థము అగ్ని. ఆ యగ్నిగలది పర్వతము గనుక సాధ్యముగల పర్వతము పక్షము.

प्लक्षो द्वीपो गर्दभाण्डः पर्कटी पिप्पली द्रुमः ।

ప్లక్షః–।।పు।। ఇది ద్వీపవిశేషమునకును, కల జువ్విచెట్టునకును జువ్విచెట్టునకును, పిప్పలికిని, వృక్షసామాన్యమునకును పేరు.

मोक्षोऽपवर्गे मृत्यौ च मोचने मुष्ककद्रुमे ।।४८४।।

మోక్షః–।।పు।। ఇది మోక్షమునకును, మృత్యువునకును, విడుచుటకును, మొక్కపుచెట్టునకును పేరు.

ध्वांक्षौ काकपिकौ यक्षः कुबेरे गुह्यकेऽपि च ।

ధ్వాంక్షః – ।।పు।। ఇది కాకికిని, కోకిలకును నామము.

యక్షః–।।పు।। ఇది కుబేరునికిని, గుహ్యకులకును, దేవయోని విశేషులకును పేరు.

भिक्षा तु भिक्षितान्नादौ याच्ञायां भृतिसेवयोः ।।४८५।।

భిక్షా - ॥సీ॥ ఇది భిక్షమెత్తి తేఁబడినయన్నము మొదలైనవానికిని, యాచకునకును, కూలికిని, సేవకును నామము.

बुद्धौ वृत्ते क्षणे प्रेक्षा रक्षा रक्षणलाक्षयोः ।

ప్రేక్షా-॥సీ॥ ఇది బుద్ధికిని, వృత్తమునకును, చూచుటకును పేరు.

రక్షా-॥సీ॥ ఇది రక్షించుటకును, లత్తుకకును నామము.

अक्षमिन्द्रियमक्षो ना रथाङ्गव्यवहारयोः ।।४८६।।
पाशके शकटे कर्षे द्यूतभेदे कलिद्रुमे ।

అక్షమ్ - ఇది యింద్రియమునకుఁ బేరగునపుడు ॥న॥ బండి చక్రమునకును, వ్యవహారమునకును, పాచికెకును, బండికిని, 80 గురిగింజల యెత్తుగలదానికిని, జూదమునకును, తాండ్రచెట్టునకును బేరగునపుడు ॥పు॥

नक्षत्रमृक्षं भल्लूके शोणके न पुमानयम् ।।४८७।।

ఋక్షమ్ - ఇది నక్షత్రమునకుఁ బేరైనపుడు ॥న॥ ఎలుఁగుగొడ్డునకును, దుండిగపు మ్రానికిని బేరైనపుడు ॥పు॥

लक्ष्यं शरव्ये व्याजे च न स्त्रियां नियुते तु ना ।

లక్షమ్ - ఇది గుఱికిని, కపటమునకును బేరగునపుడు ॥ప్న॥ లక్షసంఖ్యకుఁ బేరగునపుడు ॥పు॥

न्यक्षस्तु पुंसि महिषे त्रिषु कात्स्न्यनिकृष्टयोः ।।४८८।।

న్యక్షః - ఇది ఎనుపోతునకును బేరగునపుడు ॥పు॥ సమస్తమనుటకును, తక్కువైనదానికిఁ బేరగునపుడు ॥త్రి॥

कक्षो गुल्मे तृणे बाहुमूले स्त्री तूत्तरक्रमे ।

కక్షః - ఇది పొదకును, తృణమునకును, చంకకును బేరగునపుడు ॥పు॥ వాదమునను‌త్తర ప్రత్యుత్తర క్రమమునకుఁ బేరగునపుడు - కక్షా ॥సీ॥

दक्षः प्रजापतौ वह्नौ ताम्रचूडे हरे मुनौ ॥४८९॥
त्रिष्वभिज्ञे न्यक्षवत्तु रूक्षं निष्प्रेम्ण्य चिक्कणे ।

దక్షః - ఇది దక్షప్రజాపతికిని, అగ్నికిని, కోడికిని, శివునికిని, మునికిని బేరగునపుడు ॥పు॥ తెలిసినవానికిని బేరగునపుడు ॥త్రి॥

రూక్షమ్ - ఇది దయలేనివానికిని, పరుసనిదానికిని బేరు. ఈ శబ్దము- న్యక్షవత్ = న్యక్షశబ్దమువలె, త్రిలింగములయందును వర్తించును.

इति क्षान्ताः ॥ క్షాంతపదవర్గము ముగిసెను.

श्लो ॥ इति जगदुपकारिण्यामिरुगपदण्डाधिनाथरचितायाम् ।
द्व्यक्षरपदकाण्डोऽयं पूर्णो नानार्थरत्नमालायाम् ॥४९०॥

టీ ఇతి = ఇది, జగదుపకారిణ్యామ్-జగత్ = లోకమునకు, ఉపకారిణ్యాం= ఉపకారకమైనదియు, ఇరుగపదణ్డాధినాథరచితాయామ్- ఇరుగపదణ్డాధినాథ= ఇరుగపదండాధినాథునిచేత, రచితాయామ్ = చేయఁబడినదగు, నానార్థరత్న మాలాయామ్ = నానార్థరత్నమాలయను గ్రంథమునందు, అయమ్ = ఈ, ద్వ్యక్షర పదకాణ్డః- ద్వ్యక్షర = రెండక్షరములుగల, పద= శబ్దములయొక్క, కాణ్డః = సమూహము, పూర్ణః = ముగిసెను.

ద్వ్యక్షరకాండము సంపూర్ణము.

त्र्यक्षरकाण्डः

सम्पर्कौ रतिसंसर्गौ वितर्कावूहसंशयौ ।

సంపర్కః-॥పు॥ ఇది రతికిని, కూడుటకును పేరు.

వితర్కః-॥పు॥ ఇది ఊహకును, సంశయమునకును పేరు.

मरूकौ केकिमण्डूकावालोकौ दर्शनद्युती ॥१॥

మరూకః-॥పు॥ ఇది నెమలికిని, కప్పకును పేరు.

ఆలోకః-॥పు॥ ఇది దర్శనమునకును, ప్రకాశమునకును పేరు.

उलूकौ घूकदेवेन्द्रौ जम्बूकौ पाशिफेरवौ ।

ఉలూకః-॥పు॥ ఇది గుడ్లగూబకును, ఇంద్రునకును పేరు.

జంబుకః-॥పు॥ ఇది వరుణునికిని, నక్కకును పేరు.

डुण्डुकौ शोणक क्रूरौ वृषाङ्कौ शिवसज्ञनौ ॥२॥

డుండుకః-॥పు॥ ఇది దుండిగపుర్రానికిని, క్రూరునికిని పేరు.

వృషాంకః-॥పు॥ ఇది శివునికిని, సజ్జనునకును పేరు.

एष्यतोः काल फलयोरुदर्कस्स्यादथात्मजे ।
मदालसायां श्वेतार्केऽप्यलर्कौ भ्रान्तशुन्यपि ॥३॥

ఉదర్కః-॥పు॥ ఇది రాఁబోవుకాలమునకును, కలుగఁబోవు ఫలమునకును పేరు. అలర్కః-॥పు॥ ఇది కుమారునికిని, మదాలసయను నప్సరసకును, తెల్లజిల్లేడు చెట్టునకును, వెఱ్ఱిపట్టిన కుక్కకును, అపిశబ్దముచేత అలర్కుఁడను రాజునకును పేరు.

कञ्चुकी वारवाणी च दिवौकाश्चातके सुरे ।

కంచుకీ -॥న్-పు॥ ఇది కవచధారికిని, చకారమువలన సర్పమునకునుపేరు.

దివౌకాః-॥స్-పు॥ ఇది చాతకపక్షికిని, దేవతకును పేరు.

मशकः क्षुद्ररोगेऽपि नरको दानवेऽपि च ॥४॥

మశకః-॥పు॥ ఇది క్షుద్రరోగమునకును, అపిశబ్దమువలన దోమకును పేరు. నరకః-॥పు॥ ఇది రాక్షసునికిని, అపిశబ్దమువలన నరకమునకును పేరు.

चुलुकः प्रसृतौ भाण्डे पृथुकश्चिपिटे शिशौ ।

చుళుకః-॥పు॥ ఇది పిడికిలికిని, మృణ్మయాది పాత్రమునకును పేరు.

పృధుకః-॥పు॥ ఇది అటుకులకును, శివునకును పేరు.

क्षुरकः कोकिलाक्षे स्याद्गोक्षुरे तिलकद्रुमे ॥५॥

క్షురకః-॥పు॥ ఇది గొలిమిడిచెట్టునకును, పల్లేరుచెట్టునకును, తిలకపు చెట్టునకును పేరు.

रुचको मङ्गलद्रव्ये दन्ते कण्ठविभूषणे ।
एरण्डे मातुलुङ्गे च सौवर्चलविलङ्गयोः ॥६॥

రుచకః-॥పు॥ ఇది మంగళద్రవ్యమునకును, దంతమునకును, కంఠమునకును, భూషణమునకును, ఆముదపుచెట్టునకును, మాదీఫలమునకును, సౌవర్చలవణమను పేరుగల యుప్పునకును వాయువిళంగమునకును పేరు.

शिशुकश्शिंशुमारे स्याद्बालकोलूपिनोरपि ।

శిశుకః-॥పు॥ ఇది మొసలికిని, బాలునికిని, ఉలసమీనునకును పేరు.

भेर्यां मृदङ्गे पटहे ध्वनन्मेघेऽपि चातकः ॥७॥

చాతకః-॥పు॥ ఇది భేరికిని, మద్దెలకును, తమ్మటకును, గర్జించు మేఘమునకును, అపిశబ్దమువలన చాతకపక్షికిని పేరు.

चर्चिक्ये मौक्तिकादीनां बुद्बुदे स्थासको भवेत् ।

స్థాసకః-॥పు॥ ఇది కుంకుమ మొదలైన పూఁతకును, ముత్యము మొదలయిన వాని బుగ్గలకును పేరు.

क्रमुकश्श्वेतलोध्रे च पूगेच ब्रह्मदारुणि ॥८॥

క్రముకః–॥పు॥ ఇది తెల్లలొద్దుగుచెట్టునకును, పోకచెట్టునకును, గంగరావి చెట్టునకును పేరు.

प्रियकोऽलौ मृगे नीपे प्रियङ्गौ कुङ्कुमेऽसने ।

ప్రియకః–॥పు॥ ఇది తుమ్మెదకును, కంబళమృగమునకును, కడిమి చెట్టునకును, గారెచెట్టునకును, కుంకుమకును, వ్రేఁగిమ్రాకునకును పేరు.

पिण्याकस्सिल्हके किण्वे श्रीवासतिलकल्कयोः ॥९॥

పిణ్యాకః–॥పు॥ ఇది అందుగుబంక మొదలైన సుగంధ ద్రవ్యములచేతఁ జేయఁబడిన ధూపమునకును, పాపమునకును, సరళ దేవదారుబంకకును, గానుగపిండికిని పేరు.

स्यात्पुलाकस्तु सङ्क्षेपे तुच्छधान्यान्नसिक्थयोः ।

పులాకః–॥పు॥ ఇది సంక్షేపమునకును, తుచ్ఛధాన్యమునకును, మెతుకునకును పేరు.

गजलाङ्गूलमूलस्य प्रान्ते घूके च पेचकः ॥१०॥

పేచకః–॥పు॥ ఇది ఏనుఁగుతోఁక మొదటి సమీపమునకును, గుడ్లగూబకును పేరు.

वैधवेये भग्नभाण्डे शिरस्त्रे मणिके गुदे ।
कम्बले चेन्द्रियस्थाने पूग कोशे च गोलकः ॥११॥

గోళకః–॥పు॥ ఇది విధవాపుత్రునికిని, కడవబొచ్చెకును, కిరీటమునకును, మణికిని, బెల్లమునకును, కంబళికిని, చక్షురాదీంద్రియస్థానములకును, పోఁక మొగ్గకును పేరు.

कूपकोऽन्धौ तैलपात्रे गुणवृक्षे कुकुन्दरे ।

కూపకః–॥పు॥ ఇది బావికిని, తైలపాత్రమునకును, ఓడమీఁద టెక్కముకట్టెడు స్తంభమునకును, ఆఁడుదాని పిఱుఁదుల మీఁదనుండు గుంతలకును పేరు.

शम्बूको गजकुम्भाण्डे जलशुक्तौ च दानवे ॥१२॥

శంబూకః–॥పు॥ ఇది ఏనుఁగు కుంభస్థలముయొక్క ముద్దలకును, కప్ప చిప్పలకును, రాక్షసునికిని పేరు.

कीचकः पवनापूरध्वनद्वेण्वसुरांशजे ।

కీచకః–॥పు॥ ఇది గాలినిండుటచేత ధ్వనించెడి బొంగువెదురునకును, కీచకుండను దానవాంశజునకును పేరు.

शूककीटे राशिभेदे वृश्चिकोऽथ गृहान्तरे ॥१३॥
मुग्धस्त्रीहस्तविन्यासभेदे च स्वस्तिको मतः ।

వృశ్చికః–॥పు॥ ఇది కణందురునకును, రాశి భేదమునకును, మఱియు తేలునకును పేరు.

స్వస్తికః–॥పు॥ ఇది ద్వారభేదములచేతఁ జేయఁబడిన రాజగృహముల రచనాభేదమునకును, ముగ్ధస్త్రీయొక్క హస్తవిన్యాస భేదమునకును పేరు.

स्यात्कञ्चुको वारवाणे निर्मोकि कवचेऽपि च ॥१४॥

కఞ్చుకః–॥పు॥ ఇది కుబుసమువలె మేనికి మఱుఁగైనబొందలమునకును, పాముకుబుసమునకును, కవచమునకును బేరు.

निर्मोको वर्मणि व्योम्नि मोचने सर्पकञ्चुके ।

నిర్మోకః–॥పు॥ ఇది కవచమునకును, ఆకాశమునకును, విడుచుటకును, పాముయొక్క కుబుసమునకును పేరు.

पुलको मणिदोषे स्त्री राज्यां रोमोद्गमे क्रिमौ ॥१५॥
हीरकेऽप्यथ पार्श्वं च पक्षद्वारञ्च पक्षकम् ।

పులకః–॥ప్ను॥ ఇది మణిదోషమునకును, పక్ష్మికిని, గగ్గురుపాటునకును, పురుగునకును, వజ్రమునకును పేరు.

పక్షకమ్–॥న॥ ఇది పార్శ్వమునకును, దిడ్డివాఁకిలికిని పేరు.

कटुतुम्ब्यामपीक्ष्वाकुस्तुरुष्कस्सिल्हकेऽपि च ॥१६॥

ఇక్ష్వాకుః-॥పు॥ ఇది వెఱ్ఱిసొరకాయకును, అపిశబ్దముచేత నిక్ష్వాకు మహారాజునకును పేరు.

తురుష్కః-॥పు॥ ఇది తురుష్కదేశమునఁబుట్టిన యందుగు బంకకును, అపిశబ్దమువలన తురుష్కునికిని పేరు.

भुजङ्गचित्रकव्याघ्रवृश्चिकास्स्युः पृदाकवः ।

పృదాకః-॥పు॥ ఇది సర్పమునకును, చిత్తరువు వ్రాయువానికిని, పెద్దపులికిని, తేలునకును పేరు.

मर्कटार्कपरोत्तापि हव्यवाहाश्च पावकाः ॥१७॥

పావకః-॥పు॥ ఇది కోఁతికిని, సూర్యునికిని, పరులవ్యథపెట్టువానికిని, అగ్నికిని పేరు.

तार्क्ष्यभूपालमार्जारशलभास्स्युस्त्रिशङ्कवः ।

త్రిశంకుః-॥పు॥ ఇది గరుత్మంతునికి, త్రిశంకుమహారాజునకును, పిల్లికిని, మిడతకును పేరు.

बृसी मञ्चा तु पर्यङ्कौ करङ्को मस्तकास्थनि ॥१८॥
नारिकेलफलेऽपि स्यात्कलङ्कस्त्वङ्कनिन्दयोः ।

పర్యఙ్కః-॥పు॥ ఇది యత్యాదుల పీఠమునకును, మంచమునకును పేరు.

కరఙ్కః-॥పు॥ ఇది తలపుఱ్ఱెకును, టెంకాయకును పేరు.

కళఙ్కః-॥పు॥ ఇది గుఱుతునకును, నిందకును పేరు.

आतङ्कस्सञ्ज्वरे रोगे साध्वसे मुरजध्वनौ ॥१९॥

ఆతఙ్కః-॥పు॥ ఇది సంతాపమునకును, రోగమునకును, భయమునకును, పిల్లనగ్రోవి ధ్వనికిని పేరు.

कण्टकः पुलके वेणौ द्रुमाङ्गे क्षुद्रवैरिणि ।

కణ్టకః-॥పు॥ ఇది గగ్గురుపాటుకును, వెదురునకును ముంటికిని, క్షుద్ర శత్రువునకును పేరు.

विपाकः परिणामे च स्वेदने दुर्गतावपि ॥२०॥

విపాకః-॥పు॥ ఇది పరిపక్వమునకును, చెమటపోయుటకును, దుర్గతికిని పేరు.

विपाकः पचने स्वेदे दुष्फलेऽप्यथ कौशिकाः ।
गुग्गुलूलूकनकुलमुनिशक्राहितुण्डिकाः ॥२१॥

విపాకః-॥పు॥ ఇది పచనమునకును, చెమటకును, దుష్ఫలమునకును పేరు.

కౌశికః-॥పు॥ ఇది గుగ్గిలపుచెట్టునకును, గుడ్లగూబకును, ముంగిసకును, కౌశికమునికిని, ఇంద్రునికిని, పాములవానికిని పేరు.

अम्बिका मातुली गौर्योः पाण्डुमातरि मातरि ।

అంబికా-॥స్త్రీ॥ ఇది మేనమామ భార్యకును, గౌరికిని, పాండురాజు తల్లికిని, తల్లికిని పేరు.

वार्यां काले च घटिका कर्णिका कर्णभूषणे ॥२२॥
हस्तमध्याङ्गुलौ हस्ति हस्ताग्रेऽब्जवराटके ।

ఘటికా-॥స్త్రీ॥ ఇది ఏనుఁగునుగట్టునట్టి గొలుసునకును, గడియకును పేరు.

కర్ణికా-॥స్త్రీ॥ ఇది కర్ణభూషణమునకును, చేతినడిమివ్రేలికిని, ఏనుఁగుయొక్క తొండముకొనకును, తామరపుష్పములోని దుద్దునకును పేరు.

पिण्डिका पिण्डके जङ्घमांसे स्यादथ कालिका ॥२३॥
कार्ष्ण्ये भवान्यां रोमाली धूमाली जलदालिषु ।
पटोलवल्लीयोगिन्योर्नाले मांसे नवाम्बुदे ॥२४॥

పిండికా - ॥స్త్రీ॥ ఇది తురుష్కదేశమునఁబుట్టిన అందుగుబంకకును, పిక్కలలోనుండు మాంస విశేషమునకును పేరు.

కాళికా-౹౹సీ౹౹ ఇది స్వర్ణాదిధాతుదోషమునకును, పార్వతికిని, నూఁగారునకును, ధూమపఙ్క్తికిని, మేఘపఙ్క్తికిని, చేఁదుపొట్లతీఁగెకును, యోగికిని, కాఁడకును, మాంసవిశేషమునకును, క్రొమ్మెఱుఁగునకును పేరు.

कणिका वह्निमन्थे स्याल्लेशे गोधूमचूर्णके ।

కణికా-౹౹సీ౹౹ ఇది నెల్లిచెట్టునకును, లేశమాత్రమునకును, గోధూమల పిండికిని పేరు.

स्याल्लेख्यकूर्चिकातूलशय्ययोरपि तूलिका ।।२५।।

తూలికా-౹౹సీ౹౹ ఇది చిత్తరువు వ్రాయు పుల్లకును, ప్రత్తివేసిన పరుపునకును పేరు.

शेफालिकायां नीलिन्यां क्षुद्ररोगेऽपि नीलिका ।

నీలికా-౹౹సీ౹౹ ఇది నల్లవావిలిచెట్టునకును, నీలిచెట్టునకును, రోగభేదమునకును పేరు.

जमदग्निप्रियायां च तुषे रेणौ च रेणुका ।।२६।।

రేణుకా-౹౹సీ౹౹ ఇది జమదగ్నిభార్యకును, అగ్నితుషకును, ధూళికిని పేరు.

मीने मृत्पात्रभेदे च तृणशून्ये च मल्लिका ।

మల్లికా-౹౹సీ౹౹ ఇది మత్స్యవిశేషమునకును, మృత్పాత్రభేదమునకును, మల్లెతీఁగెకును పేరు.

कुट्मले तूलिका सूच्योर्मस्तुपिण्डे च कूर्चिका ।।२७।।

కూర్చికా-౹౹సీ౹౹ ఇది మొగ్గకును, చిత్తరువు వ్రాయు పుల్లకును, సూదికిని, జున్నునకును పేరు.

अङ्गुलीये तरङ्गे च वस्त्रभङ्गेऽपि चोर्मिका ।

ఊర్మికా-౹౹సీ౹౹ ఇది ఉంగరమునకును, అలకును, వస్త్రముయొక్క కుచ్చిళ్లకును పేరు.

मृद्भाण्डभेदे कान्तायां करभस्यापि चोष्ट्रिका ॥२८॥

ఉష్ట్రికా-॥స్త్రీ॥ ఇది మట్టికుండలో నొక భేదమునకును, ఆఁడ యొంటెకును పేరు.

धेनुका गौः करेणुश्च कामुकाकामुकी वधूः ।

ధేనుకా-॥స్త్రీ॥ ఇది ఆవునకును, ఆఁడయేనుఁగునకును పేరు.

కాముకా-॥స్త్రీ॥ ఇది కామముగల యువతికిని పేరు.

भित्तिका तु शतावर्यां वज्रे चाप्यथ नाडिका ॥२९॥
नाले काले छुल्लिरन्ध्रे विवरे वेणुभाजने ।

భిత్తికా-॥స్త్రీ॥ చల్లగడ్డకును, వజ్రమునకును, చకారమువలన గోడకును పేరు.

నాడికా-॥స్త్రీ॥ ఇది కాఁడకును, కాలభేదమునకును, ప్రొయిసందునకును, రంధ్రమునకును, వేణుపాత్రకును పేరు.

यस्सङ्घः कम्रभावो वा वृद्धानां तत्र वार्धकम् ॥३०॥

వార్ధకమ్-॥న॥ ఇది పెద్దలసమూహమునకును, వారుచేయు కర్మకును వారిభావమునకును పేరు.

धैनुकं धेनुबृन्दे स्याद्रतिबन्धान्तरेऽपि तत् ।

ధైనుకమ్-॥న॥ ఇది ఆవులయొక్క గుంపునకును, కళాశాస్త్రమునందు జెప్పియున్న బంధవిశేషమునకును పేరు.

भूतिकं कतृणे दीपे भूनिम्बे भूस्तृणेऽपि च ॥३१॥

భూతికమ్-॥న॥ ఇది కామంచికసవునకును, ఓమమునకును, నేలవేమునకును, చీఁపురుకసువునకును పేరు.

पुष्पकं रत्नवलये श्रीदयाने रसाञ्जने ।

పుష్పకమ్-॥న॥ ఇది రత్నములు చెక్కిన కడియమునకును, కుబేరుని విమానమునకును, కుసుమాంజనమునకును పేరు.

उत्तरीये वस्त्रमात्रे सूक्ष्मवस्त्रेऽपि चांशुकम् ।।३२।।

అంశుకమ్-॥న॥ ఇది ఉత్తరీయమునకును, సామాన్యవస్త్రమునకును, సూక్ష్మవస్త్రమునకును పేరు.

अप्रियेऽप्यनृतेऽलीकं गजबिन्दौ च पद्मकम् ।

అళీకమ్-॥న॥ ఇది అనిష్టమునకును, అనృతమునకును పేరు.

పద్మకమ్-॥న॥ ఇది ఏనుఁగు సిబ్బెమునకును, చకారమువలన కమలమునకును పేరు.

व्यलीकं दुःखवैलक्ष्याप्रियाकार्येष्वथान्वये ।।३३।।

వ్యళీకమ్-॥న॥ ఇది దుఃఖమునకును, ఆశ్చర్యముతోఁగూడుటకును, అప్రియమునకును, అకార్యమునకును పేరు.

शीलेऽप्यनूकं शस्त्रेऽपि कार्मुकं चाथ कौतुकम् ।

అనూకమ్-॥న॥ ఇది కులమునకును, స్వభావమునకును పేరు.

కార్ముకమ్-॥న॥ ఇది ఆయుధమునకును, అపిశబ్దమువలన ధనుస్సునకును పేరు.

कुतुकेच्छा हस्तसूत्रमङ्गलेतिह्यनर्मसु ।।३४।।
प्रख्यातहर्षयोश्चाथ स्वर्णे धातौ च गैरिकम् ।

కౌతుకమ్-॥న॥ ఇది అపూర్వవస్తువును గోరుటకును, యిచ్ఛకును, వివాహాదులయందు హస్తమునఁగట్టు కంకణమునకును, శుభమునకును, యిట్లనిగదా పారంపర్యము గలదనుటకును, క్రీడకును, ప్రసిద్ధికిని, సంతోషమునకును పేరు.

గైరికమ్-॥న॥ ఇది బంగారమునకును, గంధకాది ధాతువులకును పేరు.

कटुकं कटुरोहिण्यां व्यूषे चाथार्भकस्त्रिषु ।।३५।।
दरिद्रे बालके मूर्खे जडे भ्रूणे तु पुंस्ययम् ।

కటుకమ్–॥న॥ ఇది కటుకరోహిణికిని, శొంఠి, పిప్పలి, మిరియాల కూటమికిని పేరు.

అర్భకః– ఇది దరిద్రునకును, బాలునికిని, మూర్ఖునకును, వివేకశూన్యునకును పేరగునపుడు ॥త్రి॥ స్త్రీలగర్భమునకును పేరగునపుడు ॥పు॥

चित्रकं तिलके नातुव्याघ्रे वह्न्याख्यभेषजे ॥३६॥

చిత్రకమ్– ఇది తిలకమునకుఁ బేరగునపుడు ॥న॥ పెద్దపులికిని, చిత్రమూలమునకును బేరగునపుడు ॥పు॥

एरण्डे सरकं त्वस्त्री शीधौ तत्पात्रपानयोः ।

సరకమ్ – ఇది ఆముదపుచెట్టునకును బేరగునపుడు ॥న॥ మద్యమునకును, దాని పాత్రమునకును, దాని త్రావుటకును బేరగునపుడు ॥ప్ను॥

वालकं स्यादङ्गुलीये ह्रीबेरे वलयेऽपि च ॥३७॥
शिशौ तु त्रिषु नालीकं त्वब्जे क्लीबं शरे पुमान् ।

వాలకమ్– ఇది ఉంగరమునకును, కురువేరునకును, కడియమునకును బేరగునపుడు ॥న॥ శిశువునకుఁ బేరగునపుడు ॥త్రి॥

నాళీకమ్ – ఇది కమలమునకును బేరగునపుడు ॥న॥ బాణవిశేషమునకుఁ బేరగునపుడు ॥పు॥

खे किञ्जल्कं केसरे ना सूतकः पारदी पुमान् ॥३८॥

కింజల్కమ్ – ఇది ఆకాశమునకుఁ బేరగునపుడు ॥న॥ ఆకరు పువ్వులకుఁ బేరగునపుడు ॥పు॥

आशौचे सूतकं छुल्ल्यामन्तिका निकटेऽन्तिकम् ।

సూతకః– ఇది పాదరసమునకును బేరగునపుడు ॥పు॥ అశౌచమునకుఁ బేరగునపుడు ॥న॥

అంతికా – ఇది ప్రొయ్యికిఁ బేరగునపుడు ॥సీ॥ సమీపమునకు బేరగునపుడు ॥న॥

कनकं काञ्चने नातु दुत्तूरे नागकेसरे ।।३९।।
चम्पकी काञ्चनाङ्गे च करकस्तु कमण्डलौ ।
दाडिमे पक्षिभेदे च द्वयोरेष घनोपले ।।४०।।

కనకమ్-ఇది బంగారమునకుఁ బేరగునపుడు॥న॥ ఉమ్మెత్త చెట్టునకును,నాగకేసరమునకును, సంపెంగచెట్టునకును, దేవకాంచనపు చెట్టునకును బేరైనపుడు॥పు॥

కరకః-॥ప్స॥ ఇది కమండలమునకును, దానిమ్మచెట్టునకును, పక్షి విశేషమునకును, వడిగండ్లకును పేరు.

चटकः कलविङ्कस्स्यात्तस्य कान्ता स्त्र्यपत्ययोः ।
चटका कुलकस्तु स्याद्वल्मीके काकतिन्दुके ।।४१।।
क्लीबे त्वेकान्वयश्लोकबृन्दे क्लोम्नि तु चित्रके ।

చటకః- ఇది పిచ్చుకకుఁ బేరగునపుడు ॥పు॥ ఆఁడుపిచ్చుకకును, దానియాఁడు పిల్లకును పేరైనపుడు ॥సీ॥

కులకః - ఇది పుట్టకును, నల్లతుమ్మికచెట్టునకును పేరగునపుడు ॥పు॥ ఒక క్రియలో నన్వయించునట్టి శ్లోకముల సముదాయమునకును పేరైనపుడు॥న॥

तिलकं द्रुमरोमाश्वभेदेषु तु पुमानयम् ।।४२।।

తిలకమ్ - ఇది కడుపులోనుండు నీరుతిత్తికిని నుదుటఁబెట్టు బొట్టునకును పేరైనపుడు ॥న॥ తిలకపుచెట్టునకును, రోమమునకును, అశ్వభేదమునకును పేరైనపుడు ॥పు॥

आढकम् स्यान्मानभेदे तु वर्यामाढकी स्त्रियाम् ।

ఆఢకమ్ - ఇది తూమునకునుఁబేరగునపుడు ॥న॥ తొవరిమన్నెయను మూలికకుఁ బేరగునపుడు-ఆఢకీ ॥సీ॥ ఇది కందిచెట్టునకుఁబేరగునని కొందరందురు.

पिनाकोऽस्त्री पांसुवर्षे त्रिशूले शिवधन्वनि ।।४३।।

పినాకః-॥ప్ను॥ ఇది మట్టివానకును, త్రిశూలమునకును, శివునివింటికిని పేరు.

प्रतीक स्स्यादवयवे प्रतिकूले त्वयं त्रिषु ।

ప్రతీకః – ఇది అవయవమునకుఁ బేరగునపుడు ॥పు॥ ప్రతికూలమునకు పేరగునపుడు ॥త్రి॥

वल्मीकोऽस्त्री रोगभेदेप्यनीकोऽस्त्री रणे बले ॥४४॥

వల్మీకః–॥ప్న॥ ఇది కాలియందుపుట్టవలె పుట్టెడురోగ విశేషమునకును, అపిశబ్దముచేత పుట్టకును పేరు.

అనీకః–॥ప్న॥ ఇది యుద్ధమునకును, సేనకును పేరు.

मण्डूकपर्ण्यां मण्डूकी पुमान् शोणकभेदयोः ।

మండూకీ – ఇది మంజిష్ఠకుఁ బేరైనపుడు ॥సీ॥ దుండిగపు మ్రానికిని, కప్పకును బేరగునపుడు – మండూకః ॥పు॥

ग्रन्थिकं पिप्पलीमूले पुंस्ययं गुग्गुलुद्रुमे ॥४५॥

గ్రంథికమ్ – ఇది మోడికిఁబేరగునపుడు ॥న॥ గుగ్గిలపుచెట్టునకుఁ బేరగునపుడు ॥పు॥

बाह्लिकं कुङ्कुमे हिङ्गौ देशभेदाश्वयोस्तु ना ।

బాహ్లికమ్–॥పా॥ పాహ్లికమ్– ఇది కుంకుమపువ్వునకును, ఇంగువకును బేరగునపుడు॥న॥ దేశవిశేషమునకు, బాహ్లికదేశపు గుఱ్ఱమునకును బేరగునపుడు॥పు॥

कन्यया यद्धनं लब्धं पित्रादेस्तत्र यौतकम् ॥४६॥
युतकस्येदमित्यत्र त्रिष्वयं युतकं त्विह ।

యౌతకమ్– ఇది కన్యకు తండ్రి మొదలైనవారివలన లభించిన ధనమునకుఁ బేరగునపుడు ॥న॥ యుతకసంబంధమైనదనునర్థమున ॥త్రి॥

यौतके युगले युक्ते संश्रये वसनाञ्चले ॥४७॥
सूर्पाग्रे वस्त्रभेदे च स्त्रीणां नद्यां तु गण्डकी ।

యుతకమ్–॥న॥ ఇది స్త్రీ ధనమునకును, జంటకును, కూడినదానికిని,

ఆశ్రయించుటకును, కోకచెఱఁగునకును, చేటనాలుకకును, ఒకరకముబట్టకును పేరు.

గండకీ – ॥సీ॥ ఇది నదికి పేరు.

स्याद्गण्डकः खड्गमृगे प्रत्यूहे शकुलार्भके ॥४८॥

గండకః – ॥పు॥ ఇది ఖడ్గమృగమునకును, విఘ్నమునకును, మీను పిల్లకును పేరు.

मेचकश्चन्द्रके ध्वान्ते नीले ना तद्वति त्रिषु ।

మేచకః– ఇది నెమలిపురికంటికిని, చీఁకటికిని, నలుపునకును బేరగునపుడు ॥పు॥ నలుపుగలదానికిఁ బేరగునపుడు ॥త్రి॥

मधुकस्स्याद्वन्दिजनो मधुकं मधुयष्टिका ॥४९॥

మధుకః – ఇది భట్టువాండ్రు మొదలైన స్తుతిపాఠకులకుఁబేరగునపుడు ॥పు॥ అతిమధురమునకుఁ బేరైనపుడు ॥న॥

जतुका जनपत्रायां जतुकं हिङ्गुलाक्षयोः ।

జతుకా – ఇది చీకురువాయియనుపక్షికిఁ బేరగునపుడు ॥సీ॥ ఇంగువకును, లత్తుకకును బేరయినపుడు ॥న॥

कुमार्यां नग्निका वन्दिपक्षिणौ नग्निकावुभौ ॥५०॥

నగ్నికా – ఇది సమర్తాడని కన్యకకుఁ బేరగునపుడు ॥సీ॥ స్తుతి పాఠకునికిని, పక్షి విశేషమునకును పేరగునపుడు ॥పు॥

वालुका सिकतासु स्यात्कीले च हरिवालुके ।

వాలుకా – ॥సీ॥ ఇది ఇసుకకును, అగ్నిజ్వాలకును, నూఁగుదోసచెట్టునకును పేరు.

मोचकः कदली शिग्र्वोस्सेचकोऽम्बुधरेऽपिच ॥५१॥

మోచకః–॥పు॥ ఇది అరఁటిచెట్టునకును, మునగచెట్టునకును పేరు.

సేచకః–॥పు॥ ఇది మేఘమునకును, అపిశబ్దమువలన తడిపెడి వానికినిపేరు.

जतुकाकाश्यसूचीषु सूचको वाच्यवत्खले ।

సూచకః – ఇది చీకురువాయి యనుపక్షికిని, మధ్యమునకును, సూదికిని బేరగునపుడు ॥పు॥ దుష్టునికి పేరగునపుడు విశేష్య లింగము.

क्षारकः पक्षिमत्स्यादिपिटके पुष्पजालके ॥५२॥

క్షారకః – ॥పు॥ ఇది పక్షిమత్స్యాదులు వేయుబుట్టుకును, పసరుమొగ్గకును నామము.

भक्ष्येऽपि मोदकः काव्यालङ्कारेऽपि च दीपकम् ।

మోదకః–॥పు॥ ఇది భక్ష్యవిశేషమునకును, అపిశబ్దమువలన సంతోషకరమైన దానికిని నామము.

దీపకమ్–॥న॥ ఇది కావ్యాలంకారమునకును, అపిశబ్దమువలన ప్రకాశమైన వానికి నామము.

रूपकं वागलङ्कारे नाटकेऽप्यथ जीवकः ॥५३॥

రూపకమ్–॥న॥ ఇది వాగలంకారమునకును, నాటకమునకును నామము.

क्षपणे वृद्धिजीविन्यप्यसने चाहितुण्डिके ।
स्यादाजीवे जीविका स्त्रीतुन्नवाये च सौचिकः ॥५४॥

జీవకః– ఇది హరించుటకును, వడ్డివల్ల జీవించేవానికిని, వేఁగిమ్రానికిని, పాములవానికిని బేరైనపుడు ॥పు॥ జీవనోపాయమునకుఁ బేరయినపుడు జీవికా॥సీ॥

సౌచికః–॥పు॥ ఇది కుట్రపువానికి నామము.

जनको मैथिलेऽपि स्याद्रजको धावके शुके ।

జనకః–॥పు॥ ఇది జనకమహారాజునకును, అపిశబ్దమువలన తండ్రికిని నామము. రజకః–॥పు॥ ఇది చాకలికిని, చిలుకకును నామము.

द्रवकस्त्रिष्वभिज्ञे ना शिलाभेदेऽथ लासकः ॥५५॥
मयूरे लास्यकारे च तक्षकौ नागवर्धकौ ।

ద్రవకః- ఇది అభిజ్ఞునికిఁ బేరగునపుడు ॥త్రి॥ శిలాభేదమునకుఁ బేరగునపుడు ॥పు॥

లాసకః-॥పు॥ నెమలికిని, నట్టువవానికిని నామము.

తక్షకః - ॥పు॥ ఇది అగ్నికిని, సదాచారమునకును, జీడిమ్రానికిని, వాయువిళంగమునకును, నెల్లిచెట్టునకును, చిత్రమూలమునకును నామము.

पावकोऽग्नौ सदाचारे भल्लातकविलङ्गयोः ।।५६।।
अग्निमन्थे चित्रके च दारकस्तु शिशावपि ।

పావకః-॥పు॥ ఇది అగ్నికిని, సదాచారమునకును, జీడిమ్రానికిని, వాయువిళంగమునకును, నెల్లిచెట్టునకును, చిత్రమూలమునకును నామము.

దారకః-॥పు॥ ఇది శిశువునకును, అపిశబ్దమువలన నరికెడువానికిని నామము.

हारकौ चोरकितवौ कर्मादावपि कारकः ।।५७।।

హారకః-॥పు॥ ఇది చోరునకును, జూదగానికిని నామము.

కారకః-॥పు॥ ఇది కర్తృకర్మకరణాదులకు నామము.

स्यात्कारिका यातनायां श्लोके विवरणे कृतौ ।

కారికా-॥సీ॥ ఇది వేదనకును, శ్లోకమునకును, సూత్రార్థమును దెలుపు వాక్యమునకును, చేయుటకును నామము.

वर्णकोऽस्त्री प्रकारे स्याच्चन्दनेऽङ्गविलेपने ।।५८।।

వర్ణకః-॥ప్ను॥ ఇది ప్రకారమునకును, శ్రీగంధమునకును, కుంకుమాదుల చేతఁ జేయఁబడినమైపూఁతకును నామము.

लोचकस्त्वञ्जने मांसपिण्डे रक्तांशुके भ्रुवि ।

లోచకః-॥పు॥ ఇది కాటుకకును, మాంసపిండమునకును, ఎఱ్ఱని వస్త్రమునకును, కనుబొమ్మకును బేరు.

नन्दको विष्णुखड्गेऽपि प्रतीहारेऽपि दर्शकः ॥५९॥

నందకః - ॥పు॥ ఇది విష్ణువుయొక్క కత్తికిని, అపిశబ్దమువలన సంతోష పెట్టువానికిని పేరు.

దర్శకః-॥పు॥ ఇది ద్వారపాలకునికిని అపిశబ్దమువలన చూపువానికిని పేరు.

वर्तकोऽश्वखुरः पक्षी सायकश्शरखड्गयोः ।

వర్తకః-॥పు॥ ఇది గుఱ్ఱపుగొరిసెకును, పెలిచెపిట్టకును పేరు.

సాయకః - ॥పు॥ ఇది బాణమునకును, కత్తికిని పేరు.

करेण्वसत्यौ बन्धक्यौ राधिद्रव्ये तु बन्धकः ॥६०॥

బంధకీ - ॥స్త్రీ॥ ఇది ఆఁడయేనుఁగునకును, వ్యభిచారిణికిని పేరు.

బంధకః - ॥పు॥ ఇది కుదువపెట్టిన సొమ్మునకును పేరు.

याजको राजमातङ्गेऽप्ययस्कान्तेऽपि चुम्बकः ।

యాజకః-॥పు॥ ఇది రాజుయొక్క యేనుఁగునకును, అపిశబ్దమువలన ఋత్విజునకును పేరు.

చుంబకః-॥పు॥ ఇది సూదంటుఱాతికిని, అపిశబ్దమువలన ముద్దుపెట్టువానికిని పేరు.

राजकं राजबृन्देऽपि राजिका राजसर्षपे ॥६१॥
केदारलेखयोश्चाथ करेण्वामपि नर्तकी ।

రాజకమ్ -॥న॥ ఇది రాజులకూటమికి పేరు.

రాజికా - ॥స్త్రీ॥ ఇది నల్లవాలకును, వరిమడికిని, రేఖకును పేరు.

నర్తకీ-॥స్త్రీ॥ ఇది ఆఁడుయేనుఁగునకును, అపిశబ్దమువలన నాట్యమాడు స్త్రీకిని పేరు.

आखुचोरौ तु खनकौ तारकौ दैत्यनाविकौ ॥६२॥
कनीनिकायां भेचायं न ना चक्षुषि च द्वयोः ।

ఖనకః–॥పు॥ ఇది పందికొక్కునకును, కన్నమువేయు దొంగకును పేరు.

తారకః– ఇది దైత్యునికిని, పడవవానికిని పేరగునపుడు ॥పు॥ నల్లగ్రుడ్డనకును, నక్షత్రమునకును పేరగునపుడు ॥ప్స॥ కంటికిఁబేరగునపుడు ॥న॥

गजवेश्या यूथिका च गणिका नातु तान्त्रिके ॥६३॥

గణికా – ఇది ప్రసిద్ధమైన వేశ్యకును, అడవిమొల్లకును పేరైనపుడు ॥సీ॥ కరణముచేయువానికి పేరైనపుడు ॥పు॥

मोचकाद्या अमी मोक्तृमोचयित्रादिषु त्रिषु ।

మోచకాద్యాః– మోచకశబ్దము మొదలైన, అమీ= ఈ క్రిందఁజెప్పిన శబ్దములు, మోక్తృమోచయిత్రాదిషు= విడిచినవానికిని, విడిపించినవానికిని పేరగునపుడు, త్రిషు= త్రిలింగములయందును వర్తించును. అనఁగా విశేష్య మేలింగమో విశేషణమాలింగమగును.

नीचेऽल्पे क्षुल्लकोऽभीकः क्रूरे कामिनि निर्भये ॥६४॥

క్షుల్లకః–॥పు॥ ఇది నీచునకును, కొంచెమునకునుపేరు.

అభీకః–॥పు॥ ఇది క్రూరునికిని, కాముకునికిని, భయమువదలిన వానికిని పేరు.

ईर्ष्यायुते वञ्चके च कुहकस्त्रिष्वमी त्रिषु ।

కుహకః –॥పు॥ ఇది ఓర్వలేనివానికిని, మోసగానికిని పేరు.

అమీ–ఈక్షుల్లకాదిశబ్దములు మూఁడును త్రిలింగములయందును వర్తించును.

इति कान्ताः ॥ కాంతపదవర్గము ముగిసెను.

मयूखोंऽशुज्वालभासु वैशाखो मासमन्थयोः ॥६५॥

మయూఖః–॥పు॥ కిరణమునకును, అగ్నిజ్వాలకును, కాంతికిని పేరు.

వైశాఖః–॥పు॥ ఇది మాసమునకును, కవ్వమునకును పేరు.

रथ्या खनित्र्योर्विशिखा विशिखस्तोमरे शरे ।

విశిఖా–॥సీ॥ ఇది రాజమార్గమునకును, గుద్దలికిని పేరు.

విశిఖః–॥పు॥ ఇది నేజాయను నాయుధమునకును, బాణమునకును పేరు.

नक्रे ना लेपने क्लीबे वाद्ये न स्त्री च गोमुखम् ॥६६॥

గోముఖః– ఇది మొసలికి పేరగునపుడు ॥పు॥ అలుకుటకు పేరగునపుడు ॥న॥ వాద్యమునకును పేరగునపుడు ॥పు॥

भे विशाखा गुहे पुंसि श्रेष्ठाद्योः प्रमुखस्त्रिषु ।

విశాఖా –॥సీ॥ ఇది నక్షత్రమునకుఁబేరు, కుమారస్వామికిఁ బేరగునపుడు॥పు॥

ప్రముఖః–॥త్రి॥ ఇది శ్రేష్ఠునికిని, మొదటివానికిని పేరు.

इति खान्ताः ॥ ఖాంతపదవర్గము ముగిసెను.

प्लवङ्गौ कपिमण्डूकौ विहङ्गौ खगसायकौ ॥६७॥

ప్లవంగః–॥పు॥ ఇది కోఁతికిని, కప్పకును పేరు.

విహంగః–॥పు॥ ఇది పక్షికిని, బాణమునకును పేరు.

मातङ्गौ करिचण्डालौ भुजङ्गौ विटपन्नगौ ।

మాతంగః–॥పు॥ ఇది ఏనుఁగునకును, చండాలునికిని పేరు.

భుజంగః–॥పు॥ ఇది విటునికిని, సర్పమునకును పేరు.

निषङ्गौ सङ्गतूणीरौ रक्ताङ्गौ भौमविद्रुमौ ॥६८॥

నిషంగః – ॥పు॥ ఇది కూడుటకును, అమ్ములపొదికిని పేరు.

రక్తాంగః–॥పు॥ ఇది అంగారకునికిని, పవడమునకును పేరు.

प्रियङ्गू फलिनी कङ्गू हेमाङ्गौ तार्क्ष्यवेधसौ ।

ప్రియంగుః -॥పు॥ ఇది ప్రేంకణపుచెట్టునకును, కొఱ్ఱలకును పేరు.

హేమాంగః-॥పు॥ ఇది గరుత్మంతునికిని, బ్రహ్మదేవునకును పేరు.

पुन्नागो द्रुम पुं श्रेष्ठा निसर्गौ शीलनिर्मिती ॥६९॥

పున్నాగః - ॥పు॥ ఇది సురపొన్నకును, పురుషశ్రేష్ఠునికిని పేరు.

నిసర్గః-॥పు॥ ఇది స్వభావమునకును, నిర్మాణమునకును పేరు.

अपाङ्गौ तिलकाक्ष्यन्ता वावेगौ कोपसम्भ्रमौ ।

అపాంగః-॥పు॥ ఇది తిలకమునకును, కన్గొనలకును పేరు.

ఆవేగః-॥పు॥ ఇది కోపమునకును, తొట్రుపాటునకును పేరు.

आभोगौ पूर्णतायत्नावाशुगौ शरमारुतौ ॥७०॥

ఆభోగః - ॥పు॥ ఇది నిండుటకును, యత్నమునకును పేరు.

ఆశుగః- ॥పు॥ ఇది బాణమునకును, వాయువునకును పేరు.

आयोगो गन्धमाल्योपहारे च व्यावृतावपि ।

ఆయోగః-॥పు॥ ఇది గంధమాల్యాదుల కానుకకును, మిక్కిలి చుట్టుటకును పేరు.

प्रयोगो यज्ञादितन्त्रे निदर्शनकुसीदयोः ॥७१॥

ప్రయోగః-॥పు॥ ఇది యజ్ఞము మొదలైనవాని క్రియాశ్రమమునకును, దృష్టాంతమునకును, వడ్డివలన జీవించుటకును పేరు.

भवेत्परागस्स्नानीये वेणौ रेणौ च कौसुमे ।

పరాగః - ॥పు॥ ఇది స్నానసాధనమైన పిండికిని, వెదురునకును, ధూళికిని, పుప్పొడికిని పేరు.

सम्भोगः करिशुण्डायां भोगे च सुरते च ना ॥७२॥

సంభోగః - ॥పు॥ ఇది ఏనుఁగుతొండమునకును, సుఖమునకును, సురతమునకును పేరు.

सामान्यन्याय उत्सर्गोदानवर्जनयोस्तु सः ।

ఉత్సర్గః-॥పు॥ ఇది సామాన్యమైన న్యాయమునకును, దానమునకును, విడుచుటకును పేరు.

त्यागे विसर्जनीये च विसर्गस्स्यान्मलेऽपि सः ॥७३॥

విసర్గః-॥పు॥ ఇది విడుచుటకును, విసర్జనీయమునకును, మలమునకును పేరు.

त्रिवर्गा धर्मकामार्थास्स्थानापचयवृद्धयः ।
कटुत्रयं सत्यरजस्तमांसि त्रिफलानि च ॥७४॥

త్రివర్గః-॥పు॥ ఇది ధర్మకామార్థముల మూటికిని, క్షయస్థాన వృద్ధులను మూటికిని, శొంఠి, పిప్పలి, మిరియాలు నను నీ మూటికిని పేరు. సత్వరజస్తమస్సులను మూటికిని, కరక, తాడి, ఉసిరికలు నను మూటికిని పేరు.

पतङ्गश्शालिभेदेऽर्के बिडाले शलभे खगे ।

పతంగః-॥పు॥ ఇది పైరునకును, సూర్యునికిని, పిల్లికిని, మిడతకును, పక్షికిని పేరు.

पन्नगः पद्मकाण्डेऽहौ वराङ्गं योनिशीर्षयोः ॥७५॥

పన్నగః-॥పు॥ ఇది తామరకాఁడకును, పామునకును పేరు.

వరాంగమ్-॥న॥ ఇది యోనికిని, శిరస్సునకును పేరు.

जलावतारे खड्गे च धाराङ्गमथ चातके ।
भृङ्गे कुरङ्गे मातङ्गे सारङ्गश्शबले त्रिषु ॥७६॥

ధారాంగమ్-॥న॥ ఇది తటాకాదులయొక్క రేవునకును, కత్తికిని పేరు.

సారంగః-॥పు॥ ఇది చాతకపక్షికిని, తుమ్మెదకును, లేడికిని, ఏనుఁగునకును పేరైనపుడు ॥పు॥ చిత్రవర్ణముగలదానికి పేరగునపుడు ॥త్రి॥

मानसौकसि चक्राङ्गश्चक्राङ्गी कटुरोहिणि ।

చక్రాంగః-॥పు॥ ఇది హంసకు పేరు.

చక్రాంగీ - ॥సీ॥ ఇది కటుకరోహిణికి పేరు. ఇదిగాక ఆఁడు హంసకును పేరని కొందఱందురు.

स्यात्पूगफलमुद्वेगमुद्वेगो भीतिरुद्गमः ॥७७॥

ఉద్వేగమ్ - ఇది పోఁకపండునకు పేరగునపుడు ॥న॥ భయమునకును, పుట్టుకకును పేరయినపుడు ॥పు॥ ఉద్వేగః.

चक्रे रथाङ्गं कोके ना कलिङ्गं कौटजे फले ।
कलिङ्गः पूतिकरजे देशधूम्याटयोरपि ॥७८॥

రథాంగమ్ - ఇది చక్రమునకు పేరయినపుడు ॥న॥ చక్రవాకమునకు, పేరయినపుడు ॥పు॥

కళింగమ్- ఇది కొడిసెపండునకు పేరగునపుడు ॥న॥ నెమలడుగు చెట్టునకును, కళింగదేశమునకును, కూఁకటిమూఁగయను పక్షికిని పేరగునపుడు॥పు॥

तातगुश्शूद्रताते ना तताय तु हिते त्रिषु ।

తాతగుః - ఇది శూద్రుని పుత్రునికి పేరగునపుడు ॥పు॥ తండ్రికి హితమైనది యను నర్థమున ॥త్రి॥

इति गान्ताः ॥ గాంతపదవర్గము ముగిసెను.

प्रतिघा रुत्प्रतीघातौ परिघो मुद्गरेऽर्गले ॥७९॥
घटके परिघाते स्त्री योगे प्राकारगोपुरे ।

ప్రతిఘా - ॥సీ॥ ఇది రోషమునకును, ఎదిరించి కొట్టుటకును పేరు.

పరిఘః - ఇది యినుపకట్ల గుదియకును, గడియమ్రానికిని, కడవకును, హింసకును పేరయినపుడు ॥పు॥ పరిఘాయోగమునకును, ప్రాకారమునకును, గోపురమునకును పేరయినపుడు ॥సీ॥

महार्घो लावकखगे महामूल्ये त्वयं त्रिषु ॥८०॥

మహార్ఘః - ఇది లావకపక్షికి పేరయినపుడు ॥పు॥ మిక్కిలి వెలగలదానికి పేరయినపుడు ॥త్రి॥

अनघो निर्मलापापरम्येष्वथ निरामये ।
शुचौ हृष्टे प्रवीणे स्यादुल्लाघो द्वाविमौ त्रिषु ॥८१॥

అనఘః-॥పు॥ ఇది స్వచ్ఛమైనదానికిని, పాపములేనిదానికిని, ఇంపైనదానికి పేరు.

ఉల్లాఘః-॥పు॥ ఇది రోగముమానినవానికిని, పరిశుద్ధునికిని, సంతోషించిన వానికిని, నేర్పరికిని పేరు.

ఇమౌ = ఈ, ద్వౌ = అనఘ - ఉల్లాఘ శబ్దములు రెండును, త్రిషు= త్రిలింగములయందును వర్తించును.

इति घान्ताः ॥ ఘాంతపదవర్గము ముగిసెను.

प्रपञ्चो निष्कृतौ स्तोमे रचनायां विपर्यये ।

ప్రపఞ్చః - ॥పు॥ ఇది ప్రాయశ్చిత్తాదులకును, సమూహమునకును, చేయుటకును, వైపరీత్యమునకును పేరు.

क्रकचः करपत्रे स्यादपि ग्रन्थिलपादपे ॥८२॥

క్రకచః-॥పు॥ ఇది ఱంపమునకును, పుల్లవెలగచెట్టునకును పేరు.

मार्जालेऽपि पिशाचस्स्यान्मारीचो याचकद्विपे ।
दानवेऽप्यथ नाराचो बाणे जलकरिण्यपि ॥८३॥

పిశాచః-॥పు॥ ఇది పిల్లికిని, అపిశబ్దమువలన దేవయోనివిశేషమునకును పేరు.

మారీచః - ॥పు॥ ఇది యాచించు బ్రాహ్మణునికిని, దానవునకును పేరు.

నారాచః – ॥పు॥ ఇది బాణవిశేషమునకును, నీరుగజమునకును పేరు.

वीणा विपञ्ची या चाल्पदण्डा या नवतन्त्रिका ।

విపఞ్చీ – ॥సీ॥ ఇది ఏడు తంతులుగల వీణెకును, కుఱచైన యొళగుగల వీణెకును, తొమ్మిదితంతులుగల వీణెకును పేరు.

तयोश्च सा वणीचं स्यादग्रहस्तप्रसूनयोः ॥८४॥
मौक्तिकेऽपि मरीचिस्तु मुनौ ना किरणे द्वयोः ।

వణీచమ్–॥న॥ ఇది ముంజేతికిని, పుష్పమునకును, ముత్తి యమునకును పేరు.

మరీచిః – ఇది మునికి పేరైనపుడు ॥పు॥ కిరణమునకు పేరయినపుడు ॥ప్స॥

उदर्चिर्वाच्यलिङ्गस्स्यादुत्प्रभे दहने पुमान् ॥८५॥

ఉదర్చిః – ఇది విశేషకాంతిగలదానికిఁ బేరైనపుడు విశేష్యలింగము, అగ్నికి పేరైనపుడు ॥పు॥

अवीचिरूरुरहिते वाच्यवन्नर केतु ना ।

అవీచిః – ఇది తొడలులేనివానికిఁ బేరైనపుడు విశేష్యలింగము, నరకమునకు పేరైనపుడు ॥పు॥

इति चान्ताः ॥ చాంతపదవర్గము ముగిసెను.

देशे भशङ्खाः काम्भोजाः पदाजिर्मार्गयुद्धयोः ॥८६॥

కాంభోజః–॥పు॥ ఇది దేశమునకును, ఏనుఁగునకును, శంఖమునకును పేరు.

పదాజిః–॥ప్స॥ ఇది మార్గమునకును, యుద్ధమునకును పేరు.

स्वयं जाततिले क्षीरे क्षत्रियेऽपि च बाहुजः ।

బాహుజః – ॥పు॥ ఇది దున్ని చల్లకపండిన నువ్వులకును, పాలకును, క్షత్రియునికిని పేరు.

द्रोणाचार्ये वृक्षभेदागस्त्ययोः कुम्भजो मतः ।।८७।।

కుమ్భజః - ।।పు।। ఇది ద్రోణాచార్యునకును, వృక్షవిశేషమునకును అగస్త్యునకును పేరు.

करजस्तु करञ्जाख्यद्रुमे व्याघ्रनखे नखे ।

కరజః-।।పు।। ఇది కానుగుచెట్టునకును, పులిగోరుచెట్టునకును, గోటికిని పేరు.

अण्डजः पतगे मीने कृकलासे भुजङ्गमे ।।८८।।

అండజః - ।।పు।। ఇది పక్షికిని, మీనునకును, ఊసరవెల్లికిని, పామునకును పేరు.

कारुजः कलहे फेने गैरिके नागकेसरे ।
स्वयं जाततिले नाभौ जलजं त्वब्जशङ्खयोः ।।८९।।

కారుజః - ।।పు।। ఇది కలహమునకును, నురుఁగునకును, గంధకాది ధాతువులకును, నాగకేసరమునకును, దున్ని చల్లక తానైపండిన నువ్వులకును, వసనాభికిని పేరు.

జలజమ్-।।న।। ఇది కమలమునకును, శంఖమునకును పేరు.

भूमिजोऽङ्गारके दैत्यभेदे सीता तु भूमिजा ।

భూమిజః - ఇది అంగారకునకును, నరకాసురునకును పేరగునపుడు।।పు।।

భూమిజా - ।।సీ।। ఇది సీతకు బేరు.

शिलाजित्वभ्रकं लोहं गिरिजं गिरिजाप्युमा ।।९०।।

గిరిజమ్ - ।।న।। ఇది శిలాజిత్తునకును, అభ్రకమునకును, లోహమునకును పేరు. గిరిజా - ।।సీ।। ఇది పార్వతికి పేరు.

क्लीबेऽब्जे वनजं मुद्गपर्णे स्त्री कुञ्जरे पुमान् ।

వనజమ్ - ఇది కమలమునకు పేరైనపుడు ।।న।। పిల్లపీసరకు పేరైనపుడు ।।సీ।। ఏనుఁగునకు పేరగునపుడు ।।పు।।

अङ्गजो मन्मथे पुत्रे स क्लीबे रोम्णि शोणिते ॥९१॥

అంగజః – ఇది మన్మథునికి, కుమారునికి పేరగునపుడు ॥పు॥ రోమమునకును, నెత్తురునకును పేరైనపుడు ॥న॥

वलजं गोपुरे क्षेत्रे सस्यसङ्गरयोरपि ।
चारु स्त्री भूश्च वलजा वलजस्तैलयन्त्रके ॥९२॥

వలజమ్ – ఇది పట్టణద్వారమునకును, చేనికిని, పైరునకును, యుద్ధమునకును పేరైనపుడు ॥న॥ చూపరియైన స్త్రీకిని, భూమికిని పేరయినపుడు ॥స్త్రీ॥ నూనె గానుగునకు పేరయినపుడు ॥పు॥

करवाले च फेने च परजं छुरिका फलम् ।

పరజమ్ – ॥న॥ ఇది పెద్దకత్తికిని, నురుగునకును, నూరుకత్తికిని, పరలోక ఫలమునకును పేరు.

सहजो ना निसर्गेऽपि सामजः कुञ्जरेऽपि ना ॥९३॥

సహజః – ॥పు॥ ఇది స్వభావమునకును, అపిశబ్దమువలన నన్నదమ్ములకును పేరు.

సామజః – ॥పు॥ ఇది ఏనుఁగునకును, అపిశబ్దమువలన సామవేద విషయములకును పేరు.

यौगिकार्थेष्वमी वाच्यलिङ्गास्स्युर्बाहुजादयः ।

అమీ = ఈ, బాహుజాదయః = బాహుజశబ్దము మొదలైన శబ్దములన్నియు, యౌగికార్థేషు = అవయవార్థములయందు, వాచ్యలిఙ్గాః = విశేష్యలింగములు గలవిగా, స్యుః = అవును.

इति जान्ताः ॥ జాంతపదవర్గము ముగిసెను.

सर्वज्ञश्शङ्करे बुद्धे दैवज्ञो गणिकेऽपिच ।।१४।।

సర్వజ్ఞః – ॥పు॥ ఇది శివునికిని, బుద్ధదేవునికిని పేరు.

దైవజ్ఞః–॥పు॥ ఇది గణికునికిని, అపిశబ్దమువలన జ్యోతిశ్శాస్త్రవేత్తకును పేరు.

दोषज्ञा सूरिभिषजौ कालज्ञौ ज्ञानिकुक्कुटौ ।

దోషజ్ఞః–॥పు॥ ఇది విద్వాంసునికిని, వైద్యునికిని పేరు.

కాలజ్ఞః–॥పు॥ ఇది జ్ఞానికిని, కోడికిని పేరు.

क्षेत्रज्ञावात्मनिपुणौ त्रिष्वमी वाच्यलिङ्गकाः ।।१५।।

క్షేత్రజ్ఞః – ॥పు॥ ఇది ఆత్మకును, నేర్పరికిని పేరు.

అమీ = ఈ దైవజ్ఞాదిశబ్దములు నాలుగును, వాచ్యలిఙ్గకాః = విశేష్య లింగములుగలవిగా, స్యుః = అవును.

इति ज्ञान्ताः ।। ఞాన్తపదవర్గము ముగిసెను.

किरातसिंहौ शैलाटौ धाराटौ हयचातकौ ।
अवटस्स्याद्बिले गर्ते कूपे कुहकजीविनि ।।१६।।

శైలాటః – ॥పు॥ ఇది ఎఱుకువానికిని, సింహమునకును పేరు.

ధారాటః – ॥పు॥ ఇది గుఱ్ఱమునకును, చాతకపక్షికిని పేరు.

అవటః – ॥పు॥ ఇది బిలమునకును, గుంటకును, బావికిని, కుత్సిత జీవనముగల వానికిని పేరు.

करटो वायसे बिल्वे दर्दुरूटे भगण्डयोः ।

కరటః – ॥పు॥ ఇది కాకికిని, మారెడుచెట్టునకును, గోదురుకప్పకును, ఏనుఁగు గండస్థలమునకును పేరు.

चक्राटो विषवैद्येऽपि दीनारे दुर्जनेऽपि सः ।।१७।।

చక్రాటః–॥పు॥ ఇది విషవైద్యునికిని, పైఁడిటంకమునకును, దుర్జనునికినిపేరు.

गृहे कवाटे केदारे गृहारामे च निष्कुटः ।

నిష్కుటః – ॥పు॥ ఇది గృహమునకును, తలుపునకును, వరి మడికిని, యింటిపెరటికిని పేరు.

सारमेये वह्निकणे ताम्रचूडे च कुक्कुटः ॥९८॥

కుక్కుటః – ॥పు॥ ఇది రేచుకుక్కకును, అగ్నికణమునకును, కోడికిని పేరు.

अश्वे मितम्पचे निस्वे देशभेदे च कीटकः ।

కీటకః–॥పు॥ ఇది గుఱ్ఱమునకును, లోభికిని, దరిద్రునికిని, దేశభేదమునకును పేరు.

रतिभेदे राशिभेदे कुलीरेऽपि च कर्कटः ॥९९॥

కర్కటః – ॥పు॥ ఇది రతిభేదమునకును, రాశిభేదమునకును, ఎండ్రకాయకును పేరు.

ऊर्णनाभौ कपौ कान्ता रतिभेदे च मर्कटः ।

మర్కటః–॥పు॥ ఇది సాలెపురుగునకును, కోఁతికిని, స్త్రీ యొక్క రతివిశేషమునకును పేరు.

उर्वारौ शूकशिम्ब्यां च कर्कटी मर्कटी क्रमातौ ॥१००॥

ప్రధానమ్–॥న॥ ఇది పరమాత్మకును, మొదటికిని, మధ్యములై యాలోచనకుండఁదగిన మంత్రిసేనాపతి మొదలైనవారికిని, ప్రకృతికిని, ముఖ్యునకును పేరు.

प्रस्थापने निरसने कालक्षेपे च यापनम् ।

యాపనమ్–॥న॥ ఇది పంపుటకును, తిరస్కారమునకును, కాలక్షేపమునకును పేరు.

उद्यानं स्वान्निस्सरणे वनभेदे प्रयोजने ॥२५७॥

ఉద్యానమ్–॥న॥ ఇది గృహమువిడచి బైలుదేరుటకును, శృంగారపు దోఁటకును ప్రయోజనమునకును పేరు.

संस्थानमाकृतौ मृत्यौ सन्निवेशे चतुष्पथे ।

సంస్థానమ్–॥న॥ ఇది ఆకృతికిని, మరణమునకును, ఊరుచుట్టుబైటికిని, నాలుగుతెరువులు చేరిన ప్రదేశమునకును పేరు.

व्यसनं त्वशुभे भ्रंशे विपत्तौ निष्फलोद्यमे ॥२५८॥
दैवानिष्टफले पापे दोषे कामजकोपजे ।

వ్యసనమ్–॥న॥ ఇది అశుభమునకును, జాఱుటకును, విపత్తునకును, ఫలహీనమైన ప్రయత్నమునకును, దైవయోగముచే సంభవించు విపరీతమునకును, కామక్రోధాదులవల్లఁ బుట్టిన స్త్రీ ద్యూతాది సప్తవ్యసనములకును పేరు.

स्याद्विधानं वेतनायामुपाये प्रेरणे धने ॥२५९॥
प्रकारे हस्तिकबले पूजायां वैरकर्मणि ।

విధానమ్–॥న॥ ఇది కూలికిని, ఉపాయమునకును, ప్రేరణమునకును, ధనమునకును, ప్రకారమునకును, ఏనుఁగుకబళమునకును, పూజకును, విరోధ కర్మకును పేరు.

व्यञ्जनं तेमने चिह्ने श्मश्रुण्यवयवेऽक्षरे ॥२६०॥

వ్యంజనమ్–॥న॥ ఇది మజ్జిగ, చారు, ఊరుబిండి మొదలైనదానికిని, చిహ్నమునకును, గడ్డము మీసములకును, స్త్రీపురుషుల గుహ్యావయవములకును, కకారాదిహకారాంత వర్ణములకును పేరు.

वेष्टनं मकुटोष्णीषे गन्धनं तु प्रकाशने ।
सूचने चापि हिंसायै परस्योत्साहने च तत् ॥२६१॥

వేష్టనమ్–॥న॥ ఇది తలపాగకు పేరు.

గంధనమ్–॥న॥ ఇది ప్రకాశమునకును, పరులహింసించుకొఱకు కొండెము చెప్పుటకును, ఉత్సాహమునకును, చకారమువలన నలుగుపెట్టుటకును పేరు.

साधनमनुगति गत्योश्शेफसि सिद्धौ निवृत्तिदापनयोः ।
मृतसंस्कारे हेतौ धनहिंसायातनासु सेनाङ्गे ॥२६२॥

సాధనమ్-॥న॥ ఇది వెంటఁబోవుటకును, గమనమునకును, శిశ్నమునకును, సిద్ధికిని, మగుడుటకును, అప్పుపుచ్చుకొనిన ద్రవ్యము నిప్పించుటకును, మృతుని సంస్కరించుటకును, పక్షాంతరమున వసనాభిమొదలైనవాని విషమును బోఁగొట్టుటకును, కారణమునకును, ధనమునకును, చంపుటకును, అతిశయమైన వేదనకును, సైన్యమునకును పేరు.

लङ्घनं तूपवासेऽपि सलिलेऽपि च जीवनम् ।

లంఘనమ్-॥న॥ ఇది ఉపవాసమునకును, అపిశబ్దమువలన దాఁటుటకును పేరు. జీవనమ్-॥న॥ ఇది ఉదకమునకును, అపిశబ్దమువలన బ్రతుకుటకును పేరు.

जीवन्त्यां जीवनी चाथ क्रीडायामपि देवनम् ॥२६३॥

नाक्षेऽथ दलनं क्लीबे कवचे दलने पुमान् ।

జీవనీ-॥స్త్రీ॥ ఇది పాలకూరకు పేరు.

దేవనమ్- ఇది క్రీడకును, అపిశబ్దమువలన విలాసమునకును బేరగునపుడు ॥న॥ జూదమునకుఁ బేరగునపుడు ॥పు॥

దళనమ్- ఇది కవచమునకు పేరగునపుడు ॥న॥ పగుల్చుటకు పేరగునపుడు ॥పు॥

स्यन्दनं स्रवणे तोये ना तु नेमिद्रुमे रथे ॥२६४॥

స్యందనమ్ - ఇది స్రవించుటకును, ఉదకమునకును పేరయినపుడు ॥న॥ నెమ్మిచెట్టునకును, రథమునకును పేరయినపుడు ॥పు॥

गोस्तनो हारभेदेऽपि मृद्वीकायां तु गोस्तनी ।

గోస్తనః- ఇది నలువదిసరములు గలహారమునకు పేరయినపుడు ॥పు॥ ద్రాక్షకు పేరయినపుడు ॥స్త్రీ॥ గోస్తనీ.

वृजिनं किल्बिषे क्लीबे क्लेशे ना कुन्तले त्रिषु ॥२६५॥

వృజినమ్- ఇది పాపమునకు పేరైనపుడు ॥న॥ క్లేశమునకు పేరైనపుడు ॥పు॥ వెంధ్రుకలకు పేరయినపుడు ॥త్రి॥

शय्यायां शयनं न स्त्री क्लीबे सुरतनिद्रयोः ।

శయనమ్- ఇది పాన్పునకు పేరైనపుడు ॥పు॥ సురతమునకును నిద్రకును పేరయినపుడు ॥న॥

शमनं शान्तिवधयोः क्लीबे वैवस्वते पुमान् ॥२६६॥

శమనమ్ - ఇది శాంతికిని, వధకును పేరయినపుడు ॥న॥ యమునికి పేరగునపుడు ॥పు॥

पाकस्थाने कुलालस्य पवनं मारुते पुमान् ।

పవనమ్- ఇది కుమ్మరవాని వంటయింటికిఁ బేరయినపుడు ॥న॥ వాయువునకు పేరయినపుడు ॥పు॥

अपानो वायुभेदे स्यादपानं गुदमुष्कयोः ॥२६७॥

అపానః- ఇది వాయు విశేషమునకు పేరయినపుడు ॥పు॥ గుద స్థానమునకును, వృషణమునకును పేరయినపుడు ॥న॥

निश्वासे श्वननं ना तु मारुते मदनद्रुमे ।

శ్వసనమ్- ఇది ఊర్పునకు పేరయినపుడు ॥న॥ గాలికిని, మంగచెట్టునకును పేరగునపుడు ॥పు॥

अस्त्री वितानमुल्लाभविस्तारमखसद्मसु ॥२६८॥
तुच्छे मन्दे त्रिष्वथास्त्री व्रीह्यब्दार्चिस्सुहायनः ।

వితానమ్ - ఇది మేల్కట్టునకును, విస్తారమునకును, యజ్ఞమునకును, గృహమునకును పేరయినపుడు ॥పు॥ తుచ్ఛమైనదానికిని, మందునికిని పేరయినపుడు ॥త్రి॥

హాయనః-॥పు॥ ఇది ధాన్యవిశేషమునకును, సంవత్సరమునకును, కిరణమునకును పేరు.

शकुनं मङ्गलाशंसनिमित्ते शकुनः खगे ॥२६९॥

శకునమ్- ఇది శుభమును దెలియఁజేయు నిమిత్తమునకు పేరయినపుడు ॥న॥ పక్షికి పేరగునపుడు ॥పు॥

समानः प्राणभेदे ना त्रिष्वेकसमसाधुषु ।

సమానః - ఇది ప్రాణభేదమునకు పేరగునపుడు ॥పు॥ ఒక్కటైనదానికిని, సదృశమైనదానికిని, సజ్జనునికి పేరయినపుడు ॥త్రి॥

मलिनी ऋतुमत्यां स्त्री कृष्णदूषितयोस्त्रिषु ॥२७०॥

మలినీ - ఇది ఋతుమతియైన స్త్రీకి పేరయినపుడు ॥సీ॥ నల్లనిదానికిని, దోషయుక్తమైనదానికిని పేరయినపుడు, మలినః, మలినం, మలినీ, అని ॥త్రి॥

स्पर्शे त्वगिन्द्रिये दाने स्पर्शनं मारुते पुमान् ।

స్పర్శనమ్ - ఇది తాఁకుటకును, త్వగింద్రియమునకును, దానమునకును పేరగునపుడు ॥న॥ గాలికి పేరగునపుడు ॥పు॥

धावनं धावने शुद्धौ धावनी रजकस्त्रियाम् ॥२७१॥

ధావనమ్ - ఇది పరుగెత్తుటకును, శుద్ధికిని పేరయినపుడు ॥న॥ చాకలిదానికి పేరయినపుడు, ధావనీ ॥సీ॥

पद्माकरे तु नलिनो नलिनी नलिनं जले ।
पद्मेऽथ कुहना दम्भचर्यायां त्रिष्वसूयके ॥२७२॥

నలినః- ఇది కొలనికి పేరయినపుడు ॥పు॥ నళినీ అని స్త్రీలింగము గలదు. ఉదకమునకును, కమలమునకును పేరయినపుడు ॥న॥

కుహనా - ఇది దంభాచారములకు పేరయినపుడు ॥సీ॥ అసూయావంతునికి పేరయినపుడు ॥త్రి॥

प्रसन्ना मदिरायां स्त्री प्रसादवति वाच्यवत् ।

ప్రసన్నా - ఇది మద్యమునకు పేరయినపుడు ॥సీ॥ స్వచ్ఛమైనదానికి పేరయినపుడు విశేష్యలింగము.

स्यान्मण्डनमलङ्कारेऽलङ्करिष्णौ तु वाच्यवत् ॥२७३॥

మణ్డనమ్- ఇది అలంకారమునకుఁబేరైనపుడు ॥న॥ అలంకరించు స్వభావము కలదానికి పేరయినపుడు విశేష్యలింగము.

नन्दनं वासवोद्याने सुते ना हर्षके त्रिषु ।

నన్దనమ్ - ఇది ఇంద్రునియుద్యానమునకుఁ బేరయినపుడు ॥న॥ పుత్రునికి పేరయినపుడు ॥పు॥ ఆనందకరమయినదానికి పేరయినపుడు ॥త్రి॥

अञ्जना वायुपत्नी ना दिग्गजे कज्जलेऽञ्जनम् ॥२७४॥

అంజనా - ఇది వాయుదేవునిభార్యకు పేరయినపుడు ॥సీ॥ దిగ్గజమునకుఁ బేరయినపుడు ॥పు॥ కాటుకకు పేరగునపుడు ॥న॥

सञ्जना कल्पनायां स्त्री सञ्जनं तूपरक्षणे ।
त्रिषु साधौ चेतना तु ज्ञाने स्त्री प्राणिनि त्रिषु ॥२७५॥

సజ్జనా - ఇది ఏనుఁగును శృంగారించుటకు పేరగునపుడు ॥సీ॥ దండుకావలికొఱకు చుట్టునుంచిన వెలుఁగు మొదలైనదానికి పేరగునపుడు ॥న॥ సాధువయినదానికిఁ బేరగునపుడు ॥త్రి॥

చేతనా - ఇది జ్ఞానమునకు పేరగునపుడు ॥సీ॥ ప్రాణవంతునకు పేరగునపుడు ॥త్రి॥

विमानोऽस्त्री देवयाने सप्तभूमिकसद्मनि ।

విమానః - ॥పు॥ ఇది దేవయానమునకును, ఏడుప్పరిగలుగల గృహమునకును పేరు.

सुमनाः पुष्पमालत्योस्स्त्रियां देवे बुधे च ना ॥२७६॥

సుమనాః-॥స్-సీ॥ ఇది పుష్పమునకును, జాజితీఁగెకును బేరు. దేవతలకును, పండితునకును బేరయినపుడు ॥పు॥

अयं पुष्पे बहुष्वेव लोध्रवृक्षेऽपि मार्जनः ।

అయం = ఈసుమనశ్శబ్దము, పుష్పం = పుష్పవాచకమైనపుడు, బహుష్వేవ = బహువచనమునందె వర్తించును.

మార్జన - ఇది లొద్దుగచెట్టునకు పేరగునపుడు ॥పు॥ అపి శబ్దమువలన చందనకుంకుమాదులచేత దేహమునందు మురికి పోఁగొట్టుటకుఁ బేరైనపుడు॥సీ॥

स्यादुत्तानमगम्भीरे शयितोर्ध्वमुखेऽपि च ॥२७७॥

ఉత్తానం-॥న॥ ఇది మిట్టయయినదానికిని, వెల్లికలపండుకొనినదానికిని బేరు.

रसनं स्नेहकषायद्रवविषहेमान्नरूप्यरास्नासु ।
ध्वनिलवनिर्यासेष्वथ काञ्च्यां स्त्रीस्वादुजिह्वयोरसना ॥२७८॥

రసనం-॥న॥ ఇది చమురునకును లవణరసమునకును, ద్రవమునకును, విషమునకును, బంగారమునకును, అన్నమునకును, వెండికిని, సన్నరాస్నకును, ధ్వనికిని, లేశమునకును, బంకకును బేరైనపుడు ॥న॥ మొలనూలికిని, రుచికిని, నాలుకకును బేరయినపుడు ॥సీ॥

पार्थेऽर्जुनः केकिनि कार्तवीर्ये नेत्रामयेऽप्येकसुते च मातुः ।
वर्णे द्रुमे चाथ सिते त्रिलिङ्गो गव्यर्जुनी हेम्नि तृणेऽर्जुनं स्यात् ॥२७९॥

అర్జునః - ఇది కుంతీపుత్రునకును, నెమలికిని, కార్తవీర్యునకును, కంటి రోగమునకును, తల్లికి నొక కుమారుఁడైనవానికిని, వర్ణమునకును, మద్దిచెట్టునకును బేరగునపుడు ॥పు॥ తెల్లని కాంతికిఁ బేరగునపుడు ॥త్రి॥ శ్రేష్ఠమైన గోవునకుఁ బేరగునపుడు అర్జునీ - అని స్త్రీలింగము. బంగారమునకును, తృణమునకును బేరగునపుడు ॥న॥

वेदना स्त्री दुःखभोगे ज्ञाने क्लीबमथ त्रिषु ।
तलिनं विरले चाल्पे विलीनौ लीनविद्रुतौ ॥२८०॥

వేదనా – ఇది దుఃఖానుభవమునకుఁ బేరగునపుడు ॥సీ॥ జ్ఞానమునకుఁ బేరగునపుడు ॥న॥

తలినం – ॥త్రి॥ ఇది విరళమైనదానికిని, అల్పమైనదానికిని నామము.

విలీనః – ॥పు॥ ఇది దాఁగినవానికిని, కరఁగిన ఘృతాదులకును, విష్ణువునకును, దిగ్గజమునకును బేరగునపుడు ॥పు॥

वामनो वाच्यवत्खर्वे विष्णुदिग्गजयोः पुमान् ।

వామనః– ఇది పొట్టివానికిఁ బేరగునపుడు విశేష్యలింగము. విష్ణువునకును, దిగ్గజమునకును బేరగునపుడు ॥పు॥

अवलग्नो विलग्नोऽस्त्री संलग्ने त्रिष्वथ द्वयोः ॥२८१॥
अशनिर्विद्युति पवौ रोचनः कूटशाल्मलौ ।
रोचना रक्तकल्हारे गवां पित्ते वरस्त्रियाम् ॥२८२॥

విలగ్నః – ఇది నడుమునకుఁ బేరగునపుడు ॥ప్న॥ కూడినదానికిఁ బేరగునపుడు ॥త్రి॥

అశనిః–॥ప్స॥ ఇది మెఱుపునకును, వజ్రాయుధమునకును బేరు.

రోచనః– ఇది కొండబూరుగచెట్టునకుఁ బేరగునపుడు ॥పు॥ ఎఱ్ఱకలువకును, గోరోచనమునకును, శ్రేష్ఠమైన స్త్రీకిని బేరగునపుడు ॥సీ॥

विक्लिन्ना क्लिन्नजीर्णार्द्रापिशुनौ खलसूचकौ ।

విక్లిన్నః–॥పు॥ ఇది వెదచల్లఁబడినదానికిని, జీర్ణమైనదానికిని, తడిసిన దానికిని నామము.

పిశునః–॥పు॥ ఇది దుర్జనునికిని, కొండెగానికిని నామము.

आपन्न आपत्प्राप्तेऽपि सम्पन्नस्साधितेऽपि च ॥२८३॥

ఆపన్నః - ౹౹పు౹౹ ఇది ఆపదనొందినవానికిని, అపిశబ్దమువలన శత్రువులచేతఁ బట్టుపడినవానికిని బేరు.

సంపన్నః - ౹౹పు౹౹ ఇది రాజుచేత దండుగ గొనఁబడినవానికిని అపిశబ్దము వలన సంపదపొందినవానికిని బేరు.

इति नान्ताः ।। నాంతపదవర్గము ముగిసెను.

कलापो भूषणे बर्हे काञ्च्यां संहततूणयोः ।

కలాపః-౹౹పు౹౹ ఇది భూషణమునకును, నెమలిపింఛమునకును, మొలనూలికిని, కూటమికిని, అమ్ములపొదికిని నామము.

आकल्पः कल्पने वेषे विकल्पो भ्रान्तिकल्पयोः ।।२८४।।

ఆకల్పః - ౹౹పు౹౹ ఇది కల్పమునకును, అలంకరించుటకును బేరు.

వికల్పః - ౹౹పు౹౹ ఇది బుద్ధిభ్రమకును, బ్రహ్మకల్పమునకును పేరు.

आवापशत्रुचिन्तायां प्रक्षेपावालयोरपि ।

ఆవాపః - ౹౹పు౹౹ ఇది శత్రువిషయచింతకును, దున్నుటకును, పాదికిని నామము.

आक्षेपो भर्त्सनाकृष्योः काव्यालङ्कारचोद्ययोः ।।२८५।।

ఆక్షేపః - ౹౹పు౹౹ ఇది బెదరించుటకును, దున్నుటకును, కావ్యాలంకార భేదమునకును, ప్రశ్నకును నామము.

स्यात्पादपः पादपीठे पादयावे महीरुहे ।

పాదపః-౹౹పు౹౹ ఇది పాదపీఠమునకును, కాలితోనడుచు వాహనమునకును, వృక్షమునకును నామము.

कश्यपौ मुनिमीनौ द्वौप्रतापौ पौरुषातपौ ।।२७६।।

కశ్యపః–౹౹పు౹౹ ఇది మునికిని, మత్స్యమునకును నామము.

ప్రతాపః–౹౹పు౹౹ ఇది పౌరుషమునకును, ఎండకును నామము.

प्रतिपत् ज्ञानतिथ्योस्स्त्री कच्छपी ढुलिवीणयोः ।

ప్రతిపత్ – ౹౹సీ౹౹ ఇది జ్ఞానమునకును, పాడ్యమికిని నామము.

కచ్ఛపీ–౹౹సీ౹౹ ఇది ఆఁడుతాఁబేటికిని, సరస్వతియొక్క వీణెకును నామము.

विटपोऽस्त्री ध्रुविस्तारे पल्लवे स्तम्बशाखयोः ॥२८७॥
विटे तु ना स्यादुडुपस्त्विन्दौ ना न द्वयोः प्लवे ।

విటపః – ఇది ద్రూనియొక్క చిగురుకొమ్మలు మొదలైనవాని సమూహమునకును, చిగురునకును, వ్రేళ్లకొమ్మలకు నడిమిభాగము లేక యాఁకులు దట్టమయియున్నదానికిని, కొమ్మకును బేరగునపుడు ౹౹ప్న౹౹ విటునకుఁ బేరగునపుడు౹౹పు౹౹

ఉడుపః – ఇది చంద్రునకుఁ బేరగునపుడు ౹౹పు౹౹ తెప్పకుఁబేరగునపుడు౹౹న౹౹

अस्त्री कशिपुश्शय्यायां वस्त्रेऽन्ने तद्द्वयेऽपि च ॥२८८॥

కశిపుః – ౹౹ప్న౹౹ ఇది పాన్పునకును, వస్త్రమునకును, అన్నమునకును, ఏకోక్తిగా వస్త్రాన్నములకు రెంటికిని నామము.

कुतपोऽर्के गवि विप्रे वह्नावतिथौ च भागिनेये च ।
अस्त्री दिनाष्टमांशे कुशतिलयोश्छागकम्बले फाले ॥२८९॥

కుతపః – ఇది సూర్యునికిని, గోవునకును, బ్రాహ్మణునికిని, అగ్నికిని, అతిథికిని, చెల్లెకొడుకునకును బేరగునపుడు ౹౹పు౹౹ దినముయొక్క యెనిమిదవ భాగమునకును, దర్భకును, తిలలకును, మేఁక వెండ్రుకల కంబళికిని, నొసటికిని బేరగునపుడు ౹౹ప్న౹౹

इति पान्ताः ॥ పాంతపదవర్గము ముగిసెను.

(त्र्यक्षरफान्ता न सन्ति) (మూఁడక్షరముల ఫాంతములు లేవు.)

हेरम्बौ महिषेभास्यौ प्रलम्भो हारदानवौ ।

హేరంబః – ॥పు॥ ఇది మహిషమునకును, వినాయకునికిని పేరు.

कादम्भौ कलहंसेषू कदम्बौ नीपसंहती ॥२९०॥

ప్రలంబః – ॥పు॥ ఇది హారభేదమునకును, ప్రలంబుఁడను రాక్షసునికిని నామము.

కదంబః–॥పు॥ ఇది కడిమిచెట్టునకును, సమూహమునకుంబేరు.

कलम्बौ नीपशिखिनौ पाठभेदे कलम्ब्यपि ।

కలంబః – ॥పు॥ ఇది కడిమిచెట్టునకును, అగ్నికిని నామము. తీఁగె బచ్చలికి నామమయ్యెనేని కలంబీ ॥సీ॥

नितम्बः स्त्रीकटेः पश्चाद्भागेऽद्रिकटके कटौ ॥२९१॥

నితంబః–॥పు॥ ఇది స్త్రీలయొక్క పిఱుఁదుల వెనుకనుండు భాగమునకును, కొండనడిమికిని, పిఱుఁదులకును నామము.

बडबाऽश्वा कुम्भदास्योर्योषिद्भेदे द्विजस्त्रियाम् ।

బడబా –॥సీ॥ ఆఁడుగుఱ్ఱమునకును, నీళ్ళకడవలు మోయుబానిసెకును, స్త్రీభేదమునకును, బ్రాహ్మణస్త్రీకిని నామము.

बाडबौ ब्राह्मणौर्वाग्नी बाडबं बडबागणे ॥२९२॥

బాడబః – ఇది బ్రాహ్మణునికిని, బడబాగ్నికిని, నామమయ్యెనేని ॥పు॥ ఆఁడు గుఱ్ఱముల గుంపునకును, నామమయ్యెనేని ॥న॥

इति बान्ताः ॥ బాంతపదవర్గము ముగిసెను.

ऋषभोऽद्रौ कर्णरन्ध्रे वृषे मत्तगजे स्वरे ।
वनसूकरपुच्छेऽथ वृषभः पुङ्गवे वृषे ॥२९३॥

ఋషభః–॥పు॥ ఇది పర్వత విశేషమునకును, కర్ణరంధ్రమునకును, ఎద్దునకును, మదపుటేనుఁగునకును, స్వరభేదమునకును, అడవిపందితోఁకకును, అపిశబ్దమువలన ఋషభమను నౌషధమునకును, వృషభలగ్నమునకును నామము.

వృషభః–॥పు॥ ఇది పురుష శ్రేష్ఠునకును, ఎద్దునకును నామము.

विस्रम्भः केलिकलहे स्नेहविश्वासयोरपि ।

విస్రంభః–॥పు॥ ఇది క్రీడాకలహమునకును, స్నేహమునకును, నమ్మికకును, అపిశబ్దమువలనఁ బరిచయమునకును, హింసించుటకును నామము.

स्याद्विष्कम्भो नाटकाङ्गे विसारप्रतिबन्धयोः ॥२९४॥
योगभेदेऽथ शरभोऽष्टापदे च मृगान्तरे ।

విష్కంభః–॥పు॥ ఇది నాటకాంగమునకును, సామాన్యమత్స్యమునకును, ప్రతిబంధకమునకును, యోగభేదమునకును నామము.

శరభః–॥పు॥ ఇది జూదమాడు పలకకును, ఎనిమిదికాళ్లుగలదై సింహమును జంపెడి మృగమునకును నామము.

आत्मभूर्मन्मथे वेधस्यारम्भो वधदर्पयोः ॥२९५॥
उद्यमे चाथ ककुभो वीणाङ्गेऽर्जुनपादपे ।

ఆత్మభూః–॥పు॥ ఇది మన్మథునికిని, బ్రహ్మకును నామము.

ఆరంభః–॥పు॥ ఇది వధకును, అహంకారమునకును, ఉద్యోగమునకును నామము.

కకుభః–॥పు॥ ఇది వీణాంగమైన కరివెకును, మద్దిచెట్టునకును నామము.

सनाभिस्सदृशज्ञात्योरालम्भस्स्पर्शहिंसयोः ॥२९६॥

సనాభిః–॥పు॥ ఇది సమానమునకును, జ్ఞాతికిని నామము.

ఆలంభః–॥పు॥ నలుగుపెట్టుటకును, హింసకును నామము.

कुसुम्भं कुसुमे क्लीबं स्यान्महारजनेऽपि तत् ।
कमण्डलौ पुमानेष सुरभिस्तु गवि स्त्रियाम् ।।२९७।।
वसन्तचैत्रयोः पुंसि त्रिषु सौम्यसुगन्धिनोः ।

కుసుంభమ్ – ఇది సామాన్యముగా పుష్పమునకును, కుసుమపువ్వునకును, నామమయ్యెనేని ॥న॥ కమండలమునకు నామమయ్యెనేని ॥పు॥

సురభిః–॥ గోవునకు నామమయ్యెనేని ॥స్త్రీ॥ వసంతఋతువునకును, చైత్రమాసమునకును నామమయ్యెనేని ॥పు॥ సౌమ్యమైనదానికిని, సుగంధయుక్తమైన దానికిని నామమయ్యెనేని ॥త్రి॥

स्त्रियां पुनर्नवाभेक्योर्वर्षाभूर्दर्दुरे तु ना ।।२९८।।

వర్షాభూః – ఇది గలిజేరుచెట్టుకును, ఆఁడుకప్పకును, నామమయ్యెనేని ॥స్త్రీ॥ కప్పకు నామమయ్యెనేని ॥పు॥

पुमान् भेर्यां दुन्दुभिस्स्त्री त्वक्षबिन्दुत्रिके द्वये ।

దుందుభిః– ఇది భేరికి నామమయ్యెనేని ॥పు॥ పాచికలయందుండు నిత్తిగకును నామమయ్యెనేని ॥స్త్రీ॥

वल्लभो ना कुलीनाश्वे दयिताध्यक्षयोस्त्रिषु ।।२९९।।

వల్లభః – ఇది శ్రేష్ఠమైన గుఱ్ఱమునకు నామమయ్యెనేని ॥పు॥ ఇష్టునికిని, అధ్యక్షునికిని నామమయ్యెనేని ॥త్రి॥

इति भान्ताः ।। భాంతపదవర్గము ముగిసెను.

* * *

निगमो निश्चये पुर्यां पथि वेदे वणिक्पथे ।

నిగమః–॥పు॥ ఇది నిశ్చయమునకును, పట్టణమునకును, మార్గమునకును, వేదమునకును, అంగడివీథికిని నామము.

नैगमस्तूपनिषदि दन्ते वणिजि नागरे ।।३००।।

నైగమః –॥పు॥ ఇది ఉపనిషత్తునకును, ఏనుఁగుదంతమునకును, వర్తకునికిని, పట్టణమునఁ బుట్టినవానికిని నామము.

विक्रमः क्रमणे कार्ये प्रक्रमोऽवसरे क्रमे ।

విక్రమః – ॥పు॥ ఇది ఆక్రమించుటకును, కార్యమునకును పేరు.

ప్రక్రమః–॥పు॥ ఇది ప్రస్తావమునకును, నడుపుటకును పేరు.

सङ्क्रमो वारियन्त्रेऽपि धीसामर्थ्येऽपि निष्क्रमः ॥३०१॥

సంక్రమః–॥పు॥ ఇది జలయంత్రమునకును, అపిశబ్దమువలన సూర్యుఁడు మేషాదిరాసులంగూడుటకును నామము.

నిష్క్రమః–॥పు॥ ఇది బుద్ధిసామర్థ్యమునకును, అపిశబ్దమువలన లోపలనుండి బైటవచ్చుటకును నామము.

विभ्रमस्संशये भ्रान्तौ स्याद्भावान्तरशोकयोः ।

విభ్రమః–॥పు॥ ఇది సంశయమునకును, భ్రాంతికిని, స్త్రీల శృంగార భావమువల్లఁబుట్టిన క్రియకును, శోకమునకును నామము.

सम्भ्रमोऽत्यादरे भीतावावेगे नियमस्त्विह ॥३०२॥
प्रतिज्ञाज्ञायन्त्रणा सुयोगाङ्गे निश्चये व्रते ।

సంభ్రమః–॥పు॥ ఇది మిక్కిలి యాదరణకును, భయమునకును, తొట్రుపాటునకును నామము.

నియమః–॥పు॥ ఇది ప్రతిజ్ఞకును, ఆజ్ఞకును, కట్టుటకును, యోగసాధనమునకును, నిశ్చయమునకును, వ్రతమునకును పేరు.

कलमश्शालिलेखिन्योश्चोरे लाक्षारसेऽङ्कुरे ॥३०३॥

కలమః–॥పు॥ ఇది పైరునకును, పత్రికకును, దొంగకును, లాక్షారసమునకును, మొలకకును నామము.

आगमस्त्वागतौ शास्त्रे विद्रुमो द्रुमप्रवालयोः ।

ఆగమః-॥పు॥ ఇది వచ్చుటకును, శాస్త్రమునకును పేరు.

విద్రుమః-॥పు॥ ఇది వృక్షమునకును, పవడమునకును పేరు.

त्रिधामा केशवे वह्नौ हरिमा मृत्युयोगयोः ॥३०४॥

త్రిధామా-॥న్-పు॥ ఇది విష్ణువునకును, అగ్నికిని పేరు.

హరిమా - ॥న్-పు॥ ఇది మృత్యువునకును, యోగమునకును పేరు.

गरुत्मान्विहगे तार्क्ष्ये द्विजन्मा ब्राह्मणे खगे ।

గరుత్మాన్-॥త్-పు॥ ఇది పక్షిసామాన్యమునకును, గరుత్మంతునికిని పేరు.

ద్విజన్మా-॥న్-పు॥ ఇది బ్రాహ్మణునికిని, పక్షికిని పేరు.

व्यायामः पौरुषव्यामस्सञ्चारो दुर्गसंहतिः ॥३०५॥

వ్యాయామః-॥పు॥ ఇది పురుషునిబారకును, సంచారమునకును, దుర్గసమూహమునకును పేరు.

गोलोमी स्त्री वारनार्यां षड्ग्रन्था श्वेतदूर्वयोः।

గోలోమీ-॥స్త్రీ॥ ఇది వేశ్యకును, వసకును, తెల్లగఱికకును పేరు.

कुसुमं पुष्पफलयो स्त्रीरजो नेत्ररोगयोः ॥३०६॥

కుసుమమ్-॥న॥ ఇది పుష్పమునకును, ఫలమునకును, స్త్రీలయొక్క ఋతువునకును, కంటివ్యాధికిని పేరు.

तलिमं कुट्टिमे तल्पे चन्द्रहासेथ गौतमः ।
मुनिभेदे शाक्यसिंहे गोदावर्यां तु गौतमी ॥३०७॥

తలిమమ్ - ॥న॥ ఇది మేడలయొక్క యడుగుభూమికిని, పాన్పునకును, పెద్దకత్తికిని పేరు.

గౌతమః-॥పు॥ ఇది గౌతమమునికిని, బుద్ధదేవునికిని పేరు. గోదావరికి పేరగునపుడు, గౌతమీ ॥స్త్రీ॥

परमं स्यादनुज्ञानेऽव्ययं ना परमात्मनि ।
त्रिषूत्कृष्टे पञ्चमस्तु स्वरे ना पूरणे त्रिषु ॥३०८॥

పరమమ్ - ఇది అంగీకారమునకు పేరగునపుడు ॥న॥ పరమాత్మకు పేరగునపుడు ॥పు॥ శ్రేష్ఠునికి పేరగునపుడు ॥త్రి॥

పంచమః - ఇది స్వరవిశేషమునకును పేరగునపుడు ॥పు॥ పంచ సంఖ్యాపూరకమైనదానికి పేరగునపుడు ॥త్రి॥

मुनिस्थाने मठे ब्रह्मचर्यादावाश्रमोऽस्त्रियाम् ।

ఆశ్రమః-॥పు్న॥ ఇది మునులున్న స్థానమునకును, విద్యార్థులు మొదలైనవారికి స్థానమైన మఠమునకును, బ్రహ్మచర్యాద్యాశ్రమములకును బేరు.

सुषमोत्कृष्टशोभायां त्रिषु चारौ समेऽप्यथ ॥३०९॥

సుషమా - ఇది శ్రేష్ఠమైనకాంతికి పేరగునపుడు ॥స్త్రీ॥ సుందరమైనదానికిని, సమమైనదానికిని పేరైనపుడు ॥త్రి॥

अश्वभूषा पुण्ड्रपुच्छश्रेष्ठशृङ्गारकेतुना ।
लिङ्गे प्रभावे पुरुषे ललामोऽस्त्री ललाम च ॥३१०॥

లలామః - లలామ-॥న్॥-॥పు్న॥ ఇది గుఱ్ఱమునకును, ఆభరణమునకును, తిలకమునకును, తోఁకకును, శ్రేష్ఠమైనదానికిని, శృంగారమునకును, టెక్కెమునకును, గుఱుతునకును, ప్రభావమునకును, పురుషునికిని పేరు.

स्वरे ना मध्यमो देहमध्ये मध्ये नपुंसकम् ।
मध्यस्थे वाच्यवत् स्त्रीतु हस्तमध्याङ्गुलावपि ॥३११॥
छन्दोभेदे दृष्टरजः कन्यायामप्यथ त्रिषु ।
सत्तमा श्रेष्ठपूज्यौ द्वौ प्रथमौ प्रवरादिमौ ॥३१२॥

మధ్యమః - ఇది స్వరవిశేషమునకును, దేహమధ్యమునకును పేరైనపుడు ॥పు॥ మధ్యమునకును పేరైనపుడు ॥న॥ మధ్యస్థునకు పేరైనపుడు విశేష్యలింగము.

చేతినడిమిప్రేలికిని, ఛందోభేదమునకును, క్రొత్తగా సమర్తాడినపడుచునకును పేరయినపుడు ॥సీ॥

సత్తమః-॥త్రి॥ ఇది శ్రేష్ఠునికిని, పూజ్యునికిని పేరు.

ప్రథమః-॥పు॥ ఇది శ్రేష్ఠునికిని, మొదటివానికిని పేరు.

अधमौ गर्हितन्यूनावुत्तमौ प्रवरान्तिमौ ।

అధమః-॥పు॥ ఇది నిందింపఁబడినవానికిని, తక్కువైనవానికిని పేరు.

ఉత్తమః-॥పు॥ ఇది శ్రేష్ఠునికిని, తుదనున్న దానికిని పేరు.

इति मान्ताः ॥ మాంతపదవర్గము ముగిసెను.

प्रणयस्स्यात्परिचये विस्रम्भे प्रेमयाच्ञयोः ॥३१३॥

ప్రణయః-॥పు॥ ఇది పరిచయమునకును, నమ్మకమునకును, ప్రేమకును, యాచనకును పేరు.

विनयो नतिशिक्षादिधर्माचारप्रशान्तिषु ।

వినయః-॥పు॥ ఇది నమస్కారమునకును, శిక్ష మొదలైనవానికిని, ధర్మమునకును, ఆచారమునకును, ఉపశాంతికిని పేరు.

अनयस्त्वशुभे दैवे विपत्तौ व्यसनेऽप्यथ ॥३१४॥

అనయః-॥పు॥ ఇది పూర్వజన్మకృతమయిన యశుభకర్మకును, ఆపదకును, జూదము మొదలైన సప్తవ్యసనములకును పేరు.

पश्चादवस्थायि बले समवाये च सन्नयः ।

సన్నయః-॥పు॥ ఇది సేన వెనుకనుండు దుముదారిపౌఁజునకును, సమూహమునకును, చకారమువలన సంబంధమునకును పేరు.

विषयो गोचरे देशे ज्ञातो यो यस्य तत्र च ॥३१५॥

విషయః-॥పు॥ ఇది శబ్దస్పర్శరూపరసగంధమునకును, దేశమునకును, ఎవరిచేతనేది నిత్యమును పరిచయము చేయఁబడునో దానికిని బేరు.

प्रलयो मरणे पापे मूर्छा कल्पावसानयोः ।

ప్రళయః-॥పు॥ ఇది మరణమునకును, పాపమునకును, మూర్ఛకును, కల్పాంతమునకును బేరు.

प्रत्ययोऽधीनविश्वासधीरन्ध्राचारहेतुषु ॥३१६॥
ख्यातौ सनादौ शपथे चित्रगर्वौ तु विस्मयौ ।

ప్రత్యయః-॥పు॥ ఇది అధీనమునకును, విశ్వాసమునకును, బుద్ధికిని, రంధ్రమునకును, ఆచారమునకును, హేతువునకును, ప్రసిద్ధికిని, సనాది ప్రత్యయములకును, శపథమునకును బేరు.

విస్మయః-॥పు॥ ఇది ఆశ్చర్యమునకును, గర్వమునకును పేరు.

व्यवायोऽन्तर्धिरतयोरुपायस्स्यादुपागतौ ॥३१७॥
सामादावथ संस्थायस्सन्निवेशे गृहे गणे ।

వ్యవాయః-॥పు॥ ఇది దాఁగుటకును, రతిక్రీడకును బేరు.

ఉపాయః-॥పు॥ ఇది వచ్చుటకును, సామాద్యుపాయములకును బేరు.

సంస్థాయః-॥పు॥ ఇది పట్టణముచుట్టుబయలునకును, గృహమునకును, సమూహమునకును బేరు.

उदयः पूर्वशैले स्यादुन्नतेप्युद्गतावपि ॥३१८॥

ఉదయః-॥పు॥ ఇది ఉదయపర్వతమునకును, ఉన్నతమునకును, ఊర్ధ్వగతికిని బేరు.

अत्ययो मरणे दोषे कृच्छ्रेऽतिक्रमदण्डयोः ।

అత్యయః-॥పు॥ ఇది మరణమునకును, దోషమునకును, దుఃఖమునకును, అతిక్రమించుటకును, దండమునకును బేరు.

निकायो निलये लक्ष्ये समुदाये सधर्मिणाम् ।।३१९।।
असंहतानामेकत्र करणे परमात्मनि ।

నికాయః-।।పు।। ఇది ఇంటికిని, గుఱికిని, ఒకనదతగలవాని గుంపునకును, ఒకచోటఁ జేరనివానిని నొకచోటఁ జేర్చుటకును, పరమాత్మకును బేరు.

आशयौ स्थानतात्पर्यौ कुलायस्स्थाननीडयोः ।।३२०।।

ఆశయః-।।పు।। ఇది స్థానమునకును, తాత్పర్యమునకును బేరు.

కులాయః-।।పు।। ఇది ఉనికికిని, గూటికిని పేరు.

पर्यायः क्रमनिर्वाणप्रकारावसरेष्वपि ।
एकार्थवाचिशब्दे च पौलस्त्यौ श्रीदरावणौ ।।३२१।।

పర్యాయః-।।పు।। ఇది వరుసకును, మోక్షమునకును, రీతికిని, అవసరమునకును, సమానార్థక శబ్దమునకును బేరు.

పౌలస్త్యః-।।పు।। ఇది కుబేరునికిని, రావణునికిని బేరు.

पर्जन्यो मेघनिर्घोषे वासवे गर्जदम्बुदे ।

పర్జన్యః-।।పు।। ఇది మేఘధ్వనికిని, ఇంద్రునికిని, గర్జించు మేఘమునకునుబేరు.

शाण्डिल्यौ मुनिमालूरौ श्वशुर्यौ स्यालदेवरौ ।।३२२।।

శాండిల్యః-।।పు।। ఇది శాండిల్యమునికిని, మారేడుచెట్టునకును పేరు.

శ్వశుర్యః-।।పు।। ఇది ఆలితోడఁబుట్టినవానికిని, మగనితోడఁబుట్టినవానికిని బేరు.

आदित्यौ रविगीर्वाणौ रोहित्यौ व्रीहिसागरौ ।

ఆదిత్యః-।।పు।। ఇది సూర్యునికిని, దేవతలకునుబేరు.

రోహిత్యః-।।పు।। ఇది ధాన్యమునకును, సముద్రమునకును బేరు.

स्यादाम्नायस्संप्रदाये कुलेऽध्ययनवेदयोः ।।३२३।।

ఆమ్నాయః-॥పు॥ ఇది సంప్రదాయమునకును, కులమునకును, చదువునకును, వేదమునకును బేరు.

ऊर्णायुरूर्णाभेदेऽपि मेषे तल्लोमकम्बले ।

ఊర్ణాయుః-॥పు॥ ఇది తంతుభేదమునకును, గొఱ్ఱెకును, ఆ గొఱ్ఱె రోమములకంబళికిని బేరు.

चरयुर्वारिदे वाते भ्रातृव्यो भ्रातृजे रिपौ ॥३२४॥

చరయుః-॥పు॥ ఇది మేఘమునకును, వాయువునకును పేరు.

భ్రాతృవ్యః-॥పు॥ ఇది తోడఁబుట్టినవాని కొడుకునకును, శత్రువునకునుపేరు.

समयः कालसिद्धान्तप्रतिज्ञाशपथेषु च ।
सङ्केताचारयोश्चाथ स्वाध्यायो जपवेदयोः ॥३२५॥

సమయః-॥పు॥ ఇది కాలమునకును, సిద్ధాంతమునకును, ప్రతిజ్ఞకును, ఆనపెట్టుటకును, సంకేతమునకును, ఆచారమునకును పేరు.

స్వాధ్యాయః-॥పు॥ ఇది జపమునకును, వేదమునకును పేరు.

विशल्या फलिनीदन्तीगुडूचीलाङ्गलीषु च ।

విశల్యా-॥సీ॥ ఇది వెన్న వెదురుకూరకును, దంతిచెట్టునకును, తిప్పతీఁగెకును, నీరుపిప్పలికిని, చకారమువలన పావరచెట్టునకును పేరు.

अभिख्या त्विड्यशो नामस्विन्द्रियं त्वक्षिरेतसोः ॥३२६॥

అభిఖ్యా-॥సీ॥ ఇది కాంతికిని, కీర్తికిని, నామధేయమునకును బేరు.

ఇంద్రియమ్-॥న॥ ఇది నేత్రమునకును, రేతస్సునకును బేరు.

सामर्थ्यं योग्यता शक्त्योर्हृदयं चित्तवक्षसोः ।

సామర్థ్యమ్-॥న॥ ఇది యోగ్యతకును, శక్తికిని బేరు.

హృదయమ్-॥న॥ ఇది చిత్తమునకును, ఱొమ్మునకునుపేరు.

चारुत्वमपि सौरभ्यं नेपथ्यं रङ्गभूरपि ॥३२७॥

సౌరభ్యమ్-॥న॥ ఇది ఒప్పిదమునకును, అపిశబ్దమువలన పరిమళమునకును పేరు. నేపథ్యమ్ - ॥న॥ ఇది నాట్యస్థానమునకును, అపిశబ్దమువలన నలంకరించుటకును పేరు.

पुत्र्यां पुत्रेऽपि चापत्यमौचित्यं सत्ययोग्ययोः ।

అపత్యమ్-॥న॥ ఇది కొమార్తెకును, కొమారునికిని పేరు.

ఔచిత్యమ్-॥న॥ ఇది సత్యమునకును, యోగ్యమునకును పేరు.

स्याद्ब्राह्मण्यं ब्राह्मणानां भावसंहतिकर्मसु ॥३२८॥

బ్రాహ్మణ్యమ్-॥న॥ ఇది బ్రాహ్మణులయొక్క భావమునకును, వారి సమూహమునకును, వారికర్మకును పేరు.

स्याद्धिरण्यं हेम्नि कुप्ये वित्तमानविशेषयोः ।
वराटरेतसोश्चाथ मलयः पर्वतान्तरे ॥३२९॥
पर्वतांशेऽप्यथोद्याने मलयं मलयात्रिवृत् ।

హిరణ్యమ్-॥న॥ ఇది బంగారమునకును, వెండి బంగారములకంటె నితరమైన లోహజాతికిని, ధనమునకును, కొలతభేదమునకును, గవ్వకును, రేతస్సునకును పేరు.

మలయః- ఇది పర్వత విశేషమునకును, పర్వతమునందొక భాగమునకు పేరైనపుడు ॥పు॥ ఉద్యానమునకు పేరైనపుడు ॥న॥ తెల్లతెగడకుఁ బేరైనపుడు॥సీ॥

सैन्धवे तालपर्ण्यां च शैलेयं भ्रमरे पुमान् ॥३३०॥

శైలేయమ్- ఇది లవణభేదమునకును మురయను గ్రంథ్యద్రవ్యమునకును పేరగునపుడు ॥న॥ తుమ్మెదకు పేరయినపుడు ॥పు॥

विजया पार्वती तिथ्योर्विजयो जयपार्थयोः ।

విజయా - ఇది పార్వతికిని, తిథిభేదమునకును పేరయినపుడు ॥సీ॥ జయమునకును, అర్జునునకును బేరయినపుడు ॥పు॥

अभयं नलदे स्त्रीतु वध्यायां निर्भये त्रिषु ॥३३१॥

అభయమ్ - ఇది వట్టివేళ్లకును పేరయినపుడు ॥న॥ కరకచెట్టునకు బేరైనపుడు ॥పీ॥ భయములేనిదానికి పేరగునపుడు ॥త్రి॥

कशेरुहेम्नोर्गाङ्गेयं गाङ्गेयो गुहभीष्मयोः ।

గాంగేయమ్ - ఇది తామరకలువ మొదలైనవాని దుంపలకును, బంగారమునకును పేరైనపుడు ॥న॥ కుమారస్వామికిని, భీష్మాచార్యులకును పేరైనపుడు ॥పు॥

अस्त्री कषायो निर्यासे सौरभे रसनागयोः ॥३३२॥
क्वाथे विलेपने चापि द्रव्ये स्यादेष वाच्यवत् ।

కషాయః-॥పు॥ ఇది బంకకును, పరిమళించుదానికిని, వగరునకును, సీసమునకును, కషాయమునకును, మైపూఁతకును పేరు. ద్రవ్యవిశేషమునకును పేరగునపుడు విశేష్యలింగము.

द्वितीया सहधर्मिण्यां द्वितीयं पूरणे त्रिषु ॥३३३॥

ద్వితీయా - ఇది భార్యకు పేరైనపుడు ॥సీ॥ రెండవదియనునర్థమున ॥త్రి॥

त्रिष्वहार्यस्स्थिरे नाऽद्रौ नादेयी जलवेतसे ।
तर्कार्यां भूमिजम्ब्वाञ्च जपायां नागरङ्गके ॥३३४॥
नादेयं सिन्धुलवणे त्रिषु त्वेष नदीभवे ।

ఆహార్యః- ఇది స్థిరమైనదానికి పేరైనపుడు ॥త్రి॥ పర్వతమునకు బేరైనపుడు ॥పు॥ నాదేయీ - ఇది నీరు ప్రబ్బలికిని, తక్కిలిచెట్టునకును, సారదపుచెట్టునకును, పేరైనపుడు ॥సీ॥ ఇందుప్పునకుఁబేరైనపుడు ॥న॥ నదియందుఁబుట్టినదానికిఁ బేరయినపుడు ॥త్రి॥

आतिथ्यमातिथेयार्थे न द्वयोरतिथौ पुमान् ॥३३५॥

ఆతిథ్యమ్ - ఇది అతిథులకు కొఱకైనయన్నాదులకు పేరయినపుడు ॥న॥ అతిథికి పేరైనపుడు ॥పు॥

इन्द्रिये विषय क्लीबं त्रिलिङ्गो विषयान्विते ।
पुमान् राज्ञिस्मरे चाथ पानीयं क्लीबमम्बुनि ।।३३६।।
पेये त्रिषु विहायस्तु व्योम्न्य स्त्री विहगे पुमान् ।

విషయ - ఇది చక్షురాదులకు పేరైనపుడు ॥న॥ విషయములతోఁగూడిన వానికి పేరైనపుడు ॥త్రి॥ రాజునకును, మన్మథునికిని పేరగునపుడు ॥పు॥

పానీయమ్ - ఇది ఉదకమునకు పేరైనపుడు ॥ప్న॥ పానముచేయఁదగిన దానికిని పేరయినపుడు ॥త్రి॥

విహాయః-॥స్॥ ఇది ఆకాశమునకు పేరైనపుడు ॥ప్న॥ పక్షిసామాన్యమునకు పేరైనపుడు ॥పు॥

वेश्या दास्योर्भुजिष्या स्त्री प्रेष्यस्वच्छन्दयोस्त्रिषु ।।३३७।।

భుజిష్యా - ఇది వేశ్యకును బానిసెకును పేరైనపుడు ॥సీ॥ కింకరునికిని, స్వతంత్రునికిని పేరైనపుడు ॥త్రి॥

तपस्या व्रतचर्यायास्तपस्यः फाल्गुने पुमान् ।

తపస్యా - ఇది వ్రతానుష్ఠానమునకు పేరగునపుడు ॥సీ॥ ఫాల్గున మాసమునకుఁ బేరగునపుడు ॥పు॥

क्षेत्रियं गरले पारदारिके क्षेत्रजे तृणे ।।३३८।।
चिकित्सार्हान्यदेहे च स्यादसाध्यगदेऽपि च ।

క్షైత్రియమ్ - ఇది విషయమునకును, పరస్త్రీగర్భమునఁబుట్టిన శిశువునకును, వరిమడిలోఁబుట్టిన తృణమునకును, వైద్యము చేయఁదగిన యన్యదేహమునకును, మాన్పనశక్యమైన రోగమునకును బేరు.

प्रसव्यं सव्य आयत्ते प्रतिकूलानुकूलयोः ।।३३९।।

ప్రసవ్యమ్ - ॥న॥ ఇది ప్రదక్షిణమునకును, అధీనమైనదానికిని, ప్రతికూలమునకును, అనుకూలమునకును పేరు.

वदान्यौ वाग्विदातारौ जघन्याव्यन्त्यगर्हितौ ।

వదాన్యః-॥పు॥ ఇది వక్తకును, దాతకును పేరు.

జఘన్యః-॥పు॥ ఇది కనిష్ఠునికిని, నిందింపఁబడినదానికిని నామము.

कनीयाननुजेऽत्यल्पे वरीयान् त्सत्तमेत्युरौ ॥३४०॥

కనీయాన్-॥న॥ ఇది తమ్మునికిని, మిక్కిలి యల్పమైనదానికిని నామము.

వరీయాన్-॥పు॥ ఇది శ్రేష్ఠునకును, మిక్కిలి పరువైనదానికిని నామము.

साधीयांच्छोभनेऽत्यर्थसाधा वसुमतेऽपि च ।

సాధీయాన్ - ॥పు॥ శ్రేష్ఠునికిని, మిక్కిలిసాధువునకును, అంగీకరింపఁ బడినవానికిని నామము.

प्रतीक्ष्यौ प्रतिपाल्याद्यौ त्रिष्वेते क्षेत्रियादयः ॥३४१॥

ప్రతీక్ష్యః-॥పు॥ ఇది ఎదురుచూడఁదగినవానికిని, మొదటిదానికిని నామము.

క్షేత్రియాదయః = క్షేత్రియశబ్దము మొదలైన, ఏతే = ఈ యెనిమిది శబ్దములును, త్రిషు = మూఁడులింగములయందును వర్తించును.

इति यान्ताः ॥ యాంతపదవర్గము ముగిసెను.

किरातशम्भूशबरौ भास्करौ सूर्यपावकौ ।

శబరః ॥పు॥ ఇది కిరాతునికిని, శివునకును నామము.

భాస్కరః ॥పు॥ సూర్యునికిని, అగ్నికిని నామము.

द्वापरौ युगसन्देहौ कुञ्जरौ करिकुन्तलौ ॥३४२॥

ద్వాపరః ॥పు॥ ఇది యుగభేదమునకును, సంశయమునకును నామము.

కుంజరః ॥పు॥ ఇది ఏనుఁగునకును, వెండ్రుకలకును నామము.

दासीसुतोष्ट्रौ दासेरौ विष्किरौ शिखिकुक्कुटौ ।

దాసేరః ॥పు॥ ఇది దాసీపుత్రునికిని, ఒంటెకును నామము.

విష్కిరః ॥పు॥ ఇది నెమలికిని, కోడికిని నామము.

रसेभभूषे शृङ्गारावङ्गारौ भूसुतोल्मुकौ ॥३४३॥

శృంగారః ॥పు॥ ఇది రసభేదమునకును, గజాలంకారమునకును నామము.

అంగారః ॥పు॥ ఇది అంగారకునికి, కొఱవికిని నామము.

प्रकारौ भेदसादृश्ये विकारौ रोगिविक्रिये ।

ప్రకారః ॥పు॥ ఇది భేదమునకును, సాదృశ్యమునకును బేరు.

వికారః ॥పు॥ ఇది రోగమునకును, మనోవికారమునకును బేరు.

कुम्भीरौ चोरभुजगौ कुटीरौ कर्कटालयौ ॥३४४॥

కుంభీరః ॥పు॥ ఇది దొంగకును, సర్పమునకును నామము.

కుటీరః ॥పు॥ ఇది ఎండ్రకాయకును, గుడిసెకును నామము.

दैत्यारी देवगोविन्दौ तित्तिरी मुनिपक्षिणौ ।

దైత్యారిః ॥పు॥ ఇది దేవతలకును, విష్ణువునకును నామము.

తిత్తిరిః ॥పు॥ తిత్తిరియను మునికిని, తీతువు పక్షికిని నామము.

शाङ्करी स्कन्दहेरम्बौ सहुरी वृषभास्करौ ॥२४५॥

శాంకరిః ॥పు॥ ఇది కుమారస్వామికిని, విఘ్నేశ్వరునికిని, మరియు నుమకును నామము.

సహురిః ॥పు॥ ఎద్దునకును, సూర్యునికిని నామము.

हिमारी वह्नितपनौ जसुरी पविपावकौ ।

హిమారిః ॥పు॥ ఇది అగ్నికిని, సూర్యునికిని నామము.

జసురిః ॥పు॥ ఇది వజ్రాయుధమునకును, అగ్నికిని నామము.

धान्योत्क्षेपतिरस्कारौ निकारावथ कूर्परः ॥३४६॥
कपोणिजान्योराकारस्त्वाकृतौ गात्रवैकृतौ ।

నికారః ॥పు॥ ఇది ధాన్యము తూర్పుపట్టుటకును, తిరస్కారమునకును నామము.

కూర్పరః ॥పు॥ ఇది మోఁచేతిమొనకును, కాలిపిక్కకును నామము.

ఆకారః ॥పు॥ ఇది స్వరూపమునకును, శరీరవికారమునకును నామము.

मिहिरौ वायुचन्द्रार्काः केसरी हरिसिंहयोः ॥३ ४ ७॥

మిహిరః ॥పు॥ ఇది వాయువునకును, చంద్రునికిని, సూర్యునికిని నామము.

కేసరీ ॥న్॥-॥పు॥ ఇది విష్ణువునకును, సింహమునకును నామము.

प्रस्तरामण्यश्मकुथा संस्तरोऽध्वरशय्ययोः ।

ప్రస్తరః ॥పు॥ ఇది మణికిని, శిలకును, ఏనుఁగుమీఁదఁబఱచెడు రత్నకంబళికిని నామము.

సంస్తరః ॥పు॥ ఇది యాగమునకును, పాన్పునకును బేరు.

आकरास्स्थानखन्योघाः प्रदरा भङ्गरुक्छराः ॥३ ४ ८॥

ఆకరః ॥పు॥ ఇది స్థానమునకును, లోహరత్నాదులు పుట్టుగనికిని, కూటమికిని నామము.

ప్రదరః ॥పు॥ ఇది విఱుగుటకును, స్త్రీరక్తస్రావవ్యాధికిని, బాణమునకును, నామము.

प्रकरः कीर्णपुष्पादौ संहतौ मकरस्त्विह ।
निधौ यादसि राशौ च चङ्कुरस्तु द्रुमे रथे ॥३ ४ ९॥

ప్రకరః ॥పు॥ ఇది వెదజల్లిన పుష్పాదులకును, సమూహమునకును నామము.

మకరః ॥పు॥ ఇది నిధిభేదమునకును, మొసలికిని, రాశిభేదమునకును నామము.

చంకురః -॥పు॥ ఇది వృక్ష విశేషమునకును, రథమునకును బేరు.

किंशारुस्सस्यशूके स्यात्सायके कङ्कपक्षिणि ।

కింశారుః-॥పు॥ ఇది వరిముంటికిని, బాణమునకును, పెద్ద గ్రద్దకును నామము.

विष्टरः कुशमुष्टौ स्यात्पीठाद्यासनवृक्षयोः ।।३५०।।

విష్టరః - ॥పు॥ ఇది దర్భపిడికిని, పీఁట మొదలైన యాసనములకును, వృక్షమునకును నామము.

खपुरो लशुने पूगवृक्षे निर्वासपूगयोः ।

ఖపురః-॥పు॥ ఇది వెల్లుల్లికిని, పోఁకచెట్టునకును, బంకకును, పోఁకకును నామము.

कपोले च कटाहे च भैक्षपात्रे च कर्परः ।।३५१।।

కర్పరః-॥పు॥ ఇది చెక్కిలికిని, తొట్టికిని, భిక్షాపాత్రకును నామము.

मन्दारः पारिभद्रेऽर्कपर्णे कल्पमहीरुहे ।

మందారః-॥పు॥ ఇది పారిజాతపుచెట్టునకును, జిల్లేడుచెట్టునకును, కల్పవృక్షమునకును నామము.

गान्धारस्तु स्वरे रागे देशसिन्दूरयोरथ ।।३५२।।
कुलालदण्डे मुकुरो दर्पणादर्शयोरपि ।

గాంధారః-॥పు॥ ఇది స్వరభేదమునకును, రాగవిశేషమునకును, దేశభేదమునకును, సిందూరమునకును నామము.

ముకురః-॥పు॥ ఇది కుమ్మరసానం ద్రిప్పుదండమునకును, మణిదర్పణమునకును, అద్దమునకును నామము.

आधार आलवालाम्बुबन्धेऽधिकरणेऽपि च ।।३५३।।

ఆధారః-॥పు॥ ఇది పాదులయందు కట్టకట్టి నీళ్లనిలుపఁగల ప్రదేశమునకును, ఒక వస్తువునుంచెడు స్థలము మొదలైనయాధారములకును పేరు.

स्यादासारो मित्रबले वेगवृष्टिप्रसारयोः ।

ఆసారః-॥పు॥ ఇది స్నేహితబలమునకును, వేగమునకును, వర్షధారాపతనమునకును పేరు.

केदारश्शङ्करक्षेत्रे शैलभेदालवालयोः ।।३५४।।

కేదారః-।।పు।। ఇది శివక్షేత్రమునకును, పర్వత విశేషమునకును, మడికాలుకును పేరు.

मयूरो बर्हिचूडायामपामार्गे शिखावले ।

మయూరః-।।పు।। ఇది నెమలి శిరస్సునకును, ఉత్తరేణిచెట్టునకును, నెమలికిని పేరు.

नरेन्द्रो विषवैद्येऽपि महेन्द्रः पतिशक्रयोः ।।३५५।।

నరేంద్రః-।।పు।। ఇది విషవైద్యునికిని, అపిశబ్దమువలన భూపతికిని పేరు.

మహేంద్రః-।।పు।। ఇది ప్రభువునకును, ఇంద్రునికిని పేరు.

आशिरः क्षीरविकृतौ भोजने पावके रवौ ।

ఆశిరః-।।పు।। ఇది క్షీరవికారమునకును, భోజనమునకును, అగ్నికిని, సూర్యునికిని పేరు.

विकिरो वालुकायां च विहारस्सुगतालये ।।३५६।।
क्रीडायां चाथ संस्कारस्सङ्कल्पप्रतियत्नयोः

వికిరః-।।పు।। ఇది ఇసుకకును, చకారమువలన చల్లుటకును పేరు.

విహారః-।।పు।। ఇది బౌద్ధాలయమునకును, క్రీడకును పేరు.

సంస్కారః-।।పు।। ఇది సంకల్పమునకును, స్వభావముగనున్న వస్తువులో గుణోత్కర్షము కలుగఁజేయుటకును పేరు.

शर्करा तु गुडे रोगभेदे शर्करिलस्थले ।।३५७।।
शिलाभेदे सितायां च शकलाल्पकपालयोः ।

శర్కరా -।।సీ।। ఇది బెల్లమునకును, రోగవిశేషమునకును, మొరముగల భూమికిని, పాషాణభేదమునకును, చక్కెరకును, తునుకకును, చిల్లపెంకునకును పేరు.

गायत्री खदिरश्छन्दः कृपाण्यामपि कर्तरी ।।३५८।।

గాయత్రీ-॥సీ॥ ఇది చంద్రచెట్టునకును, ఛందోభేదమునకును పేరు.

కర్తరీ-॥సీ॥ ఇది పెద్దకత్తికిని, అపిశబ్దమువలన కత్తెరకు పేరు.

सा सैरन्ध्री याऽन्यगृहे स्वायत्ता शिल्पकारिणी ।
वर्णसङ्करजाया च काञ्च्यां छन्दसि शक्वरी ॥३५९॥

సైరంధ్రీ-॥సీ॥ ఇది ఏ స్త్రీ యన్యుల గృహమునందు వసించుచు స్వతంత్రురాలై స్త్రీల నలంకరించుచున్నదో యా స్త్రీకిని, బసివిగానున్న స్త్రీకిని పేరు.

శక్వరీ -॥సీ॥ ఇది మొలనూలికిని, ఛందోభేదమునకును పేరు.

छत्रप्रान्तालम्बि वस्त्रे केशे वाद्ये च झल्लिरी ।

ఝల్లిరీ -॥సీ॥ ఇది గొడుగుచుట్టు వ్రేలవేసిన వస్త్రవిశేషమునకును, వెండ్రుకలకును, వాద్యవిశేషమునకును పేరు.

उर्वरा सर्वसस्याढ्यभूमौ भूमात्रकेऽपिच ॥३६०॥

ఉర్వరా-॥సీ॥ ఇది సకలమైన పైర్లతోఁగూడిన భూమికిని, భూమాత్రమునకును పేరు.

शैलवृक्षाग्रयोः कोट्यां कक्ष्यायां शिखरं मतम् ।

శిఖరమ్-॥న॥ ఇది పర్వతముయొక్క తుదకును, వృక్షాగ్రమునకును, అంచునకును, మేడలతొట్టికట్టుటకును పేరు.

कुहरं गह्वरे छिद्रे मन्दिरं नगरे गृहे ॥३६१॥

కుహరమ్-॥న॥ ఇది గుహకును, రంధ్రమునకును పేరు.

మందిరమ్-॥న॥ ఇది పత్తనమునకును, గృహమునకును పేరు.

ध्वान्तेऽक्षिरोगे तिमिरमम्बरं व्योम्नि वाससि ।

తిమిరమ్-॥న॥ ఇది గాఢాంధకారమునకును, నేత్రరోగమునకును పేరు.

అంబరమ్-॥న॥ ఇది ఆకాశమునకును, వస్త్రమునకును పేరు.

औशीरश्चामरे दण्डे कटित्रं कटिवाससि ॥३६२॥
मेखलायां गुहारम्भगहनेषु तु गह्वरम् ।

ఔశీరః–॥పు॥ ఇది చామరమునకును, కఱ్ఱకును పేరు.

కటిత్రమ్–॥న॥ ఇది మొలయందలి వస్త్రములకును, మొలనూలికిని పేరు.

గహ్వరమ్ – ॥న॥ ఇది గుహకును, కపటమునకును, చొరఁగూడనిదానికిని పేరు.

कटीरं कन्दरे कट्यां विषयेऽङ्गेऽङ्गणेऽजिरम् ॥३६३॥

కటీరమ్–॥న॥ ఇది గుహకును, పిఱుఁదులకును పేరు.

అజిరమ్ – ॥న॥ ఇది శబ్దాది విషయములకును, శరీరమునకును, ముంగిలికిని పేరు.

पुष्करमम्बुनि खे भे युधि वाद्यमुखे मदेऽपि धारायाम् ।
द्वीपे भेषजभेदे सारसतीर्थाहिकरिकराग्रेषु ॥३६४॥

పుష్కరమ్ – ॥న॥ ఇది ఉదకమునకును, ఆకాశమునకును నక్షత్రమునకును, యుద్ధమునకును, మద్దెల మొదలైన వాద్యముల ముఖమునకును, మదమునకును, కత్తివాదరకును, ద్వీపభేదమునకును, ఔషధవిశేషమునకును, కమలమునకును, తీర్థ విశేషమునకును, సర్పమునకును, ఏనుఁగుతొండముయొక్క కొనకును పేరు.

दधिकलशगोमयाम्बुषु कुशताम्रब्रह्मसूत्रमन्त्रेषु ।
हेम्न्यर्थे च पवित्रं त्रिषु पूते पुंसि शम्भुपावकयोः ॥३६५॥
कर्बुरं हेम्न्यघे तोये दैत्ये ना शबले त्रिषु ।

పవిత్రమ్ – ఇది పెరుగు కడవకును, గోమయమునకును, ఉదకమునకును, దర్భకును, రాగికిని, బ్రహ్మసూత్రమునకును, మంత్రమునకును, బంగారమునకును, ధనమునకును, పేరగునపుడు ॥న॥ పరిశుద్ధమైనదానికి పేరగునపుడు ॥త్రి॥ శివునికిని, అగ్నికిని పేరగునపుడు ॥పు॥

जर्झरो नापिते शक्रध्वजेऽकीर्णे तु वाच्यवत् ।।३६६।।

జర్ఝరః – ఇది మంగలవానికిని, ఇంద్రధ్వజమునకు పేరగునపుడు ।।పు।। ఒకటితోనొకటి కలియనిదానికి పేరగునపుడు ।।విశేష్యలింగము।।

दर्दुरो नाविभेके च त्रिष्वीषद्भुग्नवस्तुनि ।

దర్దురః – ఇది తెప్పకును, కప్పకును పేరగునపుడు ।।పు।। ఇంచుక వంగినదానికి పేరగునపుడు ।।త్రి।।

कञ्जरं कनके क्लीबं पीते त्रिषु हये पुमान् ।।३६७।।

కంజరమ్ – ఇది బంగారమునకు పేరగునపుడు ।।న।। పచ్చనిదానికి పేరగునపుడు ।।త్రి।। గుఱ్ఱమునకు పేరగునపుడు ।।పు।।

ग्रीवायां कन्धरा मेघे पुमान् देवेऽपि निर्जराः ।

కంధరా – ఇది కంఠమునకు పేరగునపుడు ।।స్త్రీ।। మేఘమునకు పేరగునపుడు ।।పు।।

నిర్జరః– ఇది దేవతలకు పేరగునపుడు ।।పు।। అపిశబ్దమువలన ముసలితనము లేనివారికి పేరగునపుడు ।।త్రి।।

शार्वरं तमसि क्लीबं हिंस्रे त्रिष्वेष ना विधौ ।।३६८।।

శార్వరమ్ – ఇది చీఁకటికి పేరగునపుడు ।।న।। ఘాతుకునికి పేరగునపుడు ।।త్రి।। చంద్రునికి పేరగునపుడు ।।పు।।

निशीथिन्यां हरिद्रायां सन्ध्यायां चाऽपि शर्वरी ।

శర్వరీ – ఇది రాత్రికిని, పసుపునకును, సంధ్యాకాలమునకును పేరు.

स्थण्डिलाङ्गणयोः क्लीबं चत्वरं ना चतुष्पथे ।।३६९।।

చత్వరమ్ – ఇది అగ్నిహోత్రము నుంచుటకొఱకు సంస్కారము చేయఁబడిన స్థలమునకును, ముంగిలికిని పేరగునపుడు ।।న।। నాలుగు తెరువులుగూడిన ప్రదేశమునకు పేరగునపుడు ।।పు।।

क्रियाकारप्रतिज्ञापद्युद्धार्थे पुंसि सङ्गरः ।
क्लीबे शमीफले पान्थस्त्वित्वरः कुलटेत्वरी ।।३७०।।

సంగరః - ఇది క్రియానిశ్చయమునకును, ప్రతిజ్ఞకును, ఆపదకును, యుద్ధమునకు పేరగునపుడు ।।పు।। జమ్మిపండునకు పేరగునపుడు ।।న।।

ఇత్వరః- ఇది మార్గమునడుచువానికి పేరగునపుడు ।।పు।। రంకులాడికి పేరగునపుడు - ఇత్వరీ ।।స్త్రీ।।

शाक्वरो ना वृषे क्लीबं छन्दोभेदेऽथ नागरम् ।
मुस्ताशुण्ठ्योस्त्रिषु त्वेष विदग्धे नगरोद्भवे ।।३७१।।

శాక్వరః - ఇది వృషభమునకు పేరగునపుడు ।।పు।। ఛందస్సునకు పేరగునపుడు ।।న।।

నాగరమ్ - ఇది భద్రముస్తలకును, శొంఠికిని పేరగునపుడు ।।న।। చాతుర్యవంతునికిని, పట్టణమునఁ బుట్టినదానికిని పేరగునపుడు ।।త్రి।।

प्रभौ त्रिष्वीश्वरश्शम्भौ ना गौर्यामीश्वरेश्वरी ।

ఈశ్వరః - ఇది నిగ్రహానుగ్రహ సమర్థులకును, మరియు ప్రభువునకును పేరగునపుడు ।।త్రి।। శివునికి పేరగునపుడు ।।పు।।

ఈశ్వరా- ఈశ్వరీ ।।స్త్రీ।। ఈ రెండును గౌరికి పేర్లు.

कान्तारोऽस्त्री वनेदुर्गवर्मन्यक्षान्तरे तु ना ।।३७२।।

కాంతారః - ఇది అడవికిని, చొరగూడని మార్గమునకును పేరగునపుడు ।।ప్న।। బండికంటినడుమునకు పేరగునపుడు ।।పు।।

कुमारोमासुते स्कन्दे युवराजेऽश्ववाचके ।
बाले वरणवृक्षे च ना द्वीपे तु नपुंसकम् ।।३७३।।
कुमारी तु सहा गौरी कन्यका नवमालिका ।

కుమారః - ఇది మన్మథునికిని, కుమారస్వామికిని, యువరాజునకును,

గుల్మమునకును, బాలునికిని, ఉలిమిరిచెట్టునకును పేరగునపుడు ॥పు॥ కుమార ద్వీపమునకు పేరగునపుడు ॥న॥

ओष्ठे पुंस्यधरोऽधस्ताद्धीने च त्रिष्वथामरा ॥३७४॥
स्थूणागुडूचीन्द्रपुरीदूर्वासु स्त्री सुरे पुमान् ।

అధరః – ఇది పెదవికి పేరగునపుడు ॥పు॥ దిగువనున్న వస్తువునకును, హీనునికిని పేరగునపుడు ॥త్రి॥

అమరా – ఇది స్తంభమునకును, తిప్పతీఁగెకును, ఇంద్రుని పురమునకును గరికెకును బేరగునపుడు ॥సీ॥ దేవతలకు పేరగునపుడు ॥పు॥

अन्तरः परिधानीयस्वीयबाह्येषु वाच्यवत् ॥३७५॥
अन्तरात्मनि पुंस्येष विनार्थेऽव्ययमन्तरा ।
अन्तरं विवरान्तर्धि भेदेष्ववधिमध्ययोः ॥३७६॥
अवकाशावसरयोस्तादर्थ्यान्यार्थयोरपि ।

అంతరః – ఇది కట్టుకోకకును, తనసంబంధమైన దానికిని, వెలుపలికిని పేరగునపుడు విశేష్యలింగము. పరమాత్మకు పేరగునపుడు ॥పు॥ అది వెలిగానను వినార్థమునందు అంతరా అని యవ్యయము, రంధ్రమునకును, మఱుగవుటకును, విశేషమునకును, మర్యాదకును, మధ్యప్రదేశమునకును, ఎడమునకును, అవసరమునకును, దానికొఱకనునర్థమునకును, మఱియొకటి యనునర్థమునకును పేరగునపుడు ॥న॥

प्रतिवाच्युत्तरं नातु विराटतनये त्रिषु ॥३७७॥
कालोदीच्युत्तमोर्ध्वेषु ताराभेदे दिशि स्त्रियाम् ।

ఉత్తరమ్ – ఇది ప్రత్యుత్తరమునకు పేరగునపుడు ॥న॥ విరాటుని పుత్రునికిని పేరగునపుడు ॥పు॥ కాలవిశేషమునకును, ఉత్తరదేశము మొదలైనదానికిని, శ్రేష్ఠునికిని, మీఁదనున్న దానికిని పేరగునపుడు ॥త్రి॥ నక్షత్రమునకును, ఉత్తర దిక్కునకును పేరగునపుడు ॥సీ॥

अक्षरं प्रणवे धर्मे प्रकृतौ तपसि क्रतौ ॥३७८॥
वर्णे मोक्षे च ना त्वेष शिवविष्णुविरिञ्चिषु ।

అక్షరమ్ - ఇది ఓంకారమునకును, ప్రకృతికిని, తపస్సునకును, యాగమునకును, అకారాదివర్ణములకును, మోక్షమునకును పేరగునపుడు ॥న॥ శివునికిని, విష్ణువునకును, బ్రహ్మకును పేరగునపుడు ॥పు॥

मृगदानवबौद्धेषु शम्बरश्शम्बरी वृषा ॥३७९॥
क्लीबे व्रताम्बुवित्तेषु सुषिरस्त्वनले पुमान् ।

శంబరమ్ - ఇది మృగవిశేషమునకును, రాక్షసునికిని, బౌద్ధునికిని పేరగునపుడు ॥పు॥ ఎలికచెవికూరకు పేరగునపుడు, శంబరీ ॥సీ॥ వ్రత విశేషమునకును, ఉదకమునకును, ధనమునకును పేరగునపుడు ॥న॥

त्रिषु रन्ध्रान्विते क्लीबे छिद्रवंशादिवाद्ययोः ॥३८०॥

సుషిరః – ఇది అగ్నికి పేరగునపుడు ॥పు॥ రంధ్రముగలదానికి పేరగునపుడు ॥త్రి॥ రంధ్రమునకును, పిల్లనగ్రోవి మొదలైనవాద్యములకును పేరగునపుడు ॥న॥

क्लीबं लोहे पुमान् सोमे कवाटार्थेऽररं न ना ।

అరరమ్ – ఇది లోహమునకు పేరగునపుడు ॥న॥ చంద్రునికి పేరగునపుడు ॥పు॥ తలుపునకు పేరగునపుడు ॥పు్న॥

करीरो ना घटे वृक्षे न स्त्रियां वैणवाङ्कुरे ॥३८१॥

కరీరః – ఇది ఘటమునకును, వెణుతురుచెట్టునకును పేరగునపుడు ॥పు॥ వెదురు మొలకకు పేరగునపుడు ॥పు్న॥

मत्सरोऽन्योदयद्वेषे तद्वत्कृपणयोस्त्रिषु ।

మత్సరః – ఇది పరుల సంపదయందలి ద్వేషమునకు పేరగునపుడు ॥పు॥ అద్వేషముగల వానికిని, ఇంచుక లాభమునకై సకలావమానములను సహించు వానికిని బేరగునపుడు ॥త్రి॥

असृक्कुङ्कुमयोः क्लीबं रुधिरं भूसुते पुमान् ॥३८२॥

రుధిరమ్ - ఇది నెత్తురునకును, కుంకుమకును బేరగునపుడు ॥న॥ అంగారకునికిఁ బేరగునపుడు ॥పు॥

मधुरो ना रसे तद्वत्सुन्दरस्वादुषु त्रिषु ।
मधुरा शतपुष्पा च शिशिर श्शीतले त्रिषु ॥३८३॥
ऋतौ ना जठरं क्लीब मुदरे कठिने त्रिषु ।

మధురః - ఇది రసభేదమునకుఁ బేరగునపుడు ॥పు॥ మధుర రసముగల దానికిని, ఒప్పిదమైన దానికిని, రుచిగలదానికిని బేరగునపుడు ॥త్రి॥ అడవిసదాపకును, చకారమువలన మధురాపురమునకును బేరగునపుడు ॥సీ॥

శిశిరః - ఇది చల్లదానికిఁ బేరగునపుడు ॥త్రి॥ ఋతు విశేషమునకుఁ బేరగునపుడు ॥పు॥

జఠరమ్ - ఇది ఉదరమునకుఁ బేరగునపుడు ॥న॥ కఠినమైనదానికిఁ బేరగునపుడు ॥త్రి॥

धूसरो वर्णखरयोरीषत्पाण्डौ तु वाच्यवत् ॥३८४॥

ధూసరః - ఇది వర్ణవిశేషమునకును, గాడిదెకును బేరైనపుడు ॥పు॥ కొంచెము తెల్పుగలదానికిన బేరైనపుడు విశేష్యలింగము.

सिंहाश्वयोश्च केशेषु किञ्जल्के केसरोऽस्त्रियाम् ।
नागकेसरपुन्नागवकुलेषु पुमानयम् ॥३८५॥

కేసరః - ఇది సింహము, గుఱ్ఱము వీనియొక్క మెడవెండ్రుకలకును, ఆకరుపువ్వులకును బేరైనపుడు ॥ప్ను॥ నాగకేశరమునకును, సురపొన్నకును, అశోక వృక్షమునకును బేరగునపుడు ॥పు॥

सामुद्रं लवणादौ त्रिष्वयं क्लीबेऽङ्गलक्षणे ।

సాముద్రమ్ - ఇది సముద్రమునఁబుట్టిన యుప్పు మొదలయిన వానికిఁ బేరైనపుడు ॥త్రి॥ అంగలక్షణములకుఁ బేరైనపుడు ॥న॥

ध्वान्तरात्रौ च रात्रौ च तमिस्रातिमिरे न ना ।।३८६।।

తమిస్రా – ఇది చీఁకటిగల రాత్రికిని, సామాన్యరాత్రికిని బేరైనపుడు ॥సీ॥ చీకటికిఁ బేరగునపుడు ॥పు॥

चिकुरोऽहौ गेहबभ्रौ केशे त्रिषु तु चञ्चले ।

చికురః – ఇది సర్పమునకును, బల్లికిని, తలవెండ్రుకలకును బేరైనపుడు ॥పు॥ చంచలమైనదానికిఁ బేరైనపుడు ॥త్రి॥

हिमशीकरयोः पुंसि तुषारश्शीतले त्रिषु ।।३८७।।

తుషారః – ఇది మంచునకును, తుంపరలకును బేరగునపుడు ॥పు॥ చల్లనిదానికినిఁ బేరగునపుడు ॥త్రి॥

चमरो ना मृगे क्लीबं चामरेऽथ त्रिषूत्तरे ।

చమరః – ఇది సవరపు మృగమునకుఁ బేరగునపుడు ॥పు॥ వింజామరకుఁ బేరగునపుడు ॥న॥

అథ = ఈ శబ్దమునకుఁ బిమ్మట, ఉత్తరే = మీఁదజెప్పఁగల శబ్దములన్నియు, అనఁగా నుదారశబ్దము మొదలుకొని యితర శబ్దమువఱకు గల యెనిమిది శబ్దములు, త్రిషు = మూఁడులింగములయందును వర్తించును.

उदारो दक्षिणे ख्याते दानशौण्डे महत्यपि ।।३८८।।

ఉదారః–॥పు॥ ఇది నేర్పరికిని, ప్రసిద్ధికిని, దానశీలునికిని, దొడ్డవానికినిపేరు.

कालेऽप्यशृङ्गोगौश्श्मश्रुरहितो नाच तूबरः ।

తూబరః–॥పు॥ ఇది కాలమున గొమ్ములురాని యెద్దునకును, గడ్డము మీసములు రాని బేడివానికిని బేరు.

धीरैकतानावेकाग्रौ भङ्गुरौ वक्रनश्वरौ ।।३८९।।

ఏకాగ్రః –॥పు॥ ఇది ధీరునికిని, ఏకాగ్రచిత్తునకును బేరు.

భంగురః–॥పు॥ ఇది వక్రమైనదానికిని, నశించు స్వభావముగలదానికినిబేరు.

विधुरौ कष्टविश्लिष्टावज्ञनीचौ तु पामरौ ।

విధురః-౹౹పు౹౹ ఇది కష్టమును బొందినవానికిని, యోగవంతునకును బేరు.

పామరః-౹౹పు౹౹ ఇది మూఢునికిని, నీచునకును బేరు.

चतुरौ दक्षधीमन्तावितरावन्यपामरौ ।।३९०।।

చతురః -౹౹పు౹౹ ఇది సమర్థునికిని, బుద్ధిమంతునకును పేరు.

ఇతరః -౹౹పు౹౹ ఇది అన్యునకును, వివేకహీనునకును పేరు.

इति रेफान्ताः ।। రేఫాంతపదవర్గము ముగిసెను.

* * *

उल्लोलहर्षौ कल्लोलौ देहात्मानौ तु मुद्गलौ ।

కల్లోలః-౹౹పు౹౹ ఇది గొప్పకరుల్లకును, సంతోషమునకును పేరు.

ముద్గలః -౹౹పు౹౹ ఇది దేహమునకును, ఆత్మకును పేరు.

कुन्तलौ देशचिकुरौ सृगालौ दैत्यजम्बुकौ ।।३९१।।

కుంతలః-౹౹పు౹౹ ఇది దేశభేదమునకును, తలవెండ్రుకలకును పేరు.

సృగాలః-౹౹పు౹౹ ఇది దైత్యునికిని, నక్కకును పేరు.

कोकिलावुल्मुकपिकौ जम्बालौ पङ्कशैवलौ ।

కోకిలః-౹౹పు౹౹ ఇది కొఱవికిని, కోకిలపక్షికిని పేరు.

జంబాలః -౹౹పు౹౹ ఇది అడుసునకును, పాఁచికిని పేరు.

सर्पभेदे च दुत्तूरे मातृभ्रातरि मातुलः ।।३९२।।

మాతులః-౹౹పు౹౹ ఇది పొడవైనదేహమును, తోఁకయును గలిగి నాలుగు పాదములతో సంచరించు ముళ్లుపామునకును, ఉమ్మెత్తచెట్టునకును, మేనమామకును, చకారమువలన మాదీఫలపు చెట్టునకును పేరు.

जगलः पिष्टदुग्धे स्यात्कितवेऽपि च मोदके ।

జగలః - ఇది పిండిపాలకును, జూదగానికిని, మోదకమను భక్ష్య విశేషమునకును పేరు.

कुम्भीलस्तस्करे नक्रे पथि च्छायाहरेऽपि सः ।।३९३।।

కుంభీలః- ఇది దొంగకును, మొసలికిని, మార్గమున ఛాయను గ్రహించి మార్గస్థుల హింసించు భూతమునకును పేరు.

काकोलस्तु द्रोणकाके विषभेदकुलालयोः ।

కాకోలః-॥పు॥ ఇది మాలకాకికిని, విషవిశేషమునకును, కుమ్మరవానికిని పేరు.

शार्दूलो दानवे व्याघ्रे श्रेष्ठे तूत्तरतस्स्थितः ।।३९४।।

శార్దూలః -॥పు॥ ఇది రాక్షసునికిని, పెద్దపులికిని, ఉత్తరపదమయినపుడు శ్రేష్ఠునకును పేరు.

वञ्जुलस्तिक्तकाशोक वेतसेष्वथ मेखला ।
काञ्च्यां दाम्न्यद्रिकटके श्रोणिस्थानासिबन्धयोः ।।३९५।।

వంజుళః-॥పు ఇది గుమ్మిచెట్టునకును, అశోకవృక్షమునకును, ప్రబ్బలి చెట్టునకును పేరు.

మేఖలా -॥సీ॥ ఇది మొలనూలికిని, పలుపునకును, కొండనడుమునకును, పిఱుఁదుల ప్రదేశమునకును, కత్తి చిలకటత్రాటికిని పేరు.

शृङ्खलं पुंस्कटीवस्त्रबन्धेऽपि कदली मृगे ।
रम्भायां वैजयन्त्याञ्च महिला भीरुगुन्द्रयोः ।।३९६।।

శృంఖలమ్-॥త్రి॥ ఇది మొగవాని కట్టువస్త్రమును బిగించెడు త్రాడు మొదలయినవానికిని, అపిశబ్దమువలన బంధసాధనములైన గొలుసులు మొదలైనవానికిని పేరు.

కదళీ-॥సీ॥ ఇది బొల్లిచాయ మెడచాఱలుగలిగిన బిలములోనుండు మృగవిశేషమునకును, అరఁటిచెట్టునకును, టెక్కెమునకును పేరు.

మహిళా -॥సీ॥ ఇది భయముగలస్త్రీకిని, ప్రేంకణపు చెట్టునకును బేరు.

वृषल्यृतुमती वन्ध्या शूद्राकन्या मृतप्रजा ।
शकलं वल्कले खण्डे पललं मांसपङ्कयोः ।।३९७।।
तिलचूर्णेथ पटलं बृन्दे छदिषि दृग्रुजे ।

వృషలీ–॥సీ॥ ఇది అంటువీడిన స్త్రీకిని, గొడ్రాలికిని, శూద్రకన్యకును, చచ్చిన బిడ్డలగన్న స్త్రీకిని పేరు.

శకలమ్–॥న॥ నారచీరకును, తునుకకును పేరు.

పలలమ్–॥న॥ ఇది మాంసమునకును, అడుసునకును, నువ్వు పిండికిని పేరు.

పటలమ్ – ఇది సమూహమునకును పేరైనపుడు ॥పు॥ ఇంటి కప్పునకును, నేత్రరోగమునకును పేరైనపుడు ॥న॥

कुवलं बदरे मुक्ताफले कुवलयेऽपि च ।।३९८।।

కువలమ్ – ॥న॥ ఇది రేఁగుఁబండునకును, ముత్యమునకును, కలువకును పేరు.

नाबिलं नाभिखण्डे च वंक्षणे चोत्तमस्त्रियाम् ।

నాబిలమ్ – ఇది కస్తూరిఖండమునకును, గజ్జకును, ఉత్తమ స్త్రీకిని పేరు.

पातालं बाडबाग्नौ च कीलालमसृगम्भसोः ।।३९९।।
फणभागे दुकूलं तु क्षौमे सूक्ष्मांशुके च तत् ।

పాతాళమ్ – ॥న॥ ఇది బడబాగ్నికిని, చకారమువలన నాగలోకమునకును పేరు. కీలాలమ్–॥న॥ ఇది నెత్తురునకును, ఉదకమునకును, పాము పడిగెయొక్క భాగమునకును పేరు.

దుకూలమ్ – ॥న॥ ఇది వెలి పట్టుచీరకును, సన్నపు వలువకును పేరు.

लाङ्गूलं मेहने पुच्छे शमलं शकृदेनसोः ।।४००।।

లాంగూలమ్ – ॥న॥ శిశ్నమునకును, తోఁకకును పేరు.

శమలమ్–॥న॥ ఇది అమేధ్యమునకును, పాపమునకును పేరు.

कमलं छुरिकादीनां हेमाद्यैश्चित्रिताजिने ।
क्लोम्न्यौषधेऽरुणाब्जेऽपि कमला श्री वरस्त्रियोः ॥४०१॥

కమలమ్ - ఇది చురకత్తి మొదలైనవానికిని, బంగారుచిత్తరువుతోఁ జేయఁదగిన తోలుఒరకును, కడుపులోని నీరుతిత్తికిని, ఔషధ విశేషమునకును, ఎఱ్ఱదామరపువ్వునకును పేరగునపుడు ॥న॥ లక్ష్మీదేవికిని, ఉత్తమస్త్రీకిని పేరగునపుడు ॥స్త్రీ॥

कुकूलं शङ्कुसङ्कीर्णश्वभ्रे पुंसि तुषानले ।

కుకూలమ్ - ఇది మేకులునాటిన గుంటకు పేరగునపుడు ॥న॥ కుమ్మునకు పేరగునపుడు ॥పు॥

वात्यायामपि वातूलस्सतु वातासहे त्रिषु ॥४०२॥

వాతూలః- ఇది వాయుసమూహమునకును, అపిశబ్దమువలన వాతూలాగమమునకును, ఉన్మత్తునికిని పేరగునపుడు ॥పు॥ వాయువును సహింపనివానికి పేరగునపుడు ॥త్రి॥

चपलः पारदे कीशे पुमांस्त्रिषु तु चञ्चले ।
दुर्विनीते द्रुते नीचे चपला तटिति स्त्रियाम् ॥४०३॥

చపలః- ఇది పాదరసమునకును, కోఁతికిని పేరగునపుడు ॥పు॥ కదలు స్వభావముగలదానికిని, ఉద్వృత్తునికిని శీఘ్రమైనదానికిని, నీచమైనదానికిని పేరగునపుడు ॥త్రి॥ మెఱుపునకును, లక్ష్మికిని పేరగునపుడు ॥స్త్రీ॥

तरलो हारमध्यस्थमणौ ना चञ्चले त्रिषु ।

తరళః - ఇది హారమధ్యమునందు నాయకమణికి పేరగునపుడు ॥పు॥ చంచలమైనదానికి పేరగునపుడు ॥త్రి॥

पर्याप्तौ सुकृते क्षेमे कुशलं निपुणे त्रिषु ॥४०४॥

కుశలం-ఇది సామర్థ్యమునకును, పుణ్యమునకును, లబ్ధసిద్ధికరణమునకును, పేరగునపుడు ॥న॥ నేర్పరికి పేరగునపుడు ॥త్రి॥

त्रिषु श्रेष्ठे सिते रम्ये धवलो ना गुणे भवेत् ।
धवला गव्यथाश्वत्थे पक्षिभेदेऽपि पिप्पलः ॥४०५॥
क्लीबं वस्त्रे छेदभेदे सलिले पिप्पली कणा ।

ధవళః - ఇది శ్రేష్ఠమైనదానికిని, తెల్లనిదానికిని, ఒప్పిదమైనదానికిని పేరగునపుడు ॥త్రి॥ తెలుపునకు పేరగునపుడు ॥పు॥ తెల్లనిగోవునకు పేరగునపుడు ॥సీ॥

పిప్పలః- ఇది రావిమ్రానికిని, పక్షివిశేషమునకును పేరగునపుడు ॥పు॥ వస్త్రమునకును, ఖండభేదమునకును, ఉదకమునకును పేరగునపుడు ॥న॥ పిప్పలికి పేరగునపుడు ॥సీ॥ పిప్పలీ.

बहुलोऽग्नौ कृष्णपक्षे पुमांस्त्रिष्वसिते बहौ ॥४०६॥
एला भूकृत्तिका गोषु बहुला स्यादथोपला ।
शर्करायां दृषत्पुत्रे स्त्री नस्त्र्यश्मनि ना मणौ ॥४०७॥

బహుళః - ఇది అగ్నికిని, కృష్ణపక్షమునకును పేరగునపుడు ॥పు॥ నల్లనిదానికిని, విస్తారమైనదానికిని పేరగునపుడు ॥త్రి॥ పెద్దయేలకులకును, భూమికిని, కృత్తికా నక్షత్రమునకును, ఆవునకును పేరైనపుడు ॥సీ॥ ఇచ్చట కృత్తికా నక్షత్రమునకు పేరైనపుడు స్త్రీలింగమును, బహువచనమునని యమరసింహుఁడు చెప్పెను.

ఉపలా - ఇది మొరమంటికిని, నూఱుడుఱాతికిని పేరగునపుడు ॥సీ॥ సామాన్యముగా ఱాతికి పేరగునపుడు ॥పు॥ మణికి పేరగునపుడు ॥పు॥

पिङ्गलोऽग्नौ मणौ कीशे चण्डांशोः पारिपार्श्वके ।
त्रिष्वयं कपिले याम्यदिक्करिण्यां तु पिङ्गला ॥४०८॥

పింగళః - ఇది అగ్నికిని, కోఁతికిని, సూర్యునికిని, పార్శ్వముననుండు విఘ్నదేవతకును పేరగునపుడు ॥పు॥ పచ్చవన్నెగలదానికి పేరగునపుడు ॥త్రి॥ దక్షిణదిగ్గజముయొక్క భార్యకు పేరగునపుడు ॥సీ॥

कम्बलोऽहिः क्रिमिस्सास्ना प्रावारः कम्बलं जलम् ।

కంబళః - ఇది సర్పవిశేషమునకును, కంబళిపురుగునకును, గంగడోలునకును, ఉత్తరీయమునకును పేరగునపుడు ॥త్రి॥ ఉదకమునకు పేరగునపుడు ॥న॥

जाङ्गलं निर्जनस्थाने त्रिषु मांसे नपुंसकम् ॥४०९॥

జాంగలమ్ - ఇది జనరహిత స్థలమునకు పేరగునపుడు ॥త్రి॥ మాంసమునకు పేరగునపుడు ॥న॥

कन्दली मृगभेदे स्यात्कन्दलं तु नवाङ्कुरे ।

కందళీ - ॥సీ॥ ఇది దొడ్డకడుపును నల్లనిముందరకాళ్లునుగల మృగ విశేషమునకును పేరు.

కందళమ్-॥న॥ ఇది క్రొత్తమొలకకు పేరు.

कुण्डलं वर्तुलं पाशः कर्णभूषाऽथ कुण्डली ॥४१०॥
भुजङ्गे चित्रकमृगे ना कुण्डलवति त्रिषु ।

కుండలమ్-॥న॥ ఇది వట్రునకును, త్రాటికిని, కర్ణభూషణమునకును పేరు.

కుండలీ-॥న్-పు॥ ఇది సర్పమునకును, పెద్దపులికిని పేరగునపుడు ॥పు॥ కుండలములుగలవానికి పేరగునపుడు ॥త్రి॥

मण्डली ना राज्ञि सूर्ये शक्रेऽहौ श्वबिडालयोः ॥४११॥

మండలీ-॥న్-పు॥ ఇది రాజునకును, సూర్యునికిని, ఇంద్రునికిని, సర్పమునకును, కుక్కకును, పిల్లికిని పేరు.

मण्डलं न द्वयोः कुष्ठेप्युपसूर्यकभेकयोः ।
बिम्बे द्वादशराजौघे निकुरुम्बेऽथ फेनिलः ॥४१२॥
पुमानरिष्टे बदरे क्लीबे फेनवति त्रिषु ।

మండలమ్-॥న॥ ఎఱ్ఱపులుము అను రోగమునకును, పరివేషమునకును, కప్పకును, బింబమునకును, యుద్ధకాలమున రాజునకు ముందు వెనుకలుండు 12 రాజులగుంపునకును, సమూహమునకును పేరు.

ఫేనిలః – ఇది కుంకుడుచెట్టుకు పేరగునపుడు ॥పు॥ రేఁగుపండునకు పేరగునపుడు ॥న॥ నురుఁగుగలదానికి పేరగునపుడు ॥త్రి॥

आशुव्रीहौ पाटलो ना पाटल्यां गवि पाटला ॥४१३॥
क्लीबं तु पाटलीपुष्पे श्वेतरक्ते त्वयं त्रिषु ।

పాటలః – ఇది ఎఱ్ఱనివడ్లకు పేరగునపుడు ॥పు॥ కలిగొట్టుచెట్టునకును, ఎఱ్ఱనియావునకును పేరగునపుడు ॥సీ॥ కలిగొట్టు పుష్పమునకు పేరగునపుడు ॥న॥ తెలుపునెఱుపుగూడిన వర్ణమునకు పేరగునపుడు ॥త్రి॥

शृङ्गारे ना विकसिते स्वच्छे दीप्ते त्रिषूज्ज्वलः ॥४१४॥

ఉజ్జ్వలః – ఇది శృంగారమునకు పేరగునపుడు ॥పు॥ వికసించినదానికిని, స్వచ్ఛమైనదానికిని, ప్రకాశమైనదానికిని పేరగునపుడు ॥త్రి॥

वीणादण्डे प्रवालोऽस्त्री विद्रुमे नवपल्लवे ।

ప్రవాళః ॥పు॥ ఇది వీణాదండమునకును, పవడమునకును, లేఁత చిగురునకును పేరు.

इन्द्रवारुण्युज्जयिन्योर्विशाला पृथुले त्रिषु ॥४१५॥

విశాలా – ఇది పెద్దపాపరతీఁగెకును, ఉజ్జయినీపురమునకును, పేరైనపుడు ॥సీ॥ విశాలమైనదానికి పేరైనపుడు ॥త్రి॥

अचलोऽद्रौ भुव्यचला कपिलाऽऽग्नेय धेनुका ।
शिंशुपा रेणुका गौश्च मुनौ ना पिङ्गले त्रिषु ॥४१६॥

అచలః – ఇది పర్వతమునకు పేరగునపుడు ॥పు॥ భూమికిఁబేరగునపుడు॥సీ॥

కపిలా – ఇది ఆగ్నేయదిక్కుననుండు నాఁడయేనుఁగునకును, కంపుగల యిరుగుడు ప్రూనికిని, తక్కోలమునకును, కపిలధేనువునకును బేరైనపుడు ॥సీ॥ మునికిఁ బేరైనపుడు ॥పు॥ గోరోచనమువంటి వన్నెగలదానికిఁ బేరైనపుడు ॥త్రి॥

रसाला मार्जिका दूर्वा जिह्वा ना त्विक्षु चूतयोः ।

రసాలా – ఇది దధిశర్కరాదులచేతఁ జేయఁబడిన లేహ్యమునకును, దూర్వకును, నాలుకకును బేరైనపుడు ॥సీ॥ చెఱకుయొక్క భేదమునకును, తియ్యమామిడిచెట్టునకును పేరైనపుడు ॥పు॥

निर्णीते केवलं क्षीबं त्रिषु स्यादेककृत्स्नयोः ॥४१७॥

కేవలమ్ – ఇది నిర్ణయింపఁబడినదానికిఁ బేరగునపుడు ॥న॥ ఒకటికిని, అంతటికిని బేరగునపుడు ॥త్రి॥

नीली धात्र्योश्श्रीफली स्त्री बिल्वे पुंस्यथ चञ्चला ।
तटिल्लक्ष्म्योस्त्रिलिङ्गोऽयं चपलेथ त्रिषूत्तरे ॥४१८॥

శ్రీఫలీ – ఇది నీలిచెట్టునకును, ఉసిరికచెట్టునకును బేరగునపుడు ॥సీ॥ బిల్వచెట్టునకుఁ బేరగునపుడు ॥త్రి॥

చఞ్చలా – ఇది మెఱుపునకును, లక్ష్మికిని పేరగునపుడు ॥సీ॥ చపలమైన దానికిన బేరగునపుడు ॥త్రి॥

అథ = ఇది మొదలు, ఉత్తరే = మీఁదఁ జెప్పఁగలబహుళ శబ్దమువఱకు, త్రిషు = మూఁడులింగములయందును వర్తించును.

करालं दन्तुरे तुङ्गे भीषणे चाथ संकुलम् ।
परस्पराहतवचस्युत्कीर्णे व्याकुलेऽपि च ॥४१९॥

కరాళమ్–॥న॥ ఇది మిట్టపండ్లవానికిని, ఉన్నతమైనదానికిని, భయంకరమైన దానికిని పేరు.

సఙ్కులమ్–॥న॥ ఇది పరస్పరము కొట్టువడినవాక్కునకును, మఱియొక దానితోఁ గలిసినదానికిని, ఆకులమైనదానికిని పేరు.

पेशलौ चारुचतुरौ पूर्णश्रेष्ठा तु पुष्कलौ ।

పేశలః–॥పు॥ ఇది ఒప్పిదమైనదానికిని, నేర్పరికినిపేరు.

పుష్కలః–॥పు॥ ఇది నిండినదానికిని, శ్రేష్ఠునికిని బేరు.

उत्तालावुत्कटश्रेष्ठावाभीलौ कृच्छ्रभीषणौ ।।४२०।।

ఉత్తాలః –।।పు।। ఇది అతిశయమైనదానికిని, శ్రేష్ఠమైనదానికిని బేరు.

ఆభీలః–।।పు।। ఇది కష్టమైనదానికిని, భయంకరమైనదానికిని బేరు.

अखिलौ गर्ह्यनिश्शेषौ बहुलौ सान्द्रपुष्कलौ ।

అఖిలః–।।పు।। ఇది నింద్యమైనదానికిని, మిగతలేనిదానికిని బేరు.

బహులః–।।పు।। ఇది దట్టమైనదానికిని, నిండినదానికిని బేరు.

इति लान्ताः ।। లాంతపదవర్గము ముగిసెను.

मन्त्री सहायस्सचिवौ वृषश्रेष्ठा तु पुङ्गवौ ।।४२१।।

సచివః–।।పు।। ఇది మంత్రికిని, తోడైనవానికిని పేరు.

పుంగవః–।।పు।। ఇది ఎద్దునకును, ఉత్తరపదమైనప్పుడు శ్రేష్ఠునికిని పేరు.

पल्लवौ सूर्यगोपालौ मुनिलोध्रौ तु गालवौ ।

పల్లవః–।।పు।। ఇది సూర్యునికిని, గోవులమేపరికిని పేరు.

గాలవః–।।పు।। ఇది ఒకానొకమునికిని, లొద్దుగచెట్టునకును బేరు.

कितवौ धूर्तदुत्तूरावाहवौ यागसङ्गरौ ।।४२२।।

కితవః–।।పు।। ఇది జూదగానికిని, ఉమ్మెత్తచెట్టునకును బేరు.

ఆహవః–।।పు।। ఇది యాగమునకును, యుద్ధమునకును పేరు.

प्रसवौ स्यूति वीणाङ्गे प्रभावौ शक्तितेजसी ।

ప్రసవః–।।పు।। ఇది ప్రసవమునకును, వీణయొక్క కరివెకును బేరు.

ప్రభావః–।।పు।। ఇది సామర్థ్యమునకును, తేజస్సునకును పేరు.

त्रिदिवौ गगनस्वर्गौ सुहृद्बन्धू च बान्धवौ ।।४२३।।

త్రిదివః–।।పు।। ఇది ఆకాశమునకును, స్వర్గమునకును పేరు.

బాంధవః–।।పు।। ఇది స్నేహితునకును, బంధువునకును పేరు.

प्रभवो विक्रमेऽब्दे च मूले जननकारणे ।
आद्योपलब्धये स्थाने विवस्वांस्तु सुरे रवौ ।।४२४।।

ప్రభవః-॥పు॥ ఇది పరాక్రమమునకును, సంవత్సరమునకును, మొదటి దానికిని, జననకారణమైనదానికిని, మొదట నెఱుఁగుటకు స్థానమైనదానికిని పేరు. వివస్వాన్-॥త్-పు॥ ఇది దేవతకును, సూర్యునికిని పేరు.

प्रसवः पुष्पफलयोर्जननानुज्ञयोस्सुते ।
पारम्पर्यप्रसङ्गे च प्राणिगर्भविमोचने ।।४२५।।

ప్రసవః-॥పు॥ ఇది పుష్పమునకును, ఫలమునకును, పుట్టుకకును, అనుజ్ఞకును, కుమారునికిని, పారంపర్య ప్రసంగమునకును, ప్రసూతికిని పేరు.

उत्सवः कोपमहयोरुत्सेकेच्छाप्रसारयोः ।

ఉత్సవః-॥పు॥ ఇది కోపమునకును, పండుగకును, ఉప్పొంగుటకును, ఇచ్ఛపుట్టుటకును పేరు.

अविश्वासापह्नवयोर्निकृतौ चापि निह्नवः ।।४२६।।

నిహ్నవః-॥పు॥ ఇది అవిశ్వాసమునకును, దాఁచుటకును, తిస్కరించుటకును, అపిశబ్దమువలన కపటమునకును పేరు.

गजस्कन्धेऽपि पणवो गन्धर्वो गायके मृगे ।
अन्तराभवसत्वेऽश्वेऽथाश्रवो वचनस्थिते ।।४२७।।
प्रतिज्ञाने चोद्धवस्तु स्यान्महेकृष्णमन्त्रिणि ।

పణవః-॥పు॥ ఇది ఏనుఁగు మూఁపునకును, అపిశబ్దమువలన నుడుకయను వాద్య విశేషమునకును పేరు.

గంధర్వః-॥పు॥ ఇది గాయకునికిని, మృగవిశేషమునకును, అంతర పిశాచమునకును, గుఱ్ఱమునకును పేరు.

ఆశ్రవః-॥పు॥ ఇది చెప్పినట్లు వినువానికిని, అంగీకారమునకును పేరు.

ఉద్ధవః-॥పు॥ ఇది పండుగకును, కృష్ణుని మంత్రికిని పేరు.

सुषवी स्त्री कारवेल्ले जीरके कृष्णजीरके ।।४२८।।

సుషవీ-॥సీ॥ ఇది కాకరతీఁగెకును, జీలకఱ్ఱకును, నల్లజీలకఱ్ఱకును పేరు.

भैरवो ना क्षेत्रपालभर्गयोर्भीषणे त्रिषु ।

భైరవః- ఇది క్షేత్రపాలకునికిని, శివునికిని పేరగునపుడు ॥పు॥ భయంకరమైనదానికి పేరగునపుడు ॥త్రి॥

विष्णौ वसन्ते वैशाखे माधवो माधवीलता ।।४२९।।
रमायामपि शोभायां मधुसम्बन्धिनि त्रिषु ।।

మాధవః - ॥పు॥ ఇది విష్ణువునకును, వసంతర్తువునకును, వైశాఖ మాసమునకును పేరు.

మాధవీ-॥సీ॥ ఇది బండిగురివిందతీఁగెకును, లక్ష్మికిని, కాంతికిని పేరు. వసంతకాలసంబంధమైనదానికి పేరగునపుడు 'మాధవః, మాధవీ, మాధవమ్' అని ముల్లింగములుం గలవు.

सैन्धवो लवणे न स्त्रीहये ना सिन्धुजे त्रिषु ।।४३०।।

సైన్ధవః- ఇది ఉప్పునకుఁ బేరగునపుడు ॥ప్న॥ గుఱ్ఱమునకు పేరగునపుడు ॥పు॥ సముద్రమునఁబుట్టినదానికి పేరైనపుడు ॥త్రి॥

आर्तवं स्त्रीरजः पुष्पमृतुसम्बन्धिनि त्रिषु ।

ఆర్తవమ్ - ఇది స్త్రీలయొక్క ముట్టునెత్తురునకును, పుష్పమునకు పేరగునపుడు ॥న॥ ఋతుసంబంధమైనదానికి పేరగునపుడు ॥త్రి॥

शत्रुत्वे शात्रवं नाऽरौ भार्गवी स्यादुमा रमा ।।४३१।।
दूर्वाऽथ भार्गवः पुंसि रेणुकासुरशुक्रयोः ।

శాత్రవమ్ - ఇది శత్రుభావమునకు పేరగునపుడు ॥న॥ శత్రువునకు పేరగునపుడు ॥పు॥

భార్గవీ -॥సే॥ ఇది పార్వతికిని, లక్ష్మికిని, గరికెకును పేరు.

భార్గవః -॥పు॥ ఇది పరశురామునకును, శుక్రునికిని బేరు.

गाण्डीवगाण्डिवौ पार्थचापे चापे च न स्त्रियाम् ॥४३२॥

గాండీవః - గాండివః-॥ప్ను॥ ఈ రెండును అర్జునుని వింటికిని, సామాన్యముగా వింటికిని బేర్లు.

प्रग्रीवमस्त्री ग्रीवायां प्रसादे कलशेऽपिच ।

ప్రగ్రీవమ్ - ॥ప్ను॥ ఇది మెడకును, స్వచ్ఛమునకును కడవకును బేరు.

तपस्वी तापसे शोच्ये द्विजिह्वो भुजगे खले ॥४३३॥

తపస్వీ - ॥న్-పు॥ ఇది మునికిని, దీనునికిని బేరు.

ద్విజిహ్వః - ॥పు॥ ఇది సర్పమునకును, దుర్జనునికిని బేరు.

पार्थिवो भूपतौ भूत्थे क्रमात्पुंसि त्रिषु त्रयः ।

పార్థివః-॥పు॥ ఇది భూమిని బాలించువానికిని, భూమినిఁబుట్టినదానికిని బేరు.

త్రయః - క్రిందచెప్పిన, తపస్వి - ద్విజిహ్వ - పార్థివశబ్దములు మూఁడును, క్రమాత్ = వరుసగా, పుంసి = పుంలింగమునందును, త్రిషు = ముల్లింగముల యందును వర్తించును. అనగా మునికిని, పామునకును, భూమినేలు రాజునకును బేరగునపుడు పుంలింగములును, దీనులకును, దుర్జనులకును, భూమినిఁ బుట్టిన వానికిని బేరగునపుడు త్రిలింగములనుట.

राजीवमब्जे राजीवो मृगे मत्स्येऽथ पल्लवः ॥४३४॥
अस्त्री प्रवाले ना षिद्गे कैतवं द्यूतदम्भयोः ।

రాజీవమ్ - ఇది తామరపుష్పమునకుఁ బేరగునపుడు ॥న॥ మృగవిశేషమునకును, గుంపును వెంటఁద్రిప్పుకొను మత్స్యభేదమునకును బేరగునపుడు ॥పు॥

పల్లవః-ఇది చిగురునకును బేరగునపుడు ॥ప్ను॥ విటునికిని బేరగునపుడు॥పు॥

కైతవమ్ - ॥న॥ ఇది ద్యూతమునకును, డంబమునకును బేరు.

इति वान्ताः ॥ వాంతపదవర్గము ముగిసెను.

रहः प्रकाशा वीकाशौ रक्षो वृक्षौ पलाशिनौ ।।४३५।।

వీకాశః-॥పు॥ ఇది ఏకాంతస్థలమునకును, స్ఫుటమైనదానికిని బేరు.

పలాశి-॥న్-పు॥ ఇది రాక్షసునకును, వృక్షమునకును బేరు.

निवेशौ शिबिरोद्वाहौ गिरीशौ शङ्कराद्रिपौ ।

నివేశః-॥పు॥ ఇది దండుదిగిన తావునకును, వివాహమునకుఁ బేరు.

గిరీశః-॥పు॥ ఇది శివునికిని, పర్వతశ్రేష్ఠమునకును బేరు.

अदर्शौ दर्पणेषीके निदेशः कथनाज्ञयोः ।।४३६।।

ఆదర్శః-॥పు॥ ఇది అద్దమునకును, తృణాదులయొక్క దుబ్బుకును బేరు.

నిదేశః-॥పు॥ ఇది చెప్పుటకును, ఆజ్ఞకును బేరు.

निर्वेशस्सम्मूर्चने स्यात्कर्म भृत्युपभोगयोः ।

నిర్వేశః-॥పు॥ ఇది అంతట వ్యాపించుటకును, కార్యమునకిచ్చు కూలికిని, భోగమునకును బేరు.

प्रकाशः किरणे भासि नातुल्यस्फुटयोस्त्रिषु ।।४३७।।

ప్రకాశః - ఇది కిరణమునకును, కాంతికిని బేరగునపుడు ॥పు॥ సమానమైనదానికిని, స్ఫుటమైనదానికిని బేరగునపుడు ॥త్రి॥

यमे रक्षसि कीनाशः कषके कृपणे त्रिषु ।

కీనాశః - ఇది యమునికిని, రాక్షసునకును బేరగునపుడు ॥పు॥ కృషిచేయువానికిని, కృపణునకును బేరగునపుడు ॥త్రి॥

पत्रे पलाशं हरिते राक्षसे किंशुके पुमान् ।।४३८।।

పలాశమ్ - ఇది ఆకునకుఁ బేరగునపుడు ॥న॥ పచ్చనీరుల్లికిని, రాక్షసునికిని, మోదుగుచెట్టునకును బేరగునపుడు ॥పు॥

निस्त्रिंशोऽसौ त्रिषु क्रूरे मत्स्ये वा कुलिशं पवौ ।

నిస్త్రింశః – ఇది ఖడ్గమునకుఁ బేరగునపుడు ॥పు॥ క్రూరునికిఁ బేరగునపుడు ॥త్రి॥ మత్స్యమునకుఁ బేరగునపుడు ॥పు॥

కులిశమ్–॥న॥ ఇది వజ్రాయుధమునకుఁ బేరు.

अथ त्रिष्वस्वतन्त्रात्मा विवशोऽरिष्टदुष्टधीः ॥४३९॥

వివశః–॥త్రి॥ ఇది స్వాధీనబుద్ధిలేనివానికిని, ఆసన్నమరణముచేత దూషితమైన బుద్ధిగలవానికిని బేరు.

कर्कशो निर्दयः क्रूरः खरस्पर्शश्च साहसी ।

కర్కశః–॥త్రి॥ ఇది దయలేనివానికిని, క్రూరునికిని, వేఁడిమియగు స్పర్శగలదానికిని, సాహసవంతునికిని బేరు.

बालिशौ मूर्खपृथुकौ सदृशौ तु समोचितौ ॥४४०॥

బాలిశః –॥త్రి॥ ఇది మూర్ఖునికిని, బాలునికిని బేరు.

సదృశః–॥త్రి॥ ఇది సమానమైనదానికిని, యోగ్యమైనదానికిని బేరు.

इति शान्ताः ॥ శాంతపదవర్గము ముగిసెను.

निमेषनिमिषौ सूक्ष्मकाले पक्ष्मणि पावने ।

నిమేషః– నిమిషః–॥పు॥ ఈ రెండును, సూక్ష్మకాలభేదమునకును, ఱెప్పకును, పరిశుద్ధమునకును బేర్లు.

पुरुषो धातृपुन्नागनरात्मपरमात्मसु ॥४४१॥

పురుషః–॥పు॥ ఇది బ్రహ్మకును, సురపొన్నచెట్టునకును, మనుష్యునికిని, జీవునకును, పరమాత్మకును బేరు.

आकर्षः पाशके शारिफलके द्यूत इन्द्रिये ।

ఆకర్షః–॥పు॥ ఇది పాచికలకును, జూదమాడుపలకకును, జూదమునకును, చక్షురాదీంద్రియములకుఁ బేరు.

विशेषोऽवयवे व्यक्तौ तिलकेऽत्यन्तभेदके ।।४४२।।

విశేషః – ॥పు॥ ఇది అవయవమునకును, ప్రకాశమునకును, నుదుటబెట్టు తిలకమునకును, భేదమునకును బేరు.

प्रदोषौ दोषरात्र्यंशावभीषू रश्मिदीधिती ।

ప్రదోషః–॥పు॥ ఇది దోషమునకును, రాత్రియందొక యంశమునకును పేరు.

అభీషః–॥పు॥ ఇది పగ్గమునకును, కిరణమునకును పేరు.

सङ्घर्षौ घर्षणस्पर्धे शैलूषौ बिल्वनर्तकौ ।।४४३।।

సంఘర్షః–॥పు॥ ఇది ఒరియుటకును, కలహమునకును పేరు.

శైలూషః–॥పు॥ ఇది మారేడుచెట్టునకును, నట్టువవానికిని పేరు.

आमिषं त्व स्त्रियां मांस उत्कोचे भोग्यवस्तुनि ।

ఆమిషమ్ – ॥ప్న॥ ఇది మాంసమునకును, కానుకకును, భోగ్యవస్తువునకును పేరు.

दिधिषूस्त्री द्विरूढायां तत्पतौ दिधिषुः पुमान् ।।४४४।।

దిధిషూ – ఇది మాఱుమనుమాడిన స్త్రీకి పేరగునపుడు ॥స్త్రీ॥ ఆస్త్రీని పెండ్లాడిన పురుషునికి పేరగునపుడు – దిధిషుః ॥పు॥

रोहिषं रक्तकतृणे क्लीबे मत्स्ये मृगे च ना ।

రోహిషమ్ – ఇది ఎఱ్ఱకామంచికసవునకు పేరైనపుడు ॥న॥ ఎఱ్ఱమీనునకును కొండగొఱ్ఱెకును పేరైనపుడు ॥పు॥

पौरुषं विक्रमे भावकर्मणोः पुरुषस्य च ।।४४५।।
उद्बाहु विस्तृतकरनरमाने तु वाच्यवत् ।

పౌరుషమ్ – ఇది పరాక్రమమునకును, పురుషుని భావమునకును, వాని కార్యమునకును బేరైనపుడు ॥న॥ మనుష్యుని చెయ్యెత్తు పొడవునకును పేరైనపుడు విశేష్యలింగము.

परिचर्याऽपि शुश्रूषा मञ्जूषा पेटिका पुरी ॥४४६॥

శుశ్రూషా-॥స్త్రీ॥ ఇది శుశ్రూషకును, అపిశబ్దమువలన వినవలయునను నిచ్ఛకును పేరు.

మంజూషా-॥స్త్రీ॥ ఇది పెట్టెకును, పురమునకును పేరు.

नृपाग्रपत्नी सैरिभ्योर्महिषी किल्बिषं त्वघे ।
अपराधेऽप्यथोष्णीषश्शिरोवेष्टकिरीटयोः ॥४४७॥

మహిషీ – ॥స్త్రీ॥ ఇది రాజుయొక్క పట్టపుదేవికిని, గేదెకును పేరు.

కిల్బిషమ్-॥న॥ ఇది పాపమునకును, అపరాధమునకును బేరు.

ఉష్ణీషః-॥పు॥ ఇది తలకుఁబెట్టెడు పాగా మొదలైనవానికిని, కిరీటమునకును బేరు.

नवसूतगवीदुग्धे पीयूषममृतेऽपि च ।

పీయూషః-॥ప్న॥ ఇది ఈనిన యేడుదినములలోని యావుపాలకును, అనఁగా జున్నునకును, అమృతమునకును పేరు.

वाना दिव्यविषे वाऽब्धावविषो निर्विषे त्रिषु ॥४४८॥

అవిషః – ఇది దివ్యవిషమునకు పేరగునపుడు ॥ప్న॥ సముద్రమునకు పేరగునపుడు ॥పు॥ విషములేనిదానికి పేరగునపుడు ॥త్రి॥

गण्डूषस्तु द्वयोरास्यपूतौ द्विरदपुष्करे ।
प्रसृतौ चाथ कलुषं क्लीबेऽहस्याविले त्रिषु ॥४४९॥

గండూషః-॥ప్న॥ ఇది పుక్కిటినీళ్లకును, ఏనుఁగుతొండపుఁగొనకును, చేరకును పేరు. కలుషమ్ – ఇది పాపమునకు పేరైనపుడు ॥న॥ కలిగినదానికి పేరైనపుడు ॥త్రి॥

निकषश्शाणफलके ना रक्षोमातरि स्त्रियाम् ।

నికషః – ఇది సానఱాతికి పేరగునపుడు ॥పు॥ రాక్షసుల తల్లికి పేరగునపుడు ॥స్త్రీ॥

निकषाऽव्ययमभ्याशे कल्माषः कृष्णपाण्डरे ॥४५०॥
कृष्णे च त्रिषु पुंस्येषदानवे यूपके गुणे ।

నికషా - ఇది సమీపమునకుఁ బేరగునపుడు డవ్యయము.

కల్మాషః - ఇది చిత్రవర్ణముగల దానికిని, నల్లని దానికిని బేరగునపుడు ॥త్రి॥ రాక్షసునకును, అలచందలకును, ఛత్రవర్ణమునకును బేరగునపుడు ॥పు॥

परुषो निष्ठुरे रूक्षे कपुरे च त्रिलिङ्गकः ॥४५१॥

పరుషః - ॥త్రి॥ ఇది కఠినమైనదానికిని, పరుసనిదానికిని, చిత్రవర్ణము గలదానికిని పేరు.

इति षान्ताः ॥ షాంతపదవర్గము ముగిసెను.

* * *

श्रीवासोवृक्षधूपेऽब्जे रभसो वेगहर्षयोः ।
नभः खे श्रावणे पुंसि विलासो भावलीलयोः ॥४५२॥

శ్రీవాసః - ॥పు॥ ఇది దేవదారుబంకకును, కమలమునకును, మఱియు విష్ణుదేవునకును బేరు.

రభసః-॥పు॥ ఇది వేగమునకును, సంతసమునకును బేరు.

నభః-॥న్-న॥ ఇది ఆకాశమునకు పేరు. శ్రావణమాసమునకు పేరగునపుడు -నభాః ॥పు॥

విలాసః-॥పు॥ ఇది శృంగారభావమునకును, లీలలకును పేరు.

वाहसोऽग्रावजगरे बीभत्सो रसपार्थयोः ।

వాహసః-॥పు॥ ఇది అగ్నికిని, కొండజెలగకును బేరు.

బీభత్సః-॥పు॥ ఇది రసభేదమునకును, అర్జునునకును బేరు.

सायक क्षेपक द्रोण्यामिष्वासः कामुकेऽप्यथ ॥४५३॥

आख्यायिका परिच्छेदेऽप्याश्वासोनिर्वृतावथ ।
श्रेयसी गजपिप्पल्यामभया रास्नयोरपि ॥४५४॥

ఇష్వాసః–॥పు॥ ఇది బాణముంచు దొనకును, వింటికిని బేరు.

ఆశ్వాసః–॥పు॥ ఇది సత్యమైన యర్థముగల హర్షచరిత్ర మొదలైన కృతియొక్క భాగమునకును, ఊరడింపునకుఁ బేరు.

శ్రేయసీ –॥స్త్రీ॥ ఇది గజపిప్పలికిని, కరకచెట్టునకును, సన్నరాస్నకునుబేరు.

जुगुप्सा तु घृणा निन्दा चित्ते सरसि मानसम् ।

జుగుప్సా –॥స్త్రీ॥ ఇది దయకును, నిందకును బేరు.

మానసమ్ –॥న॥ ఇది చిత్తమునకును, సరస్సునకును బేరు.

साहसं तु बलात्कारकृतकर्म दमोऽपि तत् ॥४५५॥

సాహసమ్–॥న॥ ఇది బలాత్కారమునఁజేసిన కార్యమునకును, దండమునకును బేరు.

अलसो ना पादरोगे वृक्षे मन्दे त्वयं त्रिषु ।

అలసః – ఇది పాదరోగమునకును, వృక్షమునకును బేరగునపుడు ॥పు॥ మందునికిఁ బేరగునపుడు ॥త్రి॥

लालसः प्रार्थनौत्सुक्ये दौहृदात्यभिलाषयोः ॥४५६॥

లాలసః –॥పున్నీ॥ ఇది వేఁడుకొనుటకును, ఇష్టవస్తువెపుడు కలుగుననను ననురాగవిశేషమునకును, వేవిళ్లకును, అత్యాశకును బేరు.

पायसं परमान्ने स्याच्छ्रीवासे नाऽथ सारसम् ।
पद्मे ना तु खगे चन्द्रे कीकसं त्वस्थि ना क्रिमौ ॥४५७॥

పాయసమ్ – ఇది పరమాన్నమునకుఁ బేరగునపుడు ॥న॥ దేవదారుబంకకుఁ బేరగునపుడు ॥పు॥

సారసమ్ - ఇది పద్మమునకుఁ బేరగునపుడు ॥న॥ బెగ్గురుపక్షికిని, చంద్రునికిని బేరగునపుడు ॥పు॥

కీకసమ్ -ఇది ఎముకకుఁ బేరైనపుడు ॥న॥ పురుగునకుఁ బేరైనపుడు ॥పు॥

इति सान्ताः ।। సాంతపదవర్గము ముగిసెను.

निवहो वायुभेदेऽपि कलहो द्वन्द्वयुद्धयोः ।

నివహః -॥పు॥ ఇది వాయుభేదమునకును, అపిశబ్దమువలన గుంపునకును పేరు.

కలహః - ఇది మిథునమునకును, యుద్ధమునకును పేరు.

निर्यूहश्शेखरे द्वारे निर्यासे नागदन्तके ।।४५८।।
क्वाथे रसेऽथ दात्यूहश्चातके कालकण्ठके ।

నిర్యూహః -॥పు॥ ఇది సిగనుజుట్టిన పూలదండకును, ద్వారమునకును, బంకకును, కొణిగెకు నాధారముగా గోడయందు నాటిన కొయ్యకును, కషాయమునకును, గంధమునకును బేరు.

దాత్యూహః -॥పు॥ ఇది చాతకపక్షికిని, భరతపక్షికిని పేరు.

प्रवाहः पाथसां वेगे प्रकृष्टाश्वे प्रवर्तने ।।४५९।।

ప్రవాహః - ॥పు॥ ఇది ఉదకవేగమునకును, శ్రేష్ఠాశ్వమునకును, ప్రవర్తించుటకును బేరు.

प्रवहस्स्याद्वायुभेदे वायुमात्रे बहिर्गतौ ।

ప్రవహః -॥పు॥ ఇది వాయువిశేషమునకును, వాయుమాత్రమునకును, బయలువెడలుటకును బేరు.

स्वीकारोच्छ्रायसङ्क्षेपमहोद्योगेषु सङ्ग्रहः ।।४६०।।

సంగ్రహః – ॥పు॥ ఇది గ్రహించుటకును, పర్వతాదుల పొడవునకును, సంక్షేపమునకును, అతిప్రయత్నమునకును బేరు.

आग्रहोऽनुग्रहासक्तिनिर्बन्धग्रहणेष्वथ ।
श्रोण्यामारोहणे दैर्घ्ये समुच्छ्राये निषादिनि ॥४६१॥

ఆగ్రహః – ॥పు॥ ఇది అనుగ్రహమునకును, ఆసక్తికిని, నిర్బంధమునకును, గ్రహించుటకును బేరు.

आरोहस्स्यात्कटाहस्तु हर्म्यस्सृष्टे च कर्परे ।
तैलादिपाकपात्रेऽथ निग्रहस्सीम्नि भर्त्सने ॥४६२॥

ఆరోహః – ॥పు॥ ఇది స్త్రీలయొక్క పిఱుఁదునకును, ఎక్కుటకును, దీర్ఘ భావమునకును, పర్వతాదుల పొడవునకును, మావటివానికిని బేరు.

కటాహః – ఇది మేడయొక్క పై చదరమునకును, తొట్టికిని, తైలాదులఁ గాచు పాత్రకును బేరు.

నిగ్రహః – ॥పు॥ ఇది మర్యాదకును, బెదరించుటకును బేరు.

वराहस्सूकरे विष्णौ नाणके शैलमुस्तयोः ।

వరాహః – ॥పు॥ ఇది అడవిపందికిని, విష్ణువునకును, వరహాకును, పర్వతమునకును, తుంగముస్తలకును బేరు.

तुला सूत्रेऽश्वादिरश्मौ प्रग्राह प्रग्रहावुभौ ॥४६३॥

ప్రగ్రాహః–ప్రగ్రహః–॥పు॥ ఈ రెండును త్రాసుకోల మొదలైనవాని త్రాటికిని, గుఱ్ఱము మొదలైనవానిగట్టు పగ్గమునకుఁబేర్లు.

विग्रहस्सङ्गरे देहे विस्तरेऽप्यथ निर्दहः ।
भेद्यवत्परदोषोक्तिपरे निष्ठुरभाषिणि ॥४६४॥

విగ్రహః–॥పు॥ ఇది యుద్ధమునకును, దేహమునకును, శబ్దముల విరివికిని బేరు.

నిర్దహః – ఇది పరులదోషములఁ జెప్ప నిచ్ఛగలవానికిని, కఠినోక్తులఁ జెప్పువానికిని బేరైనపుడు ॥విశేష్యలింగము॥

सुवहा सल्लकी गोधापदी शेफालिकासु च ।

సువహా – ॥సీ॥ ఇది చిల్లచెట్టునకును, చెప్పుతట్టయాకునకును, నల్లపువ్వుల వావిలిచెట్టునకును బేరు.

वैदेही स्याद्वणिग्योषितिपिप्पली जनकात्मजा ।।४६५।।

వైదేహీ – ॥సీ॥ ఇది వర్తకుని భార్యకును, పిప్పలికిని, సీతకును నామము.

इति हान्ताः ।। హాంతపదవర్గము ముగిసెను.

* * *

प्रत्यक्षेऽधिकृतेऽध्यक्षस्त्रिष्वारक्षस्तु रक्षणे ।
अधश्च दन्तिकुम्भस्य हर्यक्षश्श्रीदसिंहयोः ।।४६६।।

అధ్యక్షః–॥త్రి॥ ఇది ప్రత్యక్షమునకును, అధికారముగలవానికిని బేరు.

ఆరక్షః – ॥పు॥ ఇది రక్షించుటకును, ఏనుఁగు కుంభస్థలముయొక్క దిగువకును బేరు. హర్యక్షః – ॥పు॥ ఇది కుబేరునకును, సింహమునకును బేరు.

रक्ताक्षो महिषे दैत्ये पारावतचकोरयोः ।

రక్తాక్షః – ॥పు॥ ఇది మహిషమునకును, దైత్యునకును, పావురమునకును, చకోరపక్షికిని బేరు.

गोतुम्बायां गवाक्षी स्त्रीगवाक्षो जालके पुमान् ।।४६७।।

గవాక్షీ – ॥సీ॥ బుడమతీఁగెకుఁ బేరు.

గవాక్షః–॥పు॥ ఇది సూరణగంతకు పేరు.

इति क्षान्ताः ।। క్షాంతపదవర్గము ముగిసెను.

* * *

श्लो ।। इति जगदुपकारिण्यामिरुगपदण्डाधिनाथरचितायाम् ।
त्र्यक्षरपदकाण्डोऽयं पूर्णो नानार्थरत्नमालायाम् ।।४६८।।

టీక. జగదుపకారిణ్యామ్ - జగత్ = లోకమునకు, ఉపకారిణ్యామ్ = ఉపకారకమైనదియు, ఇరుగపదణ్డాధినాథరచితాయామ్ - ఇరుగపదణ్డాధినాథ = ఇరుగపదండనాథునిచేత, రచితాయామ్ = చేయఁబడినదియునగు, నానార్థరత్నమాలాయామ్ = నానార్థరత్నమాలయను గ్రంథమునందు, అయమ్ = ఈ, త్ర్యక్షరపదకాణ్డః - త్ర్యక్షర = మూఁడక్షరములుగల, పద = శబ్దములయొక్క, కాణ్డః = సమూహము, ఇతి = ఈ పూర్వోక్తప్రకారముగా, పూర్ణః = ముగిసెను.

త్ర్యక్షరకాండము సంపూర్ణము.

चतुरक्षरकाण्डः

पिक भृङ्गावलिपिकौ पिकभेकौ वलासकौ ।

అళిపికః – ॥పు॥ ఇది కోకికలకును, తుమ్మెదకును పేరు.

వలాసకః – ॥పు॥ ఇది కోకిలకును, కప్పకును పేరు.

भृङ्गालकौ भ्रमरकौ श्रीवत्साङ्कौ वृषाच्युतौ ॥१॥

భ్రమరకః – ॥పు॥ ఇది తుమ్మెదకును, ముంగురులకును పేరు.

శ్రీవత్సాంకః – ॥పు॥ ఇది వృషభమునకును, విష్ణువునకును పేరు.

आखुक्रोडावाखनकौ गिरिमेघौ वलाहकौ ।

ఆఖనకః – ॥పు॥ ఇది పందికొక్కునకును, అడవిపందికిని పేరు.

వలాహకః – ॥పు॥ ఇది పర్వతమునకును, మేఘమునకును పేరు.

कर्कोटकौ बिल्वसर्पौ दन्दशूकोऽहि रक्षसोः ॥२॥

కర్కోటకః – ॥పు॥ ఇది బిల్వవృక్షమునకును, సర్పమునకును పేరు.

దందశూకః – ॥పు॥ ఇది సర్పమునకును, రాక్షసునికిని పేరు.

स्थूलरज्जौ बीजकोशे वराटे च वराटकः ।

వరాటకః – ॥పు॥ ఇది లావైనత్రాటికిని, తామరకాయకును, గవ్వకును పేరు.

भट्टारको भूमिपाले दिवौकसि तपोधने ॥३॥

భట్టారకః–॥పు॥ ఇది భూమిని బాలించు రాజునకును, దేవతకును, తపస్వికిని పేరు.

अङ्गारकस्तूल्मुकस्य खण्डे भौमे कुरण्टके ।

అంగారకః – ॥పు॥ ఇది కొఱవితునుకకును, అంగారకునకును, పచ్చపువ్వుల గోరింటకును పేరు.

सालावृकस्सारमेये वृके क्रोष्टरि मर्कटे ।।४।।

సాలావృకః –॥పు॥ ఇది రేఁజుక్కకును, తోఁడేటికిని, నక్కకును, కోఁతికిని పేరు.

विनायकस्तु सुगते गरुत्मति गणाधिपे ।

వినాయకః–॥పు॥ ఇది బుద్ధదేవునికిని, గరుత్మంతునకును, గణపతికిని పేరు.

हारभेदे माणवको बाले कुपुरुषे च सः ।।५।।

మాణవకః – ॥పు॥ ఇది ఇరువదిసరముల ముత్యాలహారమునకును, బాలునకును, కుత్సితపురుషునికిని పేరు.

पुण्डरीकं सितच्छत्रे कुष्ठभेदे सिताम्बुजे ।
ना त्वाम्रे रजते व्याघ्रे दिग्गजे कुञ्जरे स्वरे ।।६।।

పుండరీకం – ఇది తెల్లగొడుగునకును, తెల్లపులుమునకును, తెల్ల తామర పువ్వునకును పేరగునపుడు ॥న॥ మామిడిచెట్టునకును, వెండికిని, పెద్దపులికిని, ఆగ్నేయభాగముననున్న దిగ్గజమునకును, సామాన్యమైనయేనుఁగునకును, స్వరభేదమునకును బేరగునపుడు ॥పు॥

नियामकः पोतवहे ना नियन्तरि तु त्रिषु ।

నియామకః– ఇది ఓడకంబముమీఁదనుండి యపాయము చెప్పువానికి పేరైనపుడు ॥పు॥ నియామకునకు పేరైనపుడు ॥త్రి॥

भयानकस्तु शार्दूले राहौ ना भीषणे त्रिषु ।।७।।

ఇది పెద్దపులికిని, రాహువునకును పేరైనపుడు ॥పు॥ భయంకరమైనదానికి పేరైనపుడు ॥త్రి॥

पुमान् बृन्दारको देवे त्रिषु श्रेष्ठमनोज्ञयोः ।

బృందారకః – ఇది దేవతకు పేరైనపుడు ॥పు॥ శ్రేష్ఠునికిని, ఒప్పిదమైనదానికిని పేరైనపుడు ॥త్రి॥

कौलेयकस्सारमेये ना कुलीने तु वाच्यवत् ।।८।।

కౌలేయకః – ఇది కుక్కకు పేరైనపుడు ॥పు॥ కులశ్రేష్ఠునికి పేరైనపుడు విశేష్యలింగము.

वत्रयो मयूरसरटकुक्कुटाः कृकवाकवः ।

కృకవాకుః – ॥పు॥ ఇది నెమలికిని, ఊసరవెల్లికిని, కోడికిని పేరు.

स्यात्सोमवल्को धवलखदिरे कट्फलेऽपि च ।।९।।

సోమవల్కః – ॥పు॥ ఇది తెల్లచంద్రచెట్టునకును, గుమ్మడి చెట్టునకును పేరు.

पाञ्चालिका पुत्रिकायां द्रौपदीरीतिभेदयोः ।

పాంచాలికా–॥స్త్రీ॥ ఇది పుత్తలికకును, ద్రౌపదికిని, రీతివిశేషమునకు పేరు.

कनीनिकाऽक्षितारायां स्यात्कनिष्ठाङ्गुलावपि ।।१०।।

కనీనికా – ॥స్త్రీ॥ ఇది కంటినల్లగ్రుడ్డునకును, చిటికెనవ్రేలికిని బేరు.

वाद्यानां लगुडे वाद्यभेदे घर्घरिका भवेत् ।

ఘర్ఘరికా – ॥స్త్రీ॥ ఇది వాద్యములవాయించుకోలకును, వాద్యభేదమునకును బేరు.

जीवन्तिका तु जीवायां गुडूचीवन्दयोरपि ।।११।।

జీవంతికా – ॥స్త్రీ॥ ఇది పాలకూరకును, తిప్పతీఁగెకును, బదనికకును పేరు.

उत्कण्ठायामुत्कलिका सैव हेलातरङ्गयोः ।

ఉత్కలికా – ॥స్త్రీ॥ ఇష్టవస్తుప్రాప్తియందలి కాలవిళంబము నోర్వఁజాలక తహతహపడుటకును, విలాసమునకును, అలకును పేరు.

कोशातकी ज्योत्स्निकायामपामार्गे च सा भवेत् ।।१२।।

కోశాతకీ – ॥స్త్రీ॥ ఇది పొల్లచెట్టునకును, ఉత్తరేణికిని పేరు. చకారమువలన అవడచెట్టునకును పేరు.

सौगन्धिकं तु कह्लारे पद्मरागे च कत्तृणे ।

సౌగంధికమ్ - ॥న॥ ఇది ఇంచుకయెఱుపును మిక్కిలి పరిమళమును గల కలువకును, పద్మరాగమణికిని, కామంచికసవునకును పేరు. చకారమువలన సుగంధముగలదానికిఁ బేరైనపుడు ॥త్రి॥

रक्तर्धिकं सुखे स्थाने दिवसे मङ्गलेऽप्यथ ॥१३॥
त्रिफलायां त्रिकटुके त्रिगन्धे च त्रिवर्णकम् ।

రక్తర్ధికమ్ - ॥న॥ ఇది సుఖమునకును, స్థానమునకును, పగటికిని, శుభమునకును పేరు.

త్రివర్ణకమ్-॥న॥ ఇది కరక తాడి ఉసిరికాయలకును, శొంఠి పిప్పలి మిరియాలకును, కస్తూరి గోరోచన కుంకుమపువ్వులకును పేరు.

स्तनवृत्ते पिप्पलकमपि सेवनसूत्रके ॥१४॥

పిప్పలకమ్ -॥న॥ ఇది స్త్రీస్తనాగ్రమునకును, కుట్టుదుదారమునకును పేరు.

तिन्त्रिणीकं पादपाम्ले चिन्तायामप्यथास्त्रियाम् ।
विशेषकं स्यात्तिलके विशेषादायगे त्रिषु ॥१५॥

తింత్రిణీకమ్-॥న॥ ఇది చింతపండునకును, చింతకును పేరు.

విశేషకమ్ - ఇది నుదుటఁబెట్టుబొట్టునకుఁ బేరైనపుడు ॥ప్న॥ విశేషాదాయముగలదానికి పేరైనపుడు ॥త్రి॥

शूद्राद्वैदेहको वैश्यासुते ना वणिजि त्रिषु ।

వైదేహకః - ఇది శూద్రునివలనఁ గోమటిస్త్రీకిఁ బుట్టినవానికి పేరగునపుడు ॥పు॥ వర్తకునికి పేరగునపుడు ॥త్రి॥

मयूरकस्त्वपामार्गे पुमान् क्लीबे तु तुत्थके ॥१६॥

మయూరకః - ఇది ఉత్తరేణిచెట్టునకు పేరగునపుడు ॥పు॥ మైలతుత్తమునకు పేరగునపుడు ॥న॥

सुप्रतीको भेद्यलिङ्गश्शुभाङ्गे दिग्गजे पुमान् ।

సుప్రతీకః – ఇది అందమైన మేనుగలవానికి పేరైనపుడు ॥ విశేష్యలింగము॥ ఈశాన్యదిశనున్న దిగ్గజమునకు బేరగునపుడు ॥పు॥

पलमाने षोडशिका सदा न स्त्री पलद्वये ॥१७॥

షోడశికా – ఇది ఒకపలమెత్తునకు పేరగునపుడు ॥స్త్రీ॥ రెండు పలములయెత్తునకు పేరగునపుడు ॥ప్ను॥

जैवातृकः कर्षकेन्द्वोर्वैद्ये नाऽऽयुष्मति त्रिषु ।

జైవాతృకః – ఇది దున్నువానికిని, చంద్రునికిని, వైద్యునికిని పేరగునపుడు ॥పు॥ ఆయుష్మంతునికిని పేరగునపుడు ॥త్రి॥

त्रिषु वृद्धे शतानीको मुनौ पुंस्यथ वाच्यवत् ॥१८॥
कार्याक्षमः प्रभोर्भावदर्शी लालाटिकावुभौ ।

శతానీకః – ఇది వృద్ధునికి పేరగునపుడు ॥త్రి॥ మునికి పేరగునపుడు॥పు॥

లాలాటికః – ఇది కార్యమునుజేయ శక్తిలేనివానికిని, ప్రభువుయొక్క భావమును దెలిసికొనువానికిని పేరగునపుడు ॥విశేష్యలింగము॥

अदूरेरितदृग्दम्भयुक्तः कौक्कुटिकावुभौ ॥१९॥

కౌక్కుటికః – ఇది సమీపమును చూచుచుంబోవువానికిని, దంభము గలవానికిని పేరు.

इति कान्ताः ॥ కాంతపదవర్గము ముగిసెను.

गजकूर्मौ पञ्चनखौ भृङ्गबाणौ शिलीमुखौ ।

పంచనఖః – ॥పు॥ ఇది ఏనుఁగునకును, తాఁబేటికిని పేరు.

శిలీముఖః–॥పు॥ ఇది తుమ్మెదకును, అమ్ములకును పేరు.

महाशङ्खो निधौ सङ्खाप्रभेदे मानुषास्थिनि ॥२०॥

మహాశంఖః-॥పు॥ ఇది నిధికిని, సంఖ్యావిశేషమునకును, మనుష్యుల నొసటియెముకకును, మఱియు శంఖమునకును పేరు.

द्विजदेवावग्निमुखौ भल्लातेऽग्निमुखी स्त्रियाम् ।

అగ్నిముఖీః -॥పు॥ ఇది దేవతలకును, బ్రాహ్మణులకును పేరగునపుడు ॥పు॥ జీడిమ్రానికి పేరగునపుడు, అగ్నిముఖి ॥సీ॥

विशाल्या लाङ्गली चाग्निशिखा क्लीबे तु कुङ्कुमे ॥२१॥

అగ్నిశిఖా - ఇది వెన్న వెదురుకూరకును, తరిగొట్టుచెట్టునకును పేరగునపుడు ॥సీ॥ కుంకుమకు పేరగునపుడు ॥న॥

इति खान्ताः ॥ ఖాంతపదవర్గము ముగిసెను.

अपवर्गः क्रियामुक्त्योः क्रियासाध्यफलागमे ।

అపవర్గః -॥పు॥ ఇది క్రియకును, ముక్తికిని, క్రియాసాధ్యమైన ఫలప్రాప్తికిని పేరు.

उपरागः परीवादे सोमसूर्यग्रहेऽपिच ॥२२॥

ఉపరాగః-॥పు॥ ఇది అపవాదమునకును, చంద్రసూర్య గ్రహణములకును పేరు.

शापाऽक्रोशतिरस्कारेष्वभिषङ्गोथ रूपके ।
वृकेऽपीहामृगस्स्यात्तु सम्प्रयोगकृतेऽन्चये ॥२३॥

అభిషంగః-॥పు॥ ఇది శాపమునకును, తిట్టుటకును, తిరస్కారమునకుపేరు.

ఈహామృగః-॥పు॥ ఇది నాటకభేదమునకును, తోఁడేటికిని పేరు.

సంప్రయోగః-॥పు॥ ఇది క్రియకును, అన్వయమునకును పేరు.

इति गान्ताः ॥ గాంతపదవర్గము ముగిసెను.

मलिम्लुचौ वायुचोरौ ग्रहराजोऽर्कचन्द्रयोः ।

మలిమ్లుచః-॥పు॥ ఇది వాయువునకును, దొంగకును పేరు.

గ్రహరాజః-॥పు॥ ఇది సూర్యునికిని, చంద్రునికిని పేరు.

इति चान्ताः ।। చాంతపదవర్గము ముగిసెను.

* * *

भरद्वाजो मुनौ द्रोणे व्याघ्राटेऽथ युधिष्ठिरे ।।२४।।
यमे बुद्धे धर्मराजोऽनुजशूद्रौ जघन्यजौ ।

భరద్వాజః-॥పు॥ ఇది భరద్వాజమునికిని, ద్రోణాచార్యునకును, ఏట్రింతకును పేరు. ధర్మరాజః-॥పు॥ ఇది యుధిష్ఠిరునకును, యమునికిని, బుద్ధదేవునికిని పేరు. జఘన్యజః - ॥పు॥ ఇది తమ్మునికిని, శూద్రునికిని పేరు.

राजराजः कुबेरेऽपि द्विजराजः खगेश्वरे ।।२५।।
चन्द्रेऽपि भृङ्गरूजस्स्याद्भृङ्गधूम्याटमार्कवाः ।

రాజరాజః - ॥పు॥ ఇది కుబేరునకును, అపిశబ్దమువలన సార్వభౌమునకును పేరు.

ద్విజరాజః - ॥పు॥ గరుత్మంతునకును, చంద్రునకును, అపిశబ్దమువలన బ్రాహ్మణశ్రేష్ఠునకును పేరు.

భృంగరాజః-॥పు॥ ఇది తుమ్మెదకును, కూఁకటిమూఁగకును, పక్షికిని, గుంటగలగరకును పేరు.

इति जान्ताः ।। జాంతపదవర్గము ముగిసెను.

* * *

प्रत्याख्याते प्रेषिते च प्रतिसृष्टस्त्रिलिङ्गकः ।।२६।।

ప్రతిసృష్టః-॥త్రి॥ ఇది తిరస్కరింపఁబడినవానికిని, పంపఁబడినవానికినిపేరు.

शिपिविष्टो महादेवे खलतौ दुष्टचर्मणि ।

శిపివిష్టః–॥పు॥ ఇది ఈశ్వరునికిని, బట్టతలవానికిని, కుష్ఠరోగపువానికినిపేరు.

करहाटः पद्मकन्दे पुष्पभेदे द्रुमान्तरे ।।२७।।

కరహాటః – ॥పు॥ ఇది తామరదుంపకును, పుష్పమునకును, వృక్ష భేదమునకును పేరు.

खञ्जरीटः खञ्जने स्यादसिधाराव्रतस्थितेः ।

ఖంజరీటః – ॥పు॥ ఇది కాటుకపిట్టకును, కత్తివాదరవంటి యుగ్రవ్రత శీలునకును పేరు.

बलिपुष्टौ बकध्वाङ्क्षौ कलकण्ठस्तु कोकिले ।।२८।।

బలిపుష్టః – ॥పు॥ ఇది కొంగకును, కాకికిని పేరు.

इति टान्ताः ।। టాంతపదవర్గము ముగిసెను.

हंसे पारावते चापि त्रिषु त्वेष कलस्वरे ।

కలకంఠః – ఇది కోకిలకును, హంసకును, పావురమునకును పేరగునపుడు ॥పు॥ ఇంపైన కంఠధ్వనిగలవానికి పేరగునపుడు ॥త్రి॥

स्याज्जम्बीरे कपित्थे च रसे दन्तशठः पुमान् ।।२९।।
आम्ले त्रिष्वाम्ललोण्यां स्त्री नीलकण्ठौ शिखीश्वरौ ।

దంతశఠః – ఇది నిమ్మచెట్టునకును, వెలఁగచెట్టునకును, పులుసునకును పేరగునపుడు ॥పు॥ పులుపైనదానికి పేరగునపుడు ॥త్రి॥ పులిచింతకు పేరగునపుడు॥స్త్రీ॥

నీలకంఠః–॥పు॥ ఇది నెమలికిని, శివునికిని పేరు.

इति ठान्ताः ।। ఠాంతపదవర్గము ముగిసెను.

समारूढात्यधिकयोरत्यारूढस्त्रिलिङ्गकः ।।३०।।

అత్యారూఢః-॥త్రి॥ ఇది ఎక్కినదానికిని, మిక్కిలి యెక్కువైనవానికిని పేరు.

इति ढान्ताः ।। ఢాంతపదవర్గము ముగిసెను.

कौस्तुभेऽश्वगलावर्ते शिवे देवमणिः पुमान् ।

దేవమణిః-॥పు॥ ఇది కౌస్తుభమణికిని, గుఱ్ఱము మెడనుండు సుడికిని, శివునికిని పేరు.

शङ्कुकर्णो गर्दभे स्यादुष्ट्रेऽप्यथ समीरणः ।।३१।।
फणिर्जके मारुते स्यादथ नीलीविशल्ययोः ।
मधुपर्णी सालपर्णी स्थिरायां श्वेतचन्दने ।।३२।।

శంకుకర్ణః - ॥పు॥ ఇది గాడిదెకును, ఒంటెకును, అపిశబ్దముచేత నొకరాక్షసునకును పేరు.

సమీరణః - ॥పు॥ ఇది మరువమునకును, గాలికిని పేరు.

మధుపర్ణీ - ॥స్త్రీ॥ ఇది నీలిచెట్టునకును, వెన్నవెదురుకూరకును బేరు.

సాలపర్ణీ-॥స్త్రీ॥ ఇది మయ్యాకుపొన్నకును, తెల్లగంధమునకును పేరు.

दाक्षायणी भवानी भूरश्विन्याद्याश्च तारकाः ।

దాక్షాయణీ - ॥స్త్రీ॥ ఇది శివునిభార్యకును, భూమికిని, అశ్విని మొదలైన యిరువదియేడు నక్షత్రములకును పేరు.

असम्बाधचमूगत्यां संसारे पुरनिर्गमे ।।३३।।
घण्टापथे संसरणमथोद्धरणमुद्धृतौ ।

సంసరణమ్-॥న॥ ఇది సంకటములేనట్టులు సేన నడుచుటకును సంసారమునకును, పట్టణమువెడలుటకును, పదియిండ్లపట్టుగల రాజమార్గమునకును బేరు.

ఉద్ధరణమ్ - ॥న॥ ఇది ఎత్తుటకు పేరు.

भुक्तोज्झिते निस्सरणमुपाये निर्गमेऽपि च ।।३४।।

నిస్సరణమ్ – ।।న।। ఇది అనుభవించి విడిచినదానికిని, ఉపాయమునకును, బయలువెడలుటకును బేరు.

पारायणं पारगतावङ्कुशस्य च बन्धने ।

పారాయణమ్–।।న।। ఇది తుదను పొందుటకును, అంకుశము జారకుండునట్టులు కట్టు త్రాటికిని పేరు.

शब्दशास्त्रे व्याकरणं ज्याटङ्कारे स्फुटीकृतौ ।।३५।।

వ్యాకరణమ్–।।న।। ఇది శబ్దశాస్త్రమునకును, నారిమ్రోఁతకును, ప్రకాశపఱచుటకును పేరు.

स्यादस्त्रियां वारवाणं कूर्पासे कवचेऽपि च ।

వారవాణమ్–।।పు్న।। ఇది రవికెకును, జోడునకును పేరు.

नारायणी रमागौर्योश्शतावर्या हरौ तु ना ।।३६।।

నారాయణీ–।।సీ।। ఇది లక్ష్మికిని, గౌరికిని, చల్లగడ్డకును బేరు. విష్ణువునకు పేరైనపుడు నారాయణః ।।పు।।

निरूपणं तु न पुमान् विलोचनविकारयोः ।

నిరూపణమ్–।।స్న।। ఇది నేత్రమునకును, వికారమునకును పేరు.

परायणं क्लीबमिष्टाश्रययोस्तत्पदे त्रिषु ।।३७।।
कार्त्स्न्येऽप्यथो काम्यदाने निषेधे च प्रदारणम् ।

పరాయణమ్ – ఇది యిష్టమునకును, ఆశ్రయమునకును పేరైనపుడు ।।న।। ఒక యర్థమునందుఁదగిలిన మనస్సుగలవానికిని, అంతయు ననునర్థమునకును పేరైనపుడు ।।త్రి।।

ప్రదారణమ్ – ఇది యాచకుఁడు కోరినవస్తువును తానొక్కఫలము నపేక్షించి యిచ్చుటకును, నిషేధమునకును బేరు.

विदारणं स्यात्समरे द्वैधीभावे विडम्बने ।।३८।।

విదారణమ్ - ॥న॥ ఇది యుద్ధమునకును, పగుల్చుటకును, అనుకరించుటకును పేరు.

इति णान्ताः ।। ణాంతపదవర్గము ముగిసెను.

उदास्थितश्चरे द्वास्थे समाघातो वधे रणे ।

ఉదాస్థితః - ॥పు॥ ఇది వేగులవానికిని, ద్వారపాలకునకును బేరు.

సమాఘాతః - ॥పు॥ ఇది వధకును, యుద్ధమునకును పేరు.

परिवर्तो विनिमये स्यात्कल्पान्ते परिभ्रमे ।।३९।।

పరివర్తః-॥పు॥ ఇది ఒక వస్తువునిచ్చి మఱియొక వస్తువును మార్చుటకును, ప్రళయకాలమునకును, తిరుగుటకును బేరు.

नन्द्यावर्तस्तु भवनभेदे तगरपादपे ।

నంద్యావర్తః- ॥పు॥ ఇది రచనాభేదమువలనఁ జేయఁబడిన రాజగృహ విశేషమునకును, నందివర్ధనపుచెట్టునకును బేరు.

नागदन्तो द्विपरदे गृहनिर्गमदारुणि ।।४०।।

నాగదన్తః-॥పు॥ ఇది ఏనుఁగుదంతమునకును, గృహద్వారసాధనమైన దారుభేదమునకును బేరు.

नदीकान्तस्तु निचुले सिन्दुवारसमुद्रयोः ।

నదీకాన్తః - ॥పు॥ ఇది పనసచెట్టునకును, వావిలిచెట్టునకును, సముద్రమునకును పేరు.

त्वष्टृराजाग्निजामातृब्रह्मार्केषु प्रजापतिः ।।४१।।

ప్రజాపతిః-॥పు॥ ఇది వడ్లవానికిని, రాజునకును, అగ్నికిని, అల్లునికిని, బ్రహ్మకును, సూర్యునికిని బేరు.

अपुष्पफलवद्वृक्षे वृक्षमात्रे वनस्पतिः ।

వనస్పతిః – ॥పు॥ ఇది పుష్పఫలములు లేని వృక్షమునకును, వృక్ష సామాన్యమునకును బేరు.

अपि शम्बौ पशुपतिरपि लक्ष्मीपतिर्नृपे ॥४२॥

పశుపతిః –॥పు॥ ఇది శివునికిని, అపిశబ్దముచేత పశువులమేపరికినిపేరు.

లక్ష్మీపతిః–॥పు॥ ఇది రాజునకును, అపిశబ్దముచేత విష్ణువునకును పేరు.

अपि श्रीदे धनपतिरपि सेनापतिर्गुहे ।

ధనపతిః–॥పు॥ ఇది కుబేరునకును, అపిశబ్దముచేత ధనికునకును బేరు.

సేనాపతిః–॥పు॥ ఇది కుమారస్వామికిని, అపిశబ్దముచేత సేనా నాయకునకును పేరు.

उत्पातेऽग्नौ धूमकेतुर्विश्वगोप्ताहरीन्द्रयोः ॥४३॥

ధూమకేతుః–॥పు॥ ఇది ఉత్పాతమునకును, అగ్నికిని పేరు.

విశ్వగోప్తా–॥పు॥ ఇది విష్ణువునకును, ఇంద్రునకును బేరు.

चोरोलूकौ दिवाभीतौ हसन्त्यां तिनिशद्रुमे ।
अतिमुक्तः पारिजातौ पारिभद्रसुरद्रुमौ ॥४४॥

దివాభీతః–॥పు॥ ఇది చోరునకును, గుడ్లగూబకును పేరు.

అతిముక్తః–॥పు॥ ఇది బండిగురివిందకును, నెమ్మిచెట్టునకును బేరు.

పారిజాతః–॥పు॥ ఇది పారిజాతవృక్షమునకును, కల్పవృక్షమునకునుపేరు.

स्त्रियामपचितिः पूजानिष्कृत्योस्संक्षयेऽव्यये ।

అపచితిః–॥సీ॥ ఇది పూజకును, ప్రాయశ్చిత్తమునకును, క్షమించుటకును, వ్యయమునకును పేరు.

अथ हैमवती गङ्गापथ्या शुक्लवचाऽप्युमा ॥४५॥

హైమవతీ –॥సీ॥ ఇది గంగకును, ఉసిరికచెట్టునకును, తెల్లవసకును, పార్వతికిని పేరు.

प्रतिमायां प्रतिकृतिः पूजनप्रतिकारयोः ।

ప్రతికృతిః-॥సీ॥ ఇది ప్రతిమకును, పూజించుటకును, ప్రతిక్రియచేయుటకును పేరు.

प्रत्याप्तिगौरवं बुद्धिः प्रागल्भ्यं प्रतिपत्तयः ॥४६॥

ప్రతిపత్తిః-॥సీ॥ ఇది పోయినదాని మరలఁ బొందుటకును, గౌరవమునకును, బుద్ధికిని ప్రౌఢిమకును పేరు.

अनुज्ञा स्यादनुमतिः कलाहीनेन्दुपूर्णिमा ।

అనుమతిః-॥సీ॥ ఇది అనుజ్ఞకును, ఒక కళ తక్కువైన చంద్రునితోఁగూడిన పున్నమకును పేరు.

शूकशिम्ब्यां शतावर्यामृश्यप्रोक्ताऽथ दूषणे ॥४७॥
प्रार्थने चाभिशस्तिस्स्यात्समुद्रान्ता दुरालभा ।
कार्पासी कृष्णवृन्ता तु पाटला माषपर्ण्यपि ॥४८॥

ఋశ్యప్రోక్తా-॥సీ॥ ఇది దురదగొండికిని, చల్లగడ్డకును పేరు.

అభిశస్తిః-॥సీ॥ ఇది దూషణకును, యాచనకును బేరు.

సముద్రాంతా-॥సీ॥ ఇది తీఁటకసిందకును, ప్రత్తిచెట్టునకును బేరు.

కృష్ణవృంతా -॥సీ॥ ఇది కలిగొట్టుచెట్టునకును, కారుమినుమునకును బేరు.

प्राणिद्यूतं युद्धमात्रे प्राणियुद्धेऽपि तद्भवेत् ।

ప్రాణిద్యూతమ్-॥న॥ ఇది యుద్ధసామాన్యమునకును, కోడిపందెము మొదలైనవానికిని పేరు.

अत्याहितं त्वतिभयं कर्मजीवानपेक्षि च ॥४९॥

అత్యాహితమ్-॥న॥ ఇది మిక్కిలి భయమునకును, ప్రాణములపై యాశలేని సాహసకర్మకును బేరు.

उपाहितोऽग्न्यावुत्पाते ना त्रिषूपनिवेशिते ।

ఉపాహితః- ఇది అగ్నికిని, ఉత్పాతమునకును బేరగునపుడు ॥పు॥ మఱియొక పదార్థముతోఁ గూర్పఁబడినదానికిఁ బేరగునపుడు ॥త్రి॥

ऐरावतोऽभ्रमातङ्गे लिकुचे नागरङ्गके ॥५०॥
ऋजुदीर्घेन्द्रचापे तु क्लीबमैरावती तटित् ।

ఐరావతః - ఇది ఇంద్రవాహనమైన యేనుఁగునకును, నిమ్మచెట్టునకును, కాకినేరేడునకును బేరైనపుడు ॥పు॥ వంకరలేక దీర్ఘమైన యింద్రధనుస్సునకుఁ బేరైనపుడు ॥న॥

ఐరావతీ-॥స్త్రీ॥ ఇది మెఱుపునకు పేరు.

कलधौतं रूप्यहेम्नोः क्लीबं त्रिषु कलध्वनौ ॥५१॥

కలధౌతమ్ - ఇది వెండికిని, బంగారమునకును బేరగునపుడు ॥న॥ మధురధ్వనిగలదానికి పేరగునపుడు ॥త్రి॥

वैजयन्तो ध्वजे शक्रप्रासादे षण्मुखे च ना ।

వైజయంతః-॥పు॥ ఇది ధ్వజమునకును, ఇంద్రునిమేడకును, కుమారస్వామికిని పేరు.

वैजयन्ती पताकायां तर्कारी केशवस्रजोः ॥५२॥

వైజయంతీ-॥స్త్రీ॥ ఇది టెక్కెమునకును, తక్కిలిచెట్టునకును, విష్ణువుయొక్క పుష్పమాలికకును బేరు.

निराकृतिर्निरासे स्त्री स्वाध्यायरहिते त्रिषु ।

నిరాకృతిః - ఇది తిరస్కారమునకుఁ బేరగునపుడు ॥స్త్రీ॥ వేదము చదువనివానికిఁ బేరగునపుడు ॥త్రి॥

उत्तरे त्रिष्ववसितं समाप्ते निश्चितेऽपि च ॥५३॥

ఉత్తరే = ఇదిమొదలు చెప్పఁగల తాంతశబ్దములన్నియు, త్రిషు = మూఁడు లింగములయందు వర్తించును.

అవసితమ్-॥త్రి॥ ఇది సమాప్తిని పొందినదానికిని, నిశ్చయింపబడినదానికిని పేరు.

अवदातस्सिते पीते प्रवरे शुद्धिमत्यपि ।

అవదాతః-॥త్రి॥ ఇది తెల్లనివస్తువునకును, పచ్చనివస్తువునకును, శ్రేష్ఠమైన దానికిని పరిశుద్ధిగలదానికిని పేరు.

अन्तर्गतं मध्यगते विस्मृतेऽप्यथ गर्हिते ॥५४॥
मुहुर्दृष्टेऽवगीतं स्यात्परिक्षिप्तं च धिक्कृते ।
प्रेषिते चाभिजातस्तु कुलीनन्याय्यपण्डिताः ॥५५॥

అంతర్గతమ్-॥త్రి॥ ఇది మధ్యమునుపొందినదానికిని మఱవబడినదానికిని పేరు.

అవగీతమ్-॥త్రి॥ ఇది పలుమాఱుఁజూడఁబడినదానికిని, నిందింపఁబడిన దానికిని పేరు.

పరిక్షిప్తమ్-॥త్రి॥ ఇది ధిక్కరింపఁబడినదానికిని, పంపఁబడినదానికిని పేరు.

అభిజాతః-॥త్రి॥ ఇది కులముగలవానికిని, న్యాయవంతునికిని, పండితునకును బేరు.

अभिनीतस्संस्कृते च न्याय्यामर्षवतोरपि ।

అభినీతః-॥త్రి॥ లెస్సగాఁజేయఁబడినదానికిని, యోగ్యమైనదానికిని, కోపముగలవానికిని బేరు.

अधिक्षिप्तस्तु निहिते भर्त्सिते प्रेषितेऽपि च ॥५६॥

అధిక్షిప్తః-॥త్రి॥ ఇది ఉంచఁబడినదానికిని, బెదిరింపఁబడినవానికిని, పంపఁబడినవానికిని పేరు.

अपध्वस्ताः परित्यक्तपरिचूर्णितनिन्दिताः ।

అపధ్వస్తః-॥త్రి॥ ఇది విడువఁబడినదానికిని, పొడిచేయఁబడినదానికిని, నిందింపఁబడినదానికిని బేరు.

प्रतिज्ञाते विनिहिते समाधिस्थे समाहितः ॥५७॥

సమాహితః-॥త్రి॥ ఇది ప్రతిజ్ఞచేయఁబడినదానికిని, లెస్సగా నుంచఁబడిన దానికిని, సమాధియందున్నదానికిని పేరు.

पुरस्कृतो रिपुग्रस्ते स्वीकृतेऽग्रीकृतेऽर्चिते ।

పురస్కృతః – ॥త్రి॥ ఇది శత్రువుచేత పట్టువడినదానికిని, స్వీకరింపఁబడిన దానికిని, ఎదురుగా నుంచఁబడినదానికిని, పూజింపబడినదానికిని పేరు.

उपरक्तस्तु दुःखार्ते राहुग्रस्तेन्दुसूर्ययोः ॥५८॥

ఉపరక్తః– ॥త్రి॥ ఇది దుఃఖముచేత పీడింపఁబడినదానికిని, రాహువుచేత పట్టువడిన చంద్రసూర్యులకును పేరు.

परिप्राप्ते परिवृते ज्ञाते परिगतं भवेत् ।

పరిగతమ్ – ॥త్రి॥ ఇది అంతటపొందఁబడినదానికిని, చుట్టఁబడినదానికిని, తెలియఁబడినదానికిని పేరు.

उद्ग्राहितमुपन्यस्ते निबद्धे ग्राहितेऽपि च ॥५९॥

ఉద్గ్రాహితమ్ – ॥త్రి॥ ఇది ఉపన్యసింపఁబడినదానికిని, కట్టఁబడినదానికిని, గ్రహింపఁజేయఁబడినదానికిని పేరు.

दिग्धवृद्धावुपचितौ निर्गतेऽपि समुद्गतः ।

ఉపచితః – ॥త్రి॥ ఇది పూయఁబడినదానికిని, వృద్ధునికిని బేరు.

సముద్గతః – ॥త్రి॥ ఇది బయలువెడలినవానికిని, అపిశబ్దమువలన లేచినవానికిని పేరు.

उत्कीर्ण तनूकृतयोरुल्लिखितं प्रणिहितं तु विन्यस्ते ॥६०॥
ध्यातेऽथ परिस्खलिते प्रतिरुद्धे प्रतिहतं द्विषे ।

ఉల్లిఖితమ్ – ॥త్రి॥ ఇది గీఱఁబడినదానికిని, సూక్ష్మముగాఁజేయబడిన దానికిని పేరు.

ప్రణిహితమ్ – ॥త్రి॥ ఇది ఉంచcబడినదానికిని, ధ్యానముచేయcబడిన దానికిని బేరు.

ప్రతిహితమ్ – ॥త్రి॥ ఇది జాతినవానికిని, అడ్డగింపcబడినదానికిని, ద్వేషింపcబడినదానికిని పేరు.

इति तान्ताः ॥ తాంతపదవర్గము ముగిసెను.

वानप्रस्थो मधुष्ठीले तृतीयाश्रमवर्तिनि ॥६१॥
किंशुके प्राणनाथस्तु यमे प्राणेश्वरेऽपि च ।

వానపస్థః – ॥పు॥ ఇది నీరిప్పమ్రానికిని, తృతీయాశ్రమముననున్నవానికిని, మోదుగుచెట్టుకును బేరు.

ప్రాణనాథః – ॥పు॥ ఇది యమునికిని, ప్రాణేశ్వరునికిని బేరు.

अनीकस्थो राजरक्षी गजरक्षणदक्षिणः ॥६२॥

అనీకస్థః – ॥పు॥ ఇది రాజుయొక్క యంగరక్షకునికిని, ఏనుcగుల రక్షింప సమర్థునికిని బేరు.

चतुष्पथं चतुर्मार्गसङ्गमे ब्राह्मणे तु ना ।

చతుష్పథమ్ – ఇది నాలుగుత్రోవలుగూడు స్థలమునకు పేరగునపుడు ॥న॥ బ్రాహ్మణునకు పేరగునపుడు ॥పు॥

दशमीस्थो नष्टबीजे स्थविरे च त्रिलिङ्गकः ॥६३॥

దశమీస్థః – ॥త్రి॥ ఇది వీర్యము నశించినవానికిని, వృద్ధునికిని పేరు.

इति थान्ताः ॥ థాంతపదవర్గము ముగిసెను.

चक्रपादौ रथगजौ वह्नीन्द्वर्कास्तमोनुदः ।

చక్రపాదః – ॥పు॥ ఇది రథమునకును, గజమునకును పేరు.

తమోనుత్ – ॥ద్–పు॥ ఇది అగ్నికిని, చంద్రునికిని, సూర్యునికిని పేరు.

कुरुविन्दाः पद्मरागहिङ्गुलादर्शमुस्तकाः ॥६४॥

కురువిందః – ॥పు॥ ఇది కెంపునకును, ఇంగువకును, అద్దమునకును, తుంగగడ్డకును పేరు.

जने ग्रामे जनपदोऽपवादो गर्हणाज्ञयोः ।

జనపదః – ॥పు॥ ఇది జననమునకును, గ్రామమునకును పేరు.

అపవాదః – ॥పు॥ ఇది నిందకును, ఆజ్ఞకును నామము.

परीवादस्तु निर्वादे वीणावादनसाधने ॥६५॥

పరీవాదః – ॥పు॥ ఇది నిందకును, వీణనువాయించు కొడుపునకును నామము.

अभिष्यन्दो नेत्ररोगेऽप्यभिमर्दो रणेऽपि च ।

అభిష్యందః – ॥పు॥ ఇది నేత్రరోగమునకును, అపిశబ్దమువలన నంతటజాఱుటకును నామము.

అభిమర్దః – ॥పు॥ ఇది యుద్ధమునకును, అపిశబ్దముచేత మర్దించుటకును నామము.

अजमोदा तूग्रगन्धा निर्यासश्शाल्मलोऽपि च ॥६६॥

అజమోదా – ॥స్త్రీ॥ ఇది ఓమమునకును, బూరుగుచెట్టు బంకకును నామము.

भवेत्कोकनदं रक्तपद्मे रक्तोत्पलेऽप्यथ ।
शरभे ना हेम्नि शारिफलकेऽष्टापदोऽस्त्रियाम् ॥६७॥

కోకనదమ్ – ॥న॥ ఇది ఎఱ్ఱకమలములకును, ఎఱ్ఱకలువకును నామము.

అష్టాపదః – ॥పు॥ ఇది శరభమృగమునకును, బంగారమునకును, జూదమాడు పలకకును నామము.

गङ्गा विष्णुपदी क्लीबे त्वयं व्योमसमुद्रयोः ।

విష్ణుపదీ – ఇది గంగకుఁ బేరగునపుడు ॥సీ॥ ఆకాశమునకును, సముద్రమునకును బేరగునపుడు – విష్ణువదమ్ ॥న॥

अथ प्रगल्भविदुषोर्वाच्यलिङ्गो विशारदः ॥६८॥

విశారదః – ఇది ప్రౌఢునకును, విద్వాంసునికిని పేరగునపుడు విశేష్యలింగము.

इति दान्ताः ॥ దాంతపదవర్గము ముగిసెను.

* * *

दोषोत्पादेऽनुबन्धस्स्यात्प्रकृतस्यानुवर्तने ।
प्रकृत्यादेर्नश्वरांशे शिशौ मुख्यानुयायिनि ॥६९॥

అనుబంధః – ॥పు॥ ఇది దోషమును సంపాదించుటకును, ప్రకృతమైనది యెడతెగక యనువర్తించుటకును, ప్రకృతిప్రత్యయాదులయందు నశించిపోవు నక్షరమునకును, శిశువునకును, ముఖ్యులైన తండ్రి మొదలైనవారి ననుసరించిన వానికిని నామము.

अवरोधो राजगृहे शुद्धान्तेऽप्यवरोधने ।

అవరోధః – ॥పు॥ ఇది రాజగృహమునకును, అంతఃపురమునకును, నిరోధించుటకును నామము.

भवेदतिविषा शुण्ठीलशुनेषु महौषधम् ॥७०॥

మహౌషధమ్–॥న॥ ఇది అతివసకును, శుంఠికిని, వెల్లుల్లిగడ్డకును నామము.

अनिरुद्धउषानाथे चरे नाऽनर्गले त्रिषु ।

అనిరుద్ధః – ఇది అనిరుద్ధునికిని, వేగులవానికిని బేరగునపుడు ॥పు॥ అడ్డములేనిదానికిఁ బేరగునపుడు ॥త్రి॥

वसाजमोदयोरुग्रगन्धा स्त्री लशुने तु ना ॥७१॥

ఉగ్రగంధా – ఇది వసకును, ఓమమునకును పేరగునపుడు ॥సీ॥ వెల్లుల్లికిఁ పేరగునపుడు ॥పు॥

उपलब्धिस्स्त्रियां प्राप्तौ मनीषायामथ त्रिषु ।
अपष्टब्धं स्याददूरे समाक्रान्तेऽवलम्बने ॥७२॥

ఉపలబ్ధిః – ॥సీ॥ ఇది పొందుటకును, బుద్ధికిని నామము.

అవష్టబ్ధమ్ – ॥త్రి॥ ఇది సమీపమైనదానికిని, ఆక్రమింపఁబడినదానికిని, పట్టునకును నామము.

समुन्नद्धास्समुद्धुद्धपण्डितम्मन्यगर्विताः ॥

సమున్నద్ధః – ॥త్రి॥ ఇది పుట్టినదానికిని, పండితుఁడు కాకయే తాను పండితుఁడని తలఁచువానికిని, గర్వముగలవానికిని పేరు.

इति धान्ताः ॥ ధాంతపదవర్గము ముగిసెను.

स्याद्वर्धमान एरण्डे शरावे भूषणेऽपि च ॥७३॥

వర్ధమానః–॥పు॥ ఇది ఆముదపుచెట్టునకును, మూఁకుడునకును, భూషణ విశేషమునకును నామము.

अभिमानो गर्वबुद्ध्योर्हिंसा प्रणययोरपि ।

అభిమానః–॥పు॥ ఇది ధనాదులచేతఁ గలిగిన గర్వమునకును, బుద్ధికిని, హింసకును, ప్రార్థనకును నామము.

प्रतियत्नस्तु संस्कार उपग्रहणलिप्सयोः ॥७४॥

ప్రతియత్నః – ॥పు॥ ఇది సంస్కరించుటకును, చెఱపట్టుటకును, అభిలాషకును నామము.

पारावते मयूरे च कोकिले च कलध्वनिः ।

కలధ్వనిః–॥పు॥ ఇది పావురమునకును, నెమిలికిని, కోకిలకును నామము.

धातृस्मरादात्मयोनी मूर्खनीचौ पृथग्जनौ ।।౭౫।।

ఆత్మయోనిః-॥పు॥ ఇది బ్రహ్మకును, మన్మథునికిని బేరు.

పృథగ్జనః-॥పు॥ ఇది మూర్ఖునకును, నీచునకును నామము.

जन्मभूमावभिजनो विख्यातावन्वये च सः ।

అభిజనః-॥పు॥ ఇది జన్మభూమికిని, ప్రసిద్ధికిని, కులమునకును, చకారము వలన కులాగతములైన ధ్వజాదులకును నామము.

वह्निभानू चित्रभानू वह्नीन्द्वर्का विरोचनाः ।।౭౬।।

చిత్రభానుః – ॥పు॥ ఇది అగ్నికిని, సూర్యునకును నామము.

విరోచనః – ॥పు॥ ఇది అగ్నికిని, చంద్రునకును, సూర్యునకును నామము.

पुण्यजनस्सुजने स्याद्रक्षसि यक्षेऽथ गर्जिते मेघे ।
स्तनयित्नुरनूचानस्सुविनीते साङ्गवेदज्ञे ।।౭౭।।

పుణ్యజనః –॥పు॥ ఇది సుజనునికిని, రాక్షసునకును, యక్షునకును నామము.

స్తనయిత్నుః – ॥పు॥ ఇది గర్జనమునకును, మేఘమునకును నామము.

అనూచానః – ॥పు॥ ఇది మిక్కిలి వినయవంతునికిని, వ్యాకరణాది షడంగములతోడ వేదములఁ జదివినవానికిని నామము.

गुञ्जायूथ्यौ शिखण्डिन्यौ सौदामन्यप्सरस्स्वपि ।

శిఖండినీ –॥స్త్రీ॥ ఇది గురిగింజకును, అడవిమొల్లకును బేరు.

సౌదామనీ–॥స్త్రీ॥ ఇది అప్సరసకును, అపిశబ్దముచేత మెఱుపునకును నామము.

आतञ्चनं प्रतीवाप जवनाप्यायनार्थकम् ।।౭౮।।

ఆతంచనమ్–॥న॥ ఇది పాలు తోడుపెట్టుటకును, వేగమునకును, తృప్తిని గలుగఁజేయుటకును పేరు.

साधने तोषणे प्राप्तावाराधनमथांशुके ।
पिधानेऽप्याच्छादनं स्यात्कार्यहेत्वोः प्रयोजनम् ॥७९॥

ఆరాధనమ్-॥న॥ ఇది సాధనమునకును, సంతోషపెట్టుటకును, పొందుటకును పేరు.

ఆచ్ఛాదనమ్ - ॥న॥ ఇది వస్త్రమునకును, కప్పుటకును పేరు.

ప్రయోజనమ్-॥న॥ ఇది కార్యమునకును, హేతువునకును బేరు.

आस्कन्दनं तिरस्कारे गतिशोषणयोर्युधि ।

ఆస్కందనమ్-॥న॥ ఇది తిరస్కారమునకును, గమనమునకును, ఎండుటకును, యుద్ధమునకును పేరు.

प्रतिमानं प्रतिच्छाया गजदन्तान्तरालयोः ॥८०॥

ప్రతిమానమ్-॥న॥ ఇది దేవతామూర్తులకు సమముగా శిలాదులచేఁ జేయఁబడిన విగ్రహాదులకును, ఏనుఁగుదంతములమధ్య దేశమునకును పేరు.

अनुष्ठानं पूः प्रभावचक्रेष्वध्यासनेऽपि च ।

అనుష్ఠానమ్-॥న॥ ఇది పట్టణమునకును, ప్రభావమునకును, బండికంటికిని, ఆక్రమించుటకును పేరు.

जन्मोद्गत्योरुत्पतनमथाभिव्याप्तिमूर्छयोः ॥८१॥
सम्मूर्छनं समुत्थानमुद्यमे रोगनिर्णये ।

ఉత్పతనమ్ - ॥న॥ ఇది పుట్టుటకును, ఎగురుటకును పేరు.

సమ్మూర్ఛనమ్-॥న॥ ఇది అంతట వ్యాపించుటకును, ఒడలు మఱుచుటకును పేరు.

సముత్థానమ్-॥న॥ ఇది ఉద్యోగమునకును, రోగనిశ్చయమునకును పేరు.

निर्यातनं वैरशुद्धौ दाने न्यासधनार्पणे ॥८२॥

నిర్యాతనమ్-॥న॥ ఇది పగసాధించుటకును, దానమునకును, దాఁచిపెట్టిన ధనమును మరల నిచ్చుటకును పేరు.

आकाङ्क्षायामाकलनं गणना ज्ञानबन्धयोः ।
समूहे चापदानं तु वृत्तकर्मणि खण्डने ॥८३॥

ఆకలనమ్-॥న॥ ఇది ఆక్షేపమునకును, లెక్కపెట్టు జ్ఞానమునకును, కట్టుటకును, కూటమికిని పేరు.

ఆపదానమ్-॥న॥ ఇది పూర్వము నడిచిన సద్వ్యాపారమునకును, ఖండించుటకును పేరు.

निर्भर्त्सनमलक्तेऽपि श्रुतिदृष्ट्योर्निशामनम् ।

నిర్భర్సనమ్-॥న॥ ఇది లక్కకును, అపిశబ్దముచే బెదరించుటకును పేరు.

నిశామనమ్-॥న॥ ఇది వినుటకును, చూచుటకును పేరు.

उपासनं शराभ्यासे हिंसासेवनयोरपि ॥८४॥

ఉపాసనమ్ - ॥న॥ ఇది విలువిద్య నేర్చుకొనుటకును, చంపుటకును, సేవచేయుటకును పేరు.

रते कम्पे निधुवनं स्यादुद्वर्तनमुद्गमे ।
विलेपनेप्यथ वधे समाप्तौ च समापनम् ॥८५॥

నిధువనమ్ - ॥న॥ ఇది రతికిని, వణఁకుటకును పేరు.

ఉద్వర్తనమ్ - ॥న॥ ఇది తెచ్చుటకును, నలుగుపెట్టుటకును పేరు.

సమాపనమ్-॥న॥ ఇది వధకును, సమాప్తికిని పేరు.

आम्नायेऽपि प्रवचनं स्यादायोधनमाहवे ।
वधे च प्रणिधानं तु समाधिप्रतियत्नयोः ॥८६॥

ప్రవచనమ్-॥న॥ ఇది పలుమాఱు చదువుటకును, అపిశబ్దముచేత శ్రేష్ఠవాక్కునకును పేరు.

ఆయోధనమ్-॥న॥ ఇది యుద్ధమునకును, చంపుటకును పేరు.

ప్రణిధానమ్ - ॥న॥ ఇది సమాధికిని, అభిలాషకును పేరు.

योन्युत्पत्योः प्रजननमथ प्रेषणदानयोः ।
विसर्जनं विहननं वधवीजनवाचकम् ।।८७।।

ప్రజననమ్ - ॥న॥ ఇది యోనికిని, ఉత్పత్తికిని పేరు.

విసర్జనమ్ - ॥న॥ ఇది పంపుటకును, దానమునకును పేరు.

విహననమ్ - ॥న॥ ఇది వధకును, విసరుటకును పేరు.

अभ्याधानमभिन्यासे वह्न्यर्थं चेध्मसङ्ग्रहे ।

అభ్యాధానమ్ - ॥న॥ ఇది ఉంచుటకును, అగ్నికొఱకు సమిత్తుల సంపాదించుటకును పేరు.

निर्वासनं तु हिंसायां नगरादेर्बहिष्कृतौ ।।८८।।

నిర్వాసనమ్ - ॥న॥ ఇది హింసకును, పట్టణము మొదలైనవాని నుండి వెడలఁగొట్టుటకును పేరు.

निष्ठ्यूतौ च निरसनं संवाहनमङ्गमर्दनेऽपि स्यात् ।

నిరసనమ్ - ॥న॥ ఇది ఉమియుటకును, చకారముచేత ధిక్కరించుటకును పేరు.

సంవాహనమ్-॥న॥ ఇది దేహమును పిసుకుటకును, అపిశబ్దముచేత మోయుటకును పేరు.

शिल्पग्रहेप्यावेशनमुद्यापनमपि च हिंसने प्रोक्तम् ।।८९।।

ఆవేశనమ్-॥న॥ ఇది కంసాలకొట్టునకును, అపిశబ్దముచేత గుడిసెకునుపేరు.

ఉద్యాపనమ్ - ॥న॥ ఇది హింసించుటకును, అపిశబ్దముచేత నొకబింబమున నావాహనముచేసిన దేవతను మరల స్వస్థానమునకు మంత్రముచేత పంపుటకును పేరు.

कात्यायनो वररुचौ मुनौ कात्यायनीत्युमा ।
या चार्धवृद्धा काषायवसना गतभर्तृका ।।९०।।

కాత్యాయనః - ॥పు॥ ఇది వరరుచికిని, కాత్యాయనమునికిని పేరు. కాత్యాయనీ ॥స్త్రీ॥ పార్వతికిని, సగముముదిసికావిచీరగట్టియున్న విధవస్త్రీకిని పేరు.

त्रिष्ववलग्नं लग्ने मध्ये क्लीबं घनाघनस्त्विन्द्रे ।
वर्षुकमेघे घातुकमत्तेभे च त्रिषु द्वयं सान्द्रे ॥९१॥

అవలగ్నమ్ - ఇది చిక్కువడినదానికిఁ బేరైనపుడు ॥త్రి॥ నడుమునకుఁ బేరైనపుడు ॥న॥

ఘనాఘనః - ఇది ఇంద్రునకును, వర్షించు మేఘమునకును, చంపు స్వభావము గల మదపుటేనుఁగునకును బేరైనపుడు ॥పు॥ దట్టమైనదానికి పేరైనపుడు ॥త్రి॥

शाश्वते त्रिषु ना ब्रह्महरीशेषु सनातनः ।

సనాతనః - ఇది నాశములేనిదానికి పేరైనపుడు ॥త్రి॥ బ్రహ్మకును, విష్ణువునకును, శివునికిని పేరైనపుడు ॥పు॥

दीप्तौ प्रद्योतनं नार्के महासेनो गुहोऽपिच ॥९२॥

ప్రద్యోతనమ్ - ఇది ప్రకాశమునకు పేరైనపుడు ॥న॥ సూర్యునికి పేరైనపుడు ॥పు॥

మహాసేనః - ॥పు॥ ఇది కుమారస్వామికి పేరు. అపిచకారములవలన సేనా విస్తారముగలవానికి పేరైనపుడు ॥త్రి॥

आत्मनीनस्सुते स्याले पुमानात्महिते त्रिषु ।

ఆత్మనీనః - ఇది కుమారునికిని, భార్యతోడఁబుట్టినవానికిని బేరైనపుడు ॥పు॥ ఆత్మహితమైనదానికి బేరైనపుడు ॥త్రి॥

विष्वक्सेना गन्धफल्यां नातु विष्णावथ त्रिषु ॥९३॥
अभिपन्नो धृते ग्रस्तेऽपराद्धे दक्षिणार्तयोः ।
विपन्ने प्रतिपन्नस्तु विज्ञानेऽङ्गीकृतावपि ॥९४॥

విష్వక్సేనా – ॥న॥ ఇది ప్రేంకణపుచెట్టునకుఁ బేరైనపుడు ॥సీ॥ విష్ణువునకుఁ బేరైనపుడు ॥పు॥

అభిపన్నః–॥త్రి॥ ఇది ధరింపఁబడినదానికిని, పట్టువడినదానికిని, అపరాధము చేసినవానికిని, సమర్థునికిని, ఆర్తునికిని, ఆపద పొందినవానికినిపేరు.

ప్రతిపన్నః – ॥త్రి॥ ఇది శిల్పశాస్త్రాదులయందలి జ్ఞానమునకును, అంగీకారమునకును పేరు.

अवाचीनं विपर्यस्तं यत्तु दक्षिणदिग्भवम् ।

అవాచీనమ్ – ॥త్రి॥ ఇది విపర్యాసమైనదానికిని, దక్షిణదిక్కునఁ బుట్టినదానికిని పేరు.

इति नान्ताः ॥ నాంతపదవర్గము ముగిసెను.

विप्रलम्भे विरोधोक्तावपार्थकवचस्यपि ॥९५॥
विप्रलापोऽवलेपस्तु दूषणे गर्वलेपयोः ।

విప్రలాపః–॥పు॥ ఇది మోసపుచ్చుటకును, విరోధవాక్కునకును, వ్యర్థ వాక్కునకును పేరు.

అవలేపః–॥పు॥ ఇది దూషించుటకును, గర్వమునకును, పూయుటకునుపేరు.

परिवादस्तु पर्युप्तावालवाले परिच्छदे ॥९६॥

పరివాదః–॥పు॥ ఇది వ్యథపెట్టుటకును, నీళ్లనిలుచుపాదుకును, పరివారమునకును పేరు.

परिक्षेपः परिवृतौ पादपार्श्वे च दन्तिनाम् ।

పరిక్షేపః–॥పు॥ ఇది వెలుగునకును, ఏనుగులయొక్క పాదపార్శ్వమునకు పేరు.

उपतापौ रोगतापौ शिवविष्णू वृषाकपी ॥९७॥

ఉపతాపః – ॥పు॥ ఇది రోగమునకును, సంతాపమునకును పేరు.

వృషాకపిః –॥పు॥ ఇది శివునికిని, విష్ణువునకును పేరు.

इति पान्ताः ॥ పాంతపదవర్గము ముగిసెను.

जम्बूभेदे राजजम्बूः पिण्डखर्जूरकेऽपि सा ।

రాజజంబూః–॥సీ॥ ఇది నేరేడుయొక్క భేదమునకును, ముద్దఖర్జూరమునకును పేరు.

इति बान्ताः ॥ బాంతపదవర్గము ముగిసెను.

अवष्टम्भस्स्तब्धतायां हेम्नि गर्वेऽवलेपने ॥९८॥

